



మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక






ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక: 203 సోమవారం 23 మార్చి 2026:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు 28 - వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్


# పశ్చిమాసియాలో యుద్ధ జ్వాలలు

## ఇజ్రాయెల్‌పై ఇరాన్ భీకర క్షిపణి దాడులు!

డిమోనా అణు కేంద్రమే లక్ష్యంగా విరుచుకుపడ్డ బాలిస్టిక్ మిస్సైళ్లు ఇజ్రాయెల్ ఎయిర్ డిఫెన్స్‌ను ఛేదించామని ఇరాన్ ప్రకటన

నతాంజ్ అణు కేంద్రంపై దాడికి ప్రతీకారంగానే ఎటాక్స్ 04 లో..



## సముద్రంలో కుప్పకూలిన సైనిక హెలికాప్టర్

- ఆరుగురు సిబ్బంది దుర్మరణం.. మరొకరు గల్లంతు
- సాంకేతిక లోపమే కారణమని ప్రాథమిక నిర్ధారణ
- గల్లంతైన వ్యక్తి కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు
- ఖతార్‌లో ఘోర ప్రమాదం


04 లో..

## 130 ఏళ్ల చరిత్ర గల రైల్వే బ్రిడ్జి కూల్చివేత

- కృష్ణా నదిపై బ్రిటిష్ కాలం నాటి తొలి రైల్వే వంతెన
- స్టీల్ లేకుండా నిర్మించిన అద్భుత ఇంజనీరింగ్ కట్టడం
- కొత్త డబుల్ లైన్ బ్రిడ్జ్ కోసం పాత వంతెన తొలగింపు
- హెరిటేజ్‌గా కాపాడాలన్న స్థానికుల డిమాండ్



## టీటీడీ చైర్మన్ పదవికి బీఆర్ నాయుడు అనర్హుడు

- అపవిత్రుడిని అక్కున చేర్చుకున్న స్వామి ద్రోహి చంద్రబాబు
- జగన్ హయాం నాటి 'ఎఫ్ఎస్ఎస్ఏఐ' ల్యాబ్‌కు బాబు రంగులు
- టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి నిప్పులు
- తక్షణమే పదవి నుంచి తొలగించాలని డిమాండ్

02లో..



### తిరుమలకు పోటెత్తిన భక్తులు..

స్వామి దర్శనానికి 25 గంటల సమయం 02లో..

## హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్ తెచ్చిందే నేను!

### అనేక విద్యాసంస్థలు తీసుకువచ్చా

నల్సార్, ట్రిపుల్ ఐటీ, ఐఎస్‌బీ స్థాపనలో నా కృషి ఉంది

ఐటీ రంగం కోసం బిల్ గేట్స్, బిల్ క్లింటన్‌లను రప్పించాం

గచ్చిబౌలిలో జరిగిన 'సౌత్ ఏసియా లెర్నింగ్ సమ్మిట్'లో ఏపీ సీఎం చంద్రబాబు నాయకుడు



**హైదరాబాద్, మార్చి 22(మనసులో మాట):**

హైదరాబాద్ నగరాన్ని విద్యా, ఐటీ హబ్‌గా తీర్చిదిద్దడంలో తాను చేసిన కృషిని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గుర్తుచేసుకున్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ లో నిర్వహించిన 'సౌత్ ఏసియా లెర్నింగ్ సమ్మిట్'లో 02లో..

## ఆగని మృత్యు ఘోష!

- రాజమండ్రి కల్తీ పాల ఘటన..
- ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరొకరు మృతి
- పాలలో ఇథిలీన్ గ్లైకాల్ అనే అత్యంత విషపూరిత రసాయనం

03లో..



## ప్రధాని మోదీ సరికొత్త చరిత్ర: అత్యధిక కాలం ప్రభుత్వాధినేతగా రికార్డు!

పవన్ కుమార్ చామ్లింగ్ రికార్డును అధిగమించిన నరేంద్ర మోదీ

సీఎంగా, ప్రధానిగా 8,931 పనిదినాలు పూర్తి

మోదీ అంకితభావానికి ఇది నిదర్శనమన్న మంత్రి లోకేష్

04లో..



## రేషన్ కార్డుదారులకు శుభవార్త

### నేటి నుంచి కిరోసిన్ పంపిణీ..

గ్యాస్ సరఫరాలో అంతరాయం..

యుద్ధప్రాతిపదికన ఏపీ ప్రభుత్వం చర్యలు

అంతర్జాతీయ ఉద్రిక్తతల ప్రభావంతో ఆలస్యంగా వస్తున్న గ్యాస్ నౌకలు

తొలుత గిరిజన, మారుమూల ప్రాంతాల లబ్ధిదారులకు పంపిణీ

02లో..



## సైబర్ మాయగాళ్ల వలలో పోలవరం ఎమ్మెల్యే



- ఒక్క క్లిక్‌తో రూ.12 లక్షలు మాయం
- ఆర్టీఏ చలానా పేరుతో చిర్రి బాలరాజుకు బురిడీ
- లింక్ క్లిక్ చేయగానే ఖాళీ అయిన బ్యాంక్ ఖాతా
- జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు.. దర్యాప్తు ప్రారంభం

03లో..

## రాష్ట్రంలో ప్రతిరోజూ పండుగే..

### రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

- ఎంఎస్ఎంఈ పార్కుల్లో బీసీలకు ప్రాధాన్యం
- బీసీలకు ఆర్థిక, రాజకీయ గుర్తింపు టీడీపీతోనే...
- బీసీ రక్షణ చట్టం తుది ముసాయిదా సిద్ధం
- త్వరలోనే చట్టానికి తుది రూపు
- జగన్ హయాంలో బీసీల హక్కులు భూ స్థాపితం : మంత్రి సవిత ధ్వజం
- నూజీవీడులో వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రులు సవిత, కొలుసు

అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం

03లో..

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

## హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్

# తెచ్చిందే నేను!

(మొదటి పేజీ తరువాయి)

ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆర్టి-ఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం, విస్తరణే లక్ష్యంగా జరిగిన ఈ సదస్సులో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.

### అభివృద్ధికి చిరునామాగా హైదరాబాద్

గతంలో ప్రతి అభివృద్ధి కార్యక్రమంలోనూ హైదరా-బాద్ పేరు మారుమోగేదని చంద్రబాబు తెలిపారు. "నల్సార్, ట్రిపుల్ ఐటీ, ఐఎస్‌బీ వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థలను హైదరాబాద్‌కు తీసుకువచ్చాం. ఐటీ కంపెనీల స్థాపన కోసం ప్రపంచ దిగ్గజాలతో చర్చలు జరిపాను. మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్‌ను కలిసి భారత్‌లో, ముఖ్యంగా హైదరాబాద్‌లో ఆఫీసు పెట్టాల-ని కోరాను. అప్పటి అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్‌ను సైతం నగరానికి రప్పించాం" అని ఆయన వివరిం-చారు. నగర ప్రజల దాహార్తిని తీర్చేందుకు తీసుకున్న నిర్ణయాలను ప్రస్తావిస్తూ.. గతంలో కేవలం మంజీరా నీటిపైనే ఆధారపడే పరిస్థితి ఉండేదని, తాము అధి-కారంలోకి వచ్చాక కేవలం 9 నెలల్లోనే కృష్ణా నది నీటిని నగరానికి తీసుకువచ్చామని చెప్పారు. అలాగే శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం కోసం 5 వేల ఎకరాల భూమిని సేకరించి, దానికి పునాది వేశామని గుర్తుచేశారు.

– నాలెడ్జ్ ఎకానమీ దిశగా అడుగులు

1991లో దేశంలో ఆర్థిక సంస్కరణలు ప్రారంభమైన-ప్పటికీ, 1995 నుంచి ఆంధ్రప్రదేశ్ (ఉమ్మడి) నాలెడ్జ్ ఎకానమీగా ఎదిగిందని చంద్రబాబు పేర్కొన్నారు. "భారతీయులకు గణితం, ఇంగ్లీష్ భాషల్లో మంచి పట్టు ఉంది. ఆ నైపుణ్యమే మనల్ని ప్రపంచస్థాయి-లో నిలబెట్టింది. వ్యవసాయ ఆధారిత రాష్ట్రం నుంచి సాంకేతిక రాష్ట్రంగా ఎదిగేందుకు ఎంతో కృషి చేశాం" అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ సదస్సులో ఏఐ సాంకేతికత భవిష్యత్తులో విద్యార్థులకు, నిపుణులకు ఎలా ఉపయోగపడుతుందనే అంశంపై చర్చించారు.





## టీటీడీ చైర్మన్ పదవికి బీఆర్ నాయుడు అనర్హుడు

- అపవిత్రుడిని అక్కున చేర్చుకున్న స్వామి ద్రోహి చంద్రబాబు
- జగన్ హయాం నాటి 'ఎఫ్ఎస్ఎస్ఏఐ' ల్యాబ్‌కు బాబు రంగులు
- టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి నిప్పులు
- తక్షణమే పదవి నుంచి తొలగించాలని డిమాండ్

తిరుపతి: కలియుగ వైకుంఠమైన తిరుమల పవిత్రతను మంటగలిపి, అసభ్య చేష్టలతో పట్టుబడిన బీఆర్ నాయుడుని టీటీడీ చైర్మన్ పదవి నుండి తక్షణమే బర్తరఫ్ చేయాలని వై-యస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం తిరుపతిలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వ తీరుపై, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ద్వంద్వ వైఖరిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. టీటీడీ పాలకమండలి చరిత్రలో అత్యంత అధర్మపరుడైన వ్యక్తిని చైర్మన్‌గా నియమించడం ద్వారా చంద్రబాబు శ్రీనివాస సన్నిధికే మచ్చ తెచ్చారని భూమన ధ్వజమెత్తారు. "ఇలాంటి వ్యక్తిని నియమించవద్దని బాధితులు మొరపెట్టుకున్నా చంద్రబాబు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారు. ఇప్పుడు ఆ పా-పపంకిలమైన చైర్మన్‌ను వెనకేసుకొస్తున్న బాబునే శుద్ధి చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. సనాతన ధర్మం గురించి మాట్లాడే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. ఏడుకొండల మీద ప్రతి రాయిని కడిగినా ఈ అపవిత్రతకు పరిహారం లభించదు" అని ఆయన ఆక్షేపిం-చారు. నిన్న తిరుమలలో చంద్రబాబు పర్యటనలో బీఆర్ నాయుడు ఒక గుంటనక్కలా, కలుగులో ఎలుకలా నక్కి నక్కి తిరిగాడని భూమన ఎద్దేవా చేశారు. మహాద్వారం వద్ద ముఖ్యమంత్రికి ప్రసాదం ఇచ్చే కనీస గౌరవం కూడా చైర్మన్‌కు దక్కలేదని, పదవి కోసం ఎంత అవమానం జరిగినా భరించే నీచ స్థితికి ఆయన దిగజారిపోయారని విమర్శించారు. చంద్రబాబు కూడా తన ప్రతిష్ట దెబ్బతినకుండా బీఆర్ నాయుడుని దూరంగా పెట్టిన-ట్లు నటిస్తూనే స్వామివారి గౌరవాన్ని గాలికొదిలేశారని ఆరోపించారు. ఏప్రిల్ 5వ తేదీన జరగనున్న జూబ్లీహిల్స్ సొసైటీ ఎన్నికల్లో తన కుమారుడిని గెలిపించుకోవడానికే బీఆర్ నాయుడు పదవిని పట్టుకుని వేలాడుతున్నారని భూమన ఆరోపించారు. సొసైటీ ఓటర్ల-ను ప్రసన్నం చేసుకోవడానికి తన అధికారంతో వీఐపీ దర్శనాలు చేయిస్తున్నారని, దీనిపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. టీటీడీ పరిపాలన ప్రస్తుతం పూర్తిగా భ్రష్టుపట్టిందని, అధికారులకు కూడా చైర్మన్ అంటే గౌరవం లేని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. నిన్న చంద్రబాబు ప్రారంభించిన ఎఫ్ఎస్ఎస్ఏఐ టెక్నాలజీ ల్యాబ్ పనులకు గత వైయస్సార్సీపీ హయాంలోనే శ్రీకారం చుట్టామని భూమన స్పష్టం చేశారు. "నేను చైర్మన్‌గా ఉన్నప్పుడే కేంద్ర ప్రభుత్వ నిధులతో ఆధునీకరణకు ఒప్పందం చేసుకున్నాం. వైయస్ జగన్ గారు దీనికి పునాది వేస్తే, ఇప్పుడు తామే చేశామని చంద్రబాబు బిల్డప్ ఇస్తున్నారు" అని ఆయన మండిపడ్డారు. బీఆర్ నాయుడు రాజీనామా చేసే వరకు వైయస్సార్సీపీ పోరాటం ఆగదని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

## 130 ఏళ్ల చరిత్ర గల రైల్వే బ్రిడ్జి కూల్చివేత



**విజయవాడ, మార్చి 22(మనసులో మాట)** : విజయవాడ నగర చరిత్రలో ఒక అరుదైన ఘట్టం ముగింపు దశకు చేరుకుంది. బ్రిటిష్ పాలనలో కృష్ణా నదిపై నిర్మించిన మొట్టమొదటి రైల్వే వంతెన ఇప్పుడు కాలగర్భంలో కలి-సిపోనుంది. 130 ఏళ్ల క్రితం బెజవాడను దేశంలోని ఇతర ప్రధాన నగరాలతో అనుసంధానించడంలో కీలక పాత్ర పోషించిన ఈ చారిత్రక కట్టడం, జ్ఞాపకాలకే పరిమితం కాబోతోంది. 1893 మార్చి 17న బ్రిటిష్ ఇంజనీర్లు ఈ వంతెనను తొలి మీటర్ గేజ్ బ్రిడ్జ్‌గా నిర్మించారు. ఆ రోజుల్లో దీనిని 'కృష్ణా ప్యాలెస్' అని పిలిచేవారు. ఈ వంతెన నిర్మాణంలో ఎటువంటి స్టీల్ ఉపయోగించకపో-వడం విశేషం. కేవలం రాతి బండలు, గానుగ సున్నంతో మాత్రమే నిర్మించిన ఈ కట్టడం, నేటికీ చెక్కుచెదరకుండా ఉండటం ఆ కాలపు ఇంజనీరింగ్ ప్రతిభకు నిదర్శనం. దాదాపు ఒక శతాబ్ద కాలం పాటు, అంటే 1989 వరకు లక్షలాది రైళ్లను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చిన ఈ వంతెన, 1993లో అధికారికంగా సేవలను నిలిపివేసింది. విజయవాడ–గూడూరు మార్గంలో రైళ్ల రద్దీ విపరీతంగా పెరగడంతో, రైల్వే శాఖ ఇక్కడ అత్యాధునిక డబుల్ లైన్ వంతెనను నిర్మించాలని నిర్ణయించింది. ఈ కొత్త వంతెన నిర్మాణానికి పాత పిల్లర్లు అడ్డుగా ఉండటం, అలాగే వరదల సమయంలో కాలం తీరిన ఈ పిల్లర్లు ప్రమాద-కరంగా మారి పక్కనే ఉన్న రైల్వే బ్రిడ్జిలపై పడే అవకాశం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నే-పథ్యంలోనే రైల్వే బోర్డు పాత వంతెన ఆనవాళ్లను పూర్తిగా తొలగించాలని నిర్ణయించింది. ఈ వంతెన పిల్లర్లు నేటికీ ఎంత దృఢంగా ఉన్నాయంటే, వాటిని కూల్చడం అధి-కారులకు పెద్ద సవాలుగా మారింది. హైడ్రాలిక్ క్రేన్లతో ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోవడంతో, ప్రస్తుతం 'లిమిటెడ్ బ్లాస్టింగ్' పద్ధతిని పరిశీలిస్తున్నారు. ఒక్కో పిల్ల-ర్‌ను తొలగించేందుకు సుమారు 15 రోజుల సమయం పట్టే అవకాశం ఉందని ఇంజనీరింగ్ నిపుణులు చెబుతున్నారు. ఈ చారిత్రక నిర్మాణాన్ని ఒక పర్యాటక కేంద్రంగా లేదా హెరిటేజ్ సంపదగా కాపాడాలని విజయవాడ వాసులు దశాబ్ద కాలంగా కోరుతున్నారు. అభివృద్ధి వేగం ముందు ఈ అద్భుత కట్టడం కనుమరుగవుతుండటంపై స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో కొద్ది రోజుల్లో కృష్ణమ్మ ఒడిలో నిలిచిన ఈ చారిత్రక చిహ్నం పూర్తిగా చరిత్ర పు-టల్లోకి వెళ్ళిపోనుంది.

## కూటమి ప్రభుత్వం సుపరిపాలన

### ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు

**తిరుపతి**: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో చిత్తూరు పార్లమెంట్ పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు తెలిపారు. జిల్లాలో మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు పేర్కొన్నారు. పాకాల–కాట్పాడి రైల్వే లైన్ పనులను ప్రారంభిస్తున్నామని, ఇది రవాణా సౌకర్యాలను మరింత మెరుగుపరుస్తుందని చెప్పారు. అలాగే కేంద్రీయ విద్యాలయాలను జిల్లాలోకి తీసుకురావడంలో కీలక ముందడుగు వేసినట్లు వెల్లడించారు. దేశవ్యాప్తంగా మంజూరైన 14 కేంద్రీయ విద్యాలయాల్లో రెండు చిత్తూరు జిల్లాలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గ్రామీణాభివృద్ధి విషయంలో కూడా పలు చర్యలు చేపట్టినట్లు ఎంపీ పేర్కొన్నారు. 149 గ్రామాల్లో గ్రామ సడక్ యోజన కింద రోడ్ల నిర్మాణం పూర్తి చేసినట్లు చెప్పారు. వ్యవసా-యానికి అవసరమైన నీటి సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, హంద్రీ–నీవా ప్రాజెక్ట్ పనులను వేగంగా కొనసాగిస్తున్నామని తెలిపారు. విద్యా రంగంలో గురుకుల విద్యాలయాల్లో కనీస వసతులను మెరుగుపరిచామని చెప్పారు. అలాగే పారిశ్రామిక అభివృద్ధి దిశగా ఎంఎ-స్ఎంఈల ద్వారా సుమారు 2 వేల కొత్త పరిశ్రమలు ప్రారంభమయ్యాయని వెల్లడించారు. దీని వల్ల నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని తెలిపారు. అదేవిధంగా పీఎం సూర్యఘర్ పథకం కింద సబ్సిడీతో సౌరఫలకాలను అందిస్తున్నామ-ని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు పేర్కొన్నారు. మొత్తంగా కూటమి ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలన అందిస్తూ, చిత్తూరు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తోందని ఆయన స్పష్టం చేశారు.



## రేషన్ కార్డుదారులకు శుభవార్త

**అమరావతి:**

ఆంధ్రప్రదేశ్‌లోని రేషన్ కార్డుదారులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. అంతర్జాతీయంగా నెలకొన్న అసా-ధారణ పరిస్థితుల వల్ల వంటగ్యాస్ సరఫరాలో తలెత్తిన తా-త్కాలిక ఇబ్బందులను అధిగమించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో మళ్లీ కిరోసిన్ పంపిణీని ప్రారంభించనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. ఈ ప్రక్రియ రేపటి (సోమవారం) నుంచే ప్రారంభం కానుంది.



### హోర్ముజ్ ఉద్రిక్తతల ప్రభావం

పశ్చిమాసియాలోని హోర్ముజ్ జలసంధి ప్రాంతంలో నెల-కొన్న యుద్ధ వాతావరణం కారణంగా గ్యాస్ నౌకల రాకలో జాప్యం జరుగుతోంది. ఈ నెల 21న విశాఖకు చేరుకోవా-ల్సిన నౌక 26వ తేదీకి వాయిదా పడటంతో తాత్కాలికంగా గ్యాస్ కొరత ఏర్పడింది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు సుమారు 2,800 కిలో లీటర్ల కిరోసిన్‌ను కేటాయించింది. వాస్తవానికి ఏపీని గతంలోనే 'కిరోసిన్ రహిత రాష్ట్రం'గా ప్రకటించినప్పటికీ, ప్రస్తుత సంక్షోభ సమయంలో ప్రజలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ వెసులుబాటు కల్పించింది.

### పంపిణీ ఇలా..

ఈ కిరోసిన్ పంపిణీని తొలుత గిరిజన ప్రాంతాలు, మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టనున్నారు. ఒక్కో రేషన్ కార్డుపై ఒక లీటరు చొప్పున రేషన్ దుకాణాల ద్వారా లబ్ధిదారులకు అందజేస్తారు. గ్యాస్ సరఫరాపై వస్తున్న వదంతులను ఎవరూ నమ్మవద్దని మంత్రి మనోహర్ వి-జ్ఞప్తి చేశారు. పాఠశాలలు, ఆసుపత్రులు, హాస్టళ్లకు గ్యాస్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదని ఆయన స్పష్టం చేశారు.

### అక్రమాలకు తావులేకుండా ఓటీపీ విధానం

గ్యాస్ సిలిండర్ల బ్లాక్ మార్కెటింగ్ లేదా అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రభుత్వం ఓటీపీ (OTP) విధానాన్ని కఠినంగా అమలు చేస్తోంది. అక్రమాల-కు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. గ్యాస్ కంపెనీలతో ప్రభుత్వం నిరంతరం సంప్రదింపులు జరుపుతోందని, అతి త్వ-రలోనే సరఫరా యథాస్థితికి చేరుకుంటుందని ఆయన ప్రజలకు భరోసా ఇచ్చారు.

## తిరుమలకు పోటెత్తిన భక్తులు.. స్వామి దర్శనానికి 25 గంటల సమయం

తిరుమల కొండకు భక్తులు పోటెత్తారు. భారీగా భక్తులు రావడంతో తిరుమల కిటకిటలాడుతోం-ది. ఉగాది, రంజాన్ పండుగలతో వరుసగా నాలుగు రోజులు సెలవులు రావడంతో తిరుమలకు భక్తులు క్యూ కట్టారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లోని అన్ని కంపార్ట్ మెంట్లు భక్తులతో నిండిపోయాయి. బయట బాట గంగమ్మ గుడి వరకు సుమారు 4 కిమీ మేర క్యూ లైన్లలో భక్తులు బారులు తీరి ఉన్నారు. దీంతో ఉచిత సర్వదర్శనానికి 25 గంటల సమయం పడుతోంది. టైమ్ స్లాట్ ఎస్ఎస్‌డీ దర్శనానికి 9 గంటల సమయం.. రూ.300 రూపాయల ప్రత్యేక ప్రవేశ దర్శనం భక్తు-లకు 6 గంటల సమయం పడుతుంది. మరో వైపు శనివారం ( మార్చి 21) తిరుమల శ్రీవారిని 77 వేల 864 మంది భక్తులు దర్శించుకున్నారు. వీరిలో 39 వేల 348 మంది భక్తులు తలనీలాలను సమ-ర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. తిరుమల శ్రీవారి హుండీ ఆదాయం 3.33 కోట్లు వచ్చిందని టీటీడీ అధికారులు తెలిపారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



## వైసీపీ అసత్య ప్రచారాలను
# నమ్మవద్దు

- రాష్ట్రాన్ని రూ.10 లక్షల కోట్ల అప్పుల్లో ముంచిన జగన్
- అభివృద్ధిలో రాజీ పడకుండా కూటమి ప్రభుత్వం అడుగులు
- కోటంరెడ్డి సోదరులను చూస్తుంటే నా అన్న వివేకా గుర్తుకొస్తున్నారు
- మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ధ్వజం

నెల్లూరు: వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ఆ పార్టీ నేతల తీరుపై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం నెల్లూరు జిల్లాలో పర్యటించిన ఆయన, పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, దాదాపు రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని మండిపడ్డారు. గత ఐదేళ్ల అరాచక పాలనతో పోలిస్తే, ప్రస్తుతం రాష్ట్రంలో రాజకీయాలు ఎంతో ప్రశాంతంగా ఉన్నాయని మంత్రి ఆనం పేర్కొన్నారు. తమ ప్రభుత్వానికి రెండేళ్ల సమయం కూడా పూర్తి కాకముందే వైసీపీ నేతలు ఉద్దేశపూర్వకంగా విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. "జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌కు మంచి పరిశ్రమ వస్తుంటే, అభివృద్ధిని అడ్డుకునేలా వైసీపీ నేతలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. మంత్రి నారా లోకేశ్‌పై కావాలనే జగన్ అండ్ కో విషప్రచారం చేస్తోంది" అని ఆయన దుయ్యబట్టారు. నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో భారీ ఎత్తున అభివృద్ధి పనులు జరుగుతున్నాయని మంత్రి వెల్లడించారు. ముఖ్యంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల జాతర కొనసాగుతోందని ప్రశంసించారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అభివృద్ధి కోసం నిధులు వచ్చే వరకు నిరుత్సాహపడకుండా పట్టుదలతో కృషి చేస్తారని కొనియాడారు. "రాజకీయాల్లో నన్ను ప్రోత్సహించిన నా అన్న వివేకానందరెడ్డి గుర్తున్నట్లే.. కోటంరెడ్డి సోదరుల ఐక్యత, పనితీరును చూస్తుంటే నాకు నా అన్న వివేకా గుర్తుకు వస్తున్నారు" అని భావోద్వేగంగా వ్యాఖ్యానించారు. ఆధ్యాత్మిక రంగంలోనూ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని మంత్రి తెలిపారు. ఏపీ వ్యాప్తంగా త్వరలోనే అత్యంత వైభవంగా 'శ్రీరామ పట్టాభిషేకం' కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు. కూటమి ప్రభుత్వంపై వైసీపీ చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు గమనిస్తున్నారని, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా తాము ముందుకు సాగుతామని ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు.

# కొండెక్కిన కోడీ

- తెలుగు రాష్ట్రాల్లో రికార్డు స్థాయికి చికెన్ ధరలు!
- నాలుగొందలు పెట్టి చికెన్ కొనాలా?



అమరావతి: నాన్‌వెజ్ ప్రియులకు భారీ షాక్. రెండు తెలుగు రాష్ట్రాల్లో చికెన్ ధరలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. కిలో చికెన్ ధర ఏకంగా రూ.400 (స్కిన్‌లెస్)కు చేరుకుంది. కొన్ని ప్రాంతాల్లో బోన్‌లెస్ రూ.400కి పైగా విక్రయిస్తున్నారు. విజయవాడలో ఈరోజు కేజీ రూ.400గా నమోదయింది. గత వారం కిలో చికెన్ రూ.300గా ఉండగా.. ఇప్పుడు 400కు చేరింది. ఒక్కసారిగా రూ.100 పెరగడంతో కొనుగోలుదారులు ఇబ్బంది పడుతున్నారు. చికెన్ ధర ఇంకా పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కేజీ చికెన్ ధర సాధారణంగా రూ.170 నుంచి రూ.220 మధ్య ఉంటుంది. శ్రావణ మాసం, కార్తీక మాసంలో అయితే ఇంకా తక్కువగా ఉంటుంది. కానీ గత 2 నెలల నుంచి ధరల్లో చాలా వ్యత్యాసం కనిపిస్తోంది. ముఖ్యంగా ఫిబ్రవరి మధ్య నుంచి భారీగా పెరుగుతోంది. ఎండల తీవ్రత కారణంగా కోళ్లు చనిపోవడం, రంజాన్ డిమాండ్ కారణంగా చికెన్ ధరలకు రెక్కలొచ్చాయి. ప్రస్తుతం కిలో చికెన్ ధర రూ.400కు చేరడంతో కొనుగోలుదారులు వెనుదిరుగుతున్నారు. 'వామ్మో.. నాలుగొందలు పెట్టి చికెన్ కొనాలా?' అంటూ చాలామంది మార్కెట్ వద్దే వెనక్కి వెళ్లిపోతున్నారు. ఇప్పటికే గ్యాస్ ధరలు పెరిగి సామాన్య ప్రజలపై పెను భారం పడింది. ఈ సమయంలో చికెన్ ధరలు కూడా పెరగడంతో పరిస్థితి మరింత కష్టంగా మారింది. రోజువారీ ఖర్చులు పెరుగుతుండటంతో.. మాంసాహారం కొనడం కూడా చాలా మందికి భారంగా మారుతోంది. ధరలు పెరగడంతో చికెన్ మార్కెట్‌లో కొనుగోళ్లు గణనీయంగా తగ్గాయి. దాంతో వ్యాపారులు కూడా ఇబ్బందులు పడుతున్నారు. కస్టమర్లు రాకపోవడంతో చికెన్ మార్కెట్ వెలవెలబోతోంది. విక్రయాలు తగ్గిపోవడంతో వ్యాపారులకు తీవ్ర నష్టాలు ఎదురవుతున్నాయి. ఈ ధరల పెరుగుదలకు సరఫరా కొరత, డిమాండ్-సప్లై అసమతుల్యత అని వ్యాపారులు చెబుతున్నారు.

# రూ.7.19 కోట్లు

## రికార్డు స్థాయిలో శ్రీశైలం హుండీ ఆదాయం..

శ్రీశైలం : శ్రీశైలం మల్లన్న ఆలయానికి రికార్డ్ స్థాయిలో హుండీ ఆదాయం లభించింది. ఉగాది మహోత్సవాలలో కన్నడ,మహారాష్ట్ర భక్తులతో పాటు ఇతర దేశంలోని ఇతర రాష్ట్రాల భక్తులు మొత్తం 30 రోజులలో భక్తులు కానుకల రూపంలో లభించాయి. శనివారం ఉభయ, పరివార ఆలయాల హుండీ లెక్కింపు నిర్వహించారు. చంద్రవతి కల్యాణ మండపంలో పకడ్బందీగా ఈ లెక్కింపు నిర్వహించగా శ్రీశైలం మల్లన్న దేవస్థానానికి 7 కోట్ల 19 లక్షల 58 వేల 064 రూపాయల నగదు రాబడిగా లభించిందని దేవస్థానం ఈవో శ్రీనివాసరావు తెలిపారు. ఈ ఆదాయాన్ని గత 30 రోజులులో భక్తులు నగదును కానుకల రూపంలో సమర్పించారని ఈవో శ్రీనివాసరావు వెల్లడించారు. నగదుతో పాటు 122 గ్రాముల 200 మిల్లి గ్రాములు బంగారం,వెండి 6 కేజీల 550 గ్రాములు లభించగా 624 యుఎస్ఏ డాలర్లు,210 యు.ఎ.ఇ దిర్హమ్స్,6 సౌదీరియాల్స్,10 సింగపూర్ డాలర్లు,20 ఇంగ్లాండు పౌండ్స్,14 మలేషియా రింగిట్స్ ,25 ఆస్ట్రేలియా డాలర్లు,70 యూరోలు,1 కువైట్ దినార్,60 కెనడా డాలర్లు,20 న్యూజిలాండ్ డాలర్లను స్వామివారికి కానుకగా సమర్పించుకున్నారు. పటిష్టమైన నిఘా నేత్రాల మధ్య ఆలయ ఈవో శ్రీనివాసరావు,-ట్రస్ట్ బోర్డ్ సభ్యుల ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు జరగగా లెక్కింపులో దేవస్థానం అన్ని విభాగాల అధికారులు,సిబ్బంది,శివసేవకులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రతిరోజూ పండుగే..



**ఏలూరు:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో రాష్ట్రంలో ప్రతిరోజూ పండుగ వాతావరణం కనిపిస్తోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం ఏలూరు జిల్లా నూజివీడులో స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. మరో మంత్రి కొలుసు పార్థసారథితో కలిసి విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆమె ప్రసంగించారు. బ్రిటీషర్ల దాష్టీకాలను ఎదిరించి మొట్టమొదటి స్వాతంత్ర్య పోరాటం చేసిన రేనాటి వీరుడు వడ్డే ఓబన్న అని మంత్రి సవిత కొనియాడారు. ఆయన త్యాగాలను ముందటి తరాలకు తెలియజేయాలనే సంకల్పంతోనే సీఎం చంద్రబాబు ఓబన్న జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించి, అధికారికంగా నిర్వహించేలా శాశ్వత జీవో జారీ చేశారని గుర్తుచేశారు. నూజివీడులో ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించడం గర్వకారణమని పేర్కొన్నారు.

**బీసీలకు ఆర్థిక, రాజకీయ గుర్తింపు**

బీసీలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదేనని మంత్రి సవిత స్పష్టం చేశారు. "బీసీ రక్షణ చట్టం తుది ముసాయిదా సిద్ధమైంది, త్వరలోనే దీనికి తుది రూపునిచ్చి అమలు చేస్తాం. అలాగే ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తున్న ఎంఎస్ఎంఈ పార్కుల్లో బీసీలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాం" అని వెల్లడించారు. చంద్రబాబు కేబినెట్‌లో ఎనిమిది మంది బీసీలకు కీలక శాఖలు అప్పగించారని, కేంద్రంలోనూ రామ్మోహన్ నాయుడికి అవకాశం కల్పించి బీసీల పట్ల తమకున్న చిత్తశుద్ధిని నిరూపించుకున్నారని తెలిపారు. వడ్డెర్ల సామాజిక వర్గానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి భరోసా ఇచ్చారు. మైనింగ్ లీజుల్లో ఇప్పటికే 15 శాతం రాయితీ కల్పించామని, గత ప్రభుత్వం రద్దు చేసిన మైనింగ్ లీజు రిజర్వేషన్ల అంశంపై దృష్టి పెట్టామని చెప్పారు. వడ్డెర్లను ఎస్టీ జాబితాలో చేర్చే విషయమై ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి సానుకూల నిర్ణయం వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**జగన్ హయాంలో బీసీల హక్కుల కాలరాత**

గత ప్రభుత్వ హయాంలో బీసీల హక్కులు పూర్తిగా భూస్థాపితమయ్యాయని మంత్రి సవిత మండిపడ్డారు. "మెగా డీఎస్సీ నిర్వహించి మంత్రి లోకేశ్ నిరుద్యోగుల్లో ఆశలు నింపారు. చంద్రబాబు మహిళా పక్షపాతిగా దీపం-2, తల్లికి వందనం వంటి పథకాలు అమలు చేస్తుంటే.. జగన్ మాత్రం ఆస్తుల కోసం కన్నతల్లిని, చెల్లిని కోర్టుకు ఈడ్చిన వ్యక్తి" అని ధ్వజమెత్తారు. ముందుగా నూజివీడు చేరుకున్న మంత్రి సవితకు కూటమి శ్రేణులు గజమాలతో ఘన స్వాగతం పలికాయి. ఈ కార్యక్రమంలో వడ్డెర్ల కార్పొరేషన్ చైర్మన్ ఎం. ఈశ్వరరావు, వివిధ సంఘాల ప్రతినిధులు మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేవుడికి, కన్నతల్లికి జగన్ గౌరవం ఇవ్వరు

- ఎంపీ కలిశెట్టి ధ్వజం
- ఐదేళ్లలో ఉత్తరాంధ్రను 'ఉత్తుత్తి ఆంధ్ర'గా మార్చారు
- తల్లి, చెల్లిని రోడ్డున పడేసిన వ్యక్తి సమాజానికి ప్రమాదకరం
- రూ.1.05 లక్షల కోట్లతో ఉత్తరాంధ్రకు మణిహారంగా 'ఆర్సెలార్ మిట్టల్'



అమరావతి: వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై విజయనగరం టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆదివారం అమరావతిలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జగన్ పాలనలో జరిగిన అరాచకాలను, ఉత్తరాంధ్రకు జరిగిన అన్యాయాన్ని ఎండగట్టారు. జగన్ రెడ్డికి దేవుడు అన్నా, కన్నతల్లి అన్నా, వ్యవస్థలన్నా కనీస గౌరవం లేదని ఆయన మండిపడ్డారు. సొంత తల్లి విజయమ్మను, చెల్లెళ్లు షర్మిల, సునీతలను జగన్ దారుణంగా మోసం చేశారని కలిశెట్టి ఆరోపించారు. "తల్లిని, చెల్లిని ఎరగా చూపి ఎన్నికల్లో లబ్ధి పొంది.. తీరా అధికారం దక్కాక వారిని రోడ్డున పడేశారు. సొంత పత్రికలో కన్నతల్లిపైనే అసత్య వార్తలు రాయించడం, సోషల్ మీడియా సైకోలతో ఆమెను అవమానించడం జగన్ దిగజారుడుతనానికి నిదర్శనం. కుటుంబం పట్ల కనికరం లేని వ్యక్తి నాయకుడిగా ఎలా రాణిస్తారు?" అని ఆయన ప్రశ్నించారు. బాధితులు ఎవరైనా, వారు విజయమ్మ అయినా సరే.. న్యాయం కోసం పోరాడితే తమ ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

– ఉత్తరాంధ్ర ద్రోహిగా జగన్

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఉత్తరాంధ్ర వనరులను దోచుకున్నారని, అభివృద్ధిని అడ్డుకుని ఆ ప్రాంతాన్ని 'ఉత్తుత్తి ఆంధ్ర'గా మార్చారని కలిశెట్టి ధ్వజమెత్తారు. తిరుమల లడ్డూను అపవిత్రం చేయడం ద్వారా హిందూ ధర్మానికి మహాపాపం చుట్టబెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ లాంటి వ్యక్తి సమాజానికి ప్రమాదకరమని, ఆయన్ని సంఘ బహిష్కరణ చేయాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలల్లోనే ఉత్తరాంధ్ర ముఖచిత్రం మారుతోందని ఎంపీ తెలిపారు. ముఖ్యంగా రూ.1.05 లక్షల కోట్లతో దేశంలోనే అతిపెద్ద గ్రీన్ ఫీల్డ్ స్టీల్ ప్లాంట్ 'ఆర్సెలార్ మిట్టల్' ఉత్తరాంధ్రకు రావడం ఒక మణిహారమని అభివర్ణించారు. 2029 కల్లా పూర్తి కానున్న ఈ ప్రాజెక్టు ద్వారా వేలాది మంది యువతకు ఉపాధి లభిస్తుందని చెప్పారు. అలాగే జూన్ నెల నుంచి భోగాపురం ఎయిర్‌పోర్టు నుంచి విమాన సర్వీసులు ప్రారంభం కానున్నాయని, కూటమి ప్రభుత్వం చెప్పినవే కాకుండా చెప్పని పనులను కూడా అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతోందని కలిశెట్టి అప్పలనాయుడు పేర్కొన్నారు.

# సైబర్ మాయగాళ్ల వలలో పోలవరం ఎమ్మెల్యే



**ఏలూరు**: సైబర్ నేరగాళ్లు సామాన్యులనే కాకుండా ప్రజాప్రతినిధులను సైతం వదలడం లేదు. తాజాగా ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకుని భారీగా నష్టపోయారు. కేవలం ఒకే ఒక్క క్లిక్‌తో ఆయన బ్యాంక్ ఖాతాలో ఉన్న లక్షల రూపాయలు క్షణాల్లో ఆవిరైపోయాయి. వివరాల్లోకి వెళితే.. ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మొబైల్‌కు ఆర్టీఏ చలానా పేరుతో ఒక మెసేజ్ వచ్చింది. ఆయన వాహనానికి సంబంధించి ట్రాఫిక్ చలానా పెండింగ్‌లో ఉందని, దానిని చెల్లించాల్సిందిగా కోరుతూ అందులో ఒక లింక్‌ను పంపారు. అది నిజమైన ప్రభుత్వ సందేశమేనని నమ్మిన ఎమ్మెల్యే, ఆ లింక్‌ను క్లిక్ చేశారు. అది వెంటనే ఒక మాల్వేర్ ఉన్న యాప్ డౌన్‌లోడ్‌కు దారితీసింది. లింక్ ఓపెన్ చేసిన కొద్దిసేపటికే జంగారెడ్డిగూడెంలోని ఇండస్ ఇండ్ బ్యాంక్ బ్రాంచ్‌లో ఉన్న ఆయన ఖాతా నుంచి ఏకంగా రూ.12 లక్షలు విత్‌డ్రా అయినట్లు మెసేజ్ వచ్చింది.

**షాక్‌కు గురైన ఎమ్మెల్యే..**

తన ఫోన్ హ్యాక్ అయిందని, నగదు మాయమైందని గుర్తించిన ఎమ్మెల్యే బాలరాజు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. వెంటనే అప్రమత్తమై ఆయన జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు దర్యాప్తు ముమ్మరం చేశారు. సైబర్ క్రిమినల్స్ ఐపీ అడ్రస్ ట్రాకింగ్, యాప్ డేటా విశ్లేషణ వంటి సాంకేతిక పద్ధతులను ఉపయోగించి నిందితులను పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఎమ్మెల్యే స్థాయి వ్యక్తులే ఇలాంటి మోసాలకు గురవుతుండటంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. గుర్తుతెలియని వ్యక్తులు పంపే లింక్‌లను, ముఖ్యంగా చలానాలు లేదా లాటరీల పేరుతో వచ్చే సందేశాలను క్లిక్ చేయవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఏదైనా అనుమానం వస్తే వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచిస్తున్నారు.

## ఏపీ డ్రైవర్‌పై కర్ణాటక
# బస్సు కండక్టర్ దాడి

**నంద్యాల:** శ్రీశైలం శిఖర చెక్ పోస్ట్ వద్ద కర్ణాటక బస్సు కండక్టర్, ప్రయాణీకులు రెచ్చిపోయారు. పీలేరు ఆర్టీసీ బస్సు డ్రైవర్ చాంద్ బాషాపై విచక్షణారహితంగా దాడి చేశారు. బాధిత డ్రైవర్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన ఏపీ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితులను అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు. ఏపీకి చెందిన పీలేరు ఆర్టీసు బస్సు, కర్ణాటకకు చెందిన ఓ బస్సు శ్రీశైలం శిఖరం చెక్ పోస్ట్ రోడ్డులో వెళ్తున్నాయి. అయితే, కర్ణాటక బస్సు వరుస క్రమంలో రాకపోవడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. దీంతో బస్సును ఎందుకు అడ్డదిడ్డంగా నడుపుతున్నారంటూ కర్ణాటక డ్రైవర్‌ని ఏపీ డ్రైవర్ చాంద్ బాషా ప్రశ్నించారు. ఈ విషయం కాస్తా వివాదానికి దారి తీసింది. ఇద్దరి మధ్య మాటల యుద్ధం జరిగింది. మధ్యలో కర్ణాటక బస్సు కండక్టర్, ఆ బస్సులోని కొంతమంది ప్రయాణికులు రెచ్చిపోయారు. చాంద్ బాషాని తమ బస్సులోకి బలవంతంగా ఎక్కించి దోర్నాల వరకూ దాడి చేస్తూ తీసుకెళ్లారు. విపరీతంగా కొట్టి అక్కడ వదిలిపెట్టారు. ఈ ఘటనతో నిర్ఘాంతపోయిన బాషా వెంటనే దోర్నాల పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే అలర్ట్ అయిన పోలీసులు బస్సును వెంబడించి మరీ వారిని పట్టుకున్నారు. కండక్టర్‌తోపాటు మరో ఇద్దరు ప్రయాణికులను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఆగని మృత్యు ఘోష!



**రాజమండ్రి:** రాజమండ్రిలో కల్తీ పాల ఘటన మళ్లీ విషాదాన్ని మిగిల్చింది. ఈ ఘటనలో చికిత్స పొందుతూ మరో వ్యక్తి మృతి చెందడంతో మృతుల సంఖ్య 16కు చేరింది. రాజమండ్రి రాజేంద్రనగర్ ప్రాంతానికి చెందిన పిచ్చుక నాగేశ్వరరావు (72) గత నెల 16న కల్తీ పాలు తాగి అస్వస్థతకు గురయ్యారు. నెల రోజులుగా స్థానిక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కిడ్నీలు దెబ్బతినడంతో ఆయన ప్రాణాలు కోల్పోయారు. గత ఫిబ్రవరి 16వ తేదీన రాజమండ్రిలో కల్తీ పాలు ఘటన చోటు చేసుకున్న విషయం తెలిసిందే. పాలలో ఇథిలీన్ గ్లైకాల్ అనే అత్యంత విషపూరిత రసాయనం కలిసినట్లు అధికారులు నిర్ధారించారు. కల్తీ పాల ఘటనలో మొత్తం 20 మంది అస్వస్థతకు గురవగా.. ఇప్పటివరకు 16 మంది మృతి చెందారు. ప్రస్తుతం ఇద్దరు చిన్నారులు సహా మరో వ్యక్తి ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు వైద్య ఆరోగ్యశాఖ విడుదల చేసిన హెల్త్ బులిటన్ లో వెల్లడించారు. ఇక ఇదే ఘటనలో బాధితుడైన 64 ఏళ్ల కొండబాబు కోలుకుని ఇంటికి చేరారు. ఈ విషాద ఘటన తూర్పుగోదావరి జిల్లాలో తీవ్ర కలకలం రేపుతోంది. కల్తీ పాలు తాగిన వారిలో అనూరియా, అక్యూట రీనల్ ఫెయిల్యూర్ తదితర లక్షణాలు కనిపించాయి. ఈ ఘటనకు కారణమైన పాల వ్యాపారి ఎ. గణేశ్వరరావును పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేశారు. అతడిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# పశ్చిమాసియాలో యుద్ధ జ్వాలలు

**డిమోనా అణు కేంద్రమే లక్ష్యంగా**
**విరుచుకుపడ్డ బాలిస్టిక్ మిస్సైళ్లు**
**ఇజ్రాయెల్ ఎయిర్ డిఫెన్స్‌ను**
**ఛేదించామని ఇరాన్ ప్రకటన**
**నతాంజ్ అణు కేంద్రంపై దాడికి**
**ప్రతీకారంగానే ఎటాక్స్**



**టెహ్రాన్:**

మిడిల్ ఈస్ట్ (పశ్చిమాసియా)లో యుద్ధం మరోసారి అత్యంత భీకర స్థాయికి చేరుకుంది. శనివారం ఇరాన్ లోని నతాంజ్ అణు కేంద్రంపై ఇజ్రాయెల్ జరిపిన దాడులకు ప్రతీకారంగా, ఇరాన్ ఆదివారం తెల్లవారుజామున ఇజ్రాయెల్‌లోని కీలక వ్యూహాత్మక ప్రాంతాలపై క్షిపణులతో విరుచుకుపడింది. ముఖ్యంగా ఇజ్రాయెల్ అణ్వాయుధ కార్యక్రమాలకు కేంద్రంగా భావించే 'డిమోనా' నగరాన్ని లక్ష్యంగా చేసుకుని ఇరాన్ బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించడంతో ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఇప్పటికే 4వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న బ్రిటిష్ ఇండియన్ ఐల్యాండ్ డీయాగో గార్సియాను టార్గెట్ చేసిన ఇరాన్.. ఇప్పుడు ఇజ్రాయెల్‌లోని కీలక స్థావరాలనూ కొట్టడంతో ప్రపంచ వ్యాప్తంగా ఆందోళన మొదలైంది. ఇప్పటికైతే డిమోనా అణు పరిశోధనా కేంద్రం నుంచి ఎలాంటి రేడియేషన్ లీకేజీ లేదని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ IAEA ప్రకటించింది. అయితే శనివారం (మార్చి 21) ఇరాన్‌లోని నతాంజ్ అణుకేంద్రంపై ఇజ్రాయెల్ దాడులకు ప్రతీకారంగానే ఈ ఎటాక్స్ చేశామని ఇరాన్ ప్రకటించింది. కావాలనే పూర్తిగా టార్గెట్ చేయలేదని.. తాము దెబ్బతీయాలనుకుంటే ఇజ్రాయెల్‌లోని కీలక అణు స్థావరాలను లేపేయగలమన్న సందేశం ఇస్తోంది. ఇజ్రాయెల్ నగరమైన డిమోనాపై శనివారం (మార్చి 21) ఇరాన్ భారీ క్షిపణి దాడి చేసింది. ఇజ్రాయెల్ అతిపెద్ద అణు విద్యుత్ కేంద్రం డిమోనాలోనే ఉంది. ఈ దాడి వల్ల నగరంలో తీవ్ర విధ్వంసం జరగ్గా, అనేక మంది గాయపడినట్లు సమాచారం. ఇరాన్ బాలిస్టిక్ క్షిపణి దాడి నుంచి వెలువడిన శకలాలు తగలడంతో దక్షిణ ఇజ్రాయెల్ నగరమైన డిమోనాలోని ఒక భవనం కూలిపోయింది. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ అగ్నిమాపక, సహాయక బృందాలు ధృవీకరించాయి. నగరంలోని 12 వేర్వేరు ప్రాంతాల్లో అత్యవసర బృందాలు మృతుల కోసం గాలిస్తున్నాయి. ప్రాథమిక కథనాల ప్రకారం, డిమోనాలో జరిగిన దాడిలో 20 మంది గాయపడ్డారు. ఒక క్లస్టర్ క్షిపణి, మరో బాలిస్టిక్ క్షిపణి ఆ ప్రాంతాన్ని తాకినట్లు సమాచారం. అయితే, భవనం నేరుగా తాకడం వల్ల కూలిందా లేక అడ్డగించిన క్షిపణుల శకలాల వల్ల కూలిందా అనేది స్పష్టంగా తెలియరాలేదు. అగ్నిమాపక, సహాయక బృందాలు ప్రభావిత ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపడుతున్నాయి. నెగెవ్ ఎడారిలోని డిమోనా నగరాన్ని పదేపదే లక్ష్యంగా చేసుకుని ఇరాన్ సాగిస్తున్న నిరంతర క్షిపణి దాడులలో భాగంగానే ఆ నగరంపై ఈ దాడులు జరిగాయి. ప్రాథమిక సైనిక అంచనాల ప్రకారం, డిమోనా తోపాటు చుట్టుపక్కల పట్టణాలలో సైరన్‌లు మోగడానికి కారణమైన ఇరాన్ క్షిపణిని బహుశా అడ్డుకున్నారు. అర్ధరాత్రి నుంచి ఇజ్రాయెల్‌పై ఇరాన్ జరిపిన ఐదవ దాడి ఇది. ఇరాన్ బాలిస్టిక్ క్షిపణి దాడి అనంతరం డిమోనాలోని సంఘటనా స్థలానికి వైద్య, సహాయక బృందాలు చేరుకున్నాయి. దక్షిణ ఇజ్రాయెల్‌పై జరిగిన దాడులు, ఉత్తర ఇజ్రాయెల్‌ను లక్ష్యంగా చేసుకుని లెబనాన్ నుండి హిజ్బుల్లా ప్రయోగించిన రాకెట్లతో ఏకకాలంలో జరిగాయి. దీంతో నహరియా చుట్టుపక్కల పశ్చిమ గలీలీ ప్రాంతంలో ఏకకాలంలో సైరన్‌లు మోగాయి. ఈ సంఘర్షణలో డిమోనాకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. ఈ నగరం షిమోన్ పెరెస్ నెగెవ్ అణు పరిశోధనా కేంద్రానికి సమీపంలో ఉంది. ఈ కేంద్రమే ఇజ్రాయెల్ అప్రకటిత అణ్వాయుధ కార్యక్రమానికి కేంద్రంగా బావిస్తారు. ఇజ్రాయెల్ అణ్వాయుధాల ఉనికి గురించి చాలా కాలంగా అస్పష్టమైన విధానాన్ని పాటిస్తోంది. వాటి ఉనికిని ధృవీకరించడం గానీ, ఖండించడం గానీ చేయడం లేదు. నెగెవ్‌లో ఉన్న ఈ కేంద్రం, వాయు రక్షణ వ్యవస్థచే రక్షించబడుతోంది. దేశంలోని అత్యంత సురక్షితమైన ప్రదేశాలలో ఒకటి. ఈ నెల మొదట్లో, ఇస్లామిక్ రిపబ్లిక్‌లో ఇజ్రాయెల్ – అమెరికా పాలన మార్పుకు ప్రయత్నిస్తే, డిమోనా అణు కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకుంటామని ఇరాన్ హెచ్చరించింది. ఈ పరిశోధనా కేంద్రాన్ని 1950వ దశకంలో ఫ్రెంచ్ సహాయంతో నిర్మించారు. ఇజ్రాయెల్ మొదట్లో చాలా సంవత్సరాల పాటు ఈ కేంద్రం సైనిక ప్రయోజనాన్ని దాచిపెట్టింది. ఒకానొక సమయంలో అమెరికా అధికారులకు ఇది ఒక వస్త్ర కర్మాగారం అని చెప్పింది.



## సముద్రంలో కుప్పకూలిన సైనిక హెలికాప్టర్

- **ఆరుగురు సిబ్బంది దుర్మరణం.. మరొకరు గల్లంతు**
- **సాంకేతిక లోపమే కారణమని ప్రాథమిక నిర్ధారణ**
- **గల్లంతైన వ్యక్తి కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు**
- **ఖతార్‌లో ఘోర ప్రమాదం**

**ఖతార్**: ఖతార్ దేశంలో ఆదివారం విషాదకర సంఘటన జరిగింది. ఆ దేశ రక్షణ శాఖకు చెందిన ఒక సైనిక హెలికాప్టర్ విధి నిర్వహణలో ఉండగా అకస్మాత్తుగా సముద్ర జలాల్లో కుప్పకూలింది. ఈ భీకర ప్రమాదంలో ఆరుగురు సైనిక సిబ్బంది ప్రాణాలు కోల్పోగా, మరొకరి ఆచూకీ లభ్యం కాలేదు. ఖతార్ రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం.. హెలికాప్టర్ గాలిలో ఉండగా అకస్మాత్తుగా సాంకేతిక లోపం తలెత్తింది. పైలట్లు పరిస్థితిని అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేసినప్పటికీ, హెలికాప్టర్ నియంత్రణ కోల్పోయి నేరుగా సముద్రంలో పడిపోయింది. ప్రమాద సమయంలో హెలికాప్టర్‌లో మొత్తం ఏడుగురు సిబ్బంది ఉన్నట్లు అధికారులు ధృవీకరించారు. ప్రమాదం జరిగిన వెంటనే రంగంలోకి దిగిన ఖతార్ కోస్ట్ గార్డ్, బోర్డర్ సెక్యూరిటీ మరియు అంతర్గత భద్రతా దళాల (లెఖ్వియా) ప్రత్యేక బృందాలు సహాయక చర్యలు చేపట్టాయి. సముద్ర గర్భం నుంచి ఇప్పటివరకు ఆరుగురి మృతదేహాలను వెలికితీశారు. గల్లంతైన ఏడో వ్యక్తి కోసం అధునాతన పరికరాలతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. మృతుల కుటుంబాలకు ఖతార్ ప్రభుత్వం ప్రగాఢ సానుభూతిని తెలియజేసింది. ఈ ప్రమాదానికి సంబంధించి మరిన్ని వివరాల కోసం ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించినట్లు సమాచారం.

## ట్రంప్ 48 గంటల డెడ్‌లైన్..

**ఏమాత్రం వెనక్కు తగ్గని ఇరాన్**
**శత్రువుల ఎఫ్-15 ఫైటర్ జెట్ కూల్చివేత!**
**డిమోనా దాడి తర్వాత పెరిగిన**
**అణు రేడియోధార్మికత.. ఆందోళనలో ఐఏఈఏ**

**టెహ్రాన్, మార్చి 22**: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు హోర్ముజ్ జలసంధి విషయంలో 48 గంటల డెడ్‌లైన్ విధించిన సంగతి తెలిసిందే. హోర్ముజ్ జలసంధిని 48 గంటల్లోగా పునరుద్ధరించాలని, లేదంటే ఇరాన్ విద్యుత్ కేంద్రాలను నేలమట్టం చేస్తామని ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు. అతిపెద్ద కేంద్రం నుంచే ఈ దాడులు మొదలవుతాయని ట్రంప్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన తన సొంత సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ది ట్రూత్'లో శనివారం ఓ పోస్టు పెట్టారు. ట్రంప్ అల్టిమేటం ఇచ్చినా ఇరాన్ మాత్రం కొంచెం కూడా వెనక్కు తగ్గటం లేదు.



**ఎఫ్ 15 ఫైటర్ జెట్‌ను కూల్చేశాం**: ఇరాన్ ట్రంప్ వార్నింగ్ వేళ ఇరాన్ ఓ కీలక ప్రకటన చేసింది. హోర్ముజ్ ఐల్యాండ్‌లో శత్రువులకు సంబంధించిన ఎఫ్ 15 ఫైటర్ జెట్‌ను కూల్చేశామని తెలిపింది. టెహ్రాన్ టైమ్స్ ఇందుకు సంబంధించిన ఓ వీడియోను ఎక్స్ ఖాతాలో విడుదల చేసింది. 29 సెకన్ల ఆ వీడియోలో ఇరాన్ దళాలు హోర్ముజ్ ఐల్యాండ్‌పై ఎఫ్ 15 ఫైటర్ జెట్‌ను గుర్తించి పేల్చివేసిన దృశ్యాలు ఉన్నాయి. అయితే, ఆ ఫైటర్ జెట్ అమెరికాకు చెందినదా లేదా ఇజ్రాయెల్‌కు చెందినదా అన్నది తెలియరాలేదు. ఇరాన్ కూడా దీనిపై క్లారిటీ ఇవ్వలేదు.

**మరింత పెరిగిన ఉద్రిక్తతలు**

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. డిమోనా అణు పరిశోధనా కేంద్రం లక్ష్యంగా ఇరాన్ దాడులు చేసింది. డిమోనా ప్రాంతంలో ఇజ్రాయెల్ అణుబాంబులు ఉన్నట్లు అనుమానాలు వ్యక్తంzవుతున్నాయి. ఇరాన్ దాడి తర్వాత అణు రేడియోధార్మికత ఎక్కువైందని ఐఏఈఏ ప్రకటించింది. ఇరాన్ దాడులతో ఇజ్రాయెల్ రగిలిపోతోంది. ఇరాన్ భారీ మూల్యం చెల్లించుకోకతప్పదని ఐడీఎఫ్ హెచ్చరించింది. ఈ నేపథ్యంలోనే టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ దళాలు విరుచుకుపడుతున్నాయి. ఇరాన్ సైనిక స్థావరాలే లక్ష్యంగా క్షిపణుల వర్షం కురిపిస్తున్నాయి.

# ప్రధాని మోదీ సరికొత్త చరిత్ర: అత్యధిక కాలం ప్రభుత్వాధినేతగా రికార్డు!

**పవన్ కుమార్ చామ్లింగ్ రికార్డును**
**అధిగమించిన నరేంద్ర మోదీ**
**సీఎంగా, ప్రధానిగా 8,931**
**పనిదినాలు పూర్తి**
**మోదీ అంకితభావానికి ఇది**
**నిదర్శనమన్న మంత్రి లోకేష్**



**న్యూఢిల్లీ:**

భారత రాజకీయ యవనికపై ప్రధాని నరేంద్ర మోదీ మరో అరుదైన మైలురాయిని అధిగమించారు. దేశ చరిత్రలోనే అత్యధిక కాలం పాటు ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా, దేశానికి ప్రధానమంత్రిగా (ప్రభుత్వాధినేత హోదాలో) సేవలు అందించిన నాయకుడిగా ఆయన సరికొత్త రికార్డు సృష్టించారు. ఇప్పటివరకు సిక్కిం మాజీ ముఖ్యమంత్రి పవన్ కుమార్ చామ్లింగ్ పేరిట ఉన్న సుదీర్ఘకాల రికార్డును మోదీ ఆదివారం (మార్చి 22, 2026) నాటికి అధిగమించారు.

### చామ్లింగ్ రికార్డు బద్దలు

సిక్కిం సీఎంగా పవన్ కుమార్ చామ్లింగ్ మొత్తం 8,930 రోజుల పాటు బాధ్యతలు నిర్వహించి రికార్డు సృష్టించారు. అయితే, నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా, అటుపై భారత ప్రధానిగా కలిపి నేటికి 8,931 పనిదినాలను పూర్తి చేసుకున్నారు. దీంతో దేశంలో అత్యధిక కాలం ప్రభుత్వాధినేతగా ఉన్న వ్యక్తిగా ఆయన చరిత్రకెక్కారు. 2001 అక్టోబర్ 7న గుజరాత్ సీఎంగా ప్రస్థానాన్ని ప్రారంభించిన ఆయన, నేటికీ నిరంతరాయంగా పాలనా పగ్గాలను చేపడుతూనే ఉండటం విశేషం.

### అభినందనల జల్లు

ప్రధాని సాధించిన ఈ చారిత్రాత్మక ఘనతపై దేశవ్యాప్తంగా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఏపీ ఐటీ శాఖ మంత్రి లోకేష్ ఈ సందర్భంగా ప్రధాని మోదీకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. "దేశ చరిత్రలోనే అత్యధిక కాలం ప్రభుత్వాధినేతగా సేవలు అందించడం సామాన్యమైన విషయం కాదు. ఇది ఆయన పట్టుదల, ప్రజల పట్ల ఉన్న అంకితభావానికి నిదర్శనం. మోదీ తీసుకున్న సాహసోపేత నిర్ణయాలు దేశాన్ని అభివృద్ధి పథంలో బలంగా నిలబెట్టాయి" అని లోకేష్ పేర్కొన్నారు.

### వరుస విజయాలతో ప్రస్థానం

గుజరాత్ సీఎంగా వరుసగా నాలుగు సార్లు గెలుపొందిన మోదీ, 2014లో జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఆ తర్వాత 2014, 2019, 2024 లోక్‌సభ ఎన్నికల్లో వరుస విజయాలు సాధించి మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. సుమారు 25 ఏళ్లుగా నిరంతరాయంగా పాలనలో ఉంటూ, దేశాభివృద్ధి కోసం ఆయన చేస్తున్న కృషిని విశ్లేషకులు కొనియాడుతున్నారు.

## ట్రంప్ ఆరోగ్యంపై ఆందోళన

**విమానం దిగుతూ తడబడటంతో మొదలైన చర్చ!**
**ఎయిర్‌ఫోర్స్ వన్ మెట్లు దిగుతూ ఇబ్బంది పడ్డ**
**అమెరికా అధ్యక్షుడు**

**ఢిల్లీ:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోగ్య పరిస్థితిపై మరోసారి అంతర్జాతీయ స్థాయిలో చర్చ మొదలైంది. తాజాగా ఆయన ప్రయాణిస్తున్న అధికారిక విమానం 'ఎయిర్‌ఫోర్స్ వన్' నుంచి దిగుతున్న సమయంలో జరిగిన కొన్ని పరిణామాలు ఈ సందేహాలకు కారణమయ్యాయి. శనివారం ఉదయం ఫ్లోరిడా చేరుకున్న ట్రంప్, విమానం మెట్లు దిగుతున్నప్పుడు తడబడటం గమనార్హం. ఫ్లోరిడాలో విమానం దిగుతున్న సమయంలో ట్రంప్ రెయిలింగ్‌ను గట్టిగా పట్టుకుని, అత్యంత జాగ్రత్తగా, నెమ్మదిగా అడుగులు వేయడం కెమెరాలకు చిక్కింది. మధ్యలో ఆగుతూ, అడుగు తడబడుతూ ఆయన కిందకు దిగారు. దీనికి సరిగ్గా ఒక రోజు ముందు శుక్రవారం జరిగిన మరో కార్యక్రమంలో ఆయన కుర్చీలో కూర్చునేందుకు కూడా ఇబ్బంది పడటం కనిపించింది. ఈ రెండు వీడియోలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ కావడంతో నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. ట్రంప్ వయసు రీత్యా ఆయన అనారోగ్యంతో ఉన్నారని కొందరు నెటిజన్లు నెగిటివ్ కామెంట్లు చేస్తుండగా, సుదీర్ఘ ప్రయాణాలు మరియు పని ఒత్తిడి వల్ల అలసిపోయి ఉండవచ్చని, ఇది సాధారణ విషయమేనని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. గతంలో కూడా ట్రంప్ నడక, ప్రసంగం తీరుపై పలుమార్లు విమర్శలు వచ్చాయి.అయితే, ఈ వార్తలను వైట్‌హౌస్ వర్గాలు ఎప్పటికప్పుడు కొట్టిపారేస్తున్నాయి.

అధ్యక్షుడు పూర్తి ఆరోగ్యంతో ఉన్నారని, ఆయన పనితీరులో ఎలాంటి మార్పు లేదని స్పష్టం చేస్తున్నాయి. స్వయంగా ట్రంప్ కూడా తాను శారీరకంగా, మానసికగా ఎంతో ధృడంగా ఉన్నానని పలు సందర్భాల్లో ప్రకటించారు. అయినప్పటికీ, తాజా దృశ్యాలు ఆయన ప్రత్యర్థులకు రాజకీయంగా విమర్శలు చేసేందుకు అవకాశాన్ని ఇచ్చాయి.

# ఓటర్లకు 'ఈసీ' బంపర్ ఆఫర్

**పోలింగ్ కేంద్రాల వద్ద కార్పొరేట్ స్థాయి వసతులు!**
**ఐదు రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో భారత**
**ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు**
**2.18 లక్షల కేంద్రాల్లో 'అష్యూర్డ్ మినిమమ్**
**ఫెసిలిటీస్' అమలు**
**ఎండ దెబ్బ తగలకుండా నీడ, తాగునీరు..**
**మొబైల్స్ భద్రతకు ప్రత్యేక కౌంటర్లు**

**న్యూఢిల్లీ:** వచ్చే నెలలో జరగనున్న ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల కోసం భారత ఎన్నికల సంఘం ముందెన్నడూ లేని విధంగా భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఓటింగ్ శాతాన్ని పెంచడమే లక్ష్యంగా, ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దేశవ్యాప్తంగా ఉన్న 2,18,807 పోలింగ్ కేంద్రాల్లో ప్రామాణిక వసతులు కల్పించాలని రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారులను ఆదేశించింది. ఓటర్లు ఓటు వేయడానికి వచ్చినప్పుడు వారికి ఆహ్లాదకరమైన అనుభూతిని అందించేందుకు 'అష్యూర్డ్ మినిమమ్ ఫెసిలిటీస్' పేరుతో కొత్త మార్గదర్శకాలను ఈసీ విడుదల చేసింది. దీని ప్రకారం ప్రతి పోలింగ్ కేంద్రంలోనూ సురక్షితమైన తాగునీరు, నీటి సదుపాయంతో కూడిన టాయిలెట్లు తప్పనిసరిగా ఉండాలి. వృద్ధులు మరియు దివ్యాంగుల సౌకర్యార్థం ప్రత్యేకంగా శాశ్వత ర్యాంపులను నిర్మించాలని ఈసీ స్పష్టం చేసింది. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఓటర్లు క్యూలో నిలబడాల్సిన అవసరం లేకుండా, వెయిటింగ్ ఏరియాలో తగినంత నీడ ఉండేలా చూడటంతో పాటు నిర్ణీత దూరంలో కూర్చోవడానికి బెంచీలను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. పోలింగ్ కేంద్రం లోపలికి మొబైల్ ఫోన్లకు అనుమతి లేనందున, ఓటర్లు తమ ఫోన్లను సురక్షితంగా భద్రపరిచేందుకు బయట ప్రత్యేక కౌంటర్లు కూడా అందుబాటులో ఉండనున్నాయి. ఓటర్లు తమ పేరు లేదా సీరియల్ నంబర్ వెతుక్కోవడంలో పడే కష్టాలను తొలగించడానికి ప్రతి కేంద్రం వద్ద 'ఓటర్ అసిస్టెన్స్ బూత్' ఏర్పాటు చేస్తారు. ఇక్కడ ఉండే బూత్ లెవల్ ఆఫీసర్లు ఓటర్లకు అవసరమైన అన్ని వివరాలను తక్షణమే అందిస్తారు. ఓటింగ్ ప్రక్రియను మరింత సులభతరం చేసేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద నాలుగు రకాల ప్రామాణిక పోస్టర్లను ప్రదర్శించనున్నారు. వీటిలో పోలింగ్ కేంద్రం పూర్తి వివరాలు, పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితా, ఓటర్లు చేయదగినవి మరియు చేయకూడని పనులు మరియు ఓటు వేయడానికి అనుమతించే గుర్తింపు కార్డుల వివరాలు




ఉంటాయి. ఎన్నికల సంఘం తీసుకున్న ఈ నిర్ణయాలతో సామాన్య ఓటర్లకు ఎంతో మేలు చేకూరనుంది.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
అమరావతి
ఎన్టీఆర్ | కృష్ణా | గుంటూరు
పల్నాడు | బాపట్ల | ప్రకాశం
ఆదివారం 23 మార్చి 2026


## గ్యాస్ బుక్ చేసుకున్న వారికి
# 3 నుంచి 8రోజుల్లోపు డెలివరీ

**నరసరావుపేట, మార్చి 22 ( మనసులో మా):** ప్రస్తుతము అమెరికా, ఇజ్రాయిల్ మరియు ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధ వాతావరణము దృష్ట్యా దేశవ్యాప్తంగా గ్యాస్ కొరత ఏర్పడిన నేపథ్యం లో జిల్లాలోని ఎల్‌పిజి వినియోగదారులకు గృహ అవసరముల నిమిత్తం (డొమెస్టిక్ ) గ్యాస్ సిలిండర్ నమోదు చేసుకున్నవారికి మూడు రోజుల నుండి ఎనిమిది రోజుల లోపు డెలివరీ చేయడం జరుగుతుందని పౌర శాఖ అధికారులు తెలియజేశారు. ఎల్‌పిజి వినియోగదారులు అవసరం మేరకు మాత్రమే సిలిండర్లు బుక్ చేసుకోవాలని సూచించారు. అనవసరపు ఆందోళనలకు లోనై అవసరం లేకున్ననూ సిలిండర్లను బుక్ చేయవద్దని కోరారు. పట్టణాలలో 25 రోజులు, గ్రామాలలో 45 రోజుల కాల వ్యవధి దాటిన తర్వాత మాత్రమే తదుపరి సిలిండరు బుక్ చేసుకొనుటకు అవకాశము ఉంటుందన్నారు. జిల్లాలోని ఎల్‌పిజి ఏజెన్సీల యొక్క డెలివరీ బాయ్ బ్లాకు లో ఎక్కువ ధరలకు డొమెస్టిక్ సిలిండర్లను విక్రయించినా, డొమెస్టిక్ సిలిండర్లలోని గ్యాస్ ను కమర్షియల్ సిలిండర్ల లోకి రీ-ఫిల్లింగ్ చేసినా సదరు సమాచారమును కంట్రోల్ రూమ్ (టోల్ ఫ్రీ) నెం. 08647-252999 కు తెలియపరచవలెను. జిల్లాలో కమర్షియల్ సిలిండర్లు కూడా డెలివరీ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. కావున వ్యాపారస్తులు సదరు విషయాన్ని గ్రహించి ఙశీఎవర్‌ఙ సిలిండర్లను కమర్షియల్ కు వాడవద్దని, డొమెస్టిక్ సిలిండర్ను వాడవద్దని అధికారులు సూచించారు.

# పార్టీలు కుల పునాదులపైనే నడుస్తున్నాయా..!?



## కమ్మ,కాపు,రెడ్డి మధ్యనే ఆధిపత్య పోరు

- కులం, డబ్బు ఉంటే చాలు పదవులు వెతుక్కుంటూ వస్తాయన్న భావన
- వార్డు పదవి దగ్గర నుంచి అసెంబ్లీ సీట్ల వరకు ఇదే స్టాటజి
- కుల కుంపటితో రాజకీయాలు నడుపుతోన్న పార్టీలు
- అధినేత ఏ కులం అయితే ఆ పార్టీ కూడా అదే కులమా..!
- దశాబ్దాలుగా పార్టీలో సేవ చేస్తున్న బడుగుల పరిస్థితి ఏమిటీ..?
- కుల రాజకీయాలు ఎల్లకాలం సాగవంటోన్న విశ్లేషకులు



**అమరావతి,పొలిటికల్ బ్యూరో (మనసులో మాట)..** భారత రాజకీయ వ్యవస్థ కులాల కుంపటితో కొట్టుమిట్టాడుతోంది. వ్యవస్థలోని లోపాలను సరిచేసుకుంటూ పాలన సాగించాల్సిన రాజకీయ పార్టీలు కుల సమీకరణం మీద నడుస్తున్నాయి. ఆ పార్టీ ఈ పార్టీ అన్న తేడా లేకుండా అన్నీ పార్టీలు కుల రాజకీయాలను ప్రోత్సహిస్తూనే ఉన్నాయి. డబ్బు,కులం ఉంటే చాలు వార్డు పదవి నుంచి అసెంబ్లీ సీట్ల వరకు అదే స్టాటజీని అమలు పరుస్తున్నారు. ముఖ్యంగా కమ్మ,కాపు,రెడ్డి సామాజిక వర్గాలపైనే రాజకీయం నడుస్తోందన్న బావన వ్యక్తమవుతోంది. ప్రధాన పార్టీల అధినేతలు ఏ సామాజిక వర్గంకు సంబంధించిన వారైతే పార్టీ కూడా అదే దృక్పధంతో ముందుకు సాగుతోందనడంలో ఏ మాత్రం సందేహం లేదు. కొన్ని పార్టీలు మత చాందసవాదంతో ముందుకు నడిస్తే ..మరి కొన్న పార్టీలు సామాజిక సమీకరణాలతో ముందుకు నడుస్తున్నాయి. ఉత్తరప్రదేశ్ లో కుల రాజకీయం ఏ విధంగా నడుస్తుందో ఆ జాడ్యం ఆంధ్రప్రదేశ్ కూడా వచ్చిందనటంలో ఏ మాత్రం సందేహం లేదు.స్వాతంత్ర్యం సిద్ధించి 87 ఏళ్ళు కావస్తున్నా కులాల రాజకీయం నడుస్తూనే ఉంది.భారతదేశం శాస్త్ర సాంకేతిక రంగాలలో దూసుకుపోతున్నా తన వెంట కులం అనే కుంపటిని తెచ్చుకుంటూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతోన్న కుల రాజకీయాలు భౌవిష్యత్తు లో ఎటు వైపు తీసుకెళతాయోనన్న భావన మేధావులలో వ్యక్తమవుతోంది. చివరకు ఆ దేవదేవుడు తిరుపతి వెంకన్న ను సైతం కులాల కుంపటిలోకి లాగుతున్నారన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రజాపక్షం వైపు ఉండాల్సిన పత్రికలు సైతం పార్టీల గడపలు తొక్కుతున్నాయి.మేధావుల వర్గంలో ఉన్న కొందరు జర్నలిస్టులు సైతం కులాల కుంపటిలో కొట్టుమిట్టాడుతున్నారంటే రాజకీయ పరిస్థితులు ఏ విధంగా మారుతున్నాయో అర్ధం చేసుకోవచ్చు. చివరికి తెలుగు వారికి ముఖ్య పండుగలుగా భావిస్తోన్న దసరా, దీపావళి, సంక్రాంతిని లాంటి పండుగలను కూడా ఈ కులాలే చేసుకోవాలన్న భావనకు తీసుకొస్తారమో..అన్న ఆందోళన సీనియర్ రాజకీయ వేత్తలలో కలుగుతోంది. ఇదిలావుండగా రాష్ట్రంలో రోజురోజుకు చోటు చేసుకుంటున్న పరిణామాలు రెండు లేక మూడు పార్టీల మధ్య జరుగుతోంది.

**విభజిత ఆంధ్రలో కాపు, ఎస్సీలే అధికం:**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రెడ్డి సామాజిక వర్గం అధికంగా ఉన్న నేపధ్యంలో వారికే ఎక్కువగా అవకాశాలు వచ్చేవి. పార్టీలు కూడా వారికే అధిక ప్రాధాన్య ఇస్తుండేవి.టిడిపి ఆవిర్భావంతో రెడ్డి సమాజిక వర్గం ఆధిపత్యం తగ్గిపోయి కమ్మ సామాజిక వర్గంకు అధికంగా అవకాశాలు వచ్చేవి. పార్టీలు కాదన్న ఇదే వాస్తవం.ఈ నేపథ్యంలో రాష్ట్రం విడిపోవడంతో కాపు సామాజిక వర్గం ఓట్లు అధికంగా ఉన్నాయి. సుమారు 26 శాతం, ఎస్సీలు కూడా 28 శాతం ఉన్నట్లు తెలుస్తోంది.కమ్మ 16 శాతం, రెడ్డి సామాజిక వర్గం 12 నుంచి 14 శాతం ఉన్న తెలుస్తోంది. అంటే రాజకీయంగా జనాభా ప్రాతిపదికన చూస్తే కాపులకే రాజ్యాధికారం చేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇది గమనించిన బీజేపి ఈ సారి పవన్‌కళ్యాన్ ముందు ఉంచి రాజకీయం చేసే అవకాశాలు ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.

**భౌవిష్యత్తు రాజకీయాలు కులాల కుంపటిలో నడుస్తాయా..?**
భౌవిష్యత్తు ఆంధ్ర రాజకీయాలు కులాల కుంపటిలో నడుస్తాయనడంలో ఏ మాత్రం సందేహం లేదని భావిస్తున్నారు. పార్టీ అధినేతలు ఏ కులం అయితే ఆ కులం పార్టీనీ సపోర్టు చేస్తోంది. మరి ఇతర కులాల పరిస్థితి ఏమిటి. వీరికి చట్ట సభలలో అవకాశాలు ఇవ్వకుండా పార్టీ అనుబంద సంఘాలు, కార్పోరేషన్, లేదా ఎంపిటిసీ, జెడ్‌పిటీసీ లాంటి ప్రాధాన్యత లేని పదవులకే పరిమితం చేస్తారన్న భావన కూడా వారిలో వ్యక్తమవుతోంది. అంటే ఎన్ని దశాబ్దాలు పార్టీని నమ్ముకుని ఉన్నా వారు పల్లకి మోసే బోయిలుగా ఉంటారనేది వాస్తవం ఇది బడుగు వర్గాలు తెలుసుకోవాల్సిన అంశం.

**కుల రాజకీయాలు ఎల్లకాలం సాగుతాయా..?**
ఈ కుల జాడ్యం రాజ్యమేలినంతకాలం కుల రాజకీయాలు నడుస్తూనే ఉంటాయి. బడుగులు ఈ విషయం గుర్తించినప్పుడు వారికి ఏమి కావాలన్న విషయంపై చర్చిస్తారు. ఫలితంగా వారికి అవకాశాలు వచ్చే అవకాశం ఉంది.

## వ్యాపారులకు డిఎస్ఓ వార్నింగ్
### గ్యాస్ సిలిండర్ల వాడకంలో అడ్డదారులు తొక్కితే జైలుకే



**పల్నాడు, మార్చి 22, (మనసులో మాట):** డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వ్యాపారాలకు వాడుతున్నారా? అయితే తస్మాత్ జాగ్రత్త! నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా సరఫరా అధికారి ప్రసాద్ గట్టి హెచ్చరికలు జారీ చేశారు.హోటళ్లు, టిఫిన్ సెంటర్లలో కమర్షియల్ సిలిండర్లకు బదులు గృహ అవసరాల డొమెస్టిక్ సిలిండర్లు వాడటం నేరమని ఆయన స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు ముమ్మరం చేశామని వెల్లడించారు.నిబంధనలు ఉల్లంఘించే వారిపై భారీ జరిమానాలు విధించడమే కాకుండా, క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు.

## రైతు సంతోషంగా ఉంటేనే
# రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది
### - ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



**పల్నాడు, మార్చి 22,( మనసులో మాట):** రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. పెదకూరపాడు నియోజకవర్గంలో సాగునీటి సరఫరా, కాలువల నిర్వహణ, లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల పనితీరుపై ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఇరిగేషన్ శాఖ అధికారులతో విస్తృత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్‌లు, సంబంధిత అధికారులు పాల్గొని ప్రస్తుత పరిస్థితులపై సమగ్రంగా చర్చించారు.నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సమయానికి సాగునీరు అందించడం ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి ఎకరాకు నీరు అందేలా క్రమబద్ధమైన పంపిణీ విధానం అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. కాలువల్లో పేరుకుపోయిన పూడిక వల్ల నీటి ప్రవాహం తగ్గిపోతున్న నేపథ్యంలో, పూడిక తొలగింపు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని తెలిపారు.

ప్రధాన కాలువలు, ఉపకాలువలు, డిస్ట్రిబ్యూటరీలు అన్నింటినీ శుభ్రపరచి నీటి ప్రవాహం సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముల పనితీరుపై ప్రత్యేకంగా దృష్టి సారించి పనిచేయని మోటార్లు, విద్యుత్ సమస్యలు, యాంత్రిక లోపాలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. అవసరమైన చోట మరమ్మతులు, ఆధునీకరణ పనులు చేపట్టి రైతులకు నిరంతర సాగునీటి సరఫరా ఉండేలా చూడాలని చెప్పారు.రైతుల అవసరాలు, పంటల పరిస్థితులు, నీటి లభ్యత వంటి అంశాలను పరిగణలోకి తీసుకుని ప్రణాళికాబద్ధంగా నీటి నిర్వహణ చేపట్టాలని తెలిపారు. సమన్వయంతో పనిచేసి గరిష్ట ప్రయోజనం రైతులకు అందించాలని సూచించారు. అలాగే, రైతుల నుంచి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించే విధంగా అధికారులు ఫీల్డ్ స్థాయిలో అందుబాటులో ఉండాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసేలా కృషి చేయాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.రైతుల అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోందని, రైతుల సంక్షేమానికి అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తెలిపారు.




### హామీ అమలు లో
# కూటమి ప్రభుత్వం విఫలం
**- శ్రమ దోపిడీకి పాల్పడుతోంది - సిఐటియు సంపూర్ణ మద్దతు**
**- పోరాటానికి సిద్ధం కండి - సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఏవి నాగేశ్వరరావు**

**అమరావతి, మార్చి 22, ( మనసులో మాట)..** కూటమి ప్రభుత్వం వచ్చి రెండేళ్లు గడుస్తున్నా కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు ఇచ్చిన హామీ నెరవేర్చలేదని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఏవి నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం విజయవాడ యూటీఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్స్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రథమ మహాసభ నిర్వహించారు. ఈ సమావేశానికి సింహాచలం అధ్యక్షత వహించారు. ఉద్యోగుల డిమాండ్స్ ను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వం ఇదే విధంగా వ్యవహరిస్తే పోరాటాలు చేయడం తప్పదన్నారు. యు పి హెచ్ సి ఉద్యోగులకు ఉద్యోగ భద్రత, హెచ్ ఆర్ పాలసీ మినిమం టైం స్కేల్, లీవ్ పాలసీ అమలు చేయకుండా ప్రభుత్వం తాత్సరం చేస్తుందన్నారు. హక్కుల సాధన కోసం యుపిహెచ్చి ఉద్యోగులకు సిఐటియు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందన్నారు. ప్రభుత్వం ఇలాగే వ్యవహరిస్తే ఐక్య పోరాటాలు చేసి హక్కులు సాధించుకుందాం అన్నారు. సిఐటియు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఏ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులు స్పందించి ఉద్యోగుల న్యాయమైన డిమాండ్స్ పరిష్కారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన ప్రతినిధులు పాల్గొన్నారు.

మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక KANCHARLA



# సామాజిక సమీకరణమా..!

# స్నేహబంధమా...!!

## రాజ్యసభ సీట్ల అభ్యర్థుల ఎంపికలో కొలిక్కిరాని వైనం

- కూటమిలో అంతర్గత వైరుధ్యం
- సీట్ల కోసం పార్టీల మారిన నేతలు
- రాజ్యసభ సీటు కోసం పట్టుబడుతున్న బిజెపి
- వెంకయ్య నాయుడు లా తమ ప్రాంత వాణి ని వినిపించే నేత కావాలి
- ఆంధ్రు లో అన్ని పార్టీలు బిజెపికి మద్దతు పలికేవే
- రాజకీయ స్నేహాల మధ్య నలుగుతున్న రాష్ట్ర ప్రయోజనాలు..!
- రాజ్యసభ సీట్ల భర్తీ కోసం మొదలైన కసరత్తు
- కూటమి పొత్తులో కొలిక్కి రాని అభ్యర్థుల ఎంపిక

**అమరావతి, పొలిటికల్ బ్యూరో ( మనసులో మాట)..** మరో రెండునెలల్లో ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే నాలుగు రాజ్యసభ సీట్ల భర్తీ కోసం కసరత్తు మొదలైన నేపథ్యంలో సామాజిక సమీకరణమా స్నేహబంధమా అన్న కోణంలో చర్చ జరుగుతుంది. కూటమి పార్టీలలో టిక్కెట్ ఆశిస్తున్న వారు ఎవరి ప్రయత్నాల్లో వాళ్ళు ఉన్నారు. రాజధాని సర్కిల్లో రోజుకో నాయకుడిని రాజ్యసభసభ్యుడిని చేసేస్తున్నారు , అసలు సమయానికి ఎవరు అనేది పార్టీల అధినేతలకు కూడా అర్థంకాని పరిస్థితిని రాజకీయ వాతావరణం తెచ్చి పెడుతోంది. కూటమి పొత్తులో ఉన్న పార్టీల మధ్య సీట్ల పంపకం తేలటం కొద్దిగా కష్టంగా మారింది. నాలుగు సీట్లలో లెక్క ప్రకారం మూడు తెలుగుదేశానికి, ఒకటి జనసేనకూ కేటాయించాల్సి ఉంది. బీజేపీ ఖచ్చితంగా ఒక సీటు కావాల్సిందే పట్టుపడుతున్నట్లు సమాచారం అందుతుంది . జాతీయపార్టీలతో పొత్తు ఉన్న ఏ రాష్ట్రంలోనైనా ఇదే పరిస్థితి. కూటమిప్రభుత్వం కొలువుదీరిన తర్వాత వైసీపీకి చెందిన ముగ్గురు రాజ్యసభసభ్యులుబీద మస్తాన్ రావు, మోపిదేవి వెంకటరమణ, ఆర్.కృష్ణయ్యలు రాజీనామా చేయటంతో ఏర్పడిన ఖాళీలలో జరిగిన ఉపఎన్నికలో, బీద మస్తాన్ రావు మరలా తెలుగుదేశంపార్టీలోకి రావటానికే రాజీనామా చేసి ఎన్నికయ్యారు. మోపిదేవి వెంకటరమణ టీడీపీలో చేరిన విషయం తెలిసిందే. అయితే ఆయన స్థానంలో సానా సతీష్ ఎన్నిక చేశారు. ఇక ఆర్.కృష్ణయ్య, రాజకీయంగా తన చిట్టచివరి మజిలీగా బీజేపీని కూడా అలరించటానికి వైసీపీకి రాజీనామా చేసి, బీజేపీలో చేరి ఉపఎన్నికలో మరలా ఎన్నికయ్యాడు. 2025లో విజయసాయిరెడ్డి రాజీనామా చేసిన స్థానం బీజేపీ ఖాతాలోకి చేరింది. ఇప్పుడు వస్తున్న నాలుగుస్థానాలలో ఒక సీటు జనసేనకు కేటాయించటం తప్పదు. అలా అని జనసేన కోసం బీజేపీ సర్దుబాటు చేసుకుంటుందా అనేది సందేహమే.? శాసనసభకు బీజేపీ ఎక్కువ సీట్ల కోసం పట్టుబట్టినప్పుడు పవన్ కళ్యాణ్ తన సీట్లను తగ్గించుకుని సర్దుకుపోయాడు. ఇప్పుడు సర్దుకుపోవటం టీడీపీ వంతు అవుతుందేమో అని టీడీపీ శ్రేణుల ఆందోళన. సీట్లు ఎవరు సర్దుబాటు చేసుకుంటారు, ఎవరు పట్టు పడతారు అనేది పక్కన పెడితే, ఆంధ్రప్రదేశ్ నుండి రాజ్యసభ సభ్యులు అంటే ఎవరికీ తెలియకుండా పోతున్నది. వైసీపీ హయాంలో ఆశావహులు అనేకమంది పార్టీలో ఆంధ్ర



బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్

ప్రాంతానికి చెందిన వారు ఉండగా, తెలంగాణ నుండి ఆర్.కృష్ణయ్యను రాజ్యసభకు పంపించారు. ఆయన ఆనాటికి, ఈనాటికి ఆంధ్ర ప్రాంత సమస్యల గురించి పెద్దగా మాట్లాడింది లేదు. ఆయన స్వార్థం కోసం తప్ప, కృష్ణయ్య ఎవరికీ ఉపయోగపడింది లేదు. అటువంటి కృష్ణయ్య బలాన్ని జగన్మోహన్ రెడ్డి కూడా అతిగానే అంచనా వేసినట్లున్నాడు, ఏకంగా రాజ్యసభకు పంపించాడు. బీజేపీకి ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతానికి అభ్యర్థులు కూడా లేరు కాబట్టి, రాజ్యసభలో బలం పెరిగితే చాలు అని అదే కృష్ణయ్యను రాజ్యసభకు పంపించింది. నవ్యాంధ్ర సమస్యల గురించి కృష్ణయ్య ఒక్కరోజు కూడా మాట్లాడిన దాఖలాలు లేవు. వైసీపీ హయాంలోనే మరో రాజ్యసభసభ్యుడు పరిమళ్ నత్వానీ. ఆయన పేరు తప్పు రాశామో, ఒప్పు రాశామో కూడా తెలియదు. ఆయన ఎవరో, ఏ రాష్ట్రమో రాష్ట్ర ప్రజలకు ఎవరికీ తెలియదు. చాలా రీసెర్చ్ చేసేవారికి ఆయన ముఖేష్ అంబానీ ఆంతరంగికుడు అని తెలుస్తుంది. ఆయనకైతే ఆంధ్రప్రదేశ్ గురించి తెలిసే అవకాశమే లేదు, సభలో ఎప్పుడూ ఆంధ్రప్రదేశ్ ఊసెత్తలేదు. ఈ దశలో రేపు రాబోయే సీట్లలో ఒకటి బీజేపీ తీసుకుంటే రాష్ట్ర ప్రయోజనాల గురించి మాట్లాడే ఒక గొంతుక తగ్గిపోతుంది. విభజిత ఆంధ్రప్రదేశ్ పది సంవత్సరాలు గడిచినా, రోజు గడవాలంటే అప్పు చేయక తప్పని పరిస్థితుల్లో ఉన్నది. ప్రాంతీయపార్టీల మాదిరిగా జాతీయపార్టీలు ఆయా ప్రాంతాలలో నెలకొని ఉన్న సమస్యల పట్ల శ్రద్ధ తీసుకోవు. బీజేపీ ఖాతాలోకి వెళ్ళే సీటు నుండి తమిళనాడు నుండో, మరో ప్రాంతం నుండో వారి పార్టీ ప్రయోజనాల కోసమో ఎవరో ఒకరిని పంపించుకుంటారు. దానివలన ఆంధ్రప్రదేశ్‌కు వీసమెత్తు మేలు జరిగే అవకాశం ఉండదు. ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీ తాను అధికారంలో ఉండే రాష్ట్రాల నుండి రాజ్యసభకు తన పాత కాపులనే పంపించుకుంటుంది కానీ, ఆయా రాష్ట్రాలలో అధికారం లేని రోజుల్లో పార్టీ కోసం కష్టపడే వారికి అవకాశం ఇవ్వదు. ఇప్పటికే టీడీపీ కూడా అధికారంలో లేని రోజుల్లో ప్రాణాలకు తెగించి పోరాడిన వారికి కాకుండా, రాజ్యసభకైనా వేరే పదవులకైనా అధిష్టానంతో స్నేహం చేయగలిగే శక్తి ఉన్నవారికే ప్రాధాన్యత ఇస్తున్నది అనే అపవాదును మోస్తున్నది. రాజ్యసభ సభ్యత్వం అంటే రాజకీయ పునరావాస కేంద్రంగా చూసే సాంప్రదాయాన్ని పక్కన పెట్టాలి. వెంకయ్య నాయుడు గారిలా తమ ప్రాంత వాణిని వినిపించగలిగే వారికి గౌరవప్రదంగా అప్పచెప్పే బాధ్యతగా చూస్తేనే రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతినకుండా ఉంటాయి. విశాఖ ఉక్కు పరిశ్రమను నిలబెట్టాలనే తాపత్రయం ఆంధ్రప్రదేశ్ నుండి వెళ్లిన భూపతిరాజు శ్రీనివాసవర్మకు ఉన్నంతగా వారి పార్టీకి లేదు. జాతీయపార్టీలతో పొత్తులో ఉండే ప్రధానమైన సమస్యలు ఇవి. జాతీయపార్టీలు కర్రపెత్తనం చేస్తూ ఉంటాయి. వారికి బలం ఉన్న రాష్ట్రాల నుండి రాజ్యసభకు పంపించుకోగలిగే అవకాశం ఉన్నప్పటికీ, అక్కడ వారి పార్టీ ప్రయోజనాలకు అనుగుణంగా నింపుకుంటారు. అందునా ఆంధ్రప్రదేశ్‌లో అన్ని పార్టీలు బీజేపీకి మద్దతు పలికే పార్టీలే. ప్రాంతీయ సమస్యలు తీర్చటంలో కూటమిప్రభుత్వం విఫలమైతే, బాధ్యత చంద్రబాబు నాయుడు తీసుకోవాల్సిందే కానీ మోదీకి అవసరం లేదు. టీడీపీ కాకపోతే వైసీపీ. వారికి ఏ పార్టీ అయినా ఒకటే. వారికి రాష్ట్ర ప్రయోజనాల కంటే వారి రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యత. ప్రస్తుతం నెలకొని ఉన్న ఆంధ్రప్రదేశ్ పరిస్థితుల రీత్యా, విభజన చట్టంలో ఉన్న హామీలను పోరాడి అయినా కేంద్రంతో అమలు చేయించటానికి పోరాడగలిగే వారే రాజ్యసభ సభ్యులుగా ఉండాలి. ఈ విషయంపై పార్టీలు కూడా పునరాలోచన చేయాలి. స్వప్రయోజనాల కంటే రాష్ట్ర ప్రయోజనాల ముఖ్యమైన భావించే నేతలని రాజ్యసభకు పంపించాలని మేధావులు భావిస్తున్నారు.



# లింకు రోడ్లకు మరమ్మత్తులు

**పల్నాడు, మార్చి 22, (మనసులో మాట):** నాగిరెడ్డి పాలెం గ్రామం నుండి గంగిరెడ్డిపాలెం, చౌవట పాపాయపాలెం గ్రామాలకు వెళ్లే లింకు రోడ్లుకు ఆదివారం మరమ్మతులు చేపట్టారు. భాష్యం ప్రవీణ్ కు మూడు గ్రామాల ప్రజలు విన్నవించుకోగా ఆయన ఆదేశాల మేరకు బెల్లంకొండ మండల కోర్ కమిటీ సభ్యులు వెన్నా సీతారామిరెడ్డి ఆధ్వర్యంలో లింకు రోడ్లకు మరమ్మత్తులు చేపట్టారు. ఈ సందర్భంగా వెన్నా సీతారామి రెడ్డి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం లో లింకు రోడ్లను, తారు రోడ్లను పట్టించుకున్న దాఖలాలు లేవని, కూటమి ప్రభుత్వంలో రోడ్లకు మహర్దశ పట్టిందని, ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు లింకు రోడ్లతో పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తెలియజేయడంతో ఆయన చొరవతో మూడు గ్రామాలకు సంబంధించిన లింకు రోడ్లు మరమ్మతులు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపాలెం గ్రామ పార్టీ అధ్యక్షుడు బద్దూరు వీరారెడ్డి, మాజీ ఎంపీటీసీ కిచ్చారెడ్డి, మాజీ సర్పంచ్ ఎర్రబద్దూరి వెంకటరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దాతృత్వం చాటుకున్న టిడిపి నేతలు



**పల్నాడు, మార్చి 22, (మనసులో మాట):** పెదకూరపాడు మండలంలోని గారపాడు గ్రామంలో మృతి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త సామల శ్రీనివాసరావు కుటుంబాన్ని పరామర్శించి వారికి మట్టి ఖర్చుల నిమిత్తం రూ 15,000 ఆర్థిక సహాయం అందించిన పెదకూరపాడు మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య,రూ 5000 మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఆర్తిమల్ల రమేష్,రూ 5000 పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు మక్కెన సాగర్ రూ 5000 ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ గుడిపూడి చిన్న రాజు పెదకూరపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు అంద్ర ప్రసాద్ పెదకూరపాడు మండల పార్టీ ఉపాధ్యక్షులు పెనుముచ్చు రమేష్ ,గారపాడు గ్రామ పార్టీ ప్రెసిడెంట్ పొదిలి కోటేశ్వరరావు హుస్సేనగరం గ్రామ నాయకులు నెల్లూరి మల్లికార్జునరావు , గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# కోళ్ళూరు ప్రసన్నాంజనేయ స్వామి వారి ఆలయ అభివృద్ధికి చందా



**పల్నాడు, మార్చి 22, (మనసులో మాట):** కోళ్ళూరు ప్రసన్నాంజనేయ స్వామి వారి ఆలయ అభివృద్ధి నిర్మాణానికి రూ 51,116 చందా ఇచ్చినట్లు ఆలయ ప్రధాన అర్చకులు బొర్రా అనంతా చార్యులు తెలిపారు. సత్తెనపల్లి వాస్తవ్యులు పచ్చిపులుసు సాయి సురేష్ ధర్మపత్ని భారతి వారి పిల్లలు ఆశ్రిత, బాల మనోజ్ స్వామివారికి యాభై ఒక్క వేల నూట పదహారు రూపాయలు చందాగా ఇచ్చారు.ఆలయ అభివృద్ధి లో దాతలు సహకారం మరువలేనిదని దేవాదాయశాఖ అధికారులు,ఆలయ కమిటీ అన్నారు.

# ప్రతి నీటి బొట్టూ ప్రాణాధారమే పొదుపు చేసి ప్రాణాలు నిలుపుకుందాం

## సేవ్ వాటర్ - సేవ్ లైఫ్

**తాడేపల్లి,మార్చి22, (మనసులో మాట):** తాడేపల్లి మండలం గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ స్వచ్ఛంద సంస్థ వారి చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ లో భాగంగా డోలస్ నగర్ ఏరియాలో ఉన్న బాలగంగాధర్ తిలక్ బాలల పార్లమెంట్ గ్రూప్ మీటింగ్ ఆదివారం ఏర్పాటు చేశారు.ప్రపంచ నీటి సంరక్షణ దినోత్సవం గురించి చైతన్యం కల్పించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ సిబ్బంది అత్తోట పోతురాజు మాట్లాడుతూ జీవకోటికి ప్రాణాధారం,రంగు, రుచి,వాసన లేని ప్రకృతి ప్రసాదిత ద్రవం నీరు భూమిపై 71% నీరు ఉన్నా, యోగ్యమైనది త్రాగటానికి ఉపయోగపడే నీరు కేవలం 1% లోపే ఉందని అలానే మానవ శరీరంలో సుమారు 60-70% నీరు ఉంటుందిని ఇది జీర్ణక్రియకు, శరీర ఉష్ణోగ్రత నియంత్రణకు, పోషకాల రవాణాకు అత్యంత నిత్యవసరం అని నీటిని పొదుపుగా వాడటం, కలుషితం కాకుండా చూడటం మన అందరి బాధ్యత అని
నీటి ప్రాముఖ్యత, ఉపయోగాలు గురించి వివరిస్తూ




జీవ మనుగడ,మానవుల, జంతువుల,మొక్కల ప్రాణాలకు నీరు అత్యంత ముఖ్యం అలానే ప్రతీరోజూ తగినంత నీరు తాగడం వల్ల మన శరీరంలోని వ్యర్థాలు బయటకు పోతాయి,చర్మం ఆరోగ్యంగా ఉంటుంది,కీళ్ల నొప్పులు తగ్గుతాయని వ్యవసాయం,పంటల సాగుకు, పారిశ్రామిక ఉత్పత్తికి నీరు వెన్నెముక అని మన దైనందిన జీవితంలో స్నానం, వంట,శుభ్రతకు నీరు చాలా అవసరం అని నీటి సంరక్షణ కొరకు వర్షపు నీటిని నిల్వ చేయడం భవిష్యత్ తరాల అవసరాలకు అత్యంత ముఖ్యం అని కుళాయిలు తెరిచి ఉంచకుండా నీటి వృథాను అరికట్టాలి అని,నీటి కాలుష్యాన్ని తగ్గించటానికి ప్రతీ ఒక్కరూ సహకరించాలన్నారు. భూమిపై జీవం నిలబడాలంటే నీటిని పొదుపు చేయడం, దాని విలువను గుర్తించడం చాలా ముఖ్యం అని ముఖ్యంగా మనమందరం పళ్ళు తోముకునేటప్పుడు, పెద్దలు షేవింగ్ చేసుకునేటప్పుడు, మహిళలు పాత్రలు కడిగేటప్పుడు అవసరం లేనప్పుడు కుళాయిని ఆపివేసే విధంగా, షవర్ కి బదులు బకెట్, మగ్గు ఉపయోగించడం ద్వారా చాలా నీటిని ఆదా చేయవచ్చు అని ఇంట్లో లీక్ అవుతున్న కుళాయిలు, పైపులను వెంటనే బాగు చేయించాలి లేదంటే ఇవి వందల లీటర్ల నీటిని వృథా చేస్తాయి అని, కూరగాయలు, పండ్లు కడగడానికి రన్నింగ్ వాటర్ బదులు బౌల్‌లో నీటిని ఉపయోగించడం వల్ల నీటిని పొదుపు చేయవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో బాల గంగాధర్ తిలక్ బాలల పార్లమెంట్ గ్రూప్ సభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఉగాది పురస్కారాలకు ఎంపికైన హెచ్ పి నాగరాజు



**పల్నాడు, మార్చి 22, (మనసులో మాట):** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని 2025 విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసులకు రాష్ట్ర ప్రభుత్వం సేవా పథకాలను ప్రకటించింది. అమరావతికి చెందిన హెడ్ కానిస్టేబుల్ నాగరాజు ఉత్త మ సేవా పథకానికి ఎంపికయ్యారు. ఎస్పీ చేతుల మీదుగా పురస్కారం అందుకొనున్నారని వారు తెలిపారు. నాగరాజుకి పలువురు సిబ్బంది అభినందనలు తెలిపారు.

## నక్కపల్లిలో అర్సెలార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన ఏర్పాట్లను

# మంత్రులుతో కలసి పరిశీలించిన అనకాపల్లి ఎం.పీ



**అనకాపల్లి టౌన్ , మార్చి 22 (మనసులో మాట) :** నక్కపల్లిలో ప్రతిష్టాత్మక అర్సెలార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన ఏర్పాట్లను రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సీఎం రమేష్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర హోమ్ మంత్రి వంగలపూడి అనిత ,గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ,ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి ,సీఎం టూర్ కోఆర్డినేటర్ సత్య నారాయణ రాజు ,ఏపీఐ ఐసీ చైర్మన్ మంతెన రామ రాజు , జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జేసీ శౌర్యమన్ పటేల్ , మారి టైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య తదిత రులతో కలిసి సభ స్థలాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీ లించారు. వేదికపై ఏర్పాట్లు, గ్యాలరీలో సదుపాయాలను సమీక్షించి పలు సూచనలు చేశారు. పనుల పురో గతిని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ క్రమ బద్ధీకరణ, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. శంకుస్థాపన కార్యక్ర మానికి కేంద్ర, రాష్ట్ర మంత్రులు, స్పీకర్, ఎమ్మె ల్యేలు మరియు భారీ సంఖ్యలో ప్రజలు హాజరుకానున్న నేపథ్యంలో భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు. భారీగా జన సమీకరణ జరిగే నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు



సమగ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ సీఎంరమేష్ మాట్లాడుతూ సుమారు రూ. 1.50 లక్షల కోట్ల భారీ పెట్టుబడితో ఏర్పడనున్న ఈ స్టీల్ ప్లాంట్ రాష్ట్ర అభివృద్ధికి మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. లక్ష మందికి ప్రత్యక్ష, పరోక్షంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలగనున్నాయని తెలిపారు. రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధిలో ఈ ప్రాజెక్ట్ కీలక భూమిక పోషించనుందని పేర్కొన్నారు.

## కంచర్ల మీడియా గ్రూప్ అధినేత, సినీనిర్మాత

# కంచర్ల అచ్చుతరావు దాతృత్వానికి అభినందనలు వెల్లువ

- గాయపడిన జర్నలిస్ట్ సతీష్ బాబు కు కంచర్ల ఆర్ధిక సహాయం అందజేత
- జర్నలిస్ట్ ల పట్ల అపద్బాంధవునిగా పేరొందిన కంచర్ల సేవాతత్వానికి సర్వత్రా ప్రశంసలు

**విశాఖపట్నం , మార్చి 22 (మనసులో మాట) :** జర్నలిస్టుల పట్ల అపారమైన సేవా తత్వం కలిగిన సినీ నిర్మాత, కంచర్ల మీడియా గ్రూప్ అధినేత కంచర్ల అచ్చుతరావు దాతృత్వానికి సర్వత్రా అభినంలను వ్యక్తమవుతున్నాయి. కష్ట కాలంలో జర్నలిస్టులకు అండగా నిలుస్తూ "ఆపద్బాంధవుడు"గా పేరొందిన కంచర్ల అచ్చుతరావు మాన వత్వాన్ని మరొకసారి చాటుకున్నట్టయ్యింది. ఇటీవల బైక్ ప్రమాదంలో గాయపడిన "ప్రజా సంక్షేమ బావుటా" దినపత్రిక ఎడిటర్ సతీష్ బాబు పరిస్థితి గురించి తెలుసుకున్న కంచర్ల వెంటనే స్పందించి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించి తన సహృదయాన్ని చాటుకున్నారు. జర్నలిస్టులు ఎదుర్కొనే ఇబ్బందుల పట్ల అండగా నిలవడం కంచర్ల అచ్చుతరావు ప్రత్యేకతగా నిలుస్తుంది. అపదలో ఉన్న జర్నలిస్ట్ లకు ఆర్థిక సహాయం అందించి ఉదారత చాటుకోవడం కంచర్ల నైజం.



కంచర్ల సేవాభావానికి జర్నలిస్టు వర్గాలు ప్రశంసలు కురిపిస్తున్నాయి. కాగా ఎటువంటి అత్యవసర సమయం లో నైనా తనున్ననే భరోసా కల్పిస్తూ వెంటనే స్పందించే కంచర్ల వంటి వారు ఉండటం జర్నలిస్ట్ లు అదృష్టంగా భావిస్తుంటారు. కష్టాల్లో ఉన్నవారికి చేయూతనిచ్చే కంచర్ల సేవలను పలువురు కొనియాడు తున్నారు. గతంలో కూడా సతీష్ బాబుకి యాక్సిడెంట్ అయినప్పుడు కూడా ఆర్థిక సహాయం అందించిన సందర్భాలు ఉన్నాయి. ఇలా అనేక మంది జర్నలిస్ట్ లను అదుకుంటూ దాతృత్వాన్ని చాటుకుంటున్న గొప్ప మనసున్న కంచర్ల అచ్యుతరావు కు సర్వత్రా అభినందనలు వ్యక్తమవుతున్నాయి.

# అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న హోం మంత్రి అనిత



**అనకాపల్లి ప్రతినిధి , మార్చి 22 (మనసులో మాట) :** ఉత్తరాంధ్ర భక్తుల ఇలవేల్పు, కోర్కెలు తీర్చే కొంగు బంగారుగా పేరుగాంచిన అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారిని ఆదివారం రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత దర్శించుకున్నారు. అమ్మవారి కొత్త అమావాస్య వార్షిక జాతర మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా రాష్ట్ర హోం మంత్రి అనిత, అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. హోం మంత్రి అనితకు ఆలయ అధికారులు, అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ తదితరులు ఘన స్వాగతం పలికారు. అమ్మవారి సన్నిధిలో దర్శనం అనంతరం అర్చకులు వేద ఆశీర్వచనం అందజేశారు. ఆలయ అధికారులు మంత్రి అనిత కు అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించి, తీర్థప్రసాదాలు సమర్పించారు. నెల రోజుల పాటు అత్యంత వైభవంగా జరుగుతున్న నూకాంబిక అమ్మవారి జాతరకు ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసింది. భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తుండగా, వారి సౌకర్యాల కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి అనిత క్యూ లైన్లో ఉన్న భక్తులతో మాట్లాడి, ఏర్పాట్లపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఛైర్మెన్ పీలా నాగశ్రీను, దేవాదాయ ధర్మదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ సుజాత, సహాయ కమిషనర్ ఈఓ వై. శ్రీధర్, ఏపీయుఎఫ్ డిసి ఛైర్మెన్, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మెన్, టిడిపి జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు, రాష్ట్ర గవర కార్పొరేషన్ ఛైర్మెన్ మళ్ళ సురేంద్ర, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి దాడి రత్నాకర్, ధర్మకర్తలు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక

- జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడి



**శ్రీకాకుళం , మార్చి 22 (మనసులో మాట) :** నేడు (సోమవారం ) ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ జిల్లా పరిషత్ లో నిర్వహించ బడుతుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నేరుగా పై కార్యక్రమములో లేదా ఆన్లైన్ లో Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీ దారుల అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం గూర్చి తెలుసుకోవాలంటే 1100 (డబల్ వన్ డబల్ జీరో)కి నేరుగా కాల్ చేయవచ్చుని వివరించారు. అర్జీదారులు గమనించి నేడు నిర్వహించే ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అమలగుడలో సీసీ రోడ్డు నిర్మాణం చేయాలి

**డుంబ్రిగుడ , మార్చి 22 (మనసులో మాట) :** సొవ్వా పంచాయతీ అమలగుడలో సీసీరోడ్డు నిర్మాణం చేయాలని మాజీ సర్పంచి సురేష్ డిమాండ్ చేశారు. సీపీఎం నాయకులతో ఆ గ్రామంలో సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీధిరోడ్డు లేక వర్షకాలంలో గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు వీధిరోడ్డు నిర్మాణ పనులు అక్కడక్కడ సగం పనులు చేపట్టి చేతులు దులుపుకోవడం సరికాదన్నారు అసౌకర్యం నడును వీధితో గిరిజనులు ఇబ్బందులు పడాల్సిన దుస్థితి ఏర్పడుతుం దన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు



స్పందించి అమలగుడకు సీసీరోడ్డు నిర్మాణం చేపట్టి కష్టాలను తీర్చాలని ఆయన కోరారు సీపీఎం నాయకులు మత్తు మహేష్ సుబ్బారావు, వసంత్ తదితరులు పాల్గొన్నారు.

# వేచలంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం



**దేవరాపల్లి , మార్చి 22 (మనసులో మాట) :** మండలంలోని వేచలం గ్రామంలో ఆదివారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి సౌజన్యం తో జరిగిన ఈ కంటి వైద్య శిబిరంలో 70 మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. 38 మంది రోగులను కంటి ఆపరేషన్ కు ఎంపిక చేసి బస్సులో శంకర్ ఫౌండేషన్ కు తరలించారు.

ఈ శిబిరాన్ని ట్రస్ట్ సభ్యులు రెడ్డి శేషు మాస్టార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ గొశీప వెంకటరావు, రెడ్డి శేషు మాస్టార్, వేచలపు గోవింద్, రెడ్డి వాణి, శంకర్ ఫౌండేషన్ వైద్య నిపుణలు డా. జాక్సన్ , క్యాంప్ కో ఆర్డినేటర్ పైడిరాజు, నర్సింగ్ స్టాఫ్ గణపతి, ట్రస్ట్ సభ్యులు, వైద్య సిబ్బంది, స్థానిక యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## మార్చి 27న రామతీర్థంలో

# శ్రీ రామనవమి మహోత్సవ వేడుకలు



- భక్తుల దర్శనానికి విస్తృత ఏర్పాట్లు...భక్తులకు ఆహ్వానం
- ఐదు లక్షల మందికిపైగా భక్తుల వస్తారని అంచనా
- రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించనున్న రాష్ట్ర మంత్రివర్యులు
- వర్చువల్గా మార్చి 25న గిరి ప్రదర్శనను ఉప ముఖ్యమంత్రిచే ప్రారంభం..భక్తులకు ఆహ్వానం
- నెల్లిమర్ల శాసన సభ్యురాలు లోకం మాధవి

**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 22 :** ఉత్తరాంధ్ర ప్రాంతానికి ఎంతో ప్రతిష్టాత్మకమైన నెల్లిమర్ల మండలం రామతీర్థంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని నెల్లిమర్ల శాసన సభ్యురాలు లోకం మాధవితో



వెల్లడించారు. శ్రీ సీతారాముల కళ్యాణాన్ని భక్తులు తిలకించేందుకు భక్తులందరినీ ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు. శ్రీరామస్వామి వారి దేవస్థానం రామతీర్థం దేవస్థానం వద్ద శ్రీరామ నవమి మహోత్సవ వేడుకల ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. దేవాలయంలో ఉచిత దర్శనం, శీఘ్ర దర్శనం, వి.ఐ.పి. దర్శనం, క్యూలైన్లలో వచ్చు భక్తులకు త్రాగునీరు శ్రీవారి సేవ ద్వారా పంచడం, ఉచిత ప్రసాదం పంచుట సమీక్షించారు. షామియనాలు ఉత్తర, దక్షణ మరియు తూర్పు గోపురాలకు మరియు కళ్యాణం గ్రౌండునందు భక్తులకు ఎండ తగల కుండా ఏర్పాట్లు చేయడం, కళ్యాణ మండపం వద్ద శ్రీరామస్వామి వారి కళ్యాణమునకు వీక్షించుటకు వచ్చు భక్తులకు దేవాలయం వద్ద, కళ్యాణ మండపం వద్ద ప్రత్యేకంగా ఎల్.ఇ.డి. స్కీన్లు ఏర్పాటు, భక్తులకు అన్నప్రసాదములు ఏర్పాట్లు, త్రాగునీరు మరియు మజ్జిగ నిరం తరం సరఫరా,

6వ పేజీలో

# జాబ్ క్యాలెండర్ విడుదల హర్షదాయకం

## ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి



- రెండు వేల బైకులతో తెలుగు యువత భారీ ర్యాలీ
- కూటమి అధినేతలకు నిరుద్యోగ యువత పాలాభిషేకం
- దేవరాపల్లిలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న పార్టీ శ్రేణులు

**దేవరావల్లి , మార్చి 22 (మనసులో మాట) :** యువగళం పాదయాత్రలో భాగంగా గత ఎన్నికల్లో నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీ ప్రకారం కూటమి ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం హర్షదాయకమని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని జాబు క్యాలెండర్ ను విడుదల చేసిన సందర్భంగా నిరుద్యోగ యువతతో కె.కోటపాడు మండల కేంద్రం నుంచి దేవరాపల్లి మండల కేంద్రానికి సుమారు రెండువేల బైక్ లతో ఆదివారం భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో భారీ కేక్ కట్ చేసి సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తికి నిరుద్యోగ యువత కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ తెలుగు యువత మండల అధ్యక్షులు చిటిమిరెడ్డి నాయుడు ఆధ్వర్యంలో కూటమి అధినేతలకు పాలాభిషేకం చేసి భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం గర్వనీయమన్నారు. త్వరలో అన్ని ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేసేందుకు ప్రభుత్వం సన్నాహలు చేస్తుందన్నారు. తద్వారా రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తగ్గుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమంతో పాటుగా మరిన్ని పథకాలను అమలు చేసి ప్రజలకు చేరువగా నిలుస్తుందన్నారు. పారిశ్రామిక పెట్టుబడులను ఆకర్షిస్తూ ప్రపంచ దిగ్గజ పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు నిరంతర కృషి చేస్తుందన్నారు. నక్కపల్లి లో స్టీల్ ప్లాంట్ నిర్మాణం కోసం సోమవారం జరుగుతున్న కార్యక్రమంలో కూటమి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెలమ కార్పొరేషన్ చైర్మన్ పి వి జి కుమార్, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు అప్పలనాయుడు, మండల పరిశీలకులు తుడుము సుబ్బారావు, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, కె.కోటపాడు, దేవరాపల్లి పార్టీ మండల అధ్యక్షులు రొంగలి మహేష్, పెద్దాడ వెంకటరమణ, రైవాడ ప్రాజెక్టు చైర్మన్ పోతల పాత్రు నాయుడు, రెండు మండలాల తెలుగు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





KANCHARLA
మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక



# ప్రభుత్వాధినేతగా ప్రధాని మోదీ సరికొత్త రికార్డు

**మల్కాపురం ప్రత్యేక ప్రతినిధి , మార్చి 22 (మనసులో మాట) :** భారతదేశ ప్రధాని నరేంద్ర మోదీ భారత రాజకీయాల్లో ఓ చారిత్రక మైలురాయిని అందుకున్నారు. ఎన్నికైన ప్రభుత్వానికి అత్యధిక కాలం అధినేతగా పనిచేసిన వ్యక్తిగా ఆయన సరికొత్త రికార్డు సృష్టించారు. ఈ క్రమంలో సిక్కిం మాజీ సీఎం పవన్ కుమార్ చామ్లింగ్ పేరిట ఉన్న రికార్డును మోదీ అధిగమించారు. పవన్ కుమార్ చామ్లింగ్ సిక్కిం సీఎంగా 8,930 రోజులు పదవిలో కొనసాగగా, నరేంద్ర మోదీ ఆ రికార్డును దాటి 8,931 రోజులు పూర్తి చేసుకున్నారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా, భారత ప్రధానిగా ఆయన పనిచేసిన కాలాన్ని కలిపి ఈ ఘనత సాధించడంతో పలువురు రాజకీయ నాయకులతో పాటు భారతదేశ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# శ్రీ రామనవమి మహోత్సవ వేడుకలు

5వ పేజీ తరువాయి

మైకు సెట్లు మరియు జనరే టర్లు ఏర్పాటు, భక్తుల సౌకర్యర్థం కళ్యాణం జరుగు స్థలంలో కూలర్లు, పాన్లు ఏర్పాటు చేయుట సమగ్రంగా చర్చించారు. కళ్యాణం జరుగు స్థలం సుందరం గా ఆహ్లాదకరంగా ఏర్పాటు చేయుట, ప్రసాదం పంపిణి తదితర అంశాలపై ఆమె సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున సీతారాముల వారి కళ్యాణానికి పట్టు వస్త్రాలు సమర్పించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించనున్నారని, శ్రీవరాహ లక్ష్మీ నృసింహస్వామి వారి దేవస్థానం, సింహా చలం వారు పట్టువస్త్రాలు సమకూరుస్తారని తెలిపారు. ఐదు లక్షల మందికిపైగా భక్తుల వస్తారని అంచనా వేసామని తెలిపారు. వర్చువల్గా మార్చి 25న గిరి ప్రదక్షనను రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ వారిచే ప్రారంభించడం జరుగు తుందని, భక్తులకు ఆహ్వానం తెలుపుతు ఈ కార్యా క్రమంలో పాల్గోనాలని కోరారు. స్వామి వారి కళ్యాణానికి రామతీర్థం వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శనం చేసుకొనేందుకు అన్ని ప్రభుత్వ శాఖల ద్వారా తాగునీరు, అత్యవసర వైద్య సహాయం వంటి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు పేర్కొన్నారు. ప్రజలు తిలకించేందుకు వీలుగా సీతారాముల కళ్యాణాన్ని ఆలయం వెలుపల నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నందున భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తారని అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని రామతీర్థం సహాయ కమీషనరు మరియు ఇ.ఒ. వై.శ్రీనివాసరావుని ఆదేశించారు. భక్తుల కోసం తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అత్యవసర వైద్యం అందించేందుకు 108, 104 అంబులెన్సులు సిద్ధంగా వుంచాలని, వైద్య శిబిరం ఏర్పాటుచేసి ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు తగినన్ని అందుబాటులో వుంచాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. భక్తులకు తలంబ్రాలు, పానకం స్వామి వారి కళ్యాణానికి హాజరయ్యే పది వేల మంది భక్తులకు అన్నదానం చేసేందుకు కూడా ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆలయ అధికారులు ఆమెకు వివరించారు. భక్తులు వివిధ ప్రాంతాల నుంచి సొంత వాహనాల్లో వచ్చే అవకాశం వున్నందున ఆయా వాహనాల పార్కింగ్కు ఏర్పాట్లు చేయాలని పోలీసులను ఆదేశించారు. పెద్ద ఎత్తున భక్తులు తరలి వస్తున్నందున ట్రాఫిక్ పరమైన ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. రద్దీ లేకుండా యు అకారంలో బారిగేట్లు ఏర్పాటు చేయాలని, తోపులాట్లు లేకుండా పోలీసు చర్యలు చేపట్టాలని కోరారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. కళ్యాణం జరిగే ప్రదేశంలో, ఆలయం వద్ద రెండు ఫైర్ ఇంజన్లను సిద్దంగా వుంచాలని విపత్తు నిర్వహణ శాఖ అధికారులను ఆదేశించారు. గతంలో జరిగిన అనుభవాలను దృష్టిలో పెట్టుకుని అన్ని శాఖలు సమన్వయంతో శ్రీరామనవమి ఉత్సవాన్ని ఘనంగా జరగాలని అకాంక్షించారు. పారిశుద్ధ్య నిర్వహణను, శానిటేషను, పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ నీటిసరఫరా, ఎ.ఇ.లు, నెల్లిమర్ల నగర పంచాయితీతో ఆధ్వర్యంలో చేపట్టేలని ఆదేశించారు. ఆర్.టి.సి. వారు భోగాపురం, ముక్కాం, కోనాడ తదితర మత్స్యకార గ్రామాలకు నాలుగు బస్సులు ఏర్పాట్లు చేయాలని ఆర్.టి.సి. అధికారులను కోరారు. వివిధ ప్రాంతాలనుండి వచ్చే భక్తుల దర్శనానికి ఆర్.టి.సి. బస్సులు ఏర్పాటు చేయాలని కోరారు. స్వామి వారి కళ్యాణానికి వచ్చే ప్రముఖుల దర్శనానికి ప్రోటోకాల్ ప్రకారం ఏర్పాట్లు చేయాలని నెల్లిమర్ల తహాశీల్దార్ శ్రీకాంత్ను ఆదేశించారు. ఉత్సవ ఏర్పాట్లన్నింటినీ పర్యవేక్షించాలని ఆర్.డి.ఓ. ఎం.వెంకటేశ్వరరావు కు సూచించారు. ఈ సమావేశంలో ఆర్.డి.ఓ. ఎం.వెంకటేశ్వరరావు, నెల్లిమర్ల తహసిల్దారు శ్రీకాంత్, ఎ.డి.ఎఫ్.ఒ వి.సోమేశ్వరరావు, ఎం.పి.హెచ .ఇ.ఒ ఎస్.మాధవరావు, ఎపిఎస్ ఆర్టిసి డిపో మేనేజరు జె.శ్రీనివాసరావు, డిప్యూటి ఎం పిడిఒ జి.ఎస్.జగన్నాధ్, ఆర్.డబ్ల్యు.ఎస్. ఎ.ఇ. బి.ప్రవీణ శంకర్, నెల్లిమర్ల ఎస్.ఐ. గణేశ్, ప్రోబేషను ఎక్సైజ్ సి.ఐ. ఎం.వెంకటేశ్వరరావు, జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారి పి.గోవింద రాజులు, దేవాలయ అర్చకులు శ్రీనివాసవర్మ, దేవదాయ, రెవెన్యూ, పోలీస్, వైద్య, పంచాయితీరాజ్, నగర పంచాయితీ, తదితర శాఖల అదికారులు, రామతీర్థం సర్పంచ్, ప్రజాప్రతినిధులు, ఎన్.డి.ఎ. కుటమి నాయకులు పెత్తఎత్తున పాల్గొన్నారు.

# కొల్లేరు సరస్సు విధ్వంసాన్ని అరికట్టకపోతే పర్యావరణ వినాశమే!

**- జల బిరాదరి నేషనల్ కన్వీనర్ బొలిశెట్టి సత్యనారాయణ హెచ్చరిక**




**విశాఖ , మార్చి 22 (మనసులో మాట) :** గత 50 సంవత్సరాలుగా తీవ్రమైన విధ్వంసానికి గురవుతున్న కొల్లేరు సరస్సును యుద్ధ ప్రాతిపదికన రక్షించక పోతే పర్యావరణం వినాశనమయ్యే ప్రమాదం ఉందని జల బిరాదరి నేషనల్ కన్వీనర్ బొలిశెట్టి సత్యనారాయణ ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం నగరంలోని ఒక హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో 1975వ సంవత్సరం నుంచి 2025వ సంవత్సరం వరకు కొల్లేరు సరస్సులో జరిగిన విధ్వంసం, వినాశనం అత్యంత ప్రమాదకరమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. 1000 సంవత్సరాల పాటు అనేక రాజవంశాల పాలనలోనూ, ఆ తరువాత వచ్చిన బ్రిటిష్ వారి పాలనలోనూ చెక్కుచెదర కుండా ఉన్న ఈ సరస్సు 1975వ సంవత్సరం తరువాత తీవ్రమైవ విధ్వంసానికి గురవుతోం దన్నారు. ఆనాడు సుమారు 2,22,600 ఎకరాల సుదీర్ఘ విస్తీర్ణంలో ఉండే ఈ సరస్సు ఇప్పుడు పలు ఆక్రమణలు, విధ్వంసాల అనంతరం కేవలం 90,000 ఎకరాలకే పరిమిత మవ్వడం పర్యావరణ ప్రియులకు అత్యంత ఆందోళనకర మన్నారు. గత ముఖ్యమంత్రి జలగం వెంగళరావు హయాంలో ప్రారంభమైన ఈ సరస్సు క్షీణత ఆ తరువాత వచ్చే ప్రభుత్వాల్లో మరింత ఎక్కువైందన్నారు. వై ఎస్ రాజ శేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ఆపరేషన్ కొల్లేరు అనే పేరుతో చేసిన హడావుడి సుప్రీం కోర్టు కళ్లకు గంతలు కట్టడమే తప్ప వాస్తవంగా కొల్లేరు సరస్సును రక్షించే చర్య కాదన్నారు. ఇదే విధంగా కొల్లేరు సరస్సుకు గల సుదీర్ఘ, విస్తారమైవ సరిహద్దులను రక్షించాలని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఇచ్చిన ఖచ్చితమైన ఆదేశాలు ఉన్నప్పటికీ నాటి, నేటి ప్రభుత్వాలు అపహాస్యం చేస్తున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

పర్యావరణ పరిరక్షణ కోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో శాటిలైట్ ఆధారాలతో సహా దేశంలోని అన్ని వ్యవస్థల అధినేతలకు ఫిర్యాదులు చేస్తున్నా మన్నారు. ఈ భూమి మీద ప్రాణ కోటి మనుగడకు ప్రాణాధారమైవ ప్రకృతిని, పర్యావరణాన్ని పరిరక్షిం చాలని రాజ్యాంగంలోని ఆర్టికల్ 48ఎ చెబుతోందని దాన్ని కూడా మన పాలకులు కాలరాయడం క్షమార్హం కాదన్నారు. కొల్లేరు సరస్సుకు జరుగుతున్న విధ్వంసం వల్ల పక్షుల అంతం మానవ యుగాంతానికి ఆరంభమయ్యే ప్రమాదముందని ఆయన హెచ్చరించారు. దీన్ని అరికట్టేందుకు సమాజంలోని అన్ని వర్గాల వారు ముందుకు రావాలని ఆయన పిలుపు నిచ్చారు.

# పరిశ్రమంలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ జగతా శ్రీనివాస్**



**పాయకరావుపేట,మార్చి 22 (మనసులో మాట) :** పాయక రావుపేట నియోజకవర్గంలో ఏర్పాటైన, ఏర్పాటు అవుతున్న పరిశ్రమంలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, నిరుద్యోగులకు పరిశ్రమంలో ఉద్యోగాలు కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పీసీసీ జనరల్ సెక్రెటరీ జగతా శ్రీనివాస్ డిమాండ్ చేశారు.స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నక్కపల్లి మండలంలో ఆర్సిల్లర్ మిథల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటును స్వాగతిస్తున్నా మన్నారు. పరిశ్రమలు ఏర్పాటుకు ప్రభుత్వం ఎన్నో రకాల రాయితీలు కల్పిస్తున్నారని,రాయితీ పొందిన పరిశ్రమలు చుట్టుపక్కల ఉన్న గ్రామాల అభివృద్ధి, స్థానికులకు ఉద్యోగ అవకాశాలు పట్టించుకోవటం లేదని విమర్శించారు.ఇప్పటికే ఏర్పాటైన డక్కన్,హెటెరో పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు ఇచ్చేందుకు పరిశ్రమల యాజమాన్యం చర్యలు తీసుకోలేదన్నారు. స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి పరిశ్రమ ఏర్పాటు చేస్తున్నారే గాని ఆచరణ మాత్రం నోచుకోవటం లేదన్నారు.ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారు ఇక్కడ పరిశ్రమల్లో ఉద్యోగాలు చేస్తుంటే,ఇక్కడ వారు ఇతర ప్రాంతాల్లో ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు.ఉన్న పరిశ్రమలతో పాటు,కొత్తగా ఏర్పాటు అయ్యే స్టీల్ ప్లాంట్,బల్క్ డ్రగ్ పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు పరిశ్రమ యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలని, స్థానికులకు పరిశ్రమల్లో ఉద్యోగాలు వచ్చే విధంగా ప్రభుత్వం,స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత చర్యలు తీసుకోవాలని జగతా శ్రీనివాస్ డిమాండ్ చేశారు

# ఉగాది సందర్భంగా ఎన్‌సిసి విద్యార్థుల సేవలకు చిరు సత్కారం



**నాతవరం , మార్చి 22 (మనసులో మాట) :** నాతవరం మండలం జిల్లేడు పూడి నూకాంబిక ఆలయ ప్రాంగణంలో ఎన్ సి సి విద్యార్థుల సేవలను పలువురు అభినందించారు. ఎస్సై తారకేశ్వరావు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ విద్యార్థులు ట్రాఫిక్ నియంత్రణ భక్తుల సౌకర్యార్థం మంచినీటితో పాటు వికలాంగులు వృద్ధులకు అమ్మవారి దర్శనాన్ని దగ్గరుండి చేయించిన ఎన్ సిసి విద్యార్థుల సేవల ను పలువురు కొని ఆడారు. వీరి ప్రతిభకు ఆకర్షితులై చెర్లో పాలెం సర్పంచ్ పైల నాని శిరీష జిల్లెడు పూడి సర్పంచ్ రమణ ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు విద్యార్థులకు కిట్ లు యూనిఫారంలను హెడ్ కానిస్టేబుల్ గిరి బహుకరించారు. ఈ కార్యక్రమంలో శాంతినికేతన్ పాఠశాల ప్రిన్సిపల్ నూకరాజు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం



**కొయ్యూరు , మార్చి 22 (మనసులో మాట) :** చీడిపాలెం పంచాయితీ పరిధిలోని శింగవరం గ్రామంలో ఆదివారం జరిగిన అగ్నిప్రమాదంలో ఓ తాటాకు ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. స్థానికుల వివరాల ప్రకారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి, గ్రామానికి చెందిన పాము రాజు అనే వ్యక్తికి చెందిన ఇల్లు క్షణాల్లో అగ్నికి ఆహుతైంది. ఈ ప్రమాదంలో ఇంట్లో ఉన్న దుస్తులు, బియ్యం, పాత్రలు, నగదు, ముఖ్యమైన సర్టిఫికెట్లు పూర్తిగా కాలి బూడిద అయ్యాయి. ఘటనతో ఆ కుటుంబం నిరాశ్రయంగా మారింది.ప్రమాదంపై సమాచారం అందుకున్న గ్రామస్థులు వెంటనే స్పందించి మంటలను అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నించారు. అయితే అప్పటికే ఇల్లు పూర్తిగా కాలిపోయింది.నష్టపోయిన కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకుని సహాయం అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# అకాల వర్షంతో కూరగాయల పంటలకు నష్టం





**దేవరాపల్లి , మార్చి 22 (మనసులో మాట) :** గత మూడు రోజులుగా ఈదురుగాలులతో కూడిన వర్షం కొరవడంతో పలు పంటలు దెబ్బ తిన్నాయి. అకాల వర్షం మండలంలోని రైతులకు నష్టం కలిగించింది. పొలాల్లోకి నీరు చేరడంతో కూరగాయల పంటలు కుళ్ళిపోయే ప్రమాదం ఉందని రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. నష్టపోయిన పంటలకు ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. దేవరాపల్లి రెవెన్యూ పరిధిలో బీర పంట నేలపాలు అయ్యింది. గడిచిన మూడు రోజుల నుంచి కురిసిన వర్షాలకు కూరగాయలు పంటలు పాడైపోయాయి. బిందు సేద్యం విధానంలో బీర, కాకర, ఆనబా, మొదలగు పంటలు రైతులు పండిస్తున్నారు. శనివారం సాయంత్రం గాలివానకు మొత్తం పంటలన్నీ నేలపాలయ్యాయి. ఉద్యానవనశాఖ అధికారులు స్పందించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# స్థానిక ప్రజాప్రతినిధుల పనితీరు మరింత మెరుగుపడాలి




**మల్కాపురం , మార్చి 22 (మనసులో మాట) :** ఒకవైపు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆంధ్రప్రదేశ్లో ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లే విధంగా ముందుకు అడుగులు వేస్తుంటే స్థానిక పాలకులు మాత్రం ఈ పాఠశాలలలో ఉచిత విద్యను ఎప్పటి కప్పుడు ప్రజల్లోకి తీసుకువెళ్లి వారికి అవగాహన కల్పించకపోవడం తోపాటు వ తల్లిదండ్రులని చైతన్యవంతుల్ని చేయుకపోవడం స్థానిక ప్రజాప్రతినిధుల అసమర్థతే అని గంటపదంగా చెప్పవచ్చు.

**తల్లిదండ్రుల్లో మార్పు రావాలి..**

ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నతమైన ప్రమాణాలతో కూడిన విద్యను బోధించే విధంగా ఉపాధ్యాయులను నియమించడం జరిగింది. ఉపాధ్యాయులు కూడా తమ వంతు కృషి చేస్తూ విద్యార్థిని విద్యార్థులకు వీలైనంత మేరకు విద్యను బోధిస్తూ ప్రైవేటు పాఠశాలలో పరీక్షల్లో విద్యార్థులు సాధిస్తున్న ఉత్తమ ప్రతిభను ప్రభుత్వ పాఠశాలల్లో కూడా అదే ప్రతిభను కనబరచడం మనం చూస్తూనే ఉన్నాం. ఇదియే కాకుండా విద్యార్థిని విద్యార్థులకు కల్పించవలసిన మౌలిక సదుపాయాలతో, పాటు మధ్యాహ్న భోజన పథకం, క్రీడల్లో కూడా మంచి రాణింపు ఉండేలా పారదర్శకతతో ఉచితంగా అందిస్తున్నారు. మరి ఇన్ని సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తున్నప్పుడు తల్లిదండ్రులు ఒక్కసారి ఆలోచించి పరభాషపై ఉన్న మోజును తగ్గించుకొని లక్షల రూపాయల్లో వెచ్చించి తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలో చదివిస్తున్న తల్లిదండ్రుల్లారా .! మాతృభాషపై మక్కువ చూపించి ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్చినట్లయితే వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసిన వారవుతారు.

# శృంగవరపుకోటలో నూతన కోర్టు బిల్డింగ్ శంకుస్థాపన



**శృంగవరపుకోట , మార్చి 22 (మనసులో మాట) :** స్థానిక శృంగవరపు కోట లో నూతన కోర్ట్ బిల్డింగ్ శంకుస్థాపన చేసిన హైకోర్టు జడ్జీలు శ్రీ మానవేంద్రనాథ్ రాయ్ మరియు శ్రీ తార్లాడ రాజశేఖర్ రావు 8.50కోట్ల రూపాయలు నూతన భవన నిర్మాణం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు మంజూరు చేశాయి ఈ సందర్భంగా హైకోర్టు జడ్జిమాన్వేంద్రనాథ్ రాయ్ మాట్లాడుతూ తన సొంత జిల్లా విజయనగరం అని కోర్టు బిల్డింగ్ ప్లాన్ లో బార్ రూమ్ ని ఎక్స్టెన్షన్ చేయాలని చెప్పారు.. కోర్ట్ కివచ్చిన ఎలాంటి కోర్టు కేసు కూడా 5సంవత్సరాలు దాటి ఉండకూడదని ఆ విధంగా కృషి చేస్తామని తెలిపారు. లేకపోతే కోర్టుకు న్యాయం కోసంవచ్చిన ప్రజలు సంవత్సరాల తరబడి కోర్టులు చుట్టూ తిరగడం వలన వారికి న్యాయవ్యవస్థపై నమ్మకం పోతుంది అన్నారు. ప్రతి ఒక్కరూ లోక్ అదాలత్ ద్వారా కోర్టు కేసులు పరిష్కారం చేసుకోవాలని తెలియజేశారు అంతేకాకుండా శ్రీ మానవేంద్ర నాథ్ రాయ్ ఈరోజు ఇంతటి స్థాయికి ఎదగడానికి కారణం తన గురువుగారైన జస్టిస్ సూర్య రావుకి మనస్పూర్తిగా ధన్యవాదాలు తెలియజేశారు.. రాష్ట్రంలో ఉన్న ప్రతి కోర్టుకు అన్ని రకాల సౌకర్యంతమైన సదుపాయాలు ఉండాలని తెలియజేశారు... కాలం గడిచే కొద్దీ ప్రాక్టీస్ చేసే అడ్వకేట్లు కూడా పెరుగుతు ఉండడంవలన కోర్టు భవనాలు బార్ రూమ్ లు విశాలంగా ఉండాలని... రాష్ట్రంలో ఉండే అన్ని కోర్టు భవనాలకు ఒకే రకమైన బిల్డింగ్ ప్లాన్ ఉండాలని తెలియజేశారు ముఖ్యంగా2026 డిసెంబర్ నెల ఆఖరులోపు ఎస్.కోట కొత్త కోర్టుబిల్డింగ్ పనులు పూర్తి అయ్యేలా తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో విజయనగరం జిల్లా కలెక్టర్ రామ్ సుందర్ రెడ్డి ఎస్పీ దామోదర్ గారు విజయనగరం జిల్లా జడ్జి భవిత గారు మరియు ఎస్ కోట కొత్తవలస కోర్టు సిబ్బంది లాయర్లు పాల్గొన్నారు



# ప్రజలు ఉచిత పథకాలపై ఉన్న మోజు

**- ఉచిత విద్యపై ఎందుకు లేదు**
**- పిల్లల తల్లిదండ్రుల్లో మార్పు రావాలి**
**- పాలకుల పనితీరు మరింత మెరుగుపడాలి**
**- ఉచిత బస్సులకు ఎగబడతారు..పిల్లల చదువులపై వెనుకాడుతారు..పరభాషపై అభిలాష..మాతృభాషపై...?**
**- ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి...పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయండి**

**మల్కాపురం , ( మనసులో మాట, ప్రత్యేక ప్రతినిధి , కే ఉదయ్ కుమార్ ) మార్చి 22 :** ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్లో ప్రజలు ఉచిత పథకాలకు భలే అలవాటుపడ్డారు. ఒకవైపు గ్యాస్ సిలిండర్లు ఉచితం మరోవైపు బస్సు ప్రయాణం తో పాటు త్వరలో అందించబోయే ప్రతి నెల మహిళలకు 1500 రూపాయలు, తల్లికి వందనం, నిరుద్యోగ భృతి, ఇలా ఉచిత పథకాలు ప్రభుత్వం కల్పిస్తుంది. ఇంతవరకు వరకు బాగానే ఉన్నా. ప్రస్తుత అధికార కూటమి ప్రభుత్వం కల్పిస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను అభ్యసించే విధంగా ఉపాధ్యాయులను నియమించి, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యను ఉచితంగా పదవ తరగతి, 11వ తరగతులకు ఉచిత విద్య సౌకర్యం కల్పిస్తున్న రాష్ట్ర ప్రజలు వీటిపై ఎందుకు దీనిపై మక్కువ చూపట్లేదు అర్థం కాని ప్రశ్నగా మిగిలిపోయింది.

కనీసం బస్సులో ఉచిత ప్రయాణం చేస్తున్న సమయంలోనైనా తమ బిడ్డల చదువులపై కాస్త ఆలోచిస్తే ఎంతో బాగుంటుంది.

# శృంగవరపుకోటలో నూతన కోర్టు భవన నిర్మాణానికి భూమి పూజ



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 22 :** రాష్ట్రంలో కోర్టుల నిర్మాణం మరియు మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు గౌరవ హైకోర్టు న్యాయమూర్తి, ఏపీ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్, జస్టిస్ చీకటి మానవేంద్రనాథ్ రాయ్ స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు న్యాయ వ్యవస్థలో సౌకర్యాల మెరుగుదలకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఆదివారం విజయనగరం జిల్లా శృంగవరపుకోటలో రూ. 8.5 కోట్ల సీపీడబ్ల్యూ నిధులతో నిర్మించనున్న జూని యర్ సివిల్ జడ్జి కోర్టు భవనానికి హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ తర్లాడ రాజశేఖర రావు, జస్టిస్ చీకటి మానవేంద్రనాథ్ రాయ్లు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం. బబిత, జిల్లా కలెక్టర్ రామ సుందర రెడ్డి, జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్, పార్వతీపురం జిల్లా ఎస్పీ మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర ఫంక్షన్ హాల్లో జరిగిన సభలో జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్ మాట్లాడుతూ.. కక్షిదారులకు సత్వర న్యాయం అందించడమే లక్ష్యంగా కోర్టులను తీర్చిదిద్దు తున్నామని చెప్పారు. ఐదేళ్లకు పైబడి పెండింగ్లో ఉన్న కేసులను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని న్యాయ మూర్తులకు సూచించామన్నారు. ముఖ్యంగా 20 ఏళ్లకు పైబడిన కేసుల పరిష్కారానికి న్యాయవాదులు పూర్తి సహకారం అందించాలని కోరారు. కేసుల పరిష్కారంలో 'మధ్యవర్తిత్వం' అనే ప్రక్రియ ఎంతో కీలకమని, దీనిపై ఇప్పటికే న్యాయ వాదులకు శిక్షణ ఇచ్చామని ఆయన వెల్లడించారు. లోక్ అదాలత్ ద్వారా రాష్ట్రంలో ఇప్పటికే 3 లక్షలకు పైగా కేసులు పరిష్కారం అయ్యాయని, సివిల్ కేసుల పరిష్కారంలో గుంటూరు జిల్లా ముందంజలో ఉందని పేర్కొన్నారు.?జిల్లా అడ్మినిస్ట్రేషన్ జడ్జి జస్టిస్ తర్లాడ రాజశేఖర రావు మాట్లాడుతూ.. విజయనగరం, బొబ్బిలి, చీపురుపల్లి కోర్టు భవనాల పనులు వేగంగా జరుగుతున్నాయని, ఎస్.కోట కోర్టు భవనాన్ని 15 నెలల్లో పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తులు, స్థానిక న్యాయమూర్తి బి. కనకలక్ష్మి, న్యాయవాద సంఘాల ప్రతినిధులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల న్యాయవాద సంఘాల ఆధ్వర్యంలో హైకోర్టు న్యాయమూర్తులను ఘనంగా సత్కరించారు.

KANCHARLA
మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక

## మానవత్వం చాటుకుంటున్న ప్రాణదాత

### పల్లా శ్రీనివాసరావు సేవలకు ప్రజల ప్రశంసలు



**గాజువాక , మార్చి 22 (మనసులో మాట) :** తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ నేనున్నాను అనే భరోసాతో ప్రాణదాతగా ప్రజల మన్ననలు పొందుతున్నారు. పెదగంట్యాడ మండలం 76వ వార్డు హెచ్‌బీ కాలనీకి చెందిన 21 సంవత్సరాల నాగ సౌందర్య లహరి మజిల్ క్యాన్సర్‌తో బాధపడుతోంది. తండ్రి ఆటో డ్రైవర్ కాగా, కుటుంబానికి వైద్య ఖర్చులు భరించే స్థోమత లేకపోవడంతో తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు స్వయంగా ఆటో వద్దకు వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు. బాధితురాలి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, హోలీ బాబా క్యాన్సర్ ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి అవసరమైన వైద్య ఖర్చులను ప్రభుత్వం ద్వారా భరిస్తామని హామీ ఇచ్చారు. దీంతో బాధితురాలి తల్లిదండ్రులు ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇదిలా ఉండగా, ఇటీవల అనకాపల్లి జిల్లా చీడికాడ ప్రాంతానికి చెందిన ఓ తెలుగు విద్యార్థి అమెరికాలో విద్యాభ్యాసం చేస్తున్న సమయంలో తీవ్రమైన వ్యాధితో బాధపడుతున్న విషయం తెలిసిన వెంటనే పల్లా శ్రీనివాసరావు స్పందించారు. ఈ విషయాన్ని నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లగా, అతన్ని అమెరికా నుండి హైదరాబాద్‌కు తరలించి వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకున్నారు. అనంతరం అతన్ని స్వగ్రామానికి సురక్షితంగా చేరేలా చూసి ఆ కుటుంబానికి అండగా నిలిచారు. ఈ రెండు ఘటనలలోనూ పల్లా శ్రీనివాస రావు చూపిన స్పందన ప్రజల్లో విశేషంగా చర్చనీయాంశమైంది. ఎలాంటి ఆపదలో ఉన్నా తాను అండగా ఉంటానని ఆయన ఇచ్చే భరోసా, సేవా భావం ప్రజలకు నమ్మకాన్ని కలిగిస్తోంది. దీంతో ఆయనను ప్రజలు ఆపద్బాంధవుడు ప్రాణదాతగా కొనియాడుతున్నారు.

## విద్యార్థుల భద్రతపై ముందస్తు జాగ్రత్తలు

### - తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి : జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి

**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 22 :** జిల్లాలో 10వ తరగతి పరీక్షలు కొనసాగుతున్న మరియు ఇంటర్మీడియట్ పరీక్షలు పూర్తి అయిన నేపథ్యంలో విద్యార్థుల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి సూచించారు.పరీక్షల సమయంలో, పరీక్షలు పూర్తి అయిన తరువాత ఖాళీ సమయాల్లో కొంతమంది విద్యార్థులు చెరువులు, కాల్వలు, ఇతర జలవనరుల వద్దకు వెళ్లి ఈత కొట్టే అవకాశం ఉన్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను ముందుగానే హెచ్చరించి జాగ్రత్తలు పాటించేలా చూడాలని కోరారు. తెలియని నీటి వనరుల్లో ఈత కొట్టడం ప్రమాదకరమని విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు.జిల్లాలోని ఖూవీలు ముందడుగు వేసి తల్లిదండ్రులు, విద్యార్థులకు మునిగిపోవడం వంటి ప్రమాదాలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా పరిపాలన, విద్యాశాఖ, విపత్తుల నిర్వహణ శాఖ, మీడియా సంస్థలు సమన్వయంతో విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు.పోలీసు, అగ్నిమాపక, ఇతర లైన్ శాఖల సహకారంతో ప్రమాదకర జలవనరుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ అంశంపై రాష్ట్ర హోమ్ శాఖామాత్యులు రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్, సంబంధిత ఉన్నతాధికారులతో జరిగిన గత సమావేశంలో కూడా చర్చించడం జరిగిందని కలెక్టర్ గుర్తు చేసారు.ఒక అడుగు ముందుకు వేస్తే – ఒక ప్రాణాన్ని కాపాడవచ్చు అనే సందేశంతో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి విద్యార్థుల ప్రాణ భద్రతకు సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## 25న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం



**దేవరాపల్లి , మార్చి 22 (మనసులో మాట) :** మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశాన్ని ఈనెల 25న (బుధవారం) మండల పరిషత్ అధ్యక్షురాలు చింతల బుల్లి లక్ష్మీ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు స్థానిక ఎంపీడీవో ఎస్. కె. వి. ప్రసాద్ తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు హాజరుకావాలని ఆయన కోరారు. అన్ని శాఖల మండల స్థాయి అధికారులు తగు సమాచారంతో హాజరుకావాలని ఎంపీడీవో ప్రసాద్ సూచించారు.

## ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు

### - స్పీకర్ అయ్యన్న ఎమ్మెల్యే దివ్య మా బాధలు అర్థం చేసుకోవాలి అన్న ప్రజలు



**నాతవరం , మార్చి 22 (మనసులో మాట) :** నాతవరం మండలం వెదురుపల్లి గ్రామం చెందిన ప్రజలు మా గ్రామానికి బస్సు లేక చాలా ఇబ్బందులు పడుతున్నాం. మా గ్రామం ఒకటే కాదు పెద్ద గొలుగొండ పేట, చిన్న గొలుగొండపేట, అల్లిపూడి, గునుపూడి, కృష్ణాపురం, చిక్కుడుపాలెం, జగ్గంపేట, ఇలా ఎన్నో గ్రామాలు ఈ బస్సు కోసం ఎదురు చూస్తుంది. బస్సు లేక ఆటోలు నమ్ముకోవడం వస్తుంది. ఆటోలు కిరాయికి తప్ప సర్వీస్ కి రావడం లేదు. చిన్న పనికి పెద్ద పనికి ఆటో కిరాయి పెట్టుకొని వెళ్లాలంటే జీవన ఉపాధి సరిపోవట్లేదు అందువలన కూటమి ప్రభుత్వం ఈ సమస్య పై ప్రత్యేక శ్రద్ధ చూపించి మా గ్రామాలకు బస్సు వచ్చేలాగా ఏర్పాటు చేయాలని గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు. రోడ్లు బాగోలేనప్పుడు ఆర్టీసీ బస్సు మా గ్రామానికి వచ్చేది రోడ్లు బాగా ఉన్నప్పుడు మాత్రం బస్సు తీసేశారు. స్పీకర్ అయ్యన్న, ఎమ్మెల్యే దివ్య, మా గ్రామానికి బస్సు ఏర్పాటు చేయాలని కోరుకున్నారు.

## ప్రపంచ పవర్ లిఫ్టింగ్ పోటీలకు పి.వి.ఎం నాగజ్యోతి ఎంపిక




**రోలుగుంట , మార్చి 22 (మనసులో మాట) :** హర్యానా రాష్ట్రంలోని సోనిపట్ లో 22-03-2026 తేదీన ఎంఎస్‌పిఎఫ్ (నాచురల్ స్ట్రాంగ్ పవర్ లిఫ్టింగ్ ఫెడరేషన్) ఆధ్వర్యంలో జరిగిన జి పి సి ప్రపంచ పవర్ లిఫ్టింగ్ పోటీలకు సంబంధించిన సెలక్షన్ ట్రయల్స్ నిర్వహించబడ్డాయి. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పవర్ లిఫ్టర్ పి.వి.ఎం నాగజ్యోతి అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ప్రపంచ స్థాయి పోటీలకు అర్హత సాధించారు.దీంతో ఆమె అక్టోబర్ 19 నుండి 25 వరకు పోలాండ్ దేశంలోని పబియనీస్ నగరంలో జరగనున్న ప్రపంచ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించనున్నారు. పి.వి.ఎం నాగజ్యోతి సాధించిన ఈ విజయంపై క్రీడా ప్రముఖులు, సహచరులు మరియు కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు అభినందనలు తెలియజేశారు. ప్రపంచ స్థాయిలో కూడా మెరుగైన ఫలితాలు సాధించాలని పలువురు ఆకాంక్షించారు.

## రోడ్డుపైనే హోల్ సేల్ కూరగాయల మార్కెట్

### - నిరంతరం ట్రాఫిక్ తో స్థానికులు అవస్థలు



**దేవరాపల్లి , మార్చి 22 (మనసులో మాట) :** మండల కేంద్రంలోని రోడ్డుపైనే కాయగూరల హోల్ సేల్ మార్కెట్ కొనసాగడంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. కాలేజీవద్ద నిర్వహించే ఈ కాయగూరలు మార్కెట్‌కు ఆదివారం కావడంతో భారీ సంఖ్యలో చిరు వ్యాపారులు, కొనుగోలు దారులు వచ్చారు. దీంతో రోడ్డంతా రద్దీగా మారింది. దీంతో ప్రయాణికులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మార్కెట్ నిర్వహించుకునేందుకు స్థలం ఉన్నప్పటికీ రోడుపైనే రైతులు దుకాణాలు ఏర్పాటు చేయడంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది.ఈ పరిస్థితి ఎప్పటి నుంచో ఉన్న ఈ సమస్య పరిష్కారం కాలేదు. హోల్ సేల్ మార్కెట్ వద్ద నిరంతరం ట్రాఫిక్ ఉంటుంది. గత్యంతరం లేక అటు ప్రయాణికులు, ఇటు పాదచారులు ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. స్థానిక పోలీసులు కూడా నిరంతరం ఇక్కడ బందోబస్తు ఏర్పాటు చేసిన రోడ్డుపైనే హోల్ సేల్ మార్కెట్ నడవడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి హోల్ సేల్ మార్కెట్ కు తగిన స్థలం చూపించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## కమ్యూనిస్ట్ ల ద్వంద నీతి,ద్వంద వైఖరికి నిదర్శనం

### బకులూరు, డొకులూరు క్వారీలు : ఆదివాసీ జెఏసి నేత రామరావుదొర



**చింతపల్లి , మార్చి 22 (మనసులో మాట) :** కమ్యూనిస్టులు బకులూరులో ఒక వైఖరి డొకులూరులో మరోవైఖరిని ప్రదర్శించడం కమ్యూనిస్ట్ ల ద్వంద నీతికి, ద్వంద వైఖరికి నిదర్శనమని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి జిల్లా చైర్మన్ రామరావుదొర తీవ్రస్థాయిలో మండిపడ్డారు.భారత కమ్యూనిస్ట్ పార్టీ(సిపిఐ)అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ పేరుతో కొయ్యూరు మండలం బకులూరులో రంగురాళ్ళ క్వారీ (వజ్రాల క్వారీ)తవ్వడానికి ప్రయత్నాలు జరుగుతున్న విషయం విదితమే. జికె వీధి మండలం పెదవలస పంచాయతీ డొకులూరు గ్రామంలో ఎర్రమట్టి క్వారీ (లేటరైట్ క్వారీ) బుక్కరాజేంద్ర ప్రసాద్ పేరుతో తవ్వడానికి ప్రయత్నాలు జరుగుతున్న విషయం కూడా విదితమే.గత మూడు,నాలుగు నెలల నుండి బకులూరు రంగురాళ్ళ క్వారీ గురించి క్వారీకి వ్యతిరేకంగా బకులూరు గ్రామస్తులు పెద్ద ఎత్తున పోరాడుతుంటే సిపిఐ, సిపిఎం కామ్రేడ్లు ఎందుకు మాట్లాడటంలేదు.బకులూరు గ్రామస్తులపై బైండవర్ కేసులు పెట్టి క్వారీ తవ్వకాలకు ప్రయత్నాలు జరుగుతుంటే ఎర్రన్నలు ఎక్కడున్నారని, అదే విధంగా ఈనెల 4వ తారీకునా డొకులూరు లేటరైట్ క్వారీ తవ్వకం కోసం ప్రజాభిప్రాయ సేకరణ జరిగితే క్వారీ తవ్వడానికి వ్యతిరేకమంటూ సాక్షత్తు బకులూరు వజ్రాల క్వారీ అధినేత, సిపిఐ అల్లూరి సీతరామరాజు జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాలేపల్లి వెంకట రమణ, అల్లూరి సీతారామరాజు జిల్లా సిపిఐ జిల్లా స్థాయి నాయకులు హజరయ్యారని, వారితో పాటు సిపిఎం జిల్లా నాయకులు బోనంగి చిన్నయ్య పడాల్, అంపురంగి బుజ్జిబాబులతో పాటు సిపిఎం నాయకులు హజరయ్యారు.మరోవైపు హైడ్రో పవర్ ప్రాజెక్ట్ లకు వ్యతిరేకంగా పోరాటం, బాక్సైట్ తవ్వితే సిపిఎం పార్టీ చూస్తూ ఊరుకోదు అంటూ టివి చానెల్స్ ఇంటర్వ్యూ లు ఇవ్వడం. ఇంత పెద్ద పోరాటాలు చేసే కమ్యూనిస్ట్ లు బకులూరు గ్రామంలో ఏం జరుగుతుందో తెలుసుకోకపోవడమేమిటి. ఇదే ద్వంద వైఖరి,ఇదే ద్వంద నీతి జిఓ నెంబర్ 3 విషయంలో కమ్యూనిస్ట్ లు ప్రదర్శించారు.సిపిఎం అనుబంధ సంస్థ యూటిఎఫ్ ఆర్థిక సహాయంతో చేబ్రోలు లీలా ప్రసాద్ సుప్రీం కోర్ట్ వరకు వెళ్లి రద్దు చేయిస్తే అదే సిపిఎం అనుబంధ గిరిజన సంఘం జిఓ నెంబర్ 3 పునరుద్దరించలంటూ పోరాటం. వీరి పోరాటం ఏమి ఆరాటమో అర్థం చేసుకోవాలంటే పులిని చూసి నక్క వాతలు పెట్టుకొన్నట్లు అప్పటి వరకు ఉన్న గిరిజన సంఘం కాస్తా ఆదివాసీ గిరిజన సంఘంగా మారిపోయిందని దుయ్యబట్టారు.

## డిఎస్సీ, ఎంటీఎస్ లేకపోతే ఉపాధ్యాయులు కాలేరా ?

### - రెగ్యులర్ ఉపాధ్యాయులతో పోలిస్తే అన్నీ వివక్షలు అవమానాలు



**ముంచింగిపుట్టు , మార్చి 22 (మనసులో మాట) :** 1998 డీఎస్సీ లో సెలెక్ట్ కాబడిన ఉపాధ్యాయులకు 24 ఏళ్ల సర్వీసు కోల్పోయిన తర్వాత 2022లో అప్పటి ప్రభుత్వం మినిమం టైం స్కేల్ ఉపాధ్యాయులుగా వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో వీరిని ఉపాధ్యాయులుగా నియమించారు. రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా వీరు విధులను నిర్వహిస్తున్నారు. ఎటువంటి అలవెన్సులు ప్రత్యేక సౌకర్యాలు కనీస పెన్షన్లు ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఇచ్చే ఏ పథకాలు లేకపోయినా వీరిలో చాలామంది ఏజెన్సీ ప్రాంతాల్లో కూడా ఉపాధ్యాయులుగా వీరి విధులను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. వయస్సు మీరి సగంమంది ఇప్పటికే రిటైర్మెంట్ అయ్యారు. ఈ ఎంటిస్ ఉపాధ్యాయులు ఉద్యోగ విరమణ తర్వాత కనీసం పెన్షన్ సదుపాయం కూడా ప్రభుత్వం ఇవ్వడం లేదు. 60 ఏళ్ళు దాటిన సాధారణ ప్రజలకు ప్రభుత్వం పెన్షన్ ఇవ్వగా లేనిది, కొన్ని సంవత్సరాలపాటు ఉపాధ్యాయులుగా పనిచేసిన వీరికి ఎటువంటి పెన్షన్ లేకపోవడం విచారకరం. వేసవి సెలవుల్లో సెలవులు సాకుతో వీరికి ఒక నెల జీతం కూడా ఇవ్వకుండా కేవలం 11 నెలల వేతనాన్నే ఇస్తున్నారు. వింతల్లో వింత ఏమంటే ప్రభుత్వం ఉపాధ్యాయులు 62 ఏళ్లకు రిటైర్మెంట్ అవుతుండగా వీరిని 60 ఏళ్లకే రిటైర్మెంట్ చేయిస్తున్నారు. రెగ్యులర్ ఉపాధ్యాయులతో పోల్చుకుంటే వారి జీతంలో సుమారు మూడో వంతు వేతనాన్నే ఈ ఎంటిస్ ఉపాధ్యాయులు పొందుతున్నారు. 24 ఏళ్ళ సర్వీసును కోల్పోయిన ఎంటిఎస్ ఉపాధ్యాయులకు వారి రిటైర్మెంట్ వయసును 62 ఏళ్లకు పెంచితే వారికి వృత్తిలో కొన్ని సంవత్సరాలు పనిచేశామనే తృప్తితో పాటు ప్రభుత్వానికి కూడా ఆర్థికంగా లాభసాటిగా ఉంటుంది. 1998 డీఎస్సీ ఉపాధ్యాయులను కూడా ప్రభుత్వ ఉపాధ్యాయులుగా గుర్తించి, సమాన పనికి సమాన వేతనం పద్ధతిలో వారికి న్యాయం చేయడం ప్రభుత్వం ప్రజాప్రతినిధుల తక్షణ కర్తవ్యం. ఉపాధ్యాయ సంఘాలు గాని ప్రజా ప్రతినిధులు గాని పట్టించుకోని 1998 డిఎస్సి ఎంటీఎస్ ఉపాధ్యాయుల సమస్యలపై మానవతా దృష్టితో పరిశీలించి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

## ప్రతిష్టాత్మక ఉక్కు పరిశ్రమకు భూమి పూజ నేడు

- ముఖ్యమంత్రి చే స్టీల్ ప్రోజెక్టుకు భూమి పూజ
- భారీ జన సమీకరణకు విస్తృత ప్రచారం
- ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి



**ఎస్ రాయవరం , మార్చి 22 (మనసులో మాట) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన అతిపెద్ద స్టీల్ ప్లాంట్ ప్రాజెక్టుకు ఈనెల 23వ తేదీ సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిచేసారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మక భావించి భారీ ఎత్తున భూమి పూజ నిర్వహించేందుకుగాను ఏర్పాట్లు చేశారు. ఆర్సెలార్ మిత్తల్, నిప్పాన్ సంస్థ ఈస్టీల్ ప్లాంట్ నురూ. 1.5 లక్షల కోట్ల వ్యయంతో రెండు దశల్లో ప్రోజెక్ట్ నిర్మాణం చేపట్టనుంది. ఈ ప్రాజెక్టు కోసం రాష్ట్ర ప్రభుత్వం 2, 200 ఎకరాల భూమిని సంస్థకు కేటాయించింది. ఏటా సుమారు 17.8 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి లక్ష్యంగా ఈ ప్లాంట్ నిర్మాణం జరగనుంది.అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలంలో ఈపరిశ్రమ ఏర్పాటు చేస్తారు. ఈ పరిశ్రమ తొలి దశలో 80 వేల కోట్ల రూపాయలతో చేపట్టి ఉత్పత్తి ప్రారంభిస్తారు. ఈ పరిశ్రమ ఏర్పాటుతో సుమారు 30 వేల మందికి పైగా ప్రత్యక్ష, పరోక్షగా ఉపాధి కల్పిస్తారని రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేస్తుంది. ఈ ప్రాజెక్టులో బైలా డీలా నుండి నిర్మాణ ప్రాంతం వరకు కొత్త స్లర్రీపైప్ లైన్ ఏర్పాటు చేయవలసి ఉంది.మెటీరియల్ హ్యాండ్లింగ్ కోసం సముద్ర మార్గం ద్వారా అనుసంధానం చేయవలసి ఉంటుంది. పెల్లెట్ ప్లాంట్, కోల్డ్ రోలింగ్ మిల్లుతోకూడిన సమీకృత సదుపాయంతో గ్రీన్ ఫీల్డ్ ను ఉత్పత్తిచేసే ప్రణాళికతో ప్రాజెక్ట్ సిద్ధంచేసారు. అర్సెలార్ సంస్థ విశాఖపట్నంలో ఒక ఇనప ఖనిజ పెల్లెటైజేషన్ ప్లాంట్ ను ఇప్పటికే నిర్వహిస్తుంది. ఈ భారీ స్టీల్ ప్లాంట్ ప్రాజెక్టు కు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శంకుస్థాపన చేస్తారని భావించారు. అనివార్య కారణాలతో శంకుస్థాపనకు ప్రధాని హాజరు కాకపోవడంతో సోమవారం జరిగే శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రులు, కేంద్ర మంత్రులతో పాటు కంపెనీ ప్రతినిధులూభూమి పూజలో పాల్గొంటారు.. రాష్ట్ర హోం శాఖ మంత్రి, స్థానిక శాసన సభ్యురాలు వంగలపూడిఅనిత భూమి పూజా కార్యక్రమాన్ని అంతా తానై ఏర్పాట్లుచేస్తున్నారు. గత వారం రోజులుగా ఏర్పాట్లు పై అధికారులు, కూటమినేతలు తో సమీక్షా సమావేశాలు నిరవహిస్తూన్నారు. ఏర్పాట్లు ను పర్యవేక్షిస్తున్నారు. జిల్లా నుండే కాకుండా ఇతర ప్రాంతాలు నుండి భూమి పూజ కార్యక్రమానికి జన సమీకరణ కోసం విస్తృతంగా ప్రచారంచేపట్టారు.ప్రాజెక్ట్ ప్రాంతంలో ప్రారంభోత్సవ ఏర్పాట్లు, భద్రతా ఏర్పాట్లు పై పోలీసుఅధికారులుతో సమీక్షలు నిర్వహిస్తూ అధికారులను అప్రమత్తం చేశారు. ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు జన సమీకరణ కోసం అన్ని విధాల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు.







## భగవద్గీత పఠనంలో చిన్నారుల భళా



**మునగపాక , మార్చి 22 (మనసులో మాట) :** మండలంలోని తోటాడ గ్రామంలో శ్రీ ఆదినారాయణ స్వామి రాజయోగాశ్రమశీ ట్రస్టు ఆధ్వర్యంలో శ్రీమద్ భగవద్గీత శ్లోకముల ఉచిత శిక్షణ కార్యక్రమానికి అనూహ్య స్పందన లభిస్తోంది.ఉగాది వేడుకల్లో భాగంగా నిర్వహించిన పోటీల్లో శ్లోకాలను అలవోకగా పఠించిన పలువురు చిన్నారులను అభినందిస్తూ మేనేజింగ్ ట్రస్టీ సూరిశెట్టి సుషమ్న కుమార్ నేతృత్వంలో జ్ఞాపికలను అందజేశారు. భగవద్గీతను పఠిస్తే జీవితానికి సార్థకత చేకూరుతుందని అన్నారు.పాఠశాలలో చెప్పే విద్యతో పాటు భగవద్గీతను నేర్చుకోవడం అలవాటు చేసుకోవాలని సూచించారు.ప్రతి ఆదివారం చుట్టు పక్క గ్రామాల నుంచి వస్తున్న చిన్నారులు శ్లోకాల పఠనం పట్ల ఎంతో ఆసక్తి కనబరుస్తున్నారని చెప్పారు.అన్ని గ్రామాల్లో దీనిపై విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో దేశెట్టి లక్ష్మణరావు,ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు

## మూగజీవాలకు పశు వైద్య శిబిరాలు

**పెదబయలు , మార్చి 22 (మనసులో మాట) :** వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 23న మండలంలో మెగా పశు వైద్య శిబిరాలు నిర్విహిస్తున్నట్టు పశు సంవర్థక శాఖ ఉప సంచాలకులు డాక్టర్ నాతి కిశోర్ ఒక ప్రకటనలో తెలిపారు. అడుగులపుట్టు రైతు సేవా కేంద్రం, గొందికోడాపుట్టు గ్రామాల్లో ఈ శిబిరాలు ఏర్పాటు చేస్తు న్నట్టు పేర్కొన్నారు. పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు, నాటు కోళ్ళకు ఫౌల్ పాక్స్ వ్యాధి నివారణ టీకాలు వేస్తామన్నారు. పశువులకు ఉచిత మందులను పంపిణీ చేయనున్నట్లు వెల్ల డించారు. పశువుల సంరక్షణపై సలహాలు అందిస్తామన్నారు. రైతు లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

## గుమ్మిడిగొండ మెగా పశు వైద్య శిబిరం



**నాతవరం , మార్చి 22 (మనసులో మాట) :** నాతవరం మండలం గుమ్మిడిగొండ గ్రామంలో తేదీ 24-03-2026 న మంగళవారం ఉదయం 8.00 గంటలకు నర్సీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మెగా పశువు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు విచ్చేస్తున్నారు. మండలంలోని అన్ని పంచాయతీ ల నుండి నాయకులు, కార్యకర్తలు పాల్గొని.. ముఖ్యంగా పాడి రైతులును తీసికొని వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా నాతవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నందిపల్లి వెంకటరమణ తెలియజేశారు. ఈ అవకాశాన్ని పాడి రైతులు ఉపయోగించుకోవాలని తెలియజేశారు.

## జాబ్ క్యాలెండర్ లో ఆదివాసుల ఉద్యోగ, ఉపాధ్యాయ ప్రస్తావన లేకపోవడం సరికాదు

- ఆదివాసులకు శతశాతం రిజర్వేషన్ ముఖ్యమంత్రి హామీ అమలు గాలికేనా?
- ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్



**అరకులోయ , మార్చి 22 (మనసులో మాట) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పండగ పురస్కరించుకుని ప్రకటించిన జాబ్ క్యాలెండర్ 10 వేల 60 ఉద్యోగాల్లో ఆదివాసుల ఉద్యోగ,ఉపాధ్యాయ నియామక పోస్టు ప్రస్తావన లేకపోవడం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదివాసులకు అనేక సందర్భాల్లో ఇచ్చిన హామీశత శాతం రిజర్వేషన్ కనీసం ప్రస్తావన చేయకపోవడ న్యాయం కాదని ఆదివాసులకు తీవ్ర అన్యాయం చేయడమేనని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసులకు శత శాతం ఉద్యోగ ఉపాధ్యాయ నియామక రిజర్వేషన్ చట్టం చేయాలని ఆదివాసీ ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ డిమాండ్ చేశారు. అరకులోయ గిరిజన సంఘం భవనంలో ఆదివారం ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు బురిడీ దశరథ్ తో కలిసి పొద్దు బాలదేవ్ విలేఖరులతో మాట్లాడుతూ ఆదివాసీ ప్రాంతంలో శత శాతం ఉద్యోగ రిజర్వేషన్ కల్పిస్తామని ముఖ్యమంత్రి అనేక సందర్భాల్లో హామీ ఇచ్చినప్పటికీ హామీ అమలు చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వలన ఆదివాసీ నిరుద్యోగులు గత మెగా డీఎస్సీలో సుమారు 5 వేల ఉపాధ్యాయ పోస్టులు కోల్పోయారని దీని ఫలితంగా ఆదివాసీ ప్రాంతంలో ఉద్యోగ ఉపాధిఅవకాశాలుకోల్పోయున్నారు.

ఆదివాసీ నిరుద్యోగులు తీవ్ర నిరాశకు గురియ్యారని ఆదివాసీ ప్రాంతంలో ఐటీడీఏ పరిధిలో ప్రాజెక్ట్ అధికారి పర్యవేక్షణలో ఆదివాసీ ప్రత్యేక డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి ఆదివాసీ ప్రాంతంలోఆదివాసీ అర్హులైన అభ్యర్థులకు ఉద్యోగ నియామకాలు చేపట్టాలని ప్రభుత్వం ఆదిశగా ప్రయత్నాలు చేయకపోవడం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్ లో ఐదవ షెడ్యూల్ ఆదివాసీ ప్రాంత ఉపాధ్యాయ పోస్టులు లేకపోవడం ఆదివాసులకు తీవ్ర అన్యాయం చేయడమేనన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల్లోఇచ్చిన హామీ నిలబెట్టుకుని ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యోగ ఉపాధ్యాయ నియామక చట్టం చేసి ఆదివాసీ ప్రాంతంలో ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి ఆదివాసీ నిరుద్యోగ అభ్యర్థులకు న్యాయం చేయాలని 5వ షెడ్యూల్ ఏరియాలో సర్వ హక్కులు,అధికారాలు ఆదివాసులకు ఉన్నాయని ఉద్యోగ నియామకాల మాత్రం జనరల్ నోటిఫికేషన్ ఇచ్చి గిరిజనేతరులకు ఇవ్వడం ఆదివాసుల హక్కులు చట్టాలు కాలరాయడమేవుతుందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదివాసులకు ఇచ్చిన హామీ అమలు చేయాలని శతశాతం రిజర్వేషన్లు కల్పించి డీఎస్సీ ప్రకటించాలని ఆదివాసీ ప్రత్యేక డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.

## సేవా గుణానికి పంచాడ హరినాథ్ కు డాక్టరేట్ పురస్కారం

- డేస్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో 7 గురికి డాక్టరేట్ల ప్రధానం



**నర్సీపట్నం రూరల్ , మార్చి 22 (మనసులో మాట) :** డే స్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో విశాఖ పట్నం మెయిన్ లైబ్రరీ ఆడిటోరియం లో ఈనెల 19న వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన 7గురికి డాక్టరేట్లు ప్రధానం చేశారు. సేవా దృక్పథం, సమాజ హితం కోసం పాటుపడే వ్యక్తుల సేవా కార్యక్రమాలను గుర్తించి వారిలో అత్యుత్తమ సేవలు అందించిన వారిని ఎంపిక చేసి "డాక్టరేట్ ఫర్ సోషల్ సర్వీస్" అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా నర్సీపట్నం రామారావుపేట కు చెందిన జనసేన పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా కార్యదర్శి పంచాడ హరినాథ్ కు డాక్టరేట్ ఇచ్చి సత్కరించారు. తన ఉత్తమ సేవలకు" డాక్టరేట్ " అందుకున్న సందర్భంగా పంచాడ హరినాథ్ ఆదివారం నర్సీ పట్నంలో విలేకరులతో మాట్లాడారు. గత కొన్ని సంవత్సరాలుగా ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా నిస్వార్థంగా నిరు పేదలకు, వృద్ధులకు సేవలు అందిస్తున్నామన్నారు. ప్రతిరోజు నిత్య అన్నదానం, పేద విద్యార్థులకు చదువుకోవడానికి ఆర్థిక సాయం అందించడం తదితర కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ప్రకృతి మీద ప్రేమతో అనేక మొక్కలు నాటించామన్నారు. సొంత నిధులతో రోడ్డు గుంతలు పూడ్పించడం, కల్వర్టులు వేయించడం జరిగిందన్నారు. ప్రతి సమయంలోనూ నిరుపేదల పక్షాన నిలబడి, సమాజం పట్ల బాధ్యతగా



వ్యవహరించడం వల్ల డే స్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూని వర్సిటీ ప్రతినిధులు గుర్తించి "డాక్టరేట్ " ఇచ్చి సత్కరించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. నేడు సమాజం లో వాడవాడలా వృద్ధాశ్రమాలు కోకొల్లలుగా పుట్టుకొస్తున్నాయని, దానికి కారణం వృద్ధులైన తల్లిదండ్రులు అత్యధిక శాతం బిడ్డల నిరాదరణకు గురి అవుతున్నారని, వృద్ధులైన తల్లిదండ్రులను బిడ్డలు పోషించడమే కాక వారికి ఆప్యాయత, అనురాగం పంచాలని హితవు పలికారు. ఇంత కాలం చేసిన నిస్వార్థ సేవకు డాక్టరేట్ అందుకోవడంతో సమాజం పట్ల తన బాధ్యత మరింత పెరిగిందని హరినాథ్ అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిరుపేదలకు అందించేందుకు ప్రణాళికలు రూపొందించామని ఆయన తెలిపారు. కాగా డాక్టరేట్ అందుకున్న పంచాడ హరినాథ్ కు పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రముఖులు, అభిమానులు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.

## కోటవురట్ల మండలానికి 60 బస్సులు



**కోటవురట్ల , మార్చి 22 (మనసులో మాట) :** నక్కపల్లిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఈనెల 23న జరిగే ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమానికి కోటవురట్ల మండలం నుంచి ప్రజలను తరలించేందుకు 60 బస్సులను కేటాయించారు. సోమవారం ఉదయం 11 గంటలకు బస్సులు ఇక్కడి నుంచి బయలుదేరాలని కలెక్టర్ విజయ కృష్ణన్ ఆదేశించినట్లు ఎంపీడీవో చంద్రశేఖర్ ఆదివారం తెలిపారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ ఒక్కొక్క బస్సులో 60 మందిని పంపిస్తున్నామన్నారు. వీరందరికీ కోటవురట్ల, జల్లూరు, రామచంద్రపురం వద్ద స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేసి ఫుడ్ ప్యాకెట్స్, వాటర్ ప్యాకెట్స్ అందజేస్తామన్నారు. ఇందుకోసం 4,000 ఫుడ్ ప్యాకెట్స్ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి బస్సుకు ఒక అధికారిని ఇన్చార్జిగా నియమిస్తున్నట్లు పేర్కొన్నారు. తిరిగి వచ్చేటప్పుడు కూడా ప్రజలకు ఫుడ్ ప్యాకెట్స్ అందజేస్తామన్నారు. సీఎం పర్యటనను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు లింగన్నాయుడు, స్థానిక ఎంపీటీసీ పుత్రేవు బాబు, టిడిపి మాజీ మండల అధ్యక్షుడు జానకి శ్రీను, డిప్యూటీ ఎంపీడీవో కూర్మారావు పాల్గొన్నారు.

## జిందాల్ భూసేకరణలో అవినీతి పాముల పుట్ట : భీశెట్టి

- రైతులకు అన్యాయం చేసింది ఆ రెండు పార్టీలే !!



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 22 :** విజయనగరం జిల్లా ఎస్. కోట మండలం పరిధిలోని ముసిడిపల్లి, చీడిపాలెం,చినఖండేపల్లి,మూల బొడ్డవర,కిల్తంపాలెం,గ్రామాల పరిధిలో 2008 లో జరిగిన జిందాల(జే.ఎస్.డబ్ల్యూ) అల్యూమినా కర్మాగారం కోసం జరిగిన 1127.76 ఎకరాల భూ సేకరణలో అంతులేని అవినీతి జరిగిందని లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి ఆరోపించారు జామిలో విలేకరులతో మాట్లాడుతూ దాదాపు 18 ఏళ్ల క్రితం అధికారులు, నాయకులు చేసిన తప్పులకి నేటికీ రైతులు రోడ్డున పడి తిరుగుతున్నారని కొంతమంది ఆవేదన తో చనిపోయారని,జిందాల్ యాజమాన్యం తో లాలూచీ పడి కొంతమంది రెవెన్యూ అధికారులు,కొంతమంది ప్రధాన పార్టీల నేతలు రైతులకు తీరని అన్యాయం చేశారని, రెవెన్యూ రికార్డుల్లో అడ్డగోలు మార్పులు,పరిహారం చెల్లింపులో అవినీతి, భూ సేకరణలో రైతులను తప్పుతోవ పట్టించిన యజమానులు, తమకు జరిగిన అన్యాయాన్ని వివరాలతో అధికారులకు చెప్పినా పట్టించుకోని అధికారులు వెరసి రైతులకు తీవ్ర ఆవేదన మిగిలిందని ఎమ్మెల్సీ రఘురాజు ఇప్పుడు ప్రశ్నించారు కాబట్టే తప్పుడు ధ్రువ పత్రాలతో 13 మంది నష్టపరిహారం పొందిన వారిపై చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధపడిందని, జిందాల్ అవినీతి పై లోక్ సత్తా అలుపెరుగని పోరాటం రైతుల పక్షాన చేసిందని లోకాయుక్త కేసు,ఏసీబీకి ఫిర్యాదు,రాష్ట్ర శాసనసభలో ప్రశ్నించడం, మినిమం వేజ్ ని పెంచడం తదితర కార్యక్రమాలు చేశామని అధికారంలో ఎవరున్నా అధికార ప్రతిపక్ష పార్టీల నేతలు యాజమాన్యంకి మద్దతు ఇస్తున్నారని ఎమ్మెల్యేలు, ఎంపీలు,మంత్రులు తలచుకుంటే ఇది పెద్ద సమస్య కాదని, రైతులను ఆటబొమ్మలు చేసి అడుకుంటున్నారని భీశెట్టి మండిపడ్డారు,రైతుల సమస్యలపై వెంటనే అధికారులు, ఎమ్మెల్యేలు దృష్టి సారించాలని కోరారు.

## ప్రభుత్వాలు మారినా గిరిజనుల బతుకులు మారలేదు

- జాజుల పాలెం గ్రామానికి తక్షణమే రోడ్డు వేయాలి సిపిఎం డిమాండ్



**చీడికాడ , మార్చి 22 (మనసులో మాట) :** మండలంలో కోణం పంచాయతీ జాజులపాలెం గ్రామానికి కనీసం రహదారి కూడా లేదని సిపిఎం మండల కార్యదర్శి ఆర్ దేముడు నాయుడు అన్నారు ఆయన గిరిజనులతో గ్రామాల దారిని పరిశీలిస్తూ మాట్లాడుతూ కూటమి అధికారంలోకి రాకముందు ఆ గ్రామానికి కూటమి నాయకులు వచ్చి మేము అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామానికి బ్రిడ్జి వేసి తారు రోడ్డు వేస్తామని హామీ ఇచ్చారు అధికారంలోకి వచ్చాక రెండు సంవత్సరాలు పూర్తయినప్పటికీ కనీసం ఈ గ్రామాన్ని సందర్శించిన నాయకుడే లేడని ఆవేదన వ్యక్తం చేశారు . ఈ గ్రామానికి వేసకాలంలో కూడా చిన్న చిన్న వర్షం పడితే గ్రామానికి వెళ్లలేని పరిస్థితి ఉందని అన్నారు గ్రామంలో గర్భిణీ స్త్రీలు కానీ బాలింతలు గాని ఎవరికైనా అనారోగ్యం గురైతే కనీసం మా గ్రామం నుండి వైద్య నిమిత్తం వెళ్లాలంటే డోలుమూత తప్పలేదని ఆవేదన వ్యక్తం చేశారు మా ఊర్లో స్కూలు ఉన్నప్పటికీ కనీసం స్కూలుకి ఉపాధ్యాయులు రావడానికి రహదారి లేని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే మా గ్రామానికి రోడ్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సాయి రాంబాబు తరుణ్ రాజు పాల్గొన్నారు

## హోంమంత్రి పుట్టినరోజు సందర్భంగా కంటి వైద్యశిబిరం



**ఎస్. రాయవరం , మార్చి 22 (మనసులో మాట) :** ఈనెల 24 వతేదీ మంగళవారం రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత పుట్టిన రోజు సందర్భంగా ధర్మవరం – అగ్రహారం గ్రామంలో అచ్యుత్ హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు .హైమ నేత్రాలయం వైద్య సిబ్బంది రోగులుకువైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 61 మందికి పరీక్షలు నిర్వహించగా 15మందికి ఆపరేషన్ అవసరం అవుతుందని గుర్తించారని పౌండేషన్ అధ్యక్షుడు సియ్యాదుల అచ్యుత్ కుమార్ తెలిపారు. .వారినిఆపరేషన్ కోసంతరలించారు.ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో వమ్మవరం మాజీ ఎంపీటీసీ పల్లేల జగ్గారావు(బుజ్జి), నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షుడు సుంకర శ్రీనివాస్, జనసేన మండల యూత్ అధ్యక్షుడు లింగంపల్లి జ్యోతి కుమార్, గ్రామశాఖ అధ్యక్షుడు బండి నాగేశ్వరరావు, ప్రగడ తులసి, జనసేన నాయకులు తుంపాల రాంబాబు,గజివెల్లి గణేష్, బంగారి నాగశివ, బండి గణేష్,బండి వరహాలరావు,కొమ్మిరెడ్డి సురేష్, కరుణ,కొండలరావు,కాశీ,సుంకరనాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి రవాణ నియంత్రణకు నిరంతర తనిఖీల చేపట్టాలి : జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్

- జిల్లాలో పోలీసు చెక్ పోస్టులను బలోపేతం చేసామన్న జిల్లా ఎస్పీ
- ఆకస్మికంగా వేరు వేరు ప్రాంతాల్లో డైనమిక్ వాహన తనిఖీలు



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 22 :** జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, మార్చి 22న ఎస్.కోట మరియు కొత్తవలస పోలీసు స్టేషనులను ఆకస్మికంగా సందర్శించి, స్టేషను ప్రాంగణాన్ని, ప్రాపర్టీ రూం, లాకప్ గదులను పరిశీలించారు. పోలీసు స్టేషను ప్రాంగణంలో సీజ్ చేసి ఉన్న వాహనాలను పరిశీలించి, వాటిని చట్ట ప్రకారం త్వరగా డిస్పోస్ చేయాలని అధికారులను ఆదేశించారు.ఎస్.కోట మరియు కొత్తవలస పోలీసు స్టేషనులోని వివిధ రికార్డులు, సిడి ఫైల్స్ ను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తనిఖీ చేసారు. పక్క జిల్లా మరియు పక్క రాష్ట్రాల నుండి బొడ్డవర మీదుగా ఇతర ప్రాంతాలకు గంజాయి రవాణ జరుగుతున్నందున, అక్రమ రవాణ నియంత్రణే లక్ష్యంగా బొడ్డవర చెక్ పోస్టును బలోపేతం చేసామని, నిరంతరం వాహన తనిఖీలు చేపట్టే విధంగా చర్యలు చేపట్టామన్నారు. గంజాయి కేసుల్లో పట్టుబడిన నిందితులపై హిస్టరీ షీట్లు తెరవాలని, వారి కదలికలపై నిఘా ఏర్పాటు చేయాలని, వారు గంజాయి వ్యాపారంతో అక్రమంగా సంపాదించిన ఆస్తులను జప్తు చేయుటకు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. దర్యాప్తులో ఉన్న గంజాయి కేసులను జిల్లా ఎస్పీ సమీక్షించి, పరారీలో ఉన్న ప్రధాన నిందితులను అరెస్టు చేయాలని, సంబంధిత కోర్టుల్లో అభియోగ పత్రాలు దాఖలు చేయాలన్నారు. గంజాయి నియంత్రణకు ఆకస్మికంగా వేరు వేరు ప్రాంతాల్లో డైనమిక్ వాహన తనిఖీలు చేపట్టాలన్నారు. గంజాయి కేసుల్లో మరింత లోతుగా దర్యాప్తు చేపట్టి, ప్రధాన నిందితుల సమాచారాన్ని రాబట్టాలన్నారు. అనంతరం, స్టేషనులో క్రైమ్ చార్ట్ పరిశీలించి, పోలీసు స్టేషను పరిధిలో రహదారి ప్రమాదాలు ఎక్కడ ఎక్కువ జరుగుతున్నది, బ్లాక్ స్పాట్స్ ఎక్కడ ఉన్నవి అధికారులను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ఎస్.కోట మరియు కొత్తవలస పోలీసులు చేపడుతున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. బ్లాక్ స్పాట్స్ కు ఇరువైపుల కాషనరీ బోర్డులను ఏర్పాటు చేయాలని, ప్రమాదాలు తరుచూ జరుగుటకు గల కారణాలను గుర్తించి, స్పీడు బ్రాకర్లు, స్టాపర్లును ఏర్పాటు చేయాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, ప్రజలకు రహదారి భద్రత, మహిళల భద్రత పట్ల, సైబర్ మోసాల పట్ల, కొత్త చట్టాలు పట్ల అవగాహన కల్పించాలన్నారు. వాహనదారులు రహదారి భద్రతా నియమాలు పాటించే విధంగా చూడాలని, హెల్మెట్ ప్రాముఖ్యతను ద్విచక్ర వాహన దారులకు వివరించి, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. దొంగతనాల నియంత్రణకు పగలు, రాత్రి బీటులను వేయాలని, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. పోలీసు సిబ్బంది తరుచూ తమకు కేటాయించిన దత్తత గ్రామాలను సందర్శించి, గ్రామంలో శాంతిభద్రతల పరిస్థితులను తెలుసుకొని, ఎప్పటికప్పుడు సమాచారాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. అనుమానస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ అధికారులను ఆదేశించారు.జిల్లా ఎస్పీ గారు స్టేషను సందర్శించిన సమయంలో విజయనగరం డిఎస్పీ ఆర్.గోవిందరావు, ఎస్.కోట సిఐ వి.ఎన్.మూర్తి, కొత్తవలస సిఐ షణ్ముఖరావు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది హాజరుగా ఉన్నారు.

## నేడు అరకులోయలో వైసీపీ ఎస్టీ కమిటీ ప్రతినిధులతో అత్యవసర సమావేశం



**అరకులోయ , మార్చి 22 (మనసులో మాట) :** అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ కమిటీ ప్రతినిధులతో అత్యవసర చేస్తున్నట్లు డుంబ్రిగూడ మండల వైసిపి అధ్యక్షులు పాంగి పరశురాం అన్నారు.ఆయన విలేకరులతో మాట్లాడుతూ సోమవారం ఉదయం10 గంటలకు అరకులోయ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అరకులోయ ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మరియు ఎస్టీ కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్య లక్ష్మిగార్ల ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అరకులోయ పార్లమెంట్ పార్టీ పరిశీలకులు చింతలపూడి వెంకట రమణఅరకులోయ నియోజకవర్గ పార్టీ ఇంచార్జీ బాణాల శ్రీనివాస్అరకులోయ పార్లమెంట్ సభ్యురాలు గుమ్మ తనుజరాణి,ఉమ్మడివిశాఖపట్నం జిల్లా ఛైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర, శాసన మండలి సభ్యులు కుంభా రవిబాబు, మండల పార్టీ అధ్యక్షులు ,ఎస్టీ కమిటీ మండల, పంచాయతీ అధ్యక్షులు మరియు ఉపాధ్యక్షులు ప్రధానకార్యదర్శులు, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులురాష్ట్ర మరియు జిల్లా స్థాయి ప్రతినిధులుజెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులుపార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలుమండల పార్టీ అధ్యక్షుల సారధ్యంలో అందరూతప్పకహాజరుకావలసిందిగాఆయనకోరారు.

## ఉక్కు కర్మాగార శంకుస్థాపనకు నక్కపల్లి తరలి రావాలని ప్రగడ పిలుపు



**అచ్యుతాపురం , మార్చి 22 (మనసులో మాట) :** అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో మార్చి 23న జరుగనున్న ఉక్కు కర్మాగార శంకుస్థాపన కార్యక్రమానికి ఎలమంచిలి నియోజకవర్గ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి రావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, ఎలమంచిలి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ తో పాటు కేంద్ర ప్రభుత్వ మంత్రుల సమక్షంలో నక్కపల్లి వద్ద జరగబోయే ఈ భూమిపూజ కార్యక్రమం ప్రజాబాహుళ్యంతో విజయవంతం చేయాలని ఆయన ఆదేశించారు. శంకుస్థాపన కార్యక్రమానికి యలమంచిలి నియోజకవర్గంలోని రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ--వార్డు స్థాయి నాయకులు, కమిటీ సభ్యులు, బూత్ బాధ్యులు, కుటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని ప్రగడ అందరినీ కోరారు.ప్రగడ మాట్లా డుతూ, నక్కపల్లిలో ఏర్పాటు కాబోయే ఉక్కు కర్మాగారం ఉత్తరాంధ్ర ప్రాంతంలో పారిశ్రామిక పారిశ్రామిక ప్రగతి, ఉపాధి అవకాశాలకు శిలాఫలకం లాంటిదని పేర్కొన్నారు. ఎలమంచిలి నియోజకవర్గ ప్రజలు ఈ చారిత్రాత్మక క్షణంలో పార్టీ, ప్రభుత్వాన్ని ఊర్జితంగా మద్దతు పలికేలా నక్కపల్లి వద్దకు తరలిరావాలని ప్రగడ మరోసారి స్పష్టం చేశారు.

KANCHARLA
మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక



## కొల్లేరు సరస్సు విధ్వంసాన్ని అరికట్టకపోతే పర్యావరణ వినాశమే : బొలిశెట్టి సత్యనారాయణ

**కంచరపాలెం , మార్చి 22 (మనసులో మాట)** : గత 50 ఏళ్లుగా తీవ్రమైన విధ్వంసానికి గురవుతున్న కొల్లేరు సరస్సును యుద్ధ ప్రాతిపదికన రక్షించక పోతే పర్యావరణ వినాశనం తప్పదని జల బిరాదరి నేషనల్ కన్వీనర్ బొలిశెట్టి సత్యనారాయణ ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం ఉదయం నగరంలోని మేఘాలయ హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో 1975వ సంవత్సరం నుంచి 2025వ సంవత్సరం వరకు కొల్లేరు సరస్సులో జరిగిన విధ్వంసం, వినాశనం అత్యంత ప్రమాదకరంగా మారిందన్నారు. వెయ్యి సంవత్సరాల పాటు అనేక రాజవంశాల పాలనలోను, ఆ తరువాత వచ్చిన బ్రిటిష్ వారి పాలనలో చెక్కుచెదరకుండా ఉన్న ఈ సరస్సు 1975వ సంవత్సరం తరువాత విధ్వంసానికి గురవడం ప్రారంభమైందన్నారు. ఆనాడు సుమారు 2,22,600 ఎకరాల సుదీర్ఘ విస్తీర్ణంలో ఉండే ఈ సరస్సు ఇప్పుడు పలు ఆక్రమణలు, విధ్వంసాల అనంతరం కేవలం 90వేల ఎకరాలకే పరిమిత మవ్వడం పర్యావరణ ప్రియులకు ఆందోళన కలిగిస్తుందని తెలిపారు. గత ముఖ్యమంత్రి జలగం వెంగళరావు హయాంలో ప్రారంభమైన ఈ సరస్సు క్షీణత ఆ తరువాత వచ్చే ప్రభుత్వాల్లో మరింత ఎక్కువైందన్నారు. ముఖ్యమంత్రిగా వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉన్న కాలంలో ఆపరేషన్ కొల్లేరు అనే పేరుతో జరిగిన హడావుడి, సుప్రీం కోర్టు కళ్లకు గంతలు కట్టడమే తప్ప, వాస్తవంగా కొల్లేరు సరస్సును రక్షించే చర్య చేపట్టలేదని తెలిపారు. కొల్లేరు సరస్సుకు గల సుదీర్ఘ, విస్తారమైవ సరిహద్దులను రక్షించాలని దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీం కోర్టు ఇచ్చిన ఖచ్చితమైన ఆదేశాలు ఉన్నప్పటికీ నాటి, నేటి ప్రభుత్వాలు అపహాస్యం చేస్తున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో శాటిలైట్ ఆధారాలతో సహా దేశంలోని అన్ని వ్యవస్థల అధినేతలకు ఫిర్యాదులు చేస్తున్నామని వెల్లడించారు. ఈ భూమి మీద ప్రాణ కోటి మనుగడకు ప్రాణాధారమైవ ప్రకృతిని, పర్యావరణాన్ని పరిరక్షించాలని రాజ్యాంగంలోని ఆర్టికల్ 48ఎ చెబుతోందని దాన్ని పాలకులు కాలరాయడం క్షమార్హం కాదన్నారు. కొల్లేరు సరస్సుకు జరుగుతున్న విధ్వంసం వల్ల పక్షుల అంతం, మానవ యుగాంతానికి ఆరంభమయ్యే ప్రమాద సూచికనిస్తుందని హెచ్చరించారు. అందుచేత దీన్ని అరికట్టేందుకు సమాజంలోని అన్ని వర్గాల వారు ముందుకు రావాలని ఆయన పిలుపు నిచ్చారు.

## గరికపాటిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి : సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ డిమాండ్



**కంచరపాలెం , మార్చి 22 (మనసులో మాట)** : ప్రభుత్వ పాఠశాలల్లో అమలు అవుతున్న మధ్యాహ్న భోజన పథకంపై అహంకారంతో అవమానకర, బాధ్యతా రహిత, వివక్షతతో కూడిన వ్యాఖ్యలు చేసిన గరికపాటి నరసింహారావు పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బాన్సువాడ వేదాంత్ మౌర్య ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పిల్లలు కేవలం మధ్యాహ్న భోజనం కోసం మాత్రమే వస్తారని, వారికి చదువు ముఖ్యం కాదని చేసిన వ్యాఖ్యలు కోట్లాది మంది తల్లితండ్రుల, విద్యార్థులను అవమానించడమేనని, ముఖ్యంగా ఈ పథకం కింద సహాయం అందుతున్నది బడుగు, బలహీన వర్గాలకనీ, అదికూడా పిల్లలకు చదువు చెప్పించే స్తోమత లేని వెనుక బడిన తరగతుల వారేనని, వారి అసమానతలను, ఆర్థిక పరిస్థితులను అర్థం చేసుకోలేని గరికిపాటికి ఎందుకంత ద్వేషమని అన్నారు. మధ్యాహ్న భోజన పథకం అనేది స్కూల్ డ్రాప్ అవుట్లను తగ్గించడం కోసం, వారికి సరైన విద్యని అందించి, ఉన్నత విద్యార్థులుగా తీర్చిదిద్ది, వారికి సరైన భవిష్యత్తుని ఇవ్వడం కోసం పెట్టిన పథకమని, గరికిపాటి వ్యాఖ్యలు సామాజిక వివక్షతను పెంపొందిస్తున్నదని, సంక్షేమ పథకాలను నీరు కారుస్తుందని, ఇటువంటి అవమానకర వ్యాఖ్యలు చేసిన గరికపాటి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

# గురజాడ సాహిత్య వారసుడు "చాసో"

**- చాసో పుస్తక ఆవిష్కరణ సభలో పలువురు సాహితీవేత్తల కితాబు**



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 22** : మహాకవి గురజాడ ఆలోచనలను ...తాత్వికతను అందిపుచ్చుకుని తన రచనల ద్వారా స్ఫూర్తిని...చైతన్యాన్ని కలిగించిన రచయిత చాగంటి సోమయాజులు(చాసో) అని పలువురు వక్తలు అభివర్ణించారు. ఆదివారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో చాసో సాహిత్యం ఆవిష్కరణ సభ యుపిఎస్సీ పూర్వ సభ్యులు, ప్రముఖ రచయిత ప్రొఫసర్ కె.ఎస్.చలం అధ్యక్షత జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు భాష పుట్టింది విజయనగరంలోనని... ప్రజలకి... రాజకీయాలకు దూరం పెరుగుతున్నాదని... సామాజిక, రాజకీయ ఆర్థిక విషయాల పట్ల అవగాహన పెంచి రచనల ద్వారా ప్రజలను చైతన్యవంతులని చేసే బాధ్యత రచయితలపై ఉంది అన్నారు. అరసం జాతాయ సమితి అధ్యక్షులు పెనుగొండ లక్ష్మి నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వాలు పెట్టుబడి వైపు వెళ్తాయనిఅందుకే మేధోమదన యుద్ధం అవసరమైందని అన్నారు. కళా సాహిత్యరంగాల ద్వారా జాతీయ చైతన్య తీసుకువచ్చే క్రమంలోనే అరసం 54 పుస్తకాలను ప్రచురణ చేసిందని..ఇంకా మంచి సాహిత్యరావలసిన అవసరం రచయితలు తెలుసుకోవాలన్నారు. గురజాడ, చాసో ఇద్దరూ సమభావాలు కలిగినవారని తెలిపారు. సభలో అరసం రాష్ట్రప్రధాన కార్యదర్శి వల్లూరు శివప్రసాద్ మాట్లాడుతూ చాసో రచనలు అందరికీ అందు బాటులోకి తెచ్చి సమగ్రమైన ఆ రచనలు పాఠకులకు , రచయితకు దిశానిర్ధేశం చేయగలవని అన్నారు. అరసం రాష్ట్ర కార్యదర్శి కె.శరత్ చాసో రచనల నేపథ్యాన్ని వివరించారు. అరసం రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి జి.ఎస్ మాట్లాడుతూ చాసో కథల..శైలి,ఆర్థిక సంక్షోభంపై వారు తీసుకున్న కథా వస్తువు వివరిస్తూ ఎంతో నిబ్బరంగా ఏ విధమై భేషజాలకు పోకుండా చాసో రచనలు నిబద్ధతతో సాగించారని తెలియజేశారు. ప్రపంచ సాహిత్యాన్ని చదువుకున్న చాపో గురజాడ ధృక్పథాన్ని అందిపుచ్చుకున్న ఏకైక రచయిత చాసో మాత్రమే అన్నారు. వారిలో ఉన్న ఆత్మ నిగ్రహం తాను రాసే కథలపై పాఠకులకు మమకారం పెంచే శైలి, నిజాయితీ వలన సంక్షిప్తతలో కొత్త శిల్పం వారి రచనల్లో కన్పిస్తుందన్నారు. అనవసర సంభాషణలు...లేని కథా నిర్మాణ పద్ధతి వారి సొంతం అని పేర్కొన్నారు.తదుపరి చాసో సాహిత్యం పుస్తక ఆవిష్కరణవక్తల చేతుల మీదుగా జరిగింది. చివరగా చాసోతో నిరంతరం ఇఇంటర్వ్యూలు చేసి తన మనోభావాలని పొందుపరిచిన ప్రముఖ సాహితీవేత్త , వెలుగు రామినాయుడుని సభ ఘనంగా సత్కరించింది. జానపద సాహిత్య కారులు బద్రి కూర్మారావు వందన సమర్పణతో సభ ముగిసింది. అరసం జిల్లా కార్యవర్గాన్ని ప్రకటించారు. జిల్లా అరసం గౌరవాధ్యక్షులుగా చాగంటి తులసి, అధ్యక్షులుగా జిఎస్ చలం, ఉపా ధ్యక్షులుగా బద్రి కూర్మారావు, ప్రధాన కార్యదర్శిగా రత్నాల బాలకృష్ణ, కార్యదర్శిగా మానాపురం రాజా చంద్రశేఖర్, సహాయ కార్యదర్శిగా భళ్ళమూడి నాగేంద్ర ప్రసాద్, సారిపల్లి నాగరాజు, కార్యవర్గ సభ్యులుగా... ఇనపకుర్తి చిన్న సత్యనారాయణ రేపల్లె ఈశ్వరరావు బిహెచ్ ధరణి సాలూరు సంతోషి ఆర్కే చౌదరి పాసల మహేష్ కంది సత్యనారాయణమూర్తి, ఎం.విజయ భాస్కర్, పాశల శ్రీనివాస్ ఎన్నిక కాబడ్డారు



# యువతకు 20 లక్షల ఉద్యోగాల లక్ష్యం

**- ఉగాది రోజున జాబ్ క్యాలెండర్ విడుదల - నిరుద్యోగులకు ఆశాకిరణం**
**- స్కిల్ డెవలప్‌మెంట్, పారిశ్రామిక వృద్ధితో విస్తృత ఉద్యోగావకాశాలు**
**- పాతపట్నంలో తెలుగు యువత ఆధ్వర్యంలో లోకేష్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం**



**శ్రీకాకుళం , మార్చి 22 (మనసులో మాట)** : పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఆదేశానుసారం నియోజకవర్గం తెలుగుయువత అధ్యక్షులు మరియు మండల తెలుగు యువత అధ్యక్షులు మీడియా సమావేశంలో పాల్గొని. యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం పటిష్ట కార్యా చరణతో ముందుకు సాగుతోందని తెలిపారు. రాబోయే 20 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాల సృష్టి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని వెల్లడిం చారు. ఇప్పటివరకు కేవలం 20 నెలల్లోనే 6,28,347 ఉద్యోగాలను కల్పిం చడం జరిగిందని, టీడీపీ పాలనలో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులతో 25 లక్షల ఉద్యోగ అవకాశాల కల్పన లక్ష్యంగా ఉన్నామని స్పష్టం చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్, పారిశ్రామిక వృద్ధి ద్వారా యువతకు విస్తృత అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు.ఉగాది సందర్భంగా జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం ద్వారా ప్రతి సంవత్సరం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. విద్య, పరిశ్రమల రంగాల్లో పెట్టుబడులు పెంచడం వల్ల యువతకు శిక్షణ మరియు ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతున్నాయని వివరించారు.గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు విస్తరిస్తున్నాయని తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఐటి, విద్య శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు ఉగాది రోజున జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం పట్ల నియోజకవర్గ యువత ధన్యవాదాలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు అంపిలి పొలినాయుడు, మండల అధ్యక్షులు బుద్ధుల నరేష్, బసవ పరమేశ్వర్ రెడ్డి, వాలిపల్లి వెంకటరమణ, కుంచాల బాలకృష్ణల ఆధ్వర్యంలో పార్టీ కేంద్ర కార్యాలయంలో నారా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# ఆసియా మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ కు ఎంపికైన రంజిత్ కుమార్

**- అంతర్జాతీయ వేదికపై భారత త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలి : ఎమ్మెల్యే లోకం నాగ మాధవి**



**నెల్లిమర్ల , మార్చి 22 (మనసులో మాట)** : మధ్యప్రదేశ్‌లో జరిగిన జాతీయ స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో అద్భుత ప్రతిభ కనబరిచి, త్వరలో జరగబోయే ఆసియా మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌కు ఎంపికైన యువ అథ్లెట్ యు. రంజిత్ కుమార్ ను నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ప్రత్యేకంగా అభినం దిం చారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రంజిత్ కుమార్‌ను ఆమె శాలువాతో సత్కరించి, ఆయన సాధించిన పతకాలను పరిశీలించి అభినందనలు తెలిపారు. నెల్లిమర్ల టీచర్స్ కాలనీకి చెందిన రంజిత్ కుమార్, రిటైర్డ్ ఎలక్ట్రికల్ ఫోర్ మెన్ యు. సన్యాసి రాజు, గరికవలస హెచ్.ఎం. యు. శ్రీదేవి దంపతుల కుమారుడు. మధ్యప్రదేశ్‌లో జరిగిన జాతీయ పోటీల్లో రంజిత్ కుమార్ కనబరిచిన ప్రతిభ అమోఘమని ఎమ్మెల్యే కొనియాడారు.

**రంజిత్ కుమార్ సాధించిన పతకాలు**

100 మీటర్ల పరుగు: బంగారు పతకం (Gold), 200 మీటర్ల



పరుగు: బంగారు పతకం (Gold) , 400 మీటర్ల పరుగు: రజత పతకం (Silver) , 4X100 మీటర్ల పురుషుల రిలే: రజత పతకం (Silver) , 4X100 మీటర్ల మిక్స్‌డ్ రిలే: కాంస్య పతకం..ఈ సందర్భంగా ఎమ్మెల్యే లోకం నాగ మాధవి మాట్లాడుతూ, వృత్తిరీత్యా సాఫ్ట్‌వేర్ రంగంలో ఉంటూనే క్రీడల పట్ల మక్కువతో రంజిత్ సాగిస్తున్న ఈ ప్రయాణం ఎంతో మంది యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. త్వరలో జరగబోయే ఆసియా ఛాంపియన్‌షిప్‌లో రంజిత్ మరిన్ని పతకాలు సాధించి, అంతర్జాతీయ వేదికపై భారత జాతీయ జెండాను సగర్వంగా ఎగురవేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని ఆమె ఆకాంక్షించారు. దేశ గౌరవాన్ని పెంచే ఇటువంటి క్రీడాకారులకు తమ ప్రభుత్వం మరియు వ్యక్తిగతంగా ఎల్లప్పుడూ పూర్తి మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, రంజిత్ కుమార్ కుటుంబ సభ్యులు, మిత్రులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని ఎంపీటీసీ స్థానాల్లో పార్టీ జెండాను రెపరెపలాడిద్దాం

**- జగన్ నమ్మకానికి తగిన విధంగా పనిచేద్దాం : జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ పిలుపు**



**మునగపాక , మార్చి 22 (మనసులో మాట)** : మరికొన్ని నెలల్లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని ఎంపీటీసీ స్థానాలను కైవసం చేసుకుని మునగపాక మండలంలో పార్టీ జెండాను రెపరెపలాడుద్దామని జిల్లా వైయస్సార్సీపీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ గుర్తు చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మునగపాక మండలం ముఖ్య నాయకులతో సమావేశం ఆదివారం అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలం పార్టీ కార్యాలయంలో వైఎస్సార్సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ మునగపాక మండలంలో 26 పంచాయతీల ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ గారు మాట్లాడుతూఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి,పార్టీ అధ్యక్షులు వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి తనపై ఉంచిన నమ్మకంతో మూడవసారి అనకాపల్లి జిల్లా అధ్యక్షులుగా నియమించారని జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ తెలిపారు. ఈ బాధ్యతను గౌరవంగా స్వీకరించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.



ఈ సందర్భంగా మునగపాక మండలానికి చెందిన ప్రతి నాయకుడు,కార్యకర్త,అభిమాని అందరూ కలిసికట్టుగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. వ్యక్తిగత విభేదాలను పక్కనబెట్టి పార్టీ అభివృద్ధి కోసం ఒక్కటిగా ముందుకు సాగితేనే విజయాలు సాధ్యమవుతాయని చెప్పారు ప్రతి గ్రామంలో పార్టీ కార్యక్రమాలను మరింత విస్తరించి, ప్రజలకు చేరువగా ఉండేలా కృషి చేయాలని సూచించారు పార్టీపై ఉన్న విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రతి కార్యకర్త బాధ్యత అని బొడ్డేడ ప్రసాద్ స్పష్టం చేశారు. ప్రభుత్వం చేస్తున్న దోపిడి విధానాన్ని, స్థానిక అధికార పార్టీ నాయకులు చేస్తున్న దోపిడీని ఎక్కడికక్కడే అరికట్టడానికి పార్టీని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని, దీనికి పార్టీ కార్యకర్తల నాయకుల సంపూర్ణ సహకారం అందించాలని ప్రసాద్ వైసీపీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి షేక్ ఇస్మాయిల్ అధ్యక్షత వహించగా కార్యక్రమంలో సర్పంచులు సుందరపు నీలకంఠ స్వామి, బొడ్డేడ శ్రీనివాసరావు, బి శెట్టిగంగప్పల నాయుడు, కాండ్రేగుల నూకరాజు, వైసిపి నేతలు దాసరి అప్పారావు, బొద్దపు శ్రీరామ్ మూర్తి,మొల్లేటి నారాయణరావు, పెంటకోట అప్పలనాయుడు, పెంటకోట హరే రామ, నరాలశెట్టి సూర్యనారాయణ, దొడ్డి వరాహ సత్యనారాయణ, కాండ్రేగుల జగన్, పిట్ట మంగరెడ్డి, రాపేట్ పరమేశ్వరరావు, దొడ్డి బుజ్జి పలువురుపాల్గొన్నారు.

# నీటిని కాపాడదాం..భవితకు భరోసానిద్దాం!

**- జల సంరక్షణ మనందరి బాధ్యత : పోలవరం ఎస్ఈ దోల తిరుమలరావు**



**శ్రీకాకుళం, మార్చి 22 (మనసులో మాట)** : నీటిని పొదుపుగా వాడటం, వనరులను సద్వినియోగం చేసు కోవడం, కలుషితం కాకుండా కాపాడటమే ఈ ఏడాది ప్రపంచ జల దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యమని పోలవరం ప్రాజెక్ట్ (నాణ్యతా ప్రమాణాల విభాగం) పర్యవేక్షణ ఇంజినీర్ డోల తిరుమలరావు అన్నారు. ఆదివారం శ్రీకాకుళంలోని వంశధార ప్రాజెక్ట్ కార్యాలయంలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ ఆఫ్ ఇండియా పూర్వపు చైర్మన్ ప్రొఫెసర్ డి. విష్ణుమూర్తి సారథ్యంలో ప్రపంచ జల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తిరుమలరావు మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా నీటి ప్రాముఖ్యతపై అవగాహన పెరుగుతోందని పేర్కొన్నారు. మన చుట్టూ ఉన్న నీటి వనరులను రక్షించుకోవడంతో పాటు, మహిళలపై నీటి సేకరణ భారాన్ని తగ్గించడం, అందరికీ సమానంగా నీరు అందేలా చూడటం మన ప్రాథమిక లక్ష్యాలు కావాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో రిటైర్డ్ చీఫ్ ఇంజినీర్ ఎన్. రాంబాబు, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఎం. శ్రీనివాస్, రిటైర్డ్ సూపరింటెండెంట్ ఇంజినీర్ ఎస్.వి. రమణ పాల్గొని జల సంరక్షణ ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంజినీర్లు పాపారావు, సంతోష్ రాజ్, మన్మధరావు, డాక్టర్ వాణి, రామలక్ష్మి, ప్రొఫెసర్ డాక్టర్ రాత్, ఢిల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**మునగపాక మండల బిజెపి అధ్యక్షులు మళ్ళ కాళీశ్వరరావు ఆధ్వర్యంలో**

# నాగులపల్లి లో ఉచిత కంటి వైద్య శిబిరం



**మునగపాక,మార్చి 22 (మనసులో మాట)**: మునగపాక మండలం నాగులపల్లి గ్రామంలో మళ్ళ కాళీశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారంభువనేశ్వరి కంటి హస్పటల్ డాక్టర్ ఎల్ ఎన్ మూర్తి, మస్రా, శేషు , పలాసరావు సహ కారంతో సుమారు 150 మంది కంటి పరీక్ష చేయించుకున్నారు.వారికిలో సుమారు 20 మందికి కంటి ఆపరేషన్ అవసరమని నిర్ధారించి వారిని ఉచిత కంటి ఆపరేషన్ చేయించే బాధ్యత తీసుకున్నారు. మరియు అవసరమైన వారికి అద్దాలు 50%తగ్గించి ఇచ్చా రు.ఈ కార్యక్రమంలోశ్రీను మరియు గ్రామ యువత పాల్గొన్నారు.

# ఆర్ సి ఎల్ మిట్టల్, నిఫ్పాన్ స్టీల్ ప్లాంటు శంకుస్థాపనకు తరలి రావాలని ఇంటింటికి ఆహ్వానం

**- అనకాపల్లి కార్యక్రమం అబ్జర్ అబ్జర్వర్ విజయ్**
**- టిడిపి పార్లమెంట్ కమిటీ కార్యదర్శి పెదపాటి కళ్యాణి**



**కశింకోట , మార్చి 22 (మనసులో మాట)** : దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ ను నక్కపల్లి లొ స్థాపించడం ఉత్తరాంధ్ర ప్రగతికి శుభపరిణామనని టిడిపి కార్యక్రమ అబ్జర్వర్ విజయ్ ,పార్లమెంట్ కమిటీ సెక్రటరీ పెదపాటి కళ్యాణి హర్షం వ్యక్తం చేశారు.ఉత్తరాంధ్ర ప్రగతికి సోపానం లాంటి ఈ మహోన్నత కార్యక్రమానికి ఆదివారం కశింకోట లోని తన స్వగృహం నుండి ఇంటింటికి ఆహ్వానం పలికారు పెదపాటి కళ్యాణి.ఈ కార్యక్రమానికి టిడిపి నర్సీపట్నం అబ్జర్వర్ ,నేడు కశింకోట ఈ కార్యక్రమ అబ్జర్వర్ యైన విజయ్ విచ్చేశారు. వాయిద్యాలు, నినాదాలతో ఆ ప్రాంతమంతా హోరెత్తెల ఇంటింటికి ఆహ్వానం పలికిన అనంతరం వారు మాట్లాడుతూ ఈ నెల 23 రేపు సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నక్కపల్లిలో భూమిపూజ చేయనున్నారు. ఈ భారీ పరిశ్రమ రావడం వలన సుమారు 55 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని అన్నారు. స్టీల్ ప్లాంట్ కు మొత్తం వ్యయం 1,35, 964 కోట్లు కాగా తొలిదశగా 80 వేల కోట్లు వెచ్చించడం జరుగుతుందని తెలిపారు. 2200 ఎకరాల ప్రాజెక్టులో ప్లాంట్ 7.3 మిలియన్ టన్నుల కెపాసిటీ అన్నారు . 2029 కి పూర్తి చేయడమే లక్ష్యంగా సాగుతుందన్నారు.కాబట్టి ఇది మన కార్యక్రమము, రాష్ట్ర భవిష్యత్తుకు మూలం అని గుర్తించి ప్రతి ఒక్కరూ విచ్చేసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కళ్యాణి కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కాండ్రేగుల సతీష్, వేగి సాయికుమార్, బొబ్బిలి పవన్ కుమార్, జనసేన నాయకులు పావాడ కామరాజు, ఈరుగుల సాయికుమార్, జ్యోతి, హైమ, దేవి,లక్ష్మి, యమున అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక

## గరికపాటి నరసింహారావు తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని క్షమాపణ చెప్పాలి : ఏఐడీఎస్ఓ డిమాండ్



**కంచరపాలెం , మార్చి 22 (మనసులో మాట) :** బాలల మధ్యాహ్న భోజన పథకం, పాఠ్య పుస్తకాల పంపిణీపై గరికపాటి నరసింహారావు చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని క్షమాపణలు చెప్పాలని ఆల్ ఇండియా డెమోక్రటిక్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ (ఏఐడీఎస్ఓ ) జిల్లా అధ్యక్షులు కే అభిలాష్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు వచ్చేది మధ్యాహ్న భోజనానికి, కోడిగుడ్డు కోసమా అని పుస్తకాలు, వాటి పంపిణీ అవసరం లేదని వ్యంగ్యంగా బాలలను శోభనం పెళ్లి కొడుకుతో ప్రవచనకర్త గరికపాటి పోల్చడం అమానవీయము, అహంకారపూరితమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలు కనీసం మత విలువలను కానీ, మానవతా విలువలను కానీ ప్రతిబింబించడం లేదని తెలిపారు. విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రతి ఒక్కరికి విద్య అందించడమే కాకుండా బాలలు పాఠశాలకు వచ్చేలా పరిస్థితులను ఏర్పాటు చేయడం లక్ష్యమని పేర్కొన్నారు. పేద విద్యార్థులు డ్రాప్ అవుట్స్ కాకుండా, విద్యను పొందడానికి అవసరమైన సౌకర్యాలు కల్పించడం, పౌష్టికాహారం అందించడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని పిల్లలలో పౌష్టికాహార లోపం 30 శాతం ఉందని, ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో పేదవారే అధికంగా ఉన్నారని గుర్తు చేశారు. అలాగే పాఠశాలలకు పిల్లలు డ్రాప్ అవుట్ జరగకుండా మధ్యాహ్న భోజన పథకం ప్రభుత్వం ప్రవేశపెట్టిందని తెలిపారు. ఆమాత్రం జ్ఞానం లేకుండా ప్రభుత్వ విద్యను పేదలకు దూరం చేసే విధంగా విషపూరిత వ్యాఖ్యలు గరికపాటి మాట్లాడడం ప్రభుత్వ పాఠశాలలలోని పిల్లలను చులకన చేయడమే అని తెలిపారు. గరికపాటి చేసిన అనుచిత, అహంకార వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని, క్షమాపణ చెప్పాలని ప్రకటనలో డిమాండ్ చేశారు.

## ఎల్ఐసి బిల్డింగ్ ఎదురుగా ఉన్న దుకాణాలను ఖాళీ చేయించిన రైల్వే అధికారులు



**కంచరపాలెం , మార్చి 22 (మనసులో మాట) :** ఆర్టిసి కాంప్లెక్స్ సమీపంలోని ఎల్ఐసి బిల్డింగ్ ఎదురుగా ఉన్న ఫుట్పాత్ షాపులను ఆదివారం రైల్వే అధికారులు ప్రోక్లైన్లతో తొలగించారు. రైల్వేకి సంబంధించిన స్థలంలో గత ఎనిమిదేళ్లుగా చిరు వ్యాపారులు అద్దె కొడుతూ వ్యాపారం చేసుకుం టున్నారు. సుమారు 65 చిరు దుకాణాలు ఇక్కడ ఉన్నాయి. అయితే ఈ స్థలం రైల్వేది కావడం, మరోవైపు ప్రధాన రహదారి ఫుట్పాత్ ను ఆనుకొని ఉండడంతో రైల్వే అధికారులు స్థలాన్ని ఖాళీ చేయాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఈ చిరు దుకాణాలను తొలగించారు. అయితే తొలగింపులో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక సీఐ ఎర్రం నాయుడు, పోలీస్ సిబ్బంది పర్యవేక్షించారు.

## అత్తింటి వారి వేధింపులు భరించలేక మహిళ ఆత్మహత్యాయత్నం



**కంచరపాలెం , మార్చి 22 (మనసులో మాట) :** అత్తింటి వారి వేధింపులు భరించలేక మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన ఆరిలోవ పరిధిలో చోటు చేసుకుంది. స్థానికంగా నివాసం ఉంటున్న శ్వేతకు, భర్త నరేష్, ఇద్దరు పిల్లలు ఉన్నారు. నరేష్ జీవీఎంసీ వాటర్ సప్లై డిపార్ట్మెంట్లో పనిచేస్తున్నారు. శ్వేత సమీపంలోని తిరుమల స్కూల్లో టీచర్ గా పని చేస్తుంది. ఉగాదికి ముందు భర్త, ఆడపడుచు వేధింపులు భరించలేక శ్వేత ఇంటి నుండి బయటకు వెళ్ళిపోయింది. దీంతో భర్త నరేష్ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా, శ్వేత గుంటూరులో ఉన్నట్టు గుర్తించి ఆమెను అక్కడ నుండి తీసుకువచ్చి అత్తింటి వారికి అప్పగించారు. ఎప్పటిలాగే భర్త, ఆడపడుచు ఆమెను వేధించడం ప్రారంభించడంతో ఆదివారం ఉదయం శ్వేత ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు ప్రయత్నించింది. వెంటనే గుర్తించి ఆమెను ఆరిలోవ సమీపంలోని అపోలో ఆసుపత్రిలో చేర్పించగా, ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్టు వైద్యులు చెబుతున్నారు. దీంతో కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. ఇదిలా ఉండగా అదృశ్యమైన శ్వేతను పోలీసులు అత్తింటి వారికి అప్పగించినప్పుడు భర్తకు, ఆడపడుచుకు కౌన్సిలింగ్ చేసి ఉన్నట్టయితే ఆమె ఈ అఘాయిత్యానికి పాల్పడేది కాదని శ్వేత కుటుంబ సభ్యులు అంటున్నారు. ఆరిలోవ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# భూగర్భ జలాలు పరిరక్షణ..మనందరి బాధ్యత

### స్టార్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ జల దినోత్సవ వేడుకలు



**శ్రీకాకుళం , మార్చి 22 (మనసులో మాట) :** సమస్త జీవకోటికి ప్రాణాధారం జలం అని ..ఏ జీవి అయినా సజీవంగా జీవించాలంటే జలవే ఆధారమని దీన్ని గ్రహించి ప్రతీ ఒక్కరూ జల సంరక్షణకు శక్తివంచన లేకుండా పాటు పడాలని వక్తలు పిలుపు నిచ్చారు. ఆదివారం శ్రీకాకుళం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో స్టార్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ జల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.. వాకర్స్ ఇంటర్నేషనల్ సంస్థ కో ఆర్డినేటర్ శాసపు జోగినాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో.. రిటైర్డ్ భూగర్భ జల శాఖ సహాయ సంచాలకులు దుప్పల లక్ష్మణరావు మాట్లా డుతూ.. దేశానికి అత్యంత కీలకమైన వనరులు భూగర్భ జలాలు వీటిని కాపాడుకొనే బాధ్యత అందరిపై ఉందని అన్నారు.. ఉన్న జలాన్ని కాపాడు కోవడం.. నీటిని పొదుపుగా వాడటం మన ముందు ఉన్న తక్షణ కర్తవ్యం అన్నారు. సీనియర్ జర్నలిస్ట్.. వాకర్స్ ఇంటర్నేషనల్ సంస్థ కో ఆర్డినేటర్ శాసపు జోగినాయుడు మాట్లాడుతూ.. దేశంలో నానాటికీ అంతరించి పోతున్న భూగర్భ జలాల పరిరక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు పెద్ద ఎత్తున అమలు చేస్తున్నాయని చెప్పారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దేశంలో ప్రతి ఒక్కరికీ స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలనే లక్ష్యంతో జలజీవన్ మిషన్ కార్యక్రమం ప్రవేశ పెట్టారని చెప్పారు.. దీనితో పాటు అటల్ బూజల్ యోజన.. ప్రధాన మంత్రి కృషి సంచార్ యోజన వంటి పథకా లు ప్రవేశ పెట్టారని గుర్తు చేశారు. జలశక్తి అభి యాన్ పథకం నీటి సంరక్షణకు.. నీటి పొదుపుకు ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు. నీటి సంరక్షణ విషయంలో కేంద్ర ప్రభుత్వం కటిన చట్టాలు తీసుకురావాలని ఆయ న సూచించారు.. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సీనియర్ న్యాయవాది చిట్టి సూర్య నారాయణను స్టార్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు సత్కరించారు. స్టార్ వాకర్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు గేదెల ఇందిరా ప్రసాద్ మాట్లాడుతూ... జలం లేనిదే జీవం లేదన్నారు.. మాజీ గవర్నర్ పీజీ గుప్తా మాట్లాడుతూ..నీటిని పొదుపుగా వాడుకోవాలని తద్వారా జాతీయ సంపదను కాపాడే వారిమి అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టార్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు గోలీ ఉమా మహేశ్వర రావు.. గేదెల లక్ష్మీ.. గుడ్ల జగ్గారావు.. బొడ్డేపల్లి ప్రసాదరావు.. వై. మోహన్.. ఎం. మల్లిబాబు.. గద్దిబోయిన కృష్ణ.. కిల్లారి రామారావు.. నాగేశ్వర ఈశ్వరరావు.. గోర్లు వాసుదేవరావు.. మెట్ట దనుంజీయ భట్ల.. వాసంతి.. జ్యోతి.. రామ్మాయి.. పి. నాగేశ్వర రావు.. శేఖర్.. కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.. అంత కన్నా ముందు అతిథులను సత్కరించారు...





# విశ్వవిద్యాలయ అభివృద్ధిలో పూర్వవిద్యార్థులు భాగస్వామ్యం కావాలి

### - ఏయూలో ప్రారంభమైన రెండు రోజుల వర్క్‌షాప్



**కంచరపాలెం , మార్చి 22 (మనసులో మాట) :** విద్యార్థి ప్రగతికి విశ్వవిద్యాలయమే కేంద్రంగా నిలుస్తుందని ఐఐటి ఢిల్లీ పూర్వ సంచాలకులు ఆచార్య వి.ఎస్ రాజు అన్నారు. ఆదివారం ఏయూ వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో ఆంధ్రవిశ్వవిద్యాలయం శతాబ్ధి ఉత్సవాలలో భాగంగా జియోటెక్నికల్ సొల్యూషన్స్ ఫర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్స్ ఇన్ ప్రోబ్లమేటిక్ గ్రౌండ్ అంశంపై నిర్వహిస్తున్న రెండు రోజుల వర్క్‌షాప్‌ను ఆయన ప్రారంభించారు. ఏయూ సివిల్ ఇంజనీరింగ్ విభాగం, ఇండియన్ జియో టెక్నికల్ సొసైటీ(ఐజిఎస్) విశాఖ ప్రాంతీయ కేంద్రం సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. ఈ సందర్భంగా వి.ఎస్ రాజు మాట్లాడుతూ శతాబ్ధి ఉత్సవాలలో భాగంగా ఇటువంటి మంచి అంశంపై సదస్సును నిర్వహించడం పట్ల నిర్వాహకులను అభినందించారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలలో తాను పనిచేసిన ప్రాంతాలలో గమనించి నేల స్వభావం, నిర్మాణాలు, తీసుకున్న నిర్ణయాలు, కీలక పరిణామాలను వివరించారు. ఏయూతో తాను చదువుకున్న సమయం, తాను ఇక్కడ పొందిన జ్ఞానం తనను నేడు ఈ స్థానంలో నిలిపిందన్నారు. తమ జ్ఞానాన్ని, మేధస్సును, అనుభవాన్ని తాము చదువుకున్న విశ్వవిద్యాలయ వికాసానికి పూర్వ విద్యార్థులు చెల్లించాలన్నారు. ఏయూ వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్ మాట్లాడుతూ పట్టణీకరణ నేపథ్యంలో అనేక నిర్మాణాలు జరుగుతున్నాయని నిర్మాణ రంగంలో అనేక సాంకేతికతలు, మార్పులు చోటు చేసుకుంటున్నాయన్నారు. ప్రత్యేకమైన కోర్సులను ఆన్‌లైన్ విధానం, ఎపిటిఇఎల్‌లో అందించాలన్నారు. నేలను సంరక్షించుకోవడం ఎంతో అవసరమన్నారు, కొన్ని సందర్భాలలో మానవ తప్పిదాలు నేల స్వభావాన్ని, లక్షణాలను మార్చివేస్తున్నాయన్నారు. శతాబ్ధి ఉత్సవాలు జరుపుకుంటున్న సమయంలో ఎన్నో సవాళ్లను అధిగమిస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. సదస్సు కన్వీనర్ ఆచార్య సి.ఎన్.వి సత్యనారాయన రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక స్వభావం, లక్షణాలు కలిగిన నేలలలో నిర్మాణాలపై నిపుణులు విలువైన సూచనలు అందించే వేదికగా వర్క్‌షాప్ నిలుస్తుందన్నారు. ఇండియన్ జియో టెక్నికల్ సొసైటీ కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

సదస్సుకు 260 మంది రిజిస్ట్రేషన్ చేసుకుని, హాజరవుతున్నారన్నారు. సదస్సు సమన్వయకర్త ఆచార్య పి.వి.వి సత్యనారాయణ మాట్లాడుతూ దేశ బడ్జెట్‌లో 12 లక్షల కోట్ల రూపాయలు మౌళిక సదుపాయాల అభివృద్ధికి కేటాయించాయన్నారు. ఇది దేశంలో మౌళిక సదుపాయాల విస్తరణ, అభివృద్ధి జరుగుతున్న వేగాన్ని ప్రస్ఫుటం చేస్తుందన్నారు. ఇటువంటి ప్రాధాన్యత కలిగిన అంశంపై నిపుణులతో ప్రత్యక్షంగా జ్ఞానాన్ని పంచే వేదికగా సదస్సును తీర్చిదిద్దామన్నారు. ఇండియన్ జియోటెక్నికల్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ అనీల్ జోసఫ్ సమస్యాత్మక నేలలు, వాటిలో నిర్మాణంలో చేపట్టాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. జియో టెక్నికల్ సొసైటీ సేవలు ప్రత్యేకతను వివరించారు. ఇండియన్ జియో టెక్నికల్ సొసైటీ కార్యదర్శి ఏ.పి సింగ్, తదితరులు ప్రసంగించగా తర్వాత నిపుణుల ప్రత్యేక ప్రసంగాలను ప్రత్యక్ష ఉదాహరణలతో వివరించారు.

# గరిక పాటి కి ఇచ్చిన పద్మశ్రీ నీ వెనక్కి తీసుకోవాలి : విదసం నేత డాక్టర్ బూసి డిమాండ్



**అనకాపల్లి టౌన్ , మార్చి 22 (మనసులో మాట) :** డొక్కా సీతమ్మ బోజన పథకం పై అనుచిత వ్యాఖ్యలు చేసిన గరిక పాటి నరసింహారావు కు ఇచ్చిన పద్మశ్రీ అవార్డును కేంద్రం వెనక్కి తీసుకోవాలని విదసం (విస్తృత దళిత సంఘాల) ఐక్య వేదిక రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ బూసి వెంకట రావు డిమాండు చేసారు. ఆదివారం అనకాపల్లి విదసం కార్యాలయం లో జరిగిన జిల్లా కమిటీ సమావేశం లో వెంకట రావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట ప్రభుత్వాలు 2013 ఆహార భద్రత పథకం లో భాగంగా నిబద్ధతతో ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న బోజన పథకం ను అపహాస్యం చేస్తూ అనుచితంగా మాట్లాడటం సిగ్గు చేటన్నారు. బడిపిల్లలకు భోజనం ఎందుకు పెట్టాలి, గుడ్లు ఎందుకు ఇవ్వాలి, పుస్తకాలు, స్కూలు బ్యాగ్ లు గాడిద గుడ్లు ఇవన్నీ అవసరమా , ఇన్ని సౌకర్యాలు ఇస్తే చదువు మానేసి శోభనం పెళ్ళికొడుకులా మంచం ఎక్కుతాడు అని అవహేలన గా మాట్లాడటం పిల్లలను, వ్యవస్తను అవమానించడం అన్నారు. రాష్ట్రంలో బడుగు వర్గాలు పిల్లలకు చదువు పై ఆసక్తిని పెంచడానికి 42 వేల పాఠశాలల్లో, 35 లక్షల మందికి సంపూర్ణ పోషకాహారం అందించాలని ,దానితోపాటు అమ్మవడి పథకాన్ని అమలు చేస్తుంటే ప్రభుత్వాన్ని అవహేలన చేస్తున్న గరికపాటి పద్మశ్రీ నీ వెనక్కి తీసుకోవాలి డిమాండ్ చేశారు.. పంచదార్ల అసైన్డ్ భూములు జోలికి ప్రభుత్వం వస్తె ఊరుకునేది లేదన్నారు .. మిట్టల్ స్టీల్ ప్లాంటు నిర్మాణ భూముల్లో వ్యవసాయ కూలీలను నిర్వాసితులుగా గుర్తించి ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు..మట్ల అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎమ్ చిట్టియ్య, బొట్టా నాగరాజు, రేవడి కృష్ణ, గోడి వెంకటేశ్వర రావు, పావాడ సన్యాసి రావు, దిమ్మలు జగ్గారావు చెక్క రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ అమర పిన్ని వానిపాలెం , దుర్గ మాంబ, పెదగొల్ల పాలెం దుర్గమాంబ, పైడితల్లి అమ్మవార్ల పండుగ మహోత్సవం



**నబ్బువరం , మార్చి 22 (మనసులో మాట) :** గొల్లల పాలెం గ్రామపంచాయతీలో వెలిసి ఉన్నటువంటి శ్రీశ్రీశ్రీ అమరపిన్నివానిపాలెం దుర్గ మాంబ, గొల్లలపాలెం దుర్గ మాంబ మరియు గొల్లల పాలెం పైడితల్లి అమ్మవార్ల మొక్కుబడి చెల్లింపు పండగ సందర్భంగా ఆదివారం గొల్లలపాలెం గ్రామ పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ మరియు గొల్లల పాలెం పైడితల్లి అమ్మవారి ఆలయ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి రమణ , వరలక్ష్మి పుణ్య దంపతుల సమక్షంలో అమ్మవారి యొక్క పండగ అంగరంగ వైభవంగా జరుపబడినది. అలాగే ఈ అమ్మవార్లకు ఈ పండుగలో మొక్కుబడు రూపంలో ఈ పుణ్య దంపతులు అమర పిన్నివానీపాలెం దుర్గమాంబ అమ్మవారికి బంగారపు శతమానాలు మరియు గొల్లలపాలెం దుర్గ మాంబ అమ్మవారికి బంగారపు కాసు మరియు గొల్లపాలెం పైడితల్లి అమ్మవారికి 300 గ్రాములు బంగారపు పూత కలిగినటువంటి వెండి వడ్డానం మరియు 36 గ్రాముల వెండి తాళాల గుత్తు బహుకరణ చేస్తూ మొక్కు చెల్లించుకున్నారు. అలాగే ప్రత్యేక విశేషమేమిటంటే ఆదివారం గొల్లవిల్లి రమణ మరియు వరలక్ష్మి పుణ్య దంపతుల 25వ వివాహ వార్షికోత్సవ మహోత్సవం (సిల్వర్ జూబ్లీ) కార్యక్రమం కూడా అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ యొక్క ముగ్గురు అక్క చెల్లెళ్ల పండగ మహోత్సవానికి అలాగే ఈ పుణ్య దంపతుల వివాహ వార్షికోత్సవానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు, మాడు గుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి , పెందుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ మరి యు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ చైర్మన్ అయినటువంటి గండి బాబ్జి అలాగే పెందుర్తి నియోజకవర్గం శాసనసభ్యులైనటువంటి పంచకర్ల రమేష్ బాబు సోదరుడు పంచకర్ల వెంకటేశ్వరరావు , భర్నికాన సాయినాథరావు , 94 వ వార్డు కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావు , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇరిగేషన్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ మడక పార్వతి అప్పలరాజు గారు,గండి ముత్యాల నాయుడు , గండి దేవుడు బాబు , ఇందులవెంకటరమణ , కర్రీ కనకరాజు , బర్రెడ్డి అప్పారావు ,మరియు పెద్ద గొల్లల పాలెం గ్రామపంచాయతీ టీడీపీ పార్టీ అధ్యక్షులు బోండా అప్పలరాజు , దాసరి మహాలక్ష్మి నాయుడు మరియు పెందుర్తి నియోజకవర్గ కూటమి నాయకులు అందరూ ఈ యొక్క కార్యక్రమానికి విచ్చేసి ముగ్గురు అమ్మవార్ల దర్శనం పూర్తిచేసుకుని ఈ యొక్క పుణ్య దంపతులను ఆశీర్వదింపడం జరిగింది.



# షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాలకు చట్టబద్ధత కల్పించాలి

**- ఆదివాసీ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజబాబు, జిల్లా చైర్మన్ రామరావు దొర డిమాండ్**

**- ఏప్రిల్ 3న పాడేరులో భారీ సత్యాగ్రహ యాత్ర.. గిరిజన నిరుద్యోగుల సన్నద్ధం**



**చింతపల్లి , మార్చి 22 (మనసులో మాట) :** షెడ్యూల్డ్ ప్రాంతాల్లోని ఉద్యోగ నియామకాలపై ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక చట్టం తీసుకురావాలని, గిరిజన నిరుద్యోగుల ఆకాంక్షలను నెరవేర్చాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ మొట్టడం రాజబాబు, అల్లూరి సీతారామరాజు జిల్లా చైర్మన్ రామరావు దొర డిమాండ్ చేశారు. ఆదివాసీల హక్కుల సాధన కోసం చేపట్టిన 'ఆదివాసీ సత్యాగ్రహ యాత్ర' ఆదివారం నాటికి 131వ రోజుకు చేరుకుంది. మండలంలోని సమగిరిలో గొందిపాకలు మాజీ సర్పంచ్ భర్త బెన్నస్వామి ఈ యాత్రను ప్రారంభించగా, భారీ సంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామరావు దొర మాట్లాడుతూ.. గత ఏడాది ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా పాడేరు పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఏజెన్సీ ప్రాంత ఉద్యోగాలన్నీ స్థానిక గిరిజనులకే దక్కేలా చట్టం చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అయితే అధికారంలోకి వచ్చాక ఆ హామీని విస్మరించడం ఆదివాసీ నిరుద్యోగులను ఆందోళనకు గురిచేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఉన్న జీవో నంబర్ 3 రద్దు కావడంతో ఏజెన్సీ ప్రాంత నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోయారని, ఆ లోటును భర్తీ చేస్తూ కొత్త చట్టం తీసుకురావాల్సిన గురుతర బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. ప్రభుత్వంతో జరిపిన పలుదఫాల చర్చల్లో జేఏసీ తమ డిమాండ్లను ఇప్పటికే స్పష్టంగా వివరించిందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా స్టేట్ కేడర్ పోస్టులలో 30 శాతం, జోనల్ కేడర్ పోస్టులలో 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ, స్థానిక (లోకల్) కేడర్ పోస్టులన్నింటినీ నూటికి నూరు శాతం స్థానిక ఆదివాసీలతోనే భర్తీ చేసే విధంగా సమగ్రమైన చట్టం రూపొందించాలని కోరారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రకటించిన మెగా డీఎస్సీ నోటిఫికేషన్ వెలువడక ముందే ఈ చట్టం తీసుకురాకపోతే, గిరిజన ప్రాంత అభ్యర్థులకు మరోసారి తీరని అన్యాయం జరుగుతుందని జేఏసీ నాయకులు హెచ్చరించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజబాబు మాట్లాడుతూ.. గిరిజన సలహా మండలి (టీఏసీ) ద్వారా తక్షణమే ఉద్యోగ నియామక చట్టం చేయాలని, దాంతో పాటు 1/70 భూ బదలాయింపు నిరోధక చట్టం, పెసా, అటవీ హక్కుల చట్టం మరియు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఏప్రిల్ 3న పాడేరులో నిర్వహించనున్న భారీ సత్యాగ్రహ యాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు లోచెల రామకృష్ణ, జికె వీధి మండల ప్రధాన కార్యదర్శి కొర్ర మల్లేశ్వరరావు, జేఏసీ మీడియా ప్రతినిధి మణుగూరు బాబుజీ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరును ఖండించండి : లోకనాథం



**కంచరపాలెం , మార్చి 22 (మనసులో మాట) :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్దేశపూర్వకంగా విశాఖ స్టీల్ ప్లాంట్, పోర్టు ట్రస్టును దెబ్బతీసి అదానీకి అప్పగించాలని కుట్ర పన్నుతున్నాయని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం ఆరోపించారు. స్టీల్ ప్లాంట్ ఎన్ఎమ్‌ఎసి చేసుకున్న 1167 ఎకరాల భూమిని అదానీ హస్తగతం చేసుకోవడానికి చేస్తున్న కుట్రలను తిప్పికొట్టడానికి ప్రజలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం ఏచూరి భవన్ (సిపిఎం జిల్లా కార్యాలయం)లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ ను ప్రయివేటీకరించి ఆ భూములను అదానీకి కట్టబెట్టాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. ప్రభుత్వానికి చెందాల్సిన గంగవరం పోర్టును అదానీకి విక్రయించి, తన వ్యాపార విస్తరణకు స్టీల్ ప్లాంట్ భూములు అదానీకి అప్పగించాలని చూడడం న్యాయసమ్మతం కాదన్నారు. అదానీ డేటా సెంటర్కు కేటాయించిన భూములు వినియోగంలోకి తేకముందే, పార్టనర్ షిప్ పేరుతో గూగుల్ డేటా సెంటర్కు కేటాయించిన భూములను అదానీ పొందేలా ప్రభుత్వం సహాయపడిందని ఆరోపించారు. బొగ్గు నిల్వలు, పెల్లెట్ ప్లాంట్ ఏర్పాటుకోసం స్టీల్ ప్లాంట్ భూములను సొంతం చేసుకోవడానికి అదానీ ప్రయత్నిస్తున్నాడని అన్నారు. నక్కపల్లిలో నిర్మించే ప్రయివేటు మిట్టల్ స్టీల్ కు సొంత గనులు, పైపులైన్ అనుమతులిస్తున్న ప్రభుత్వాలు, విశాఖ స్టీల్ ప్లాంటు సొంత గనులు కేటాయించకపోవడం దారుణం అన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధివుంటే విశాఖ స్టీల్ ప్లాంట్ ఉత్పత్తి సామర్థ్యం 7.5 మిలియన్ టన్నులకు పెరగడానికి ఆరో బ్యాటరీ, ఏడో రోలింగ్, సెంటర్ మిషన్ ఏర్పాటుకు పదివేల కోట్ల రూపాయల ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత గంగవరం కార్గో హ్యాండలింగ్ సామర్థ్యం 60 మిలియన్ టన్నుల నుంచి 2030 నాటికి 200 మిలియన్ టన్నులకు పెంచుకోవడానికి సరిపడా స్టీల్ భూములను తమ చేతుల్లోకి తీసుకోవాలని అదానీ ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. వినియోగంలోకి తేని అదానీ భూములను వెంటనే ప్రభుత్వ వెనక్కుతీసుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్ కె ఎస్ వి కుమార్ మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ పోరాటంలో భాగంగా గాంధీ విగ్రహం వద్ద చేపడుతున్న నిరాహారదీక్షలకు ఏప్రిల్ 2 నాటికి ఐదేళ్లు పూర్తవుతున్న సందర్భంగా అఖిలపక్ష కార్మిక సంఘాల జెఏసి ఆధ్వర్యంలో విశాఖ స్టీల్ కు సొంతగనులు కేటాయించాలని, ప్రయివేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాని ఆందోళన చేపడతామన్నారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డాక్టర్ బి గంగారావు, వి. కృష్ణారావు పాల్గొన్నారు.

KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక

## వైయస్సార్సీపి యూత్ విభాగం జనరల్ సెక్రెటరీ సిద్దు కి స్నేహితుల అభినందనలు



**రోలుగుంట , మార్చి 22 (మనసులో మాట) :** అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం బిబి పట్టణానికి చెందిన గొంది సిద్దుని అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ యూత్ విభాగం జనరల్ సెక్రటరీగా నియమించారు. ఈ అవకాశం లభించిన సందర్భంగా ఆయన క్లాస్మేట్స్ ఆనందం వ్యక్తం చేసుకుని ప్రత్యేక సత్కారం ఏర్పాటు చేశారు. దేవరపల్లి మండలం తెలుగుపూడి గురుకుల చదువుకున్న క్లాస్మేట్స్ ఈ పాఠశాలలో రోజు సమ్మిలితంగా కూడి, గొంది సిద్దుని స్వర్గీయులైన తల్లిదండ్రుల పేరిట గురుకుల పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పుష్పగుచ్ఛాలతో సత్కరించి, హృదయపూర్వక అభినందాలు తెలిపారు. సిద్దు పార్టీలో చురుకుగా పనిచేసి, యూత్ విభాగంలో మంచి గుర్తింపు పొందాడని, ఈ నియామకం ఆయన కృషికి సమాధానమని క్లాస్మేట్స్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం. ప్రసాద్ కుమార్, డి. పాపారావు, నేతల రాజు, వీర్రాజు, జగదీష్ తదితరులు పాల్గొని, సిద్దుని సాధనకు శుభాలు అందజేశారు. గొంది సిద్దు మాట్లాడుతూ, తన క్లాస్మేట్స్ స్నేహితుల మద్దతు, పార్టీ నేతల ఆశీస్సులతో మరింత కృషి చేస్తానని, జిల్లా యూత్ విభాగాన్ని బలోపేతం చేస్తానని తెలిపారు.

## నర్సీపట్నం గ్రేడ్-1 మున్సిపాలిటీగా మారకుండా కుట్రలు చేస్తున్నారు

- టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ధ్వజం



**నర్సీపట్నం రూరల్ , మార్చి 22 (మనసులో మాట) :** నర్సీపట్నం మున్సిపాలిటీని గ్రేడ్-1గా అప్‌గ్రేడ్ చేయకుండా వైఎస్ఆర్సీపీ నాయకులు ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటున్నారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈనెల 17న జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో వైసీపీ కౌన్సిలర్లు, చైర్‌పర్సన్ నర్సీపట్నం అభివృద్ధిపై కక్ష, విషం కక్కారని ఆయన విమర్శించారు. గ్రేడ్-1 స్థాయి పెంపునకు సంబంధించిన నాలుగో ఎజెండా అంశాన్ని తాను ఆమోదించడం లేదని, మున్సిపల్ చైర్‌పర్సన్ సుబ్బలక్ష్మి ఉద్దేశపూర్వకంగా వ్యతిరేక సంతకం చేశారని ఆయన ఆధారాలతో సహా బయటపెట్టారు. కేవలం రాజకీయ కక్షతో, నర్సీపట్నం ప్రజలపై ఉన్న పగతోనే మాజీ ఎమ్మెల్యే పెట్ల గణేష్, వైసీపీ నాయకులు ఈ ప్రగతిని అడ్డుకుంటూ కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని విజయ్ ఆరోపించారు. 1983 నుంచి మంత్రి అయ్యన్నపాత్రుడు నర్సీపట్నం అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారని, ఇక్కడే పుట్టి పెరిగిన ఆయనకు ఈ ప్రాంతంపై అమితమైన ప్రేమ ఉందని విజయ్ గుర్తుచేశారు. డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలు, ఎన్టీఆర్ స్టేడియం, అలాగే ఎంబీ పట్నం, అన్నవరం, పొందురు తదితర ప్రాంతాల్లో వంతెనలు లాంటి ఎన్నో సదుపాయాలు కల్పించారని వివరించారు. 2011లో కాంగ్రెస్ హయాంలో నర్సీపట్నాన్ని థర్డ్ గ్రేడ్ మున్సిపాలిటీగా చేస్తున్నప్పుడు కూడా, నిధులు ఆగిపోకూడదనే సదుద్దేశంతో అయ్యన్నపాత్రుడు కోర్టులకు వెళ్లలేదని, కానీ నేడు వైసీపీ నాయకులు మాత్రం కేవలం పగతో అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నారని దుయ్యబట్టారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో 15వ ఆర్థిక సంఘం ద్వారా మున్సిపాలిటీకి కేవలం ఐదు కోట్ల నిధులు మాత్రమే వచ్చాయని, కానీ తమ కూటమి ప్రభుత్వంలో కొద్ది రోజుల్లోనే నియోజకవర్గ అభివృద్ధికి ఏకంగా 425 కోట్ల రూపాయల నిధులు సాధించామని ఆయన వెల్లడించారు. ?నిబంధనల ప్రకారం నాలుగు కోట్ల రూపాయల వార్షిక ఆదాయం దాటితే మొదటి గ్రేడ్ మున్సిపాలిటీగా పరిగణిస్తారని, ప్రస్తుతం నర్సీపట్నం మున్సిపాలిటీకి వార్షిక ఆదాయం సుమారు 15 కోట్ల రూపాయలకు పైగా వస్తోందని విజయ్ స్పష్టం చేశారు. ఆ లెక్కన నర్సీపట్నం ఎప్పుడో గ్రేడ్-1 హోదాకు అర్హత సాధించిందని పేర్కొన్నారు. గ్రేడ్-1 హోదా వస్తే కేంద్ర ప్రభుత్వ నిధులతో పాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు ప్రపంచ బ్యాంకు నిధులు కూడా వచ్చే అవకాశం ఉందన్నారు. సృష్టి క్షేత్రంలో ట్యాంక్ బండ్ సుందరీకరణను, పార్వతీ పరమేశ్వరుల విగ్రహాన్ని అక్రమ మార్గాల్లో దొంగ రైతుల ద్వారా అడ్డుకున్న వైసీపీ నాయకులు, ఇప్పుడు మున్సిపాలిటీ అప్‌గ్రేడేషన్‌ను కూడా ఆపాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధిని ఇలాగే అడ్డుకుంటే వైసీపీ నాయకులపై ప్రజలు తిరగబడే రోజు వస్తుందని విజయ్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. వారు ఎన్ని కుట్రలు చేసినా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌ల సహకారంతో కూటమి ప్రభుత్వం నర్సీపట్నాన్ని కచ్చితంగా గ్రేడ్-1 మున్సిపాలిటీగా మారుస్తుందని తేల్చి చెప్పారు. పారిశుధ్య కార్మికులను పెంచుకోవడానికి, నిధులు సాధించి మెరుగైన మౌలిక వసతులు కల్పించడానికి గ్రేడ్-1 ఎంతో అవసరమని, దీనిని అడ్డుకోవడం ఎవరి తరమూ కాదని చింతకాయల విజయ్ ధీమా వ్యక్తం చేశారు.

## సర్పంచ్ దంపతులకు ఘన సత్కారం..తామరం సచివాలయంలో ఆత్మీయ వాతావరణం



**మాకవరపాలెం , మార్చి 22 (మనసులో మాట) :** మాకవరపాలెం మండలం తామరం గ్రామ సచివాలయం ఆదివారం ఆత్మీయతకు నిలయంగా మారింది. గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న సర్పంచ్ దంపతులు చెల్లా రత్నం – హరిబాబులను సచివాలయ సిబ్బంది ఘనంగా సత్కరించిన కార్యక్రమం హర్షాతిరేక వాతావరణంలో జరిగింది. కార్యక్రమం ప్రారంభం కాగానే సచివాలయ సిబ్బంది, వార్డు సభ్యులు కలిసి సర్పంచ్ చెల్లా రత్నం గారు మరియు ఆమె భర్త హరిబాబును పూల మాలలతో ఆహ్వానించి, శాలువాలతో సన్మానించారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో వారు చూపుతున్న కృషిని ప్రశంసిస్తూ పలువురు ప్రసంగించారు. గ్రామానికి మౌలిక వసతులు కల్పించడంలో, ప్రజలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్న నాయకత్వాన్ని కొనియాడారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ, గ్రామ ప్రజల సహకారం లేకుండా ఏ అభివృద్ధి సాధ్యం కాదని, అందరి సహకారంతోనే తామరం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. సర్పంచ్ చెల్లా రత్నం మాట్లాడుతూ, గ్రామ మహిళల అభివృద్ధికి ప్రత్యేకంగా దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దంపతులు, ఉప సర్పంచ్ ప్రసాద్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొని సర్పంచ్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా అందరూ కలిసి గ్రామ అభివృద్ధి దిశగా కలసి ముందుకు సాగుదామని సంకల్పం వ్యక్తం చేశారు.

## వేంపాడు ఇంటింటి ప్రచారంలో ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్ బంగార్రాజు



**నెల్లిమర్ల , మార్చి 22 (మనసులో మాట) :** అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం వేంపాడు గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయనున్న ఆర్సెలర్ మిట్టల్ అండ్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఆదివారం విస్తృత స్థాయిలో ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ ఓ నెల్లిమర్ల టిడిపి ఇంచార్జి కర్రోతు బంగార్రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బంగార్రాజు గత మూడు రోజులుగా నక్కపల్లి మండలంలో పరిశీలకులుగా ఉంటూ, కార్యక్రమం విజయవంతం కావడానికి నిరంతరం శ్రమిస్తున్నారు. మండలంలోని పలు గ్రామాలను సందర్శిస్తూ, ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని స్టీల్ ప్లాంట్ ద్వారా కలిగే ప్రయోజనాలను వివరంగా తెలియజేస్తున్నారు. ఈ మెగా ప్రాజెక్ట్ ద్వారా ప్రాంతీయ అభివృద్ధి వేగవంతం కావడంతో పాటు, స్థానిక యువతకు విస్తృత స్థాయిలో ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన స్పష్టం చేశారు. అలాగే పారిశ్రామిక అభివృద్ధి ద్వారా ప్రాంతంలో మౌలిక సదుపాయాలు మరింత మెరుగుపడతాయని, చిన్న వ్యాపారాలు కూడా అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయని వివరించారు. ప్రజలు కూడా ఈ ప్రచార కార్యక్రమానికి మంచి స్పందన చూపిస్తూ, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు తమ పూర్తి మద్దతు ప్రకటించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటూ, వారి సమస్యలను వినడం ద్వారా ప్రజలతో మరింత అనుబంధాన్ని పెంపొందించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ రావు ఎంపిటిసి మధు కుంచె టీడీపీ నాయకులు అప్పలరాజు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## గంజాయిని తరలిస్తున్న ఇద్దరిని పట్టించిన నార్కోటిక్ డాగ్..మాదకద్రవ్యాలపై సీపీ బాగ్చీ ఉక్కు పాదం



**కంచరపాలెం , మార్చి 22 (మనసులో మాట) :** పోలీసు కమీషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ ఆపరేషన్ గంజాయిపై సీరియస్‌గా దృష్టి సారించారు. గంజాయికి చెక్ పెట్టాలని నిర్ణయించిన సీపీ ఆ దిశగా అడుగులు వేస్తూ, ఇందుకోసం అత్యాధునిక టెక్నాలజీని కూడా వాడుకుని గంజాయి ముఠా గుట్టురట్టు చేస్తున్నారు. మత్తు పదార్థాలపై సీపీ ఉక్కు పాదం మోపుతున్న నేపథ్యంలో గంజాయి నియంత్రణలో పోలీసులు దూకుడు పెంచారు. నగరంలో గంజాయి అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. ముఖ్యంగా విద్యార్థులు, యువకులు బానిసలుగా మారుతున్నారు. ఈ నేపథ్యంలోనే గంజాయి అమ్మకాలను అరికట్టేందుకు పోలీసు అధికారులు కొత్త ప్రణాళిక రూపొందించారు. గంజాయి అమ్మకాలను పసిగట్టేందుకు నార్కోటిక్ డాగ్స్‌ను ఉపయోగిస్తున్నారు. గంజాయి అమ్మకాలకు చెక్ పెడుతున్న నగర పోలీసులు శనివారం విశాఖ రైల్వేస్టేషన్ లో గంజాయి బండారం బయటపెట్టారు. విశాఖలో గంజాయి అమ్మే ప్రాంతాలలో నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ తో పోలీసుల తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో శనివారం సాయంత్రం జ్ఞానాపురం రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలలో రెండు కిలోల గంజాయిని నార్కోటిక్ డాగ్ సహాయంతో గుర్తించి, గంజాయిని తరలిస్తున్న ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారిని కంచరపాలెం పోలీసులకు అప్పగించారు. సీఐ కె రవికుమార్ నేతృత్వంలో కంచరపాలెం పోలీసులు కేసు దర్యాప్ చేస్తున్నారు.

## మూలపేట సర్పంచ్ సొంత నిధులతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు

- భూమి పూజ చేస్తున్న సర్పంచ్ బి శెట్టి గంగప్పల నాయుడు



**మునగపాక , మార్చి 22 (మనసులో మాట) :** మండలంలో గల మూల పేట గ్రామంలో ఎస్సీ కాలనీ వద్ద సర్పంచ్ బీసెట్టి గంగ అప్పలనాయుడు సొంత నిధులతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడానికి ఆదివారం భూమి పూజ చేయడం జరిగింది. గ్రామంలో ఎస్సీ కాలనీ వాసులు అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయవలసిందిగా సర్పంచ్ బీసెట్టి గంగ అప్పల నాయుడు దృష్టికి తీసుకువెళ్లగా మంచి హృదయంతో స్పందించి సొంత నిధులతో నిర్మించుటకు మాట ఇవ్వడం జరిగింది. ఆదివారం భూమి పూజ చేసి పనులను ప్రారంభించడం జరిగింది. దీంతో గ్రామంలోని ఎస్సీ కాలనీవాసులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గంతో పాటు గ్రామ పెద్దలు మరియు ఎస్సీ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## స్టీల్ ప్లాంట్ శంకుస్థాపనకు తరలి రండి : ఆర్టీసీ రీజియన్ చైర్మన్ దొన్నుదొర



**డుంబ్రిగుడ , మార్చి 22 (మనసులో మాట) :** ఉత్తరాంధ్ర ఆర్థికాభివృద్ధితోపాటు లక్షలాది ఉద్యోగాల కల్పనకు దోహదపడే ఆర్సిలార్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపనకు తరలిరావాలని ఆర్టీసీ రీజియన్ చైర్మన్ దొన్నుదొర పిలుపునిచ్చారు. మండలంలోని కొర్రాయి పంచాయతీ సాయినగర్, బోందుగుడ, బలుగుడలో విస్తృతప్రచారాన్ని పార్టీ శ్రేణులతో కలిసి నిర్వహించారు. దేశంలోనే అతిపెద్ద ఆర్సిలార్ మిట్టల్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంతి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కాళ్యాణ్ ఈనెల 23న శంకుస్థాపన చేయనున్నారని చెప్పారు స్టీల్ ప్లాంట్ నిర్మాణంతో 30వేల మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు తీరనున్నాయని, ప్రత్యేక్షంగా, పరోక్షంగా 1లక్ష మంది ఉద్యోగ ఉపాధి అవకాశాలు రానున్నాయని చెప్పారు మహోన్నత శంకుస్థాపనకు తరలివచ్చి భాగస్వాములు కావాలని ఆయన కోరారు. తెదేపా మండల అధ్యక్షుడు ఆనందరావు, ఎస్టీసెల్ నియోకవర్గ అధ్యక్షుడు కొములునాయుడు, క్లస్టర్ ఇన్చార్జి మోహన్ దాసు, నాయకులు సుబ్బారావు, వెంకటరావు, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

## నిధుల వినియోగంలో పారదర్శకత ఉండాలి : జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

- అక్రమాలపై విచారణ
జరపాలి: కూన రవికుమార్
- ముగిసిన జిల్లా పరిషత్ స్థాయి సంఘాల సమావేశాలు




**శ్రీకాకుళం , మార్చి 22 (మనసులో మాట) :** జిల్లా అభివృద్ధి పథకాల అమలులో వేగం పెంచాలని, ప్రభుత్వ నిధుల వినియోగంలో పూర్తి పారదర్శకత పాటించాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అధికారులను ఆదేశించారు. ఆదివారం జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఆమె అధ్యక్షతన 1, 2, 4, 7వ స్థాయి సంఘాల సమావేశాలు సుదీర్ఘంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజాప్రతినిధులు సూచించిన పనులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేసి, నివేదికలను సిద్ధం చేయాలన్నారు. రెండో స్థాయి సంఘం పరిధిలోని డి ఆర్ డి ఏ, డ్వామా, ఖాదీ, చేనేత, సహకార, టూరిజం శాఖల ప్రగతిపై చైర్‌పర్సన్ సమీక్షించారు. ఏడో స్థాయి సంఘం పరిధిలోని వంశధార ప్రాజెక్ట్ పనులు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం చేపడుతున్న రహదారుల అభివృద్ధిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆర్టీసీ, సర్వశిక్షా అభియాన్, వైద్య ఆరోగ్య శాఖల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రజలకు సేవలు అందడంలో జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఆమదాలవలస ఎమ్మెల్యే, రాష్ట్ర పీయుసీ చైర్మన్ కూన రవికుమార్ మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో భారీగా అవకతవకలు, స్కామ్‌లు జరిగాయని ఆరోపించారు. వీటిపై తక్షణమే సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు, తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని రవికుమార్ సూచించారు. అభివృద్ధి పనుల అమలులో నిర్లక్ష్యం వహించే అధికారులను సహించేది లేదు. ప్రతి పైసా అర్హులైన పేదలకు అందాలని ఆయన హెచ్చరించారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశాలలో ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, జెడ్పీ సీఈఓ డి.సత్యనారాయణ, వివిధ మండలాల జెడ్పీటీసీ సభ్యులు, ఆయా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## మాదల లో మీ కోసం మీ పోలీస్ : పాడేరు డిఎస్పి అభిషేక్




**అరకులోయ , మార్చి 22 (మనసులో మాట) :** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు డిఎస్పి అభిషేక్ అరకులోయ మండలం మాదల పంచాయితీ మాదల గ్రామంలో అరకులోయ ఎస్సైజి. గోపాలరావు ఆధ్వర్యంలో మీకోసం మీ పోలీస్అనే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాడేరుడిఎస్పి అభిషేక్ మాట్లాడుతూ గంజాయి నాటుసారా, సైబర్ క్రైమ్ మరియు అతివేగం రోడ్డు ప్రమాదాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ గంజాయికి దూరంగా ఉండాలని గంజాయి పండించడం గాని అమ్మడం గాని గంజాయి అక్రమ రవాణాకు సహకరించడం కానీ చేయవద్దనిఆలా చేసినట్లయితే కేసు నమోదు చేసితగు చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు. అలాగే నాటుసారకు అలవాటు పడి మీ ఆరోగ్యం తోపాటు జీవితాన్ని నాశనం చేసుకోవద్దని డిఎస్పి పేర్కొన్నారు.అంతేకాకుండా నాటుసారా అమ్మిన వారిపై చట్టపరమైనచర్యలుతీసుకోవడం జరుగుతుందని అలాగే సైబర్ క్రైమ్ నేరగాళ్లు పెట్టే వాట్సాప్ లోలింకులకురిప్లైలుచేయవద్దన్నారు.అలాగే ముఖ్యంగా రోడ్డు ప్రమాదాల వల్ల ఎక్కువగా మైనర్లు చనిపోతున్నారని కావున ద్విచక్ర వాహనాలను మైనర్లకు ఇవ్వొద్దని అలాగే మైనర్లు ద్విచక్ర వాహనం నడుపుతున్నట్లయితే అటువంటి వారిపై కేసు నమోదు చేయడంతో పాటు ద్వి చక్రవాహనం ఇచ్చిన వారిపై కూడా కేసులు ముందు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాదల గ్రామానికి చెందిన ప్రజలతోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వేగంగా శిరసువలస - బూరువలస రహదారి పనులు

### రోడ్డు పనులను పరిశీలిస్తున్న టిడిపి నేత



**హుకుంపేట , మార్చి 22 (మనసులో మాట) :** మండలంలోని పట్టం పంచాయతీ పరిధిలో శిరసువలస జంక్షన్ నుంచి బూరువలస వరకు సుమారు ఐదు కిలోమీటర్ల రహదారి నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఎన్నో ఏళ్లుగా దెబ్బతిన్న ఈ రహదారి ఇప్పుడు పునర్నిర్మాణం అవుతుండటంతో గ్రామస్తుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఆదివారం టిడిపి అరకు నియోజకవర్గ ఆర్గనైజర్ సెక్రటరీ కొర్రా సంతోష్ కుమార్ పనులను పరిశీలించారు. పనుల పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న రహదారి సమస్యలు త్వరలోనే పూర్తిగా పరిష్కారమవుతాయని అన్నారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో మారుమూల గ్రామాలకు అభివృద్ధి చేరుతున్నదని పేర్కొన్నారు. ఈ రహదారి పూర్తయితే గ్రామాల మధ్య రాకపోకలు సులభతరం కావడంతో పాటు, విద్య, వైద్యం, మార్కెట్ సదుపాయాలకు చేరుకోవడం సులభమవుతుందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

## ఘనంగా ప్రారంభమైన ఎఫ్ఎఫ్ఎ 68వ వార్షికోత్సవం



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 22 :** విజయనగరంలో ప్రముఖులచే 1958లో స్థాపించబడిన ఫ్రెండ్స్ ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న 68వ వార్షికోత్సవం ఆదివారం కొత్తపేట మండపం దగ్గర ఉన్న ఆర్యసోమయాజుల కాశీపతీరావు స్మారక భవనంలో ఘనంగా ప్రారంభం అయ్యాయి. మహారాజ ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల గాత్ర అధ్యాపకులు చాగంటి రాజ్యలక్ష్మి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. చెన్నై కి చెందిన ప్రపంచ ప్రఖ్యాత మాండలిన్ త్రయ కుటుంబం విద్వాంసులు యు పి రాజు, నాగమణి జయ విష్ణేశ్వర లచే కచేరి జరిగింది దీనికి మృదంగంపై విశాఖపట్నానికి చెందిన ప్రముఖ విద్వాంసులు ధన్వాడ ధర్మారావు మృదంగం పైన, తాడేపల్లిగూడెం కి చెందిన సరస్వతుల హనుమంతరావు ఘటం పైన అద్భుతంగా సహకరించారు. రాజు గారి బృందం భైరవి అట తాళ వర్ణం తో కచేరి ప్రారంభించారు.

అనంతరం రాజు, నాగమణి లకు సంస్థ ప్రతీ సంవత్సరం ఇస్తున్న ప్రతిష్టాత్మక "సంగీత కళామిత్ర" బిరుదుతో ఘనంగా సత్కరించింది. అనంతరం ఇటీవల అంతర్జాలంలో నిర్వహించిన సంగీత పోటీల విజేతలను ప్రకటించారు. న్యాయనిర్ణేతలుగా వ్యవహరించిన, డాక్టర్ కె.ఎ.పద్మప్రియ, ఎం .వి.కామేశ్వర రావు,జయంతి ఉమ, ధన్వాడ అనంతరావు, భానుహర్ష లను సత్కరించారు. పువ్వాడ ట్రస్ట్ చైర్మన్ శ్రీహరి, అధ్యక్షులు ధవళ సర్వేశ్వర రావు, కార్యదర్శి డాక్టర్ మండపాక రవి, కోశాధికారి సుధాకర్, మోదేకుర్తి శ్రీనివాసరావు, ఇతర సభ్యులు సంగీతాభిమానులు, శ్రోతలు విశేషంగా పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

## "సాధన " దుర్గాప్రసాద్ కి సత్కారం

- లోక్ సత్తా పార్టీ సభ్యులు బీ శెట్టి బాబ్జి చేతులు మీదుగా సత్కారం



**నెల్లిమర్ల , మార్చి 22 (మనసులో మాట) :** నెల్లిమర్ల నగర పంచాయతీకి సమీపంలో ఉన్న జరజాపు పేటకు చెందిన సాధన యువజన సంఘం అధ్యక్షులు పోలు బోతు దుర్గాప్రసాద్ కి గణ సత్కారం జరిగింది. ఆదివారం మాతృభూమి సేవా సంఘం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా విజయనగరం యూత్ హాస్టల్ కనపాక లో రక్తదాన శిబిరంజరిగింది. ఈ సందర్భంగా సాధన యువజన సంఘం అధ్యక్షులు పో?లుబోతు దుర్గాప్రసాద్ 68వ సారి రక్త దానం చేసినందుకు శిబిరానికి ముఖ్య అతిధిగా గా వచ్చిన భీశెట్టి బాబ్జి చేతులు మీదుగా సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వక్త బాబ్జి మాట్లాడుతూ మాతృభూమి సేవ సంఘం,సాధన సేవలను కొనియాడుతూ సాధన అధ్యక్షులు ప్రతి జిల్లాలో మాతృభూమి సేవా సంఘం తరపున పనిచేస్తున్న ఒక కమిటీని తయారు చేస్తూ వారి ద్వారా ఎంతో మంది నిరుపేదలకు సేవలు అందించడం చాలా సంతోషకరమనితెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ వి ఎన్ బ్లడ్ బ్యాంక్ ఇన్చార్జ్ నాగేశ్వరావు, మమ్ముల తిరుపతి రావు,మాతృభూమి అధ్యక్షులు ఇప్పలవలస గోపాలరావు, ఇతర స్వచ్ఛంద సేవా సంస్థలు ప్రతినిధులు, రక్త దాతలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ పవర్ లిఫ్టింగ్ పోటీలకు పి.వి.ఎం నాగజ్యోతి ఎంపిక




**రావికమతం , మార్చి 22 (మనసులో మాట) :** మండలంలో కొత్తకోట గ్రామానికి చెందిన ఉపాధ్యాయుని పి .వి ఎం నాగజ్యోతి ప్రపంచ పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైంది.హర్యానా రాష్ట్రం సోనిపట్ లో ఆదివారం నాచురల్ స్ట్రాంగ్ పవర్ లిఫ్టింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ పవర్ లిఫ్టింగ్ పోటీలకు సెలక్షన్ ట్రయల్స్ నిర్వహించారు. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పవర్ లిఫ్టర్ పి.వి.ఎం నాగజ్యోతి పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ప్రపంచ స్థాయి పోటీలకు అర్హత సాధించారు. అక్టోబర్ 19 నుండి 25 వరకు పోలాండ్ దేశంలోని పబియనీస్ నగరంలో జరగనున్న ప్రపంచ పవర్ లిఫ్టింగ్ పోటీలలోభారతదేశానికి ప్రాతినిధ్యం వహించనున్నానని నాగజ్యోతి తెలిపారు.

## వీరునాయుడుకు గురు బ్రహ్మ, భారత్ విద్యారత్న పురస్కారాలు



**దేవరావల్లి , మార్చి 22 (మనసులో మాట) :** మండలంలోని కాశీపురం గ్రామానికి చెందిన చిటిమిరెడ్డి వీరునాయుడుకు మదర్ థెరిసా స్వచ్ఛంద సేవా సంస్థ గురుబ్రహ్మ, భారత్ విద్యా రత్న ఉగాది పురస్కారాలను అందుకున్నారు. మదర్ థెరిసా వ్యవస్థాపక అధ్యక్షుడు కె. కృష్ణమూర్తి, వీరునాయుడు విద్యారంగంలోను, సమాజ సేవలను గుర్తించి, ఈ పురస్కారాలకు ఎంపిక చేయడం జరిగిందని ఆయన అన్నారు. వీరునాయుడు గత పది సంవత్సరాల కాలంగా సుమారు 3000 మందికి విశాఖపట్నంలో ఉన్న వివిధ బ్లడ్ బ్యాంక్స్ సహాయ సహకారాలతో రక్తాన్ని అందించారన్నారు. సామాజిక బాధ్యత పెంపొందించాలనే ఉద్దేశంతో భారత్ ప్రోగ్రామ్స్ ప్లాస్టిక్ నిషేధం, నేత్ర వైద్య శిబిరాలు, మెడికల్ క్యాంప్స్, క్యాన్సర్ పై అవగాహన సదస్సులు, ఓటు హక్కు వినియోగం, ఇలా మొదలకు సామాజిక అంశాలపై యువతరంలో స్ఫూర్తిని నింపుతూ ఎన్నో సామాజిక కార్యక్రమాలను చేపట్టారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ 2026 పుష్కారాలను అందుకోవడం చాలా ఆనందంగా ఉందని వీరు నాయుడు అన్నారు. నాయుడు సేవలను గుర్తించి మదర్ థెరిసా సేవా సంస్థ ఈ పురస్కారాలను అందజేయడం చాలా అభినందనీయమని పలువురు నాయకులు, గ్రామస్తులు, యువత అభినందనలు తెలియజేశారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్ కు ఆర్థిక ప్యాకేజి ప్రకటించాలి



**గాజువాక , మార్చి 22 (మనసులో మాట) :** విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షణకై స్టీల్ మంత్రి శ్రీ కుమారస్వామి గారు ఆర్థిక ప్యాకేజీని ప్రకటించాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె లోకనాథం, మాజీ ఎమ్మెల్సీ ఎమ్ వి ఎస్ శర్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేడు స్టీల్ సిఐటియు ఆధ్వర్యంలో ఉక్కునగరం నెహ్రూ పార్క్ లో స్టీల్ సిఐటియు కార్యకర్తలు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ వర్ధంతి కి నివాళు లర్పించారు. ఆత్మీయ సమ్మేళనానికి విచ్చేసిన కార్మికులను ఉత్సాహపరచడం కోసం ప్రజానాట్యమండలి కళాకారులు మరియు ఉక్కునగరంలో ఉన్న స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల పిల్లలు అనేక కళారూపాలు ప్రదర్శించి ఆనందపరిచారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కె లోకనాథం మాట్లాడుతూ ప్రభుత్వ రంగంలో గతంలో స్టీల్ ప్లాంట్ నిర్మాణం జరిగినప్పుడు భూములు కోల్పోయిన నిర్వాసితులకు కొంతవరకైనా న్యాయం జరిగిందని ఆయన అన్నారు. నేడు ప్రైవేటు రంగంలోని స్టీల్ ప్లాంట్ కోసం ప్రభుత్వమే రైతులు దగ్గర నుండి వారి భూములను గుంజుకుంటోందని అభివృద్ధి పేరుతో జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తే వారిపై పిడి యాక్ట్ తో నిర్బంధించిందని ఆయన వివరించారు. ఈ రకమైన ప్రభుత్వ విధానాన్ని ప్రజలకు వివరించి ప్రజా చైతన్యం ద్వారానే రాష్ట్ర అభివృద్ధి సక్రమంగా జరిగే విధంగా ప్రజా ఉద్యమాలకు విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మిక వర్గమే నాయకత్వం వహించాలని ఆయన పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ కు 13 వేల కోట్ల రూపాయలను ఆర్థిక ప్యాకేజీ ఇచ్చామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రచారం ఆర్భాటం చేసుకున్నాయని ఆయన అన్నారు. నేడు ఇదే సామర్థ్యం గల ప్రైవేటు స్టీల్ ప్లాంట్ కు రాష్ట్ర ప్రభుత్వం ఒక్కటే 35 వేల కోట్ల రూపాయలను రాయితీలు ఇవ్వడాన్ని ఆయన ప్రశ్నించారు. ఇదే సందర్భంలో విశాఖ స్టీల్ ప్లాంట్ ఉత్పత్తికి అవసరమైన సెంటర్, కోక్ బయట నుంచి కొనుగోలు చేసి ఉత్పత్తి చేసిన స్టీల్ ని ఫినిషడ్ స్టీల్ ఉత్పత్తికి వేరే వారిపై నేడు ఆధారపడుతోందని ఆయన వివరించారు. కనుక ఈ విషయాన్ని ప్రభుత్వం గమనంలో ఉంచుకొని ఆర్థిక ప్యాకేజీ ప్రకటించడం ద్వారా వీటి నిర్మాణం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. 78 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి గంగారావు మాట్లాడుతూ భగత్ సింగ్ స్ఫూర్తితో ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలతో ప్రజా పోరాటాలు మరింత ఉధృతం చేయాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన వివరించారు. డ్రగ్స్ కు వ్యతిరేకంగా యువతను చైతన్యపరిచి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి ఆర్ ఎస్ వి కుమార్ మాట్లాడుతూ నేడు ఆంధ్ర రాష్ట్రంలో విశాఖ స్టీల్ ప్లాంట్ ను రక్షించుకోవడం మనందరి ప్రధాన కర్తవ్యం గా ఉండాలని ఆయన అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షణకై నగరంలోని జీవీఎంసీ దగ్గర ఏప్రిల్ రెండవ తారీకు కి ఐదు సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా పెద్ద ఎత్తున విశాఖ స్టీల్ కార్మిక వర్గం అందులో భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సభకు స్టీల్ సిఐటియు అధ్యక్షులు యు రామస్వామి అధ్యక్షుడు వహించగా స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి జె అయోధ్యరామ్ మాట్లాడుతూ స్టీల్ కార్మికులకు బకాయిపడిన వేతనాలు చెల్లించడంలో స్టీల్ యాజమాన్యం తన వైఖరిని మార్చుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నేడు స్టీల్ మంత్రి విశాఖ విచ్చేస్తున్న సందర్భంగా స్టీల్ ఉత్పత్తి మిస్ మ్యాచింగ్ అవుతున్నదని దానిని సరి చేయటం కోసం అవసరమైన కోకో ఓవెన్ బ్యాటరీ, సెంటర్ ప్లాంట్, రోలింగ్ మిల్ నిర్మాణానికి అవసరమైన ఆర్థిక ప్యాకేజీని ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు నాయకులు కె ఎం శ్రీనివాస్, ఎన్ రామారావు, జ్యోతేశ్వరరావు స్టీల్ సిఐటియు నాయకులు పి శ్రీనివాసరాజు, జి పుల్లారావు, బి మహేష్, టి వి కె రాజు, డి ఎస్ వి ఎస్ శ్రీనివాస్, బి ఎన్ మధుసూదన్, పట్టా రమేష్, యు వెంకటేశ్వర్లు, పి జి కె రాజు, లోకేష్, వి ప్రసాద్, ఎ శ్రీనివాస్, చంద్రశేఖర్, వి డి వి పూర్ణచంద్రరావు, శ్రీనివాసరాజు తదితరులతోపాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు, అధిక సంఖ్యకార్మికులు,కార్యకర్తలు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు నక్కపల్లి లో ఆర్సెలార్ మిట్టల్..నిప్పాన్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమం

- రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత, అనకాపల్లి ఎమ్మెల్యే

కొణతాల రామకృష్ణ, ఏపీయుఎఫ్ఐడిసి చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ తదితరులు కరపత్రాలు అవిష్కరణ



**అనకాపల్లి ప్రతినిధి , మార్చి 22 (మనసులో మాట) :** ఈనెల 23 న నక్కపల్లిలో కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మాకంగా నిర్మిస్తున్న ఆర్సెలార్ మిట్టల్ – నిప్పాన్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమానికి తరలిరావాలని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, మాజీ మంత్రి, శాసనసభ్యులు కొణతాల రామ కృష్ణ , రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రా స్ట్రాక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, అనకాపల్లి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్య నారాయణ పిలుపునిచ్చారు. ఆదివారం అనకాపల్లి నూకాంబిక అమ్మవారి ఆలయ ప్రాంగణంలో కరపత్రాలను వారు అవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నక్కపల్లిలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుతో అనకాపల్లి జిల్లాలో యువతకు బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. నారా లోకేష్ విజన్ తో 20 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా ఆంధ్ర ప్రదేశ్ ముందుకు వెళ్తుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ల విజన్ తో దేశంలోనే పెట్టుబడుల గమ్యంగా ఆంధ్రప్రదేశ్ మారిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్ , రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర ,80వ వార్డు టీడీపీ ఇంచార్జి బి.ఎస్.ఎం.కె జోగినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి గ్రీన్ క్లబ్ అధ్వర్యాన

- దేవాలయాల్లో పక్షులకు ఆహారం, నీరు, ఆశ్రయం ఏర్పాటు
- గ్రీన్ క్లబ్ సేవలకు పలువురి ప్రశంస



**అనకాపల్లి ప్రతినిధి , మార్చి 22 (మనసులో మాట) :** అనకాపల్లి లో పలు దేవాలయ ప్రాంగణాలలో ఆదివారం పకృతి సంరక్షణలో భాగంగా అనకాపల్లి గ్రీన్ క్లబ్ ఆధ్వర్యంలో పక్షుల కోసం ధాన్యపు కుంచులు, త్రాగునీటి పాత్రలు, గూళ్లు ఏర్పాటు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథి జిల్లా అటవీ శాఖాధికారి ఎన్.సోమసుందర్ మాట్లాడుతూ, "ప్రకృతిని కాపాడు కోవడం ప్రతి మనిషి బాధ్యతన్నారు. ప్రకృతి ఉంటేనే మనిషి జీవనం కొనసాగుతుందన్నారు. అనకాపల్లి గ్రీన్ క్లబ్ పన్నెండేళ్ళ గా ప్రతి ఏటా మార్చి, ఏప్రిల్, మే నెలల్లో ఎండాకా లాన్ని దృష్టిలో ఉంచుకుని పక్షుల కోసం ఇటువంటి కార్యక్రమాలు చేపడుతుండడం అభినందనీయ మన్నారు. దేవాలయాలు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలే కాకుండా, ప్రకృతి సేవకు వేదికగా మారడం ప్రశంసనీయం అని పేర్కొన్నారు. కర్షక దేవోభవ జాతీయ అధ్యక్షులు ఆడారి కిషోర్ కుమార్ మాట్లాడుతూ, "ప్రకృతి ని ప్రేమిస్తూ భవిష్యత్తును కాపాడుకుందాం అనే భావనతో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. పర్యావరణ సమతుల్య తను కాపాడడంలో గ్రీన్ క్లబ్ చేస్తున్న కృషి మరవలేనిదన్నారు. 'మాతృ దేవోభవ, పితృదేవోభవ, అతిథి దేవోభవ, ప్రకృతిదేవోభవ' అనే సూక్తిలకి అనుగుణంగా గ్రీన్ క్లబ్ వారు సేవలందిస్తున్నారని తెలిపారు. ప్రముఖ సంఘ సేవకులు, శ్రీ గౌరీ సేవా సంఘం అధ్యక్షులు కర్రి సన్యాసినాయుడు మాట్లాడుతూ" ప్రజల నిర్లక్ష్యం కారణం గా పర్యావరణం, నీటి వనరులు కలుషితం కాకూడదని, ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ స్పృహ కలిగి ఉండాలన్నారు. పన్నెండేళ్ళుగా ప్రతి నెల పెద్ద సంఖ్యలో పర్యావరణ పరిరక్షణ జాగృతి కార్యక్రమాల్లో గ్రీన్ క్లబ్ కార్యకర్తలు పాల్గొంటూ అందరికీ ప్రేరణగా నిలుస్తున్నారన్నారు. వారి కృషి అభినందనీయమని, ఎంతసేపు ఉన్న వనరుల్ని వాడుకోవడమే కాదు పర్యావరణానికి తిరిగి ఇవ్వడం కర్తవ్యంగా తెలియజేస్తున్న గ్రీన్ క్లబ్ కార్యక్రమాలను ప్రశంసించారు. అంతకుముందు గ్రీన్ క్లబ్ సభ్యులు గాంధీనగర్ లోని వెంకటేశ్వరస్వామి ఆలయం, కాశీ విశ్వేశ్వర ఆలయం, భోగలింగేశ్వరస్వామి దేవస్థానం, శ్రీ గౌరీ సేవా సంఘ దేవాలయం, సుంకరమెట్ట శ్రీ సూర్యనారాయణ స్వామి దేవస్థానం, సంతోషిమాత దేవస్థానం తదితర దేవాలయాల్లో పక్షుల కోసం ధాన్యపు కుంచులు, త్రాగునీటి పాత్రలు, గూళ్లు ఏర్పాటు చేశారు. కాగా గ్రీన్ క్లబ్ చేపడుతున్న పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వృక్షమిత్ర, జీవ వైవిద్య సంరక్షణ, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల గ్రహీత, గ్రీన్ క్లబ్ వ్యవస్థాపకులు కొణతాల ఫణి భూషణ్ శ్రీధర్, భోగలింగేశ్వరస్వామి దేవస్థాన చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ, విశ్రాంత అటవీ శాఖ రేంజర్ బీర వినోద్ కుమార్, నైశెట్టి సత్తిబాబు, బేతాళం శేషసాయి, డాక్టర్ కొణతాల రాజేష్, రావూరి అనిత, కర్రీ నీలవేణి, దూదిపల్లి స్వాతి, పెంటకోట ఉమామహేశ్వరరావు, అధిక సంఖ్యలో గ్రీన్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



## సన్మాన గ్రహిత రొక్కం కిరణ్ కుమార్‌కు సన్మానం



**గాజువాక , మార్చి 22 (మనసులో మాట) :** వరసిద్ధి వినాయక పూజకమిటీ ఆధ్వర్యంలో సెక్టర్ 6 విశాఖ స్టీల్ ప్లాంట్ ఉక్కునగరం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉగాది పురస్కార అవార్డు గ్రహీత రొక్కం కిరణ్ కుమార్ కి సన్మానం జరిగినది దీనికి ముఖ్య అతిథిగా సి ఐ దాలిబాబు పాల్గొని సన్మానం చేయడం జరిగినది దాలిబాబు మాట్లాడుతూ కిరణ్ కుమార్ 22 సంవత్సరాల నుండి సుమారు 32000 వేల పాములు పట్టారు అటు పాములనుశీడి జనాలను కాపాడుతూ జనాలు నుండి పాముల్ని కాపాడుతూ ఉన్నారు కిరణ్ కుమార్ మన విశాఖపట్నం లో పుట్టడం ఇలాంటి సేవలు అందించడం ఎంతో గర్వకారణంగా ఉంది ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉగాది పురస్కారం అవార్డు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీద ఉగాది రోజున ఉగాది పురస్కారం అవార్డు అందుకోవడం నాకు ఎంతో గర్వకారణంగా ఉంది అని అన్నారు ఉగాది అవార్డు కాకుండా మరెన్నో అవార్డులు అందుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు ఈ కార్యక్రమంలో. వీర్రాజు. మణికుమార్. రామ్మోహన్. సూరిబాబు. వరసిద్ధి వినాయక పూజ కమిటీ, సెక్టర్ 6పూజ కమిటీ పాల్గొన్నారు

## ఆత్మరక్షణకు కరాటే దోహదపడుతుంది : కేఎన్ఆర్



**గాజువాక , మార్చి 22 (మనసులో మాట) :** గాజువాక ఆటోనగర్ ఒక ప్రైవేటు స్కూల్ లో వెడాకాయ్ కరాటే డు అసోసియేషన్ విశాఖ అధ్యక్షుడు రాము మాస్టర్ ఆధ్వర్యంలో కరాటే గ్రేడ్ టెస్ట్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా బిజేపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ మరియు గాజువాక ఇంచార్జ్ కరణం రెడ్డి నరసింగరావు పాల్గొన్నారు. గ్రేడ్ టెస్టులో గెలుపొందిన క్రీడాకారులకు సర్టిఫికెట్లు బెల్టులు పంపిణీ చేసి అభినందించారు. ఈ సందర్భంగా కేఎన్ఆర్ మాట్లాడుతూ కరాటే శిక్షణ ద్వారా విద్యార్థులకు ఆత్మవిశ్వాసంతో పాటు ఆత్మరక్షణకు దోహదపడుతుందని అన్నారు. ప్రతి రోజు ఒక గంట కరాటే నేర్చుకోవడం ద్వారా మానసిక ఉల్లాసాన్ని, ఆరోగ్యాన్ని పొందవచ్చు అని అన్నారు. క్రీడల్లో రాణిస్తే ఉన్నత చదువులు, ఉద్యోగాలు వస్తాయని మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ కోచ్లు కిషోర్,గోవర్ధన్, అగస్త్య, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల మనసు గెలిచిన కూటమి ప్రభుత్వం



**కె కోటపాడు , మార్చి 22 (మనసులో మాట) :** జాబ్ క్యాలెండర్ విడుదల తో కూటమి నిరుద్యోగుల మనసు గెలుచుకుందని మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. మండల కేంద్రం కోటపాడు లో ఆదివారం ఉదయం 11 గంటలకు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి దేవరపల్లి మండల కేంద్రం వరకు జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన సందర్భంగా నిరుద్యోగులు కూటమి నాయకులు కార్యకర్తలు వందలాదిగా తెలుగు యువత ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా పార్టీ కార్యాలయం దగ్గర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ చిత్ర పటాలు కు ఎమ్మెల్యే కూటమి నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం బైక్ ర్యాలీని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పి వి జి కుమార్ తదితరులు ప్రారంభించారు. అంతకుముందు నిరుద్యోగులను ఉద్దేశించి శాసనసభ్యులు బండారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ రెండు సంవత్సరాల పాలనలో నిరుద్యోగులకు మేలు చేకూర్చే విధంగా ఎన్నో ఉద్యోగాలు కల్పించిందని, దీనికి నిరుద్యోగుల కుటుంబాలు కూటమి ప్రభుత్వాన్ని మరిచిపోకుండా గుర్తుపెట్టుకోవాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో మోసపూరిత హామీలతో నిరుద్యోగులను వంచన చేసిందని అలా కాకుండా నారా లోకేష్ ఇవ్వగలం పాదయాత్రలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను ఒకటి ఒకటిగా నెరవేరుతున్నాయని బండారు అన్నారు. కొప్పులు ఎల్లమ్మ కార్పొరేషన్ చైర్మన్ పివిసి కుమార్ మాట్లాడుతూ ముందు చూపుతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక ప్రణాళిక ద్వారా రాష్ట్ర అభివృద్ధి చేపడుతున్నారని, దీనికనుగుణంగా నిరుద్యోగుల కుటుంబాలు ఓటమి ప్రభుత్వానికి బాసటగా నిలవాలని అన్నారు. పక్క రాష్ట్రాల కూడా రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్న ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తున్నాయని అన్నారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆర్.మహేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాలకు కూటమి నాయకులు కార్యకర్తలు నిరుద్యోగులు వందలాదిమంది ఈ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు.

## మాజీ కార్పొరేటర్ లకు అభినందన



**గాజువాక , మార్చి 22 (మనసులో మాట) :** గాజువాక శాసన సభ్యులు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు గాజువాక టీడీపీ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కూటమి నాయకుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూటమి బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి లక్ష్యాల సాధనలో అందరూ సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రజలకు మరింత చేరువై సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని సూచించారు. అదేవిధంగా, తమ పదవీకాలం పూర్తి చేసుకున్న కార్పొరేటర్లను సత్కరించి, వారి సేవలను కొనియాడారు. ప్రజలకు చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని అభినందించారు.కోన తాతా రావు,మాజీ డిప్యూటి మేయర్ దల్లి గోవింద రెడ్డి, పాత్రుడు,తిప్పల వంశీ రెడ్డి, పల్లా శ్రీనివాసరావు,లేళ్ళ కోటేశ్వరరావు,పులి ఝున్సీ లక్ష్మి భాయి, రౌతు గోవిందరావు, బొండజగన్ తదితరులు పాలొన్నారు.

## నాగులపల్లి ఉమ్మలాడ మధ్య మార్గంలో 25 లక్షలుతో సిసి రోడ్ ఏర్పాటు

- ఎలమంచిలి నియోజకవర్గంలో టిడిపి నేత దొడ్డి శ్రీనివాసరావు



**మునగపాక , మార్చి 22 (మనసులో మాట) :** ఎలమంచిలి నియోజకవర్గ మునగపాక మండలం శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ సహకారంతో నాగులపల్లి ఉమ్మలాడ మధ్య మార్గంలో 25 లక్షలు రూపాయలతో సీసీ రోడ్లు వేయడం జరుగుతుంద నీ దొడ్డిశ్రీనివాసరావు తెలిపారు.ఈ పనులు పరిశీలించిన ఎల్లమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు దొడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అభివృద్ధి అంటే సుందరపు విజయ్ కుమార్ గ్రామంలోని గత పాలకుల నిర్లక్ష్యానికి గురైన రోడ్లన్నింటినీ ఇప్పుడు వేయడం జరుగుతుందంటే, అది ఎమ్మెల్యే సుందర్ విజయ కుమార్ గొప్పతనం రాష్ట్రంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం శర వేగంగా అభివృద్ధి చెందుతుంది. అదే మాదిరిగా ఎలమంచిలి నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోసిసి రోడ్లు వేయడం జరుగుతున్నందుకు ఎమ్మెల్యే కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో మొల్లేటి ఆనంద్, ఆడారి నూక నాయుడు పోలమరశెట్టి నాగు, పోలమరశెట్టి మురళి, మల్ల అప్పలనాయుడు, దొడ్డి ప్రకాష్ సన్నెల శీను జువాల హరిప్రసాద్, అడపా నరేంద్ర. మరియు ముత్రాజ్ కాలనీ యువత అంతా పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు
ఆదివారం 23 మార్చి 2026


# నేడు యానాంలో నామినేషన్ల కోలాహలం




## ■ అధికార యంత్రాంగం ముమ్మర ఏర్పాట్లు

**యానాం (మనసులో మాట) మార్చి 22:** కేంద్ర పాలిత ప్రాంతమైన యానాంలో అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ఘట్టానికి చివరి రోజు కావడంతో అభ్యర్థులు తమ నామినేషన్లను సోమవారం దాఖలు చేయనున్నారు. ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలై వారం రోజులు గడుస్తున్న కేవలం నాలుగు సెట్ల నామినేషన్లు మాత్రమే దాఖలు అయ్యాయి. సిట్టింగ్ ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ మాత్రమే రెండు సెట్ల నామినేషన్ లు దాఖలు చేయగా ఆయన మద్దతుదారులు మరో రెండు సెట్లు నామినేషన్ దాఖలు చేశారు. కాగా మిగిలిన వారంతా చివరి రోజునే నామినేషన్ దాఖలు చేసేందుకు సన్నాహాలు చేసుకోవడంతో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. సిట్టింగ్ ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్ అనూహ్యంగా ఎన్డీఏ కూటమిని వదిలి కాంగ్రెస్ పార్టీ గూటికి చేరారు. కాంగ్రెస్ పార్టీ ఆయనకు బీఫారం ఇవ్వడంతో గొల్లపల్లి కాంగ్రెస్ పార్టీ తరఫున నామినేషన్ దాఖలు చేయనున్నారు. అదేవిధంగా పుదుచ్చేరి ముఖ్యమంత్రి రంగస్వామి ఇప్పటికే ఎన్ ఆర్ కాంగ్రెస్ అభ్యర్థిగా మల్లాడిని ప్రకటించడంతో ఎన్ ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు నామినేషన్ వేయనున్నారు. అదేవిధంగా టీవీకే పార్టీ తరఫున తోటరాజు తమ నామినేషన్ దాఖలు చేయనున్నారు. తోటరాజు టీవికే పార్టీ నుంచి బీఫారం తీసుకున్నారు. అదేవిధంగా మరికొంతమంది ఇండిపెండెంట్గా నామినేషన్లు దాఖలు చేసేందుకు సమాయత్తమవుతున్నారు. ప్రధాన పార్టీల అభ్యర్థులందరూ ఒకేరోజు నామినేషన్లు వేయనుండడంతో పోలీస్ యంత్రాంగం దానికి తగ్గట్లుగా భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు. భారీ ర్యాలీలుగా తరలి వెళ్లి నామినేషన్లు వేసేందుకు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇలా ఉండగా మార్చి 24వ తేదీన నామినేషన్ల పరిశీలన, 26వ తేదీన నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం కల్పించారు. ఏప్రియల్ 9వ తేదీన పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ జరగనున్న విషయం తెలిసిందే.




## సుబ్బారావు సేవలు మరువలేనివి

### - పద్మశ్రీ మందకృష్ణ

**రాజమహేంద్రవరం (మనసులో మాట) మార్చి , 22 :** మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ కోశాధికారి స్వర్గీయ డాక్టర్ దూళ్లపల్లి సుబ్బారావు జాతికి చేసిన సేవలు మరువలేనివని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు. శనివారం సాయంత్రం రాజమహేంద్రవరం రోడ్లు, భవనాల అతిథి గృహం లో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా మాదిగ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో (ఎం ఈ ఎఫ్ ) స్వర్గీయ డాక్టర్ సుబ్బారావు సంతాప సభ ఎం.ఈ.ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాతపూడి వెంకటేష్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా పద్మశ్రీ మంద కృష్ణ హాజరయ్యి సుబ్బారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ సుబ్బారావు తన జీవితాంతం మాదిగ జాతికి ఎంతో సేవ చేసారని, ఎమ్మార్పీఎస్ ఆవిర్భావానికి ముందే మాదిగ సేవా సంఘం అనే పేరుతో 1981 నుండే జాతికి ఎనలేని సేవలు అందించారని చెప్పారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకు వెళ్లాలని, ఆయన కుటుంబానికి ఎమ్మార్పీఎస్ అండగా ఉంటుందని అన్నారు. సుబ్బారావు గృహాన్ని సందర్శించి ఆయన కుటుంబ సభ్యులకు ఓదార్పునిచ్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మూడు జిల్లాల ఇంచార్జ్, జాతీయ నాయకుడు ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు, ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కొల్లి శాంసన్, తూర్పుగోదావరి జిల్లా ఎంఆర్పిఎస్ ఇంచార్జ్ బయ్యారపు రాజేశ్వరరావు, ఎంఎల్ఎఫ్ రాష్ట్ర నాయకుడు కొత్తపల్లి ప్రసాద్, కాకినాడ జిల్లా ఎంఈఎఫ్ అధ్యక్షుడు చాట్ల ఆశీర్వాదం, డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షుడు ఉందుర్తి వెంకట్రావు, బెన్ జాన్సన్, అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ డాన్ సూరి, కాకినాడ జిల్లా ఇంచార్జ్ పసుపులేటి చినబాబు, ఎమ్మార్పీఎస్ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు గెడ్డం వినోద్, జిల్లా ఎంఎస్పి అధ్యక్షుడు వెంకటరావు, తదితర జిల్లా నాయకులు, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## నేడు యధావిధిగా మీకోసం రెవెన్యూ క్లినిక్

**అమలాపురం( మనసులోమాట) మార్చి 22:** ఈనెల 23 వ తేదీ సోమవారం పిజిఆర్ఎస్ మీకోసం రెవెన్యూ క్లినిక్ యథావిధిగా నిర్వహించ డం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్ గోదావరి భవన్ నందు అదే విధంగా డివిజన్ మండల కేంద్రంలో మీకోసం కార్యక్రమం ప్రజా సమస్యల పరిష్కార వేదిక , రెవెన్యూ క్లినిక్ యథావిధిగా నిర్వహిస్తార న్నారు. అర్జీదారులు తమ అర్జీలను Meekosam.ap.gov.in వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో కూడా నమోదు చేసుకుని పరిష్కార మార్గా లు పొందాలన్నారు. అలాగే నమోదైన అర్జీల ప్రస్తుత స్థితి తదితర వివరాల కోసం 1100 టోల్ ఫ్రీ నెంబర్ కు నేరుగా కాల్ చేసి పరిష్కార స్థితిగతులను తెలుసుకొనవచ్చునని ఆయన సూచించారు. జిల్లా కేంద్రం తో పాటు డివిజన్, మండల స్థాయిలలో కూడా మీకోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు యధా విధిగా నిర్వహిస్తారన్నా రు. రెవెన్యూ డివిజన్ అధికా రులు, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు జిల్లా స్థాయిలో రెవెన్యూ క్లినిక్కు హాజర వుతారన్నారు తహశీల్దార్లు తమ ప్రధాన కార్యాల యాల నుంచి హాజరై ప్రజల అర్జీలను స్వీకరించి పరిష్కార చర్యలు చేపడతారని పేర్కొన్నారు. ప్రజలకు మరింత మెరుగ్గా పౌర సేవలను 95523 00009 వాట్సాప్ నెంబర్ ద్వారా అందుబాటులో ఉన్నాయని ఆయన ప్రకటనలో తెలిపారు.

## 2026-27 ఆర్థిక సంవత్సరానికి

# రూ.14. 07 కోట్లతో జిల్లాపరిషత్ బడ్జెట్ ఆమోదం

### - జెడ్పి చైర్ పర్సన్ అధ్యక్షతన జిల్లాపరిషత్ సర్వసభ్య సమావేశం

### రానున్న వేసవిలో జిల్లాలోగా ఎక్కడా త్రాగునీటి కొరత లేకుండా అధికారులు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలి - జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ




**ఏలూరు, మార్చి , 22 (మనసులో మాట)..** ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో రానున్న వేసవిలో త్రాగునీటికి ఎటువంటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అధికారులను ఆదేశించారు. స్థానిక జిల్లా ప్రజాపరిషత్ సమావేశపుహాలులో ఆదివారం జరిగిన జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశానికి జెడ్పి చైర్ పర్సన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ జిల్లాలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు 557 ఉండగా, వాటిలో 194 ట్యాంకులలో 75 నుండి 95 శాతం వరకు, 280 చెరువులలో 70 నుండి 50 శాతం వరకు నీటిని నింపడం జరిగిందన్నారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో రానున్న వేసవిలో త్రాగునీటిఎద్దటి రాకుండా సంబంధిత శాఖల అధికారులందరూ కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని అమలు చేయాలనీ, ప్రజల త్రాగునీటి అవసరాలకు తగినవిధంగా మంచినీటి చెరువులన్నింటిని పూర్తిస్థాయిలో నింపుకోవాలన్నారు. జల్ జీవన్ మిషన్ కింద చేపట్టవలసిన పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. కాలువలకు నీటి విడుదల నిలుపుదల చేసే లోగా మంచినీటి చెరువులను నింపుకునేలా పంచాయతీరాజ్, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నీటిపారుదల అడ్డంకిగా ఉన్న తూడు గుర్రపుడెక్కను తొలగించి, శివారు ప్రాంతాలకు సైతం నీటి సరఫరా సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిలాల్లో ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలందేలా చర్యలు తీసుకోవాలని, ఖాళీగా డాక్టర్లు, సిబ్బంది పోస్టులు భర్తీకి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో మంజూరైన రోడ్ల నిర్మాణ పనులు వెంటనే పూర్తిచేయాలని, జిల్లాలో ప్రజలకు అసౌకర్యం ఉన్న రోడ్లకు వెంటనే మరమ్మత్తులు చేయాలన్నారు. జిల్లాలో నిర్మాణం పూర్తి ఐన రైతు సేవా కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్ర భవనాలు వెంటనే వినియోగంలోకి తీసుకురావాలన్నారు. జిల్లాలో గృహ వినియోగదారులకు వంట సరఫరాకు ఎటువంటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రజాప్రతినిధుల ప్రోటోకాల్ ను తప్పనిసరిగా పఠింహాలని అధికారులను ఆదేశించారు.

శాసనమండలి సభ్యులు వంకా రవీంద్రనాథ్ మాట్లాడుతూ ఏలూరు జిల్లాలోని పోలవరం మండలం ప్రగడపల్లిలో రైతు సేవా కేంద్రం, సామాజిక ఆరోగ్య కేంద్ర భవనాలు నిర్మాణం పూర్తి అయినప్పటికీ విద్యుత్ సౌకర్యం కల్పించని కారణంగా ప్రారంభానికి నోచుకోలేదన్నారు. అదేవిధంగా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని వివిధ ప్రాంతాలలో రైతు సేవా కేంద్రం, సామాజిక ఆరోగ్య కేంద్ర భవనాలు నిర్మాణం పూర్తి అయినప్పటికీ విద్యుత్ సౌకర్యం కల్పించని కారణంగా వినియోగంలోకి రాలేదని, వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరారు. జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రిలో గైనకాలజిస్టులు, పెడీట్రిషియన్ వైద్యుల పోస్టు ఖాళీగా ఉండడంతో ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారని, సదరు పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటీవల ఏలూరు జిల్లాలోని గిరిజన ప్రాంతాలలో అధిక శాతం అబార్షన్లు జరిగాయని వార్తలు వచ్చాయని, వీటిపై విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

జిల్లా జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ మాట్లాడుతూ జిల్లాలో గృహ వినియోగదారులకు వంట గ్యాస్ సరఫరాలో ఎటువంటి కొరతా లేదన్నారు. జిల్లాలో పైపు లైన్ ద్వారా వంట గ్యాస్ సరఫరా కొన్నిసీట్లు 5 వేల వరకు ఉన్నాయని, వాటిని మరింత పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం, సంక్షేమ వసతి గృహాలకు కూడా ఎటువంటి కొరతా లేకుండా వంట గ్యాస్ ను సరఫరా చేస్తున్నామన్నారు. వాణిజ్య అవసరాలకు కూడా 10 నుండి 20 శాతం మేర అదనంగా గ్యాస్ సరఫరా చేస్తున్నట్లు జేసీ తెలియజేసారు.

జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ జుత్తిక నాగరాజు మాట్లాడుతూ జిల్లాలో స్థానిక సంస్థల నుండి గ్రంథాలయ సెస్సు గా 9 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయని, వాటిని గ్రందాయాలయ సంస్థకు జమచేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆచంట జెడ్పిటిసి మాట్లాడుతూ అతి తీవ్రమైన వ్యాధి ఎస్ఎంఎ ని ముందుగానే గుర్తించేందుకు బిడ్డ పుట్టిన రెండునెలలలోగా వైద్య పరీక్షలు నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం నుండి అనుమతులు మంజూరు కోరాలని విజ్ఞప్తి చేశారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ. 14. 07 కోట్లతో జిల్లాపరిషత్ బడ్జెట్ ఆమోదం-జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రజాపరిషత్ 2026-27 ఆర్థిక సంవత్సరానికి 14 కోట్ల 7 లక్షల 80 వేల రూపాయలతో రూపొందించిన బడ్జెట్ ప్రతిపాదనలను సమావేశం ఆమోదించింది. అదే విధంగా 2025-26 ఆర్థిక సంవత్సరానికిగాను 12 కోట్ల 23 లక్షల 80 వేల కోట్ల రూపాయలతో సవరించిన బడ్జెట్ ను సమావేశం ఆమోదించింది.

## జనావాస ప్రాంతాల్లో అభివృద్ధి చేయడమే

# అసలైన అభివృద్ధి

### - ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

### - 45వ డివిజన్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**రాజమహేంద్రవరం,** ప్రజలు నివసించే ప్రాంతాల్లో అభివృద్ధి చేయడమే అసలైన అభివృద్ధి అని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 45వ డివిజన్ ఎంఎసఆర్ లే అవుట్ శివాలయయం ప్రాంతంలో సుమారు రూ. 30 లక్షలతో చేపట్టనున్న సిసి రోడ్లు, డ్రైనేజి నిర్మాణం పనులకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కూటమి నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 45వ డివిజన్లోని ఈ ప్రాంతంలో ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్యకు పరిష్కారం చూపించడం జరిగిందన్నారు. ఈ ప్రాంతంలో సక్రమంగా రోడ్లు, డ్రైనేజీలు లేక స్థానిక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ఆ సమస్యకు పరిష్కారం చూపించడం జరిగిందన్నారు. అలాగే ఈ ప్రాంతంలో అనేక సమస్యలు ఉన్నాయని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామన్నారు. ఈ ప్రాంతం అంతా చిన్న చిన్న రోడ్లు కలిగి ఉంటుందని, అయినా కానీ ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండేందుకు అవసరమైన మేరకు సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించడం జరుగుతుందన్నారు. వైకాపా వారు అధికారంలో ఉన్న సమయంలో కేవలం జెఎన్ రోడ్డు, ఏవి అప్పారావు రోడ్డు ఇలా ప్రధాన రోడ్లు మాత్రమే చూసుకుని పనులు చేశారని, కానీ చిన్న చిన్న రోడ్లు పట్టించుకోకపోవడం వల్ల ప్రజలు ప్రస్తుతం ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు నివసించే ప్రాంతాల్లో అభివృద్ధి చేయడమే అసలైన అభివృద్ధి అన్నారు. గత పాలకులు ప్రచారం కోసం పనులు చేస్తే తాము ప్రజా అవసరాలు గుర్తించి ఆ మేరకు అభివృద్ధి పనులు చేయడం జరుగుతోందన్నారు. అభివృద్ధే ప్రధాన ధ్యేయంగా తమ కూటమి పాలన సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## హర్రర్ ఫాంటసీ కామెడీ కుటుంబ కథా చిత్రం రాకాస

### - ఏప్రిల్ 3 న విడుదల కుటుంబం తో కలిసి చూడాలి

### - రాజమండ్రి లో సందడి చేసిన రాకాస చిత్రం యూనిట్ సభ్యులు




**రాజమహేంద్రవరం, మార్చి 22 :** నిహారిక కొణతాల ప్రొడక్షన్ లో హీరో సంగీత్ శోభన్ , హీరోయిన్ నయన సారిక కలిసి నటించిన రాకాస చిత్రం హర్రర్, ఫాంటసీ, కుటుంబ కథా చిత్రమని ప్రొడ్యూసర్ నిహారిక కొణతాల అన్నారు . ఆదివారం రాకాస మూవీ రిలీజ్ ప్రమోషన్ లో భాగంగా హీరో , హీరోయిన్, కొణిదల నిహారిక,గెటప్ శ్రీను చిత్ర బృందం రాజమండ్రి షెల్టాన్ హోటల్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు . చిత్రం యూనిట్ సభ్యులతో కలిసి నిహారిక మాట్లాడుతూ కమిటీ కుర్రాళ్ళు కంటే భిన్నంగా రాకాస సినిమా కథ ఉంటుందని అన్నారు. హీరో సంగీత్ శోభన్ , హీరోయిన్ నయన సారిక లు ఈ సినిమాలో కష్టపడి నటించారని వివరించారు. ఏప్రిల్ 3 వ తేదీన విడుదల అవుతుందని తెలిపారు. సంగీతం, డాన్స్,లతో సినిమా ఉత్సాహంగా ఉంటుందని వివరించారు. ఈ సినిమా తప్పకుండా విజయం సాధిస్తుందని అన్నారు. సినిమా ను కుటుంబంతో కలిసి చూడాలని కోరారు. సినిమా హీరో సంగీత్ శోభన్ మాట్లాడుతూ రాజమండ్రి దేవీ చౌక్ లో అమ్మవారిని దర్శించుకున్నామని తెలిపారు. తన తండ్రి గారిది రాజమండ్రి సమీపంలోని కోరుకొండ గ్రామమని తెలిపారు. రాకాస ఫాంటసీ,థ్రిల్లర్, కామెడీ సినిమా అన్నారు. నటీ నటులు అంతా కష్టపడి పని చేశామని అన్నారు. ప్రేక్షకులు తప్పకుండా ఆదరించాలని పేర్కొన్నారు. హీరోయిన్ నయన సారిక మాట్లాడుతూ రాజమండ్రి చాలాసార్లు వచ్చానని చెప్పారు. ప్రెస్ మీట్ లో కూర్చుని మాట్లాడడం మొదటి సారని అన్నారు. రాకాస సినిమా లో కష్టపడి నటించామని తెలిపారు. ఇది తనకు మూడోవ ప్రాజెక్ట్ అని అన్నారు. ఫన్, థ్రిల్లర్ , సినిమా అని తప్పకుండా ఆదరించాలని పేర్కొన్నారు. గెటప్ శ్రీను మాట్లాడుతూ రాజమండ్రి రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఫాంటసీ,హర్రర్, కామెడీ ,కుటుంబం కథా చిత్రం తప్పకుండా విజయం సాధిస్తుందని అన్నారు.

## పెద్దాపురం మండలంలో వడగండ్ల వర్షం

### - ఉలిక్కిపడ్డ జనం



**పెద్దాపురం (మనసులో మాట) మార్చి 22;** పెద్దాపురం మండలం కాండ్రకోట పరిసర గ్రామాల్లో ఆదివారం సాయంత్రం వడగండ్ల వర్షం. ఉదయం నుండి ఎండలు అలజడి సృష్టించక సాయంత్రం అకస్మాత్తుగా వాతావరణం ఉరుములు మెరుపులతో అలజడి సృష్టించింది. అకస్మాత్తుగా గాలి వానతో వడగండ్ల వర్షం సంభవించింది. వడగండ్ల దాటికి ప్రజలు పరుగులు పెట్టారు. గత పది సంవత్సరాల్లో ఇటువంటి వడగళ్ల వర్షం చూడలేదని ప్రజలు వివరించారు. పెద్ద సైజు గోళీలు వలే వడగండ్లు ఉన్నాయని ప్రజలు తెలిపారు. బంగాళాఖాతంలో ఏర్పడిన వాతావరణ పరిస్థితులు కారణంగా వడగండ్ల వాన వచ్చిందని అధికారులు వివరించారు. సుమారు అరగంట పాటు వడగండ్లు వర్షం సంభవించగా, అనంతరం మరి కొద్దిసేపు సాధారణ వర్షం దంచి కొట్టింది.




# అట్టహాసంగా ఆర్ఎంసి హ్యాపీ ఫెస్ట్

## సంతోషాన్ని మించిన ఆస్తి లేదు - కమిషనర్ రాహుల్ మీనా

**రాజమహేంద్రవరం (మనసులో మాట) మార్చి 22..** మనిషి జీవితంలో సంతోషాన్ని మించిన ఆస్తి మరొకటి లేదని కమిషనర్ రాహుల్ మీనా పేర్కొన్నారు. నగరంలోని కంబాల చెరువు నుంచి ఈట్ స్ట్రీట్ వరకు నిర్వహించిన ఆర్ఎంసి హ్యాపీ ఫెస్ట్ ను ఆదివారం సాయంత్రం ఆయన ప్రారంభించారు. కళ్లు మిరుమిట్లు గొలిపే కాంతుల వెలుగులో వినోదాన్ని పంచే ఆటలు, లైవ్ మ్యూజిక్, సెల్ఫీ పాయింట్స్, స్టాండప్ కామెడీ, మ్యాజిక్ షో, కామెడీ స్కిట్స్, ఫుడ్ స్టాల్స్ సందర్శకులను విపరీతంగా ఆకర్షించాయి. చిన్నా పెద్ద భేదం లేకుండా అందరూ వేడుకలలో పాల్గొని కేరింతలు, ఆనందోత్సాహాలతో చిందులు వేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరానికి ఈ హ్యాపీ ఫెస్ట్ పండుగ శోభను తీసుకువచ్చిందని అభివర్ణించారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు ప్రజలందరూ కుటుంబ సమేతంగా వేడుకలలో పాల్గొనడం ఆనందాన్ని కలిగించిందన్నారు. దైనందిన జీవితంలో ప్రజలు నిత్యం ఒత్తిళ్లకు గురవుతున్నారని.. ఇటువంటి తరుణంలో ప్రజలలో నూతన ఉత్సాహాన్ని నింపేందుకు ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించవలసిన ఆవశ్యకత ఉందన్నారు. మనిషి సంతోషంగా ఉండడం వలన అనేక ప్రయోజనాలున్నాయని.. ఆనందంగా ఉండేవాళ్లలో ఆత్మవిశ్వాసం అధిక స్థాయిలో ఉంటుందన్నారు. రానున్న రోజులలో రాజమహేంద్రవరానికి ఉన్న గత వైభవాన్ని పున: ప్రారంభించుకునేలా ప్రతి వారం ఇటువంటి కార్యక్రమాల నిర్వహించుకునే దిశగా ముందుకు వెళ్తామని తెలియజేశారు. కార్యక్రమంలో ఏపీ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యానాపు యేసు, ఏపీ శాలివాహన వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ దాలిపర్తి వేమన్న, ఏపీ మైనారిటీస్ ఫైనాన్సియల్ కార్పొరేషన్ డైరెక్టర్ సయ్యద్ అఫ్సారీ, ఏపీ పద్మశాలి వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ హరి కిషోర్, ఏపీ టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ గంటా స్వరూప దేవి, ఏపీ గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ వేమన నారాయణ, ఏపీ క్షత్రియ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ మంతెన సత్యనారాయణ రాజు, ఏపీ ఎస్సి కార్పొరేషన్ డైరెక్టర్ మద్దా మణి, డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకటరమణ, సెక్రటరీ శైలజవల్లి, ఎంహెచ్ఓ వినూత్న, ఎస్ఈ రీటా, సీఓసీ ఇంఛార్జి రవితేజ, ప్రముఖ కమెడియన్ భద్రం, ఇతర అధికారులు, పెద్ద సంఖ్యలో నగర ప్రజలు పాల్గొన్నారు.



# ఏపీలో తొలి సెమీకండక్టర్ ప్రాజెక్టు విశాఖకు గ్రీన్ సిగ్నల్

**కాకినాడ (మనసులో మాట) మార్చి 22..** ఆంధ్రప్రదేశ్‌లో సెమీకండక్టర్ల తయారీ రంగం అభివృద్ధిలో కీలక ముందడుగు పడింది. విశాఖపట్నం లో భారీ సెమీకండక్టర్ అసెంబ్లీ, టెస్టింగ్ పరిశ్రమ ఏర్పాటు కానుంది. అడ్వాన్స్‌డ్ సిస్టమ్ ఇన్ ప్యాకేజ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఏఎస్ఐపీ) సంస్థ ఈ యూనిట్‌ను స్థాపించనుండగా, ఇందుకోసం మొత్తం రూ. 2,387.81 కోట్ల పెట్టుబడి పెట్టనుంది.

ఈ ప్రాజెక్టు కోసం విశాఖపట్నం జిల్లా ఆనందపురం మండలం తర్లువాడ గ్రామంలో 30 ఎకరాల భూమిని కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ సెమీకండక్టర్, డిస్‌ప్లే ఫ్యాబ్ పాలసీ 202429 కింద ఈ ప్రాజెక్టుకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తున్నారు. ఇందులో భాగంగా ఎకరా భూమిని కేవలం ఒక్క రూపాయికే కేటాయించారు.

ఈ ప్రాజెక్టును రెండు దశల్లో పూర్తి చేయనున్నారు. మొదటి దశలో రూ. 547.09 కోట్ల రూపాయలు రెండో దశ విస్తరణకు సుమారు రూ 1,840 కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టనున్నారు. ఈ పరిశ్రమ ద్వారా సుమారు 1,000 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. మొదటి దశ పనులను 2027 జులై నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

కేంద్ర ప్రభుత్వ ఇండియా సెమీకండక్టర్ మిషన్ (ఐఎస్ఎం) కింద ఆంధ్రప్రదేశ్‌లో అనుమతి పొందిన తొలి ప్రాజెక్టు ఇదే కావడం విశేషం. ఈ యూనిట్ ఏర్పాటుకు దక్షిణ కొరియాకు చెందిన అపాక్ట్ కంపెనీ లిమిటెడ్ (ఏపీఏసీటీ కో లిమిటెడ్) సాంకేతిక భాగస్వామిగా వ్యవహరిస్తోంది. రెండో దశలో డేటా సెంటర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అప్లికేషన్ల కోసం అవసరమైన అత్యాధునిక ప్యాకేజింగ్ టెక్నాలజీపై దృష్టి సారించనున్నారు. ఈ భారీ పరిశ్రమ రాకతో విశాఖ నగరం దేశీయ సెమీకండక్టర్ పటంలో కీలక స్థానాన్ని సంపాదించుకోనుంది.

# పేకాట శిబిరంపై పోలీసులు దాడి

## - ఆరుగురు అరెస్ట్



**జగ్గంపేట (మనసులో మాట) మార్చి 22..** కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామంలో రహస్యంగా పేకాట నిర్వహిస్తున్నట్లు జగ్గంపేట సీఐ బి. తిరుపతిరావుకు వచ్చిన సమాచారం మేరకు ఎస్సై రఘునాథరావు సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఆరుగురు పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుంచి 10వేల 450 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి, రేపు ఉదయం కోర్టుకు హాజరు పరచడం జరుగుతుందన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై రఘునాథరావు హెచ్చరించారు.

# జిల్లాలో కలెక్టర్ జనసేన తొత్తుగా పనిచేస్తున్నారు..

## - జై భీమ్ రావు భారత్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జడ శ్రవణ్ కుమార్ విమర్శ




**కాకినాడ (మనసులో మాట) మార్చి 22..** ఆయన ఐఏఎస్ అధికారిలా బాధ్యతలు నిర్వహించడం లేదు. పవన్ కళ్యాణ్ సినిమాలు చూసి పవన్ పెట్టిన పరీక్షలు వ్రాసి కలెక్టర్ అయ్యారని జై భీమ్ రావు వ్యవస్థాపక అధ్యక్షుడు జడ శ్రవణ్ కుమార్ ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో తీవ్రంగా విమర్శించారు. పిఠాపురం లో రాజ్యాంగం అమలు కావడం లేదు. ఒక మహిళ ఇచ్చిన కంప్లైంట్ పై పోలీస్ లు ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయలేదు. ఇటీవల అగ్నిప్రమాదం లో దళితులే ఎక్కువ మృతి చెందారని తెలిపారు. వారికీ నామమాత్రంగా నష్ట పరిహారం ఇచ్చారని ఆయన ఆక్షేపించారు. రాష్ట్రంలో 67శాతం పరిశ్రమలు అనుమతులు లేకుండా నడుస్తున్నాయి. కోనసీమలో జరిగిన ఘటనలో బాధితులను పరామర్శించిందానికి వెడుతున్నాం. పార్టీ వారికి అండగా ఉంటుందని అన్నారు. బాధితులను ఎస్పీ, కలెక్టర్ పరామర్శించాలి చంద్రబాబు కేసులు రీ ఓపెన్ చేయించడం ఖాయం. కేసులు దొడ్డిదారిన కొట్టేయించుకోవడం ఎందుకు. కేసులు నిజాయితీగా ఎదుర్కోవాలి. కూటమి ప్రభుత్వం లో బీజేపీ ఆంటీ ముట్టనట్లు వ్యవహరిస్తోంది. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని అడ్డుపెట్టుకుని అక్రమాలకు పాల్పడితే చూస్తూ ఊరుకోం. ప్రజల డబ్బుతో జల్సాలు చేస్తే సహించేది లేదన్నారు.

# ఓబన్న విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి కవిత పార్థసారథి



**నూజివీడు/ఏలూరు, మార్చి , 22 (మనసులో మాట)..** రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల ప్రజల ఆర్థిక, సామజిక, రాజకీయ సాధికారత కోసం 'బిసి రక్షణ చట్టం ఏర్పాటుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం ,చేనేత, జౌళి శాఖా మంత్రి ఎస్. సవిత చెప్పారు. స్థానిక ఆర్ ఆర్ పేటలో ఏర్పాటుచేసిన ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఆదివారం రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారధి తో కలిసి మంత్రి సవిత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ రాష్ట్రంలోని 139 బీసీ కులాలకు చెందిన ప్రజల హక్కులకు చట్టపరమైన రక్షణ కల్పించడం మరియు వారికి మనోస్థైర్యాన్ని పెంపొందించడం 'బిసి రక్షణ చట్టం యొక్క ప్రధాన ఉద్దేశ్యమన్నారు. వెనుకబడిన తరగతుల ప్రజలు విద్యా, ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధికి ఆనాడు ఎన్ .టి.రామారావు కృషిచేస్తే, ఈరోజున ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. సూపర్ సిక్స్ కార్యక్రమం, ఎంఎస్ఎంఈ ఏర్పాట్లలో బిసి లకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నారన్నారు. మంత్రి మండలిలో 8 మంది బిసి లకు మంత్రి పదవులు అందించి, చట్టసభలలో కూడా బిసిలకు అధిక ప్రాతినిధ్యం కల్పించేలా ముఖ్యమంత్రి చర్యలు తీసుకున్నారన్నారు. వడ్డే ఓబన్న ఆంగ్లేయుల దాస్య శృంఖాల నుంచి భరతమాతను రక్షించడానికి ఓబన్న జరిపిన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. మొట్టమొదటి సిపాయిల తిరుగుబాటుకు (1857) ముందే బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా వడ్డే ఓబన్న పోరాటం జరిపారని,. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సైన్యానికి వెన్నెముకగా నిలిచి గొరిల్లా యుద్ధం చేశారన్నారు. ఈ పోరాటంలో ఆయన 39వ ఏట అమరు దయ్యారని,. వడ్డే ఓబన్న సాగించిన అలుపెరుగని పోరాటం బ్రిటిష్ పాలకుల్లో వణుకు పుట్టించిందని, ఓబన్న సేవలను కొనియాడుతూ, ఆయన పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందజేయడానికి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఏటా ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహిస్తూ వస్తోందన్నారు. వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించేందుకు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఎంతో కృషి చేశారన్నారు.

రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార శాఖా మంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదన్నారు. ఓబన్న జన్మదినాన్ని అధికారికంగా ప్రకటించి కూటమి ప్రభుత్వం బి, సి, ల గౌరవాన్ని పెంచిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. మరియు గౌతు లచ్చన్న జన్మదినాన్ని అధికారికంగా ప్రభుత్వం ప్రకటించి బి, సి, ల ఆత్మ గౌరవాన్ని పెంచారన్నారు. 2024-19 లో కార్పొరేషన్లు ప్రవేశపెట్టి బి, సి, లకు వివిధ రకాల ఛైర్మన్ పదవులు ఇచ్చి గౌరవించి బి, సి, లను అక్కున చేర్చుకుంది తెలుగుదేశం పార్టీ అని గుర్తుచేశారు. ఓబన్న జన్మదినాన్ని, గౌతు లచ్చన్న జన్మదినాన్ని అధికారికంగా ప్రకటించి బి, సి, ల ఆత్మ గౌరవాన్ని పెంచిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. ఇంటికి ఒక పారిశ్రామిక వేత్తను తీర్చిదిద్దాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. . రానున్న మూడు సంవత్సరాల్లో 20 లక్షల ఉద్యోగాలు కల్పించి నిరుద్యోగాన్ని పూర్తిగా నిర్మూలించాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో ఇచ్చే రూ. 10,000 నుండి రూ. 20 వేలు పెంచిన కూటమి ప్రభుత్వమని, గౌడ కులస్తులకు బార్ షాపులో పది శాతం రిజర్వేషన్ కేటాయించిన కూటమి ప్రభుత్వము అని గుర్తు చేశారు. నాయి బ్రాహ్మణ సోదరుల షాపులకు 200 యూనిట్స్ విద్యుత్ రాయితీ చేనేత కార్మికులకు విద్యుత్ రాయితీ, ఇచ్చినా ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. మరియు దీపం పథకం, రాష్ట్రంలో అన్ని సామాజిక వర్గాలను ఆర్థికంగా సామాజికంగా ఆదుకుంటూ అభివృద్ధిలో ముందుకు తీసుకెళుతున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు.

# పరిమితడక గ్రామంలో నిరసన

## పులిని పట్టుకోవడంలో విఫలం చెందిన...
## ప్రభుత్వం ఫారెస్ట్ అధికారులుకు వ్యతిరేకంగా రోడ్డుపైనిరసన....






**ఏలేశ్వరం (మనసులో మాట) మార్చి 22..** గిరిజనులు గత రెండు నెలల నుండి కంటిమీద కునుకు లేకుండా పెద్ద పులి సంచారం తో బిక్కు బిక్కు మంటూ జీవిస్తున్న ప్రత్తిపాడు నియోజకవర్గం రంపచోడవరం నియోజవర్గాల్లో ప్రజలు జీవనం సాగిస్తున్నారు. పులి సమస్య పై ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని భయభ్రాంతులకు గురవుతుండగా మూగా జీవలైన తమ పశువులు పెద్ద పులికి విల విలాడుతూ ప్రాణాలు పోగొట్టు కొంటున్నాయనిఆయా ప్రాంతాల్లో ఉన్న గిరిజనులు, గిరిజనేతరులు ఆందోళన చెందుతున్నారు. అదిగో ఇదిగో పులిని పట్టుకుంటున్నా ము అంటూ అటవీ శాఖా, పోలీసు శాఖా, రెవిన్యూ శాఖధికారులు మాటలు చెప్పుతున్నారేగాని చేతల్లో శున్యం మే నని వారు వాపోతున్నారు. ప్రభుత్వ అధికారులు రోజు హడావిడి చేస్తున్నారే తప్ప ఏ మాత్రం పులిని పట్టుకోవడంలో వారు విఫలం చెందుతున్నారు.

ఇప్పటి వరకు ఈప్రాంతంలో సంచారెంచే పులి ఆవుల్ని, గేదెలను సుమారు 20 వరకు తిన్నట్లు సమాచారం ఉంది. ప్రస్తుతం పులి అడ్డతీగల మండలం 59 కొత్తూరు పాడు లో గేద పెయ్యని చంపినది 59 కొత్తూరుపాడు మీదుగా ఏలేశ్వరం మండలం కంబాలపాలెం వైపు వెళ్ళినట్లుగా జాడలు తెలుస్తున్నా యని ప్రభుత్వ అధికారులు తెలిపారు. ఇప్పటికీ ఫారెస్ట్ అధికారులు చూసుకోవడం వెళ్లిపోవడంతప్ప సరైన రీతిలో పట్టుకోవడం లేదు దీన్ని బట్టి ప్రతిరోజు అడవికి వెళ్లేగిరిజన ప్రజల ప్రాణాలకు. ముప్పు వాటిల్లుతుందేమో అని అందరూ భయం భయంగా బ్రతుకుతున్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పెషల్స్ స్యాడ్స్ ప్రత్యేక బృందాలను పంపిస్తున్నాను అని చెప్పారు. కానీ వారు వచ్చారో తెలియదు. కానీ ఆవుల్ని గేదెల్ని పులి చంపవాటికి నష్ట పరిహారంగా ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ మొక్కుబడిగా కొంత ప్రభుత్వ సహాయం చేసారు. కానీ ప్రజల ప్రాణాలు పోయాక ప్రభుత్వం సాయం అందించడం లో ఆంతర్యం ఏమిటని గిరిజన ప్రజలు ప్రశ్నస్తున్నారు. అడవి జంతువులకు ఫారెస్ట్ చట్టాలు ఉన్నాయి కాబట్టి పులినిచంపకూడదు అంటున్నారు. ప్రజల ప్రాణాలు పోయిన తర్వాత ఎవరు ఏమి చేసింది లేదు. ఇప్పటికైనా. రేక్కాడితే గాని డొక్కాడని మా గిరిజనులకు. అడవికి వెళ్లకపోతే పొట్ట గడవదు కనుక తొందరగా ఈ పులిని బంధించి మాకు రక్షణ క ల్పి స్తా ం ని ఏలేశ్వరం మండలం పరిమితడక గ్రామంలో నివాసం ఉన్నా ఆదివాసి గిరిజన సంఘం నాయకత్వం లో గిరిజనులు పరిమితడక రోడ్డు పై ఆదివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు నాగులపల్లి అర్జునుడు వల్లి కొండలరావునాని శెట్టి లావరాజు నాగులపల్లి శంకరుడు, మరువాడ నాగమణి సోమల బలరాం అలంకల లక్ష్మి శంభోతుల దొంగబాబు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమమట్టి మాఫియా

## - మట్టి లారీ ఢీ కొట్టి వృద్ధుడు మృతి



**అమలాపురం(మనసులో మాట) మార్చి 22 :** పి గన్నవరం నియోజకవర్గం పి గన్నవరం మండలం ఊడిమూడి లంక గ్రామంలో అక్రమ మట్టి తరలించే క్రమంలో శనివారం అర్ధరాత్రి మట్టి లారీ ఢీకొట్టడంతో లారీ టైర్ల కింద పడి విళ్ళ నాగు(60) అనే వద్దుడు మృతి చెందాడు. దీంతో గ్రామస్తులు కోపం కట్టలు తెంచుకుంది. ఊడిమూడి లంక గ్రామంలో మట్టి మాఫీ చెలరేగిపోతున్న పోలీసులు ఎందుకు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన వృద్ధుడు మట్టి లారీ ఢీకొట్టడంతో




లారీ టైర్ల కింద పడి మృతి చెందగా గ్రామస్తులు కోపోద్రికులై అక్రమట్టి తరలించే ప్రాంతానికి వెళ్ళగా అక్కడ మట్టి తవ్వుతున్న జెసిబి లారీల తో మట్టి మాఫియా అక్రమార్కులు పారిపోయారని గ్రామస్థులు స్థారోపించారు .ఇంత జరుగుతున్న పోలీసులు ఎందుకు పట్టించుకోవటం లేదని గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మట్టి లారీ కింద పడి చనిపోయిన విళ్ళనాగు కుటుంబానికి న్యాయం చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

# వాహనాలు తనిఖీ చేసిన రౌతులపూడి ఎస్సై వెంకటేశ్వరరావు



**రౌతులపూడి, (మనసులో మాట )మార్చి 22:** మండలంలోని బీబీ పట్నం సమీపంలో రౌతులపూడి ఎస్సై వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వాహన రికార్డులు డ్రైవింగ్ లైసెన్స్ సంబంధించి పత్రాలు తనిఖీ చేశారు అనంతరం డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి సెల్ఫోన్ డ్రైవింగ్ చేసే జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఆయన వాహన డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. గ్రామాల్లో నెమ్మదిగా వెళ్లాలని అధిక లోడును వేయకూడదని సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయకూడదని వాళ్లకు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నిబంధనలను పాటించని వాహనాలపై తగు చర్యలు తీసుకుంటామని ప్రతిరోజు వాహన తనిఖీలు నిర్వహించి సరైన పత్రాలు లేకపోయినా డ్రైవింగ్ లైసెన్స్ లేకపోయినా అధిక స్పీడ్ తో వెళ్లిన వాళ్లపై కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై వెంకటేశ్వర తెలిపారు.

# తప్పిపోయిన సిద్దు దొరికాడు



**అనపర్తి (మనసులో మాట) మార్చి 22:** అనపర్తి నియోజకవర్గం బాలవరం గ్రామం, రంగంపేట మండలం కు చెందిన ఇజ్జిన చంద్రశేఖర్ కుమారుడు సిద్దు తప్పిపోయి బలబద్రపురం రావడంతో, ఆ బాబుని బలబద్రపురం గ్రామానికి చెందిన సింగిడి వెంకటలక్ష్మి బలబద్రపురం గ్రామం ఆమె చూసి బిక్కవోలు స్టేషన్ కి తీసుకుని వచ్చి అప్పగించగా, తప్పిపోయిన సిద్దుతో ఎస్. ఐ. వి. రవిచంద్ర కుమార్ మాట్లాడి వివరాలు తెలుసుకొని, ఆ బాబుని వాళ్ళ నాన్నమ్మ అయినా ఇజ్జిన సీత , తండ్రి చంద్రశేఖర్ వాళ్ల కుటుంబ సభ్యులకి అప్పగించడం అయినది.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



## చెయ్యేరు నుండి వీరవాసరం తరలి వెళ్లిన ఆక్వా రైతులు

**ముమ్మిడివరం (మనసులో మాట)మార్చి 22..** కాట్రేనికోన మండలం ఈ నెల 22 వ తేదీ ఆదివారం జరగనున్న వీరవాసరం తులసి కన్వెన్షన్ హాల్లో జరిగే ఆక్వా రైతుల సదస్సుకు చెయ్యేరు నుండి కార్ల ర్యాలీతో తరలి వెళ్లినట్లు ఎపి ఆక్వా రైతు సంఘం ఫెడరేషన్ సలహా దారుడు త్సవటపల్లి నాగ భూషణం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల మనుగడకు దూరం చేస్తున్న దళారీ వ్యవస్థ నుండి కాపాడాలన్నారు. ఆక్వా రైతులకు కరెంటు సబ్సిడీలో గాని మేతల సబ్సిడీలో గాని రాయితీలు ఇవ్వాల్సిన ప్రభుత్వం నుండి ఏ విధమైన స్పందన లేక ఇటు దళారి వ్యవస్థ వలన అటు సిండికేట్ వ్యవస్థ వలన మధ్య ఆక్వా రైతుల విలవిలాడుతున్నారని నాగ భూషణం ఆరోపించారు. దళారి వ్యవస్థ నుండి ప్రభుత్వం రైతు సమస్యలపై పూర్తిగా తాత్సారం చేస్తుందంటూ ఆక్వా రైతులు మండిపడుతూ చేసేదేమీ లేక ప్రభుత్వంపై ఉద్యమించడానికి ఉద్యమ బాటకు సిద్ధ పడుతున్నారని నాగ భూషణం పేర్కొన్నారు.

# పెదపూడి మండలంలో యదేచ్ఛగా అక్రమ మట్టి తవ్వకాలు







**పెదపూడి (మనసులో మాట) మార్చి 22;** పెదపూడి మండలంలో యదేచ్ఛగా అక్రమ మట్టి తవ్వకాలు, రవాణా కొనసాగుతోంది. ప్రభుత్వానికి ఒక్క పైసా టాక్స్ చెల్లించకుండానే మట్టి మాఫియా కోట్లాది రూపాయల అక్రమ మట్టి వ్యాపారాన్ని సాగించటం విశేషం. స్థానిక వ్యక్తులను ఏజెంట్లుగా పెట్టుకుని కొందరు బడా వ్యాపారులు అధికారుల అండదండలతో మట్టి రవాణా సాగించటం ప్రత్యేకతగా మారింది. మండలంలోని కైకవోలు, సహపురం, కాంద్రేగుల, పెదపూడి, దోమాడ, సంపర, పుట్టకుండా తదితర గ్రామాల నుండి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు పెద్ద ఎత్తున మట్టి రవాణా సాగుతోంది. గనుల శాఖ, రెవెన్యూ, పోలీస్, రవాణా శాఖల అధికారులకు మాత్రం అక్రమ మట్టి తవ్వకాలు, రవాణా కనిపించకపోవడం విచిత్రం. రాష్ట్రంలోని ఇటుక బట్టీలు, రియల్ ఎస్టేట్లు, పామాయిల్ తోటలు, ఇతర అవసరాల నిమిత్తం మట్టి రవాణా కావడంతో. మట్టి వ్యాపారం బంగారాన్ని తలపిస్తోంది. మట్టి రవాణాపై పెదపూడి మండల రెవెన్యూ తాసిల్దార్ సీతాపతి రావును వివరణ కోరగా బాధ్యత మాది మాత్రమే కాదు పంచాయతీరాజ్ శాఖ అధికారులకు కూడా ఉంది అంటూ... ఉచిత సలహాలు అందించడం విశేషం. మట్టి రవాణాపై మాత్రం చర్యలు చేపట్టకపోవడం విచిత్రం. ఇక మిగిలిన మూడు శాఖలు మట్టి రవాణా వ్యవహారంపై స్పందించకపోవడం వారి చిత్తశుద్ధికి నిదర్శనం. రైతుల పంట పొలాల్లో వాంర్క వనంలనం అవకాశంగా తీసుకుని స్థానిక ఏజెంట్ల, కొందరు వ్యక్తులు పంట పొలాల్లో మట్టి తవ్వకాలు చేసి, ట్రాక్టర్ల పై రోడ్లపైకి చేరుస్తున్నారు. రోడ్లపై నుండి లారీలతో బడా వ్యాపారులు రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు రవాణా సాగిస్తున్నారు. ప్రభుత్వానికి అక్రమ మట్టి వ్యాపారుల నుండి పైసా ఆదాయం రాకపోయి నప్పటికీ, భారీ లారీల కారణంగా గ్రామీణ రోడ్లు ధ్వంసం అవుతున్నాయి. అయినప్పటికీ అధికారులకు మాత్రం పట్టకపోవడం మరి విచిత్రం. వాహన తనిఖీలు పేరుతో హడావుడి చేసే పోలీసులు, రవాణా శాఖ అధికారులు మట్టి లారీల వైపు చూడకపోవటం మరో విశేషం. పెదపూడి మండలం లో అక్రమ మట్టి వ్యవహారంపై విజిలెన్స్, ఏసీబీ అధికారులు దర్యాప్తు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## ఆలయ పునఃనిర్మాణానికి 2 లక్షలు భారీ విరాళం



**ఐ. పోలవరం మండలం, ( మనసులో మాట)మార్చి 22..** మురమళ్లలో నిత్య కల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న మురమళ్ల శ్రీ వీరేశ్వర స్వామి వారి ఆలయ పునః నిర్మాణానికి భక్తుడు ఆదివారం భారీ విరాళం అందించారు. శ్రీ స్వామి వారి ఆలయాన్ని రాతి కట్టడంతో నిర్మిస్తున్న విషయం తెలిసిందే. పునః నిర్మాణానికి విరాళాలు అందించడానికి భక్తులు భక్తి భావంతో ముందుకు వస్తున్నారు. హైదరాబాద్ కు చెందిన జి. సాయి కిషోర్ శర్మ, శ్రీమతి స్వాతి లత దంపతులు రు 2 లక్షలు భారీ విరాళం పునః నిర్మాణానికి అధికారులకు అందించారు. అలాగే అత్తిలి వాస్తవ్యులు చింత సత్యనారాయణ రెడ్డి రు 10,116/ విరాళం అందించారు. ఈసందర్భంగా దాతకు స్వామి వారి చిత్రపటం, శేష వస్త్రం, ప్రసాదం అందించి సత్కరించారు. చైర్మన్ దాట్ల రామకృష్ణం రాజు, అసిస్టెంట్ కమీషనర్ వి. సత్యనారాయణ అభినందించారు. దైవ కార్యక్రమానికి భక్తులు ఇతోధికంగా విరాళాలు అందించవచ్చునని. విరాళాలు అందించే దాతలు కార్యాలయం ఫోన్ నంబర్ 08856278136, 9490111136 సంప్రదించాలని సూచించారు.



## జెడ్ రాగంపేటలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్

**గండేపల్లి (మనసులో మాట )మార్చి 22..** జిల్లాస్థాయి భగీరథ యూత్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం గండేపల్లి మండలం జడ్ రాగంపేట గ్రామంలో ప్రారంభమయ్యింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ఈ క్రీడలు ఉపయోగపడతాయని,పోటీల్లో సుమారు 30 జట్లు పాల్గొంటాయి అన్నారు. విజేతలకు మొదటి బహుమతి రూ.66,666 వేలు, ట్రోఫీ, ద్వితీయ బహుమతి 33,333వేలుట్రోఫీలు,బహుమతులు, అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భగీరథ యూత్ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా ప్రెసిడెంట్ నక్కా కిషోర్,జిల్లా సగర సంఘం అధ్యక్షుడు గుర్రం మహాలక్ష్మి (అబ్బు), నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ తల్లికి కోలాహలంగా జన్మ నక్షత్ర మహోత్సవాలు



**సామర్లకోట (మనసులో మాట) మార్చి 22;** సామర్లకోట నుండి కాకినాడ వెళ్లే కెనాల్ రహదారిలో గల ప్రాచీన ప్రసిద్ధ ముత్యాలమ్మ తల్లికి ఆదివారం జన్మ నక్షత్ర మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈవో బిక్కిన వెంకటరాయ చౌదరి ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఇటు కాకినాడ, ఇటు సామర్లకోట పరిసర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇటీవల ముత్యాలమ్మ తల్లి ప్రాంగణాన్ని జిల్లా కలెక్టర్ ఎస్ ఎస్ మోహన్ ఆదేశాల మేరకు స్వాధీనపర్చుకున్నారు. దేవాదాయ శాఖ ఆలయ అభివృద్ధికి చర్యలు చేపట్టడం జరిగింది. మొట్టమొదటిసారిగా ముత్యాలమ్మ తల్లి అమ్మవారి సన్నిధిలో ఈవో వెంకటరాయ చౌదరి ఆధ్వర్యంలో సుమారు 1200 మందికి అన్న ప్రసాద సమర్పణ ఆదివారం నిర్వహించారు. పరిసర ప్రాంతాల భక్తులు అమ్మవారికి పట్టిక బెల్లం, కొబ్బరికాయలు, కోళ్లు, అరటి గెలలతో మొక్కలు చెల్లించుకున్నారు. ప్రతి శుక్రవారం, ప్రతి ఆదివారం అమ్మవారి సన్నిధిలో భక్తులు ప్రసాద సమర్పణ నిర్వహించుకోవచ్చని ఈవో వెంకటరయ్య చౌదరి తెలిపారు. అన్నదాన కార్యక్రమాల్లో బిక్కిన నాని, తెలుగుదేశం యూత్ నేత పోలేపల్లి బాబి, దేవాదాయ శాఖ కార్యనిర్వహణాధికారులు బండ్ల నీలకంఠం, తలాటం సూర్యనారాయణ, ఈశ్వరరావు, చీమల కొండ రమణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఉజ్వల భవిష్యత్తు తధ్యం - రంగనాగ్



**సామర్లకోట (మనసులో మాట) మార్చు 22;** యువత ఉజ్వల భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్ తెలిపారు. పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ఆదేశాలపై ఆదివారం సామర్లకోటలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ బడుగు శ్రీకాంత్ ఆధ్వర్యంలో కూటమినేతను నక్కపల్లి స్టీల్ ప్లాంట్ ఏర్పాటుపై ఇంటింటా కరపత్రాల పంపిణీ, ప్రచారం నిర్వహించారు. అనకాపల్లి మండలం నక్కపల్లి వద్ద స్టీల్ ప్లాంట్ ఏర్పాటుతో వేలాది మందికి ఉపాధి లభిస్తుందని రంగనాగ్ వివరించారు. కూటమిన్ నేతలు అడబాల కుమార్ స్వామి, కంటే జగదీష్ మోహన్, యార్లగడ్డ రవిచంద్ర, బలుసు వాసు, పడాల వీరబాబు, అందుగుల జార్జ్ చక్రవర్తి, నూనె రామారావు, నిడదవోలు వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఐజేయు జాతీయ ప్లీనరీ సమావేశాలు

**- విజయవాడలో మార్చి 27,28,29 తేదీలలో**

**- ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**



**జగ్గంపేట (మనసులో మాట) మార్చి 22..** మార్చి 27, 28, 29 తేదీలలో మూడు రోజులపాటు విజయవాడలో ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు) జాతీయ ప్లీనరీ సమావేశాలను నిర్వహిస్తున్నట్లు ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె. స్వాతి ప్రసాద్ పేర్కొన్నారు . జగ్గంపేట లో ఏపీయూడబ్ల్యూజే నాయకుడు అడపా వెంకట్రావు అధ్యక్షతన ప్లీనరీ సన్నాహక సమావేశం నిర్వహించారు . అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాలను జయప్రదం చేయాలన్నారు.మార్చి 27వ తేదీ మొదటి రోజు ఐజేయు జాతీయ కార్యవర్గ సమావేశం జరుగుతుందని తెలిపారు. రెండో రోజు మార్చి 28వ తేదీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని ఐజేయు జాతీయ ప్లీనరీ సమావేశాలను ప్రారంభిస్తారని తెలిపారు.మూడవ రోజు మార్చి 29వ తేదీన ఐజేయు ప్లీనరీ మహాసభ, నూతన కార్యవర్గ ఎన్నిక, ప్రమాణ స్వీకారం కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు .దేశంలోని 29 రాష్ట్రాల నుంచి సుమారు 300 మంది ప్రతినిధులు ఈ ప్లీనరీకి హాజరవుతారని పేర్కొన్నారు. ఏపీయూడబ్ల్యూజే సంఘం ఐజేయుకు అనుబంధంగా పనిచేస్తుందన్నారు. అలాగే ఏపీయూడబ్ల్యూజే అనుబంధంగా అనేక సంఘాలు పనిచేస్తున్నాయన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. స్థానిక విలేకరుల సమస్యలను ప్రస్తావించగా స్వాతి ప్రసాద్ తక్షణమే స్పందించారు. ప్రతి సమస్య పరిష్కారానికకి ఏపీయూడబ్ల్యూజే భరోసా కల్పిస్తుందన్నారు. వివాదాస్పదంగా మారిన ఇళ్లస్థలాలు విషయమై ఆందోళన చెందవద్దన్నారు. సంబంధిత సమస్యలపై డివిజన్ స్థాయి అధికారులతో మాట్లాడారు. విలేకరులకు ఇబ్బంది కలిగితే జిల్లా కలెక్టర్ ద్వారా పరిష్కరిస్తామన్నారు. జిల్లా అధ్యక్షుడు అర్జున్ ప్రసంగించారు. సంఘ బలోపేతానికి ప్రతినెల నియోజకవర్గ వారీగా సమావేశాలు ఏర్పాటు చేస్తామన్నారు. సంఘ బలోపేతానికి, విలేకరుల సమస్యల పరిష్కారానికి అనునిత్యం పనిచేస్తామన్నారు ఏపీయూడబ్ల్యూజే జిల్లా నాయకులు పల్లంరాజు, ఆర్ రాంబాబు, సురేష్, పి సూరిబాబు, సిహెచ్ రాంబాబు, లక్ష్మణ్, బాబ్జి, శ్రీధర్, శ్రీనివాస్ జగ్గంపేట గండేపల్లి కిర్లంపూడి గోకవరం మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను బురిడీ కొట్టించిన సైబర్ నేరగాళ్లు



**ఏలూరు జిల్లా, పోలవరం మార్చి 22 (మనసులో మాట)** .. పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సైబర్ నేరగాళ్ల వలలో చిక్కిన ఘటన శనివారం చోటుచేసుకుంది. జంగారెడ్డిగూడెంలో ఇండస్ లాండ్ బ్యాంకులో ఎమ్మెల్యేకు ఖాతా ఉంది. ఎమ్మెల్యే ఫోన్ కు ఖాతాకు లింకు అవ్వనట్లు ఆర్టిఐ చలానా పేరుతో ఒక మెసేజ్ రావడంతో ఎమ్మెల్యే దానిని ఓపెన్ చేశారు. తీరా చూస్తే ఎకౌంట్లో నుంచి 12 లక్షలు మాయమైనట్లు గుర్తించి వెంటనే పోలీసులను ఆశ్రయించారు. ఆదివారం ఎస్సై క్రాంతి కుమార్ ఎమ్మెల్యే ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా ఎంపీ హరీష్ మాధురి పుట్టినరోజు వేడుకలు



ముమ్మిడివరం(మనసులో మాట) మార్చి 22. అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధురి పుట్టినరోజు వేడుకలు ముమ్మిడివరంలో టిడిపి ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముమ్మిడివరం నగర టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు గొల్లపల్లి గోపి ఆధ్వర్యంలో ఎం పి గంటి హరీష్ మాధుర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోనసీమ ముద్దుబిడ్డ మాజీ లోకసభ స్పీకర్ జిఎంసి బాలయోగి తనయుడు హరీష్ బాలయోగి ఏవైతే తండ్రి ఆశయాలు ముందుకు తీసుకెళ్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పరుస్తూ తండ్రి ఆశయాలను రైల్వే లైన్ పూర్తి చేయడానికి కంకణం కట్టుకున్నారన్నారు. అలాగే నేషనల్ హైవే ని 4 లైన్స్ విస్తరించడానికి కృషి చేశారని రాబోయే మూడు సంవత్సరాల్లో ఇంకా అభివృద్ధి చేసి తండ్రి ఆశయం నెరవేరుస్తారని కోరుకుంటున్నారు. రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్ మాట్లాడుతూ ఆయిల్ ఇండియా నుండి ఎక్కువ నిధులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచాలన్నారు. జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు తాడి నరసింహారావు, మాజీ మార్కెటింగ్ చైర్మన్ గొలకోటి దొరబాబు,నగర టిడిపి అధ్యక్షులు కట్ట సత్తిబాబు, మండల పార్టీ అధ్యక్షులు అర్ధాన్ని శ్రీనివాస రావు, సొసైటీ అధ్యక్షులు దొమ్మేటి రమణకుమార్, రజక కార్పొరేషన్ డైరెక్టర్ గొల్లపల్లి ధర్మారావు, చిక్కాల అంజిబాబు, యాళ్ల ఉదయ్, నిమ్మకాయల విష్,దాట్ల బాబు, కుంచనపల్లి నారాయణ, బూరుగు కళ్యాణ్, నీటి పూడి వంశీ, గోదాసి గణేష్,బొక్క రుక్మిణి, మెండి కమల, కుడిపూడి మల్లేశ్వరి, ప్రసన్న, రెడ్డి శ్రీను, శీలం వెంకటరమణ, కాశి రామచందరావు , కోరసిక రాము , దంగేటి శ్రీను, కాకి మాణిక్యం, ఎస్ఎంఎస్ ప్రసాద్, కటికిదళ నాని, పితాని నరసింహామూర్తి, పండు,జాగు సత్తిబాబు, గంగ వెంకటేశ్వరరావు,శేట్, చప్పిడి వరప్రసాద్, నిమ్మల వెంకటేశ్వరరావు, నక్క సతీష్, మొదలగువారు పాల్గొన్నారు.

## వాడపల్లి వెంకన్న ఆలయ నిత్య అన్నదాన పథకానికి రూ. 70వేలు విరాళం



**కొత్తపేట మనసులో మాట మార్చి 22..** కోనసీమ తిరుమల గా పేరుగాంచిన వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించే నిత్య అన్నదాత పథకానికి రాజమండ్రి టీ నగర్ కు చెందిన హనుమంశెట్టి దుర్గాప్రసాద్, సుశీలతమయంతి దంపతులు రూ70వేలు విరాళాన్ని ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావుకు అందజేశారు. అర్చకులు దాతలకు ప్రత్యేక దర్శనం చేయించి తీర్థప్రసాదాలు వేద ఆశీర్వచనం స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.

KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక



## ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ దశరథ రామారెడ్డి కి శుభలేఖ అందించిన ఎమ్మెల్యే నల్లమిల్లి

**అనపర్తి ( మనసులో మాట) 21:** హైదరాబాద్ జూబ్లీహిల్స్ జే ఆర్ సి కన్వెన్షన్ లో ఏప్రిల్ 2 వ తేదీన జరగబోయే, అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతుల కుమార్తె డాక్టర్ నల్లమిల్లి సనాతని, పాణ్యం శాసనసభ్యురాలు,నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షురాలు గౌరు చరితారెడ్డి వెంకటరెడ్డి దంపతుల కుమారుడు జనార్దన్ రెడ్డి ల వివాహ వేడుకకు, భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, కొణిదల నాగేంద్రబాబు, డాక్టర్ దశరథ రామారెడ్డి, గడ్డం ప్రసాద్ కుమార్, కె ఎస్ జవహర్ రెడ్డి( ఐఏఎస్), కాలేరు వెంకటేష్ లను హాజరు కావాలని కోరుతూ వివాహ శుభలేఖను అందించి ఆహ్వానించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి, రావాడ నాగు ఉన్నారు.

## దొమ్మేటి వెంకటరెడ్డికి అరుదైన గుర్తింపు

**- రాష్ట్ర పండగగా జీవో జారీ**

సామర్లకోట (మనసులో మాట)మార్చి 22; శెట్టిబలిజ సామాజిక ఉద్యమ నేత దొమ్మేటి వెంకటరెడ్డికి అరుదైన




గుర్తింపు లభించింది. వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర పండగగా గుర్తిస్తూ ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులను వెలువరించింది. మార్చి 23న జరగనున్న వెంకటరెడ్డి 173వ జయంతిని రాష్ట్ర పండుగ నిర్వహించాలని ఆదేశిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 629 జారీ చేసింది. రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేష్ కృషితో ఈ అవకాసం లభించినట్లు తెలుగుదేశం పార్టీ కాకినాడ జిల్లా కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా హర్షం వ్యక్తం చేశారు. 1853 మార్చి 23న అమలాపురం సమీపంలోని బోడసకుర్రు గ్రామంలో వెంకటరెడ్డి జన్మించారు. 1920లో శెట్టి బలిజ సంఘాన్ని ఏర్పాటు చేశారు. సమాజ అభివృద్ధికి, సామాజిక సంక్షేమానికి వెంకటరెడ్డి ఎనలేని సేవలు అందించడంతో రాష్ట్ర ప్రభుత్వం అరుదైన గుర్తింపును అందించింది. జిల్లాలోని శెట్టిబలిజ సామాజిక వర్గానికి చెందిన నులుకుర్తి వెంకటేశ్వరరావు, జుత్తుక సూర్య కుమారి, జుత్తుక కృష్ణ, కేత శ్రీనివాసరావు, పెదపూడి ఎంపీపీ కేత తులసి, వల్లు వెంకటరమణ తదితరులు హర్షం వ్యక్తం చేశారు. వెంకటరెడ్డికి గుర్తింపు లభించడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు

## నేడు 'పాడ' కార్యాలయంలో పీజీఆర్ఎస్ రద్దు..

**పిఠాపురం, మనసులో మాట మార్చి 22 :** స్థానిక పాడ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజీఆర్ఎస్) కార్యక్రమాన్ని ఈ వారం రద్దు చేసినట్లు పాడా ప్రాజెక్ట్ డైరెక్టర్ (పీడీ) భవాని శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. అనివార్య కారణాల వల్ల ఈ సోమవారం అర్జీదారుల నుండి నేరుగా ఫిర్యాదులు స్వీకరించడం లేదని ఆయన పేర్కొన్నారు. అయితే, ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఇబ్బంది పడకుండా, 1100 (డబల్ వన్ డబల్ జీరో) నంబర్‌కు ఫోన్ చేసి ఆన్‌లైన్ ద్వారా తమ ఫిర్యాదులను నమోదు చేసుకోవచ్చని పీడీ సూచించారు. ప్రజలు ఈ మార్పును గమనించి సహకరించాలని ఆయన కోరారు.

# యుద్ధం వల్ల ప్రపంచ మానవాళికి ప్రమాదం...

**- యుద్ధ నివారణకు భారత ప్రభుత్వం చొరవ చూపాలి...**

**- ప్రపంచ శాంతి కోసం పౌర సమాజం గళం విప్పాలి...**

**- ఆర్.వి.ఎన్. స్టడీ సర్కిల్ సదస్సు లో మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు...**




**కాకినాడ (మనసులో మాట) మార్చి 22..** యుద్ధం వల్ల ప్రపంచ మానవాళికి పెను ప్రమాదం పొంచి ఉందని మాజీ ఎమ్మెల్సీ, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కెఎస్ లక్ష్మణరావు పేర్కొన్నారు. కాకినాడ యుటిఎఫ్ హోమ్ లో రఘుపతి వెంకటరత్నం నాయుడు స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో సామ్రాజ్యవాద యుద్ధోన్మాదం భారత్ పై ప్రభావం అనే అంశంపై సదస్సు నిర్వహించారు. యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి జి. ప్రభాకర్ వర్మ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో లక్ష్మణరావు ముఖ్యవక్తగా హాజరై ప్రసంగించారు. ప్రపంచ పటాన్ని చూపిస్తూ పారిశ్రామిక విప్లవం తర్వాత అభివృద్ధి చెందిన దేశాలు ఏ విధంగా వలసలను ఏర్పాటు చేసుకున్నాయో వివరించారు. ఇంతవరకు జరిగిన రెండు ప్రపంచ యుద్ధాలు మార్కెట్ల కోసం ప్రపంచాన్ని పంచుకోవడం కోసమేనన్నారు. రెండవ ప్రపంచ యుద్ధానంతరం అమెరికా అగ్రరాజ్యంగా ఎదిగినా, 1990 వరకు సోవియట్ రష్యా ఉనికిలో ఉండడం వల్ల అమెరికా ఆధిపత్యం పూర్తిగా సాగలేదన్నారు. ప్రపంచాన్ని నడిపిస్తున్న ఆయిల్ పై పట్టు కోసం అమెరికన్ సామ్రాజ్యవాదం రకరకాల పద్ధతుల్లో ప్రపంచ దేశాలపై పెత్తనం చేస్తుందన్నారు. ప్రస్తుతం అమెరికా ఆర్థిక సంక్షోభంలో ఉందని, ఆ దేశంలో ఉత్పత్తిరంగం సన్నగిల్లి పోతుందని, డాలర్ ఆధిపత్యానికి ఆటంకాలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే సుంకాలు పెంచారని, అమెరికాలో ఉపాధి పొందుతున్న యువతను సంకెళ్లు వేసి పంపేసారని తెలిపారు. తాజాగా వెనిజులా అధ్యక్షుణ్ణి కిడ్నాప్ చేశారని, తదుపరి ఇరాన్ పై ఇజ్రాయిల్ తో కలిసి దాడి ప్రారంభించిందని తెలిపారు. అయితే అమెరికా ఊహించని పరిణామాలు జరుగుతున్నాయన్నారు. యుద్ధం వల్ల ప్రస్తుతం మన దేశంలో గ్యాస్ కొరత ఏర్పడిందని తెలిపారు. హార్మోజ్ జల సంధి ద్వారా వివిధ దేశాలకు రావలసిన ఆయిల్ నౌకల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. యుద్ధం తక్షణమే ఆగడానికి భారత ప్రభుత్వం కృషి చేయాల్సి ఉందన్నారు. లేనిపక్షంలో ఆయిల్ కొరత కూడా ఏర్పడి భారత ప్రజలపై ఊహించని భారాలు పడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో పౌర సమాజం స్పందించాలని , యుద్ధం ఆగాలని, శాంతి కావాలని గళం విప్పాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో ప్రముఖ న్యాయవాది మహమ్మద్ జవహర్ అలీ, అంబేద్కర్ ఉద్యమ సీనియర్ నేత అయితా బత్తుల రామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. భారతదేశ ప్రతిష్టను ఇనుమడింపజేసే విధంగా కేంద్ర పాలకులు వ్యవహరించాలన్నారు.

సదస్సుకు యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్ వెంకటరమణ ఆహ్వానం పలుకగా, ఆర్.వి.ఎన్ స్టడీ సర్కిల్ కన్వీనర్ ఎన్. గోవిందరాజులు వందన సమర్పణ చేశారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి దేవి అభ్యుదయ గీతాలు ఆలపించగా, ప్రజా నాట్య మండలి దారపురెడ్డి సత్యనారాయణ వాయిద్య సహకారం అందించారు.

### పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం విషయంలో

# గరికపాటి చేసిన ప్రసంగంపై చర్యలు తీసుకోవాలి

**- పి.డి.యస్.యు (విజృంభణ) డిమాండ్**




**జగ్గంపేట (మనసులో మాట) మార్చి 22..** అన్నంలో గుడ్డు పెట్టడం ఏమిటండీ చదివితే చదవమని చెప్పండి లేకపోతే వెళ్ళిపొమ్మని చెప్పండని

గుడ్డు గాడిద గుడ్డు అని అసభ్య ప్రసంగాలు చేసిన గరికపాటి నరసింహారావు పై కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (విజృంభణ) రాష్ట్ర కార్యదర్శి కడితి సతీష్ డిమాండ్ చేశారు. కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం రామవరం గ్రామపంచాయతీ రంగవల్లి నగర్ విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఈ దేశంలో

" ఆధ్యాత్మిక గురువుగారూ, వేద పండితులు అని గొప్పగా కీర్తించే " జనాలు లక్షల్లో ఉన్నారు. అతని మాటని ఎంతో గౌరవంగా పాటించే జనం ఉన్నారు.వీళ్లలో సగానికి పైగా పిల్లలు చదివేది ఇలాంటిబడుల్లోనే. గరికపాటిగారూ...మీకు అవగాహన లేదనీ, లిఆర్టికల్ 21లో " జీవించు హక్కు " అని మన రాజ్యాంగంలో ఒకటి ఉంది. దీన్ని ఉటంకిస్తూ సుప్రీమ్‌కోర్ట్ చెప్పిన మాట కూడా ఉంది. అదేమిటంటే... జీవితం అంటే కేవలం బ్రతకడం కాదు. గౌరవంగా బ్రతకడం.ఆరోగ్యం–పోషకాహారం– కనీస జీవన ప్రమాణాలూ అందులో భాగం. అంటే ప్రభుత్వం జనానికి రేషన్ ఇవ్వటం, పిల్లలకి పౌష్టికాహారం అందించటం దానమో, దయో కాదు అది వాళ్ల హక్కు అని తెలిపారు. ఆరోగ్యంగా జీవించే హక్కు "విద్య హక్కు" అని ఇంకొకటి ఉంది. విద్య అంటే కేవలం పుస్తకం కాదు విద్యార్థులు తరగతి గదిలో కూర్చునే స్థితి కూడా.

ఒక పక్క కడుపు కాలుతుంటే మధ్యాహ్న భోజనం లేకుండా విద్య హక్కు నెరవేరదు. స్కూల్ పిల్లలకు మధ్యాహ్న భోజనం ఇవ్వడం ఒక చట్టబద్ధ హక్కు. లిఇక్కడ "ఇవ్వొచ్చు" అనడం లేదు "ఇవ్వాలి" అంటోంది చట్టం

2001లో సుప్రీం కోర్ట్ ఒక కీలక ఆదేశం ఇచ్చింది. పిల్లలకు డ్రై రేషన్ కాదు వండిన భోజనం ఇవ్వాలి.ఈ తీర్పుతోనే మధ్యాహ్న భోజన పథకం దేశవ్యాప్తంగా ఒక బలమైన హక్కుగా మారింది. అంటే ఇది రాజకీయ నిర్ణయం కాదు న్యాయవ్యవస్థ బలపరిచిన హక్కు.

ఈ హక్కు అమల్లో కూడా కమీషన్లు మిగుల్చుకునే నికృష్టమైన పనులు జరుగుతున్నాయి. పిల్లల నోటి దగ్గరి ముద్దతో వీళ్లు వ్యాపారం చేస్తున్నారు. ఆఖరికి పసివాళ్ల తిండిలో కూడా స్కాములు చేసే అతిదరిద్రపు పరిపాలన మనదని విమర్శించారు.

ఆ పసివాళ్లు ఖాళీ కడుపుతో స్కూల్‌కి వచ్చి బెంచ్ మీద తల వంచి కూర్చుంటేడ అతనికి పాఠం అవసరమా? లేక అన్నమా? ఈ ప్రశ్నకు మన సమాజం ఇచ్చే సమాధానం మనుషులుగా మన స్థాయిని చెబుతుంది. ఏటా మన దేశంలో...అంటే అదే మీరు చెబుతుంటారు కదా "లిమహోన్నత చరిత్ర, గొప్ప సంస్కృతీ, చెప్పుకోదగ్గ దేవతలూ పుట్టిన ఈ భారత దేశంలోనే... శిశుమరణాల రేటెంతో తెలుసా? 2021 లెక్కల ప్రకారమే దాదాపుగా 7 లక్షల మంది.అయితే మన దేశంలో "ఆకలి చావులు" అనడం నామోషీ కాబట్టి వాటిని హంగర్ డెత్స్‌గా నమోదు చేయరు. మొత్తం మరణాల్లో 70% వరకు పోషకాహార లోపమే మెయిన్ కారణంగా ఉంది.

జనాభాలో 12% మంది పోషకాహారలోపంతో బాధపడుతున్నారు.

పిల్లల్లో 32.9% (ఎత్తు తగ్గింది), 18.7% (బరువు తగ్గింది) ఇవన్నీ రాబోయే కాలంలో సంభవించబోయే మరణాలకి రిస్క్ ఫ్యాక్టర్లు.

భారతదేశంలో ఆకలి వల్ల ఎవరూ చనిపోవడం లేదు అని ప్రభుత్వం చెబుతుంది. ఎందుకంటేవాళ్లు ఆకలితో కాదు ఆకలి వల్ల వచ్చిన వ్యాధులతో చనిపోతున్నారు పొద్దున్నే చేయించే ప్రేయర్‌లో ఎందరు పిల్లలు కళ్ళు తిరిగి పడిపోయేవాళ్ళో గుర్తుందా గరికపాటిగారూ అని ప్రశ్నించారు.

అయ్యా! ఇక్కడ చదువుకోవటానికి ముందు అన్నం కోసం అలమటించే పిల్లలు ఉన్నారని అర్థమయ్యాక, ఆకలితో పిల్లలని ఉంచేశాక ఇంకా ఎందుకీ ప్రభుత్వాలూ, ఎందుకీ హక్కులూ, ఈ న్యాయ వ్యవస్థలూ... తగలెయ్యటానికా? మొత్తంగా కూల్చేస్తే సరిపోదా? లేదంటే మూడు పూటలా తిండి పెట్టగలవాళ్లకే ప్రవేశం అని ఇంకో చట్టం తేరాదా? అని ప్రశ్నించారు. మనిషిగా బతుకుతున్నందుకైనా కనీసం పిల్లలమీదైనా కాస్త బాధ్యతతో మాట్లాడండి అని ఆయన దుయ్యబెట్టారు.బడి పిల్లలపై ప్రేమ,బాధ్యతలు ఉంటే వేల కోట్ల డబ్బు పొలిటీషియన్ల ఆస్తులుగా ఎలా మారుతోందో అడుగుతాడు.పిల్లల తిండి మీద ఏడవడు అని తీవ్రంగా ఖండించారు. ఇలాంటి అసభ్యకర వ్యాఖ్యలు చేసిన గరికిపాటిని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు సమర్థించడం సరికాదని ఆయన విమర్శించారు. తక్షణమే రాష్ట్ర హోం మంత్రి, విద్యాశాఖ మంత్రి స్పందించి గరికపాటి పై తక్షణమే చర్యలు తీసుకుని, అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో విద్యార్థి సంఘం సభ్యులు లోవరాజు, సంధ్య,భవాని, సత్యవేణి పాల్గొన్నారు.

# కుటిల రాజకీయాలు వద్దు



**మండపేట (మనసులో మాట ) మార్చి 22..** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్, మహాత్మా జ్యోతిరావు పూలే, వంగవీటి రంగాలను మించిన గొప్ప వ్యక్తులు తమ దృష్టిలో ఇంకెవ్వరూ లేరని మండపేట పట్టణ టీడీపీ ఎస్సీ, బిసి, ఒసి సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఎన్.టి.ఆర్ ని అవమానించి వీరిని గుర్తించాలనుకుంటే అది చారిత్రక తప్పిదమే అవుతుందని పేర్కొన్నారు . మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ రాజకీయ పబ్బం కోసం మందపల్లి రవి కుమార్ దిగజారుడు రాజకీయాలు చేయడం మానుకోవాలన్నారు. జాతీయ నాయకులను ఇటువంటి కుటిల రాజకీయాల్లోకి లాగి వారి ప్రతిష్టను దెబ్బతీయడం రవి కుమార్ అండ్ కో కు తగదన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగాన్ని కాలరాసి వారి పార్టీ నేత ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు దళితులకు శిరోముండనం చేసి అతి పెద్ద నేరానికి పాల్పడితే ఇప్పుడు మాట్లాడుతున్న ఈ నాయకులు ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. ఎన్.టి.ఆర్ తెలుగు ప్రజల ఆత్మ విశ్వాసం అని, అటువంటి గొప్ప నాయకుడి పేరిట పెట్టిన ఎన్.టి.ఆర్ సెంటర్ కు ఆ పేరును తొలగించాలని కోరడం కేవలం లబ్ధి కోసం చేసే రాజకీయ ఎత్తుగడ తప్పా వేరే ఏమిలేదని విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వంలో అంబేద్కర్ విదేశీ విద్య పథకానికి అంబేద్కర్ పేరు తొలగించి జగన్ పేరు పెట్టుకుంటే ఒక్క మాట కూడా మాట్లాడని దళిత ద్రోహులు ఈ రవి కుమార్ కో దళితులను అవమానించిన వారి కోసం మాత్రమే పని చేస్తారని ఆరోపించారు. ఇందుకు ప్రత్యక్ష సాక్ష్యం జగన్ ను, తోట ను వెనకేసు కురావడమేనని పేర్కొన్నారు. ఈ సెంటర్ పేరు మార్పు విషయంలో ఆనాడు మున్సిపల్ కౌన్సిల్ లో సాక్ష్యాత్తు వారి సొంత పార్టీ నాయకులే అతన్ని తప్పు పట్టినా ఇంకా రవి కుమార్ కు సిగ్గు రావడం లేదన్నారు. దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి గొప్ప నాయకుడని, ఇప్పటికే ఆయన పేరును బురుగుంట చెరువు పార్కు కు పెట్టడం జరిగిందన్నారు. జాతీయ నాయకుడి పేరు పమహా నాయకులు అందరికీ సముచిత గౌరవం ఇవ్వడం మనందరి సామాజిక బాధ్యతగా రవి కుమార్ గుర్తించాలన్నారు. ఇప్పటికైనా నీతి మాలిన రాజకీయాలు మానుకుని విలువలతో రాజకీయం చేయడం నేర్చుకోవాలని వారు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్.సి నాయకులు కొవ్వాడ అప్పన్నబాబు, పెందుర్తి ప్రదీప్, బి.సి నాయకులు చింతపల్లి రామకృష్ణ, సూర్య ఉంగరాల రాంబాబు, వాదా ప్రసాదరావు, చిట్టూరి సతీష్, పాలచర్ల శిరీష్, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతారాముల కల్యాణం సందర్భంగా రాట ముహూర్తం

**కాకినాడ ( మనసులో మాట) మార్చి 22..** కాకినాడ నగరం లో స్థానిక 4 వ వార్డ్ లో గల శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి మందిరం వద్ద ప్రతీ సంవత్సరం ఎంతో భక్తి శ్రద్ధ లతో నిర్వహించే శ్రీ సీతా రామ కల్యాణ మహోత్సవం ఈ సంవత్సరం ఈనెల 27 వ తేదీ న శ్రీరామ నవమి నాడు నిర్వహించడం కోసం రాట ముహూర్తం ఈ రోజు చేయడం జరిగింది అని కమిటీ వారు తెలియజేశారు. ఈ కల్యాణం సందర్భంగా శ్రీరామ నవమి నాడు మహా అన్నదానం కూడా నిర్వహించాలి నిర్ణయించారు. కావున భక్తులు అందరూ పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలని కమిటీ వారు కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కెంగం హరి ప్రసాద్, మల్లిపుడి కుమార్ సాయిబాబు, వనిమిశెట్టి సుబ్బారావు, కోకిల నరసింహారావు, ఇంకా కాలనీ వాసులు అదిక సంఖ్య లో పాల్గొన్నారు.

## దొమ్మేటి వెంకటరెడ్డి జయంతికి 'రాష్ట్ర పండుగ' హోదా

**రెడ్డి సుబ్రహ్మణ్యం, కుడుపూడి సత్తిబాబు కు కృతజ్ఞతలు తెలిపిన శెట్టిబలిజ సంఘ సభ్యులు**



**కొత్తపేట మనసులో మాట మార్చి 22..** శెట్టిబలిజల ఆత్మగౌరవ ప్రతీక, జాతి ఆరాధ్య నాయకుడు దొమ్మేటి వెంకటరెడ్డి 173వ జయంతిని 'రాష్ట్ర పండుగ'గా ప్రకటిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జిఓ జారీ చేసినట్లు కొత్తపేట శెట్టి బలిజ సంఘం నాయకులు తెలిపారు. శెట్టిబలిజ దశాబ్దాల కల సాకారమైందని విజయానికి పునాది వేసింది తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం యువగళం పాదయాత్ర లో మంత్రి నారా లోకేష్ కి ఈ అంశం వివరించడం , ప్రభుత్వ నిర్ణయం వెలువడే వరకు ఆయన మార్గనిర్దేశకుడిగా నిలిచారని. రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు జీవో సాధనలో కీలకపాత్ర పోషించారని తెలిపారు. ఈ సందర్భంగా కొత్తపేట మండల యువశెట్టిబలిజ సంఘం శీలం కొండబాబు,బొక్కా ప్రసాద్,జోగి మురళి,రాయుడు కార్తీక్, మట్టపర్తి జితేంద్ర, కముజు తాతాజీ,కడలి పార్థసారథి, కడలి భీమా,జోగి గని రాజు,కొప్పిశెట్టి శ్రీరామ్, కొప్పిశెట్టి వాసు,మురిసిని రమణ, యనమదల శ్రీనివాస్,మామిడిశెట్టి బాలాజీ,చింతపల్లి నాని,లు ప్రత్యేకంగా అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సమాజసేవకు ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలి

**- నారా లోకేష్ యోజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు పిలుపు**




**కాకినాడ (మనసులో మాట) మార్చి 22..** సమాజసేవకు ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలని నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు పిలుపు నిచ్చారు. ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు చంద్రు వీర్రాజు చౌదరి, భాగ్యలక్ష్మి దంపతుల కుమారుడు శ్రీహరి చౌదరి పుట్టినరోజు సందర్భంగా వేడుకలను ఫౌండేషన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫౌండేషన్ కార్యకలాపాలు రాష్ట్రమంతటా విస్తరించడం లో వీర్రాజు చౌదరి కృషి మరువలేనిదని అన్నారు.రామచంద్రపురం నియోజకవర్గంలో ఫౌండేషన్ ద్వారా నిత్యం ఏదో ఒక కార్యక్రమం చేస్తూ పేద ప్రజలకు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని తెలిపారు. రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పొట్లూరి సత్యవతి,జిల్లా అధ్యక్షులు బత్తుల సూర్య ప్రసాద్ తదితరులు చిన్నారులతో కేకు కోసి మిఠాయిలు పంచిపెట్టారు. అలాగే అల్పాహారం,5 కేజీల బియ్యం బస్తాలు, నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. అన్నా ఎన్టీఆర్ జనార్ధన్ కేరేజ్ ద్వారా అన్నదానం చేశారు. శ్రీహరి చౌదరికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలాడి వెంకటేష్ పేర్ల సత్తిబాబు పేర్ల సంతోష్ కుమార్ ఫౌండేషన్ సభ్యులు వీర్రాజు అభిమానులు పాల్గొన్నారు

# మీ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల సొమ్మును అప్పనంగా కట్టబెడతారా?

- ఎస్ వి ఎస్ ఎన్ వర్మకు ఇచ్చిన జీవో 17 ను తక్షణమే రద్దు చేయాలి
- భవన్నారాయణ స్వామి గుడి ఆస్తులు కబ్జా నుండి కాపాడాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు డిమాండ్

**కాకినాడ (మనసులో మాట) మార్చి,22..** కూటమి ప్రభుత్వం తమ రాజకీయ స్వప్రయోజనాల కోసం కాకినాడలో కోట్లాది రూపాయల విలువైన ప్రజల ఆస్తుల భూములను మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ కు అప్పనంగా కట్టబెట్టడాన్ని సిపిఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు పేర్కొన్నారు.

ఆదివారం ఉదయం స్థానిక పొన్నమండ రామచంద్రరావు భవన్లో సిపిఐ ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన వివిధ అంశాలపై మాట్లాడారు. టూరిజం పేరుతో వర్మకు 3.4 ఎకరాల భూమి 66 ఏళ్ళు లీజుకిస్తూ జీవో నెంబర్ 17 ను ప్రభుత్వం ఉత్తరలిచ్చిందని దానిని వెంటనే రద్దు చేయాలని మధు డిమాండ్ చేశారు. గత రెండున్నర సంవత్సరాలుగా వర్మ కు ఎమ్మెల్సీ ఇస్తారని లేదా రాజ్యసభ సీటు వస్తుందని ఆశించాడని వర్మకు పదవి ఇవ్వడాన్ని పవన్ కళ్యాణ్ నాగబాబులు వ్యతిరేకించారని దీనితో వర్మను శాంతించేందుకు బహుమతిగా కోట్లాది రూపాయల విలువైన ప్రజల ఆస్తులను ధరతత్తం




చేస్తారా అని మధు మండిపడ్డారు. వర్మకు భూమి ఇవ్వడం కాకినాడలో తాజ్ బ్రాండ్ ఇదంతా పెద్ద బోగస్ అని ఇప్పటికీ తాజ్ బ్రాండ్ మేము కాకినాడలో హోటల్ నిర్మిస్తామని ఒక ప్రకటన కూడా రాలేదని అలాంటిది ప్రజల భూమిని కాజేయడానికి ఈ జీవో నెంబర్ 17అని ఆయన అన్నారు. ఈ జీవోపై రాష్ట్ర పార్టీతో సంప్రదించి హైకోర్టులో ప్రజా ప్రయోజనాల వాజ్యం వేస్తామని ఆయన అన్నారు. జీఓ నెంబర్ 17 రద్దు చేసే వరకు సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని మధు హెచ్చరించారు. కాకినాడ రూరల్ సర్పవరం కు చెందిన భవన్నారాయణ స్వామి దేవస్థానం భూములు 118 ఎకరాలు గురి అయ్యాయని, స్వయంగా ఈవో ప్రకటించారని ఆయన గుర్తు చేశారు. గతంలో 22 ఏ నిషేధం లో ఉన్న దానిని దేవాదాయ, రెవెన్యూ, పంచాయితీ, రిజిస్ట్రేషన్ ప్రజా ప్రతినిధులు కుమ్మక్కై దేవస్థానం భూములో లేఒట్లు వేసి అమ్ముకుంటున్నారని మధు విమర్శించారు. తక్షణమే దీనికి సంబంధించిన అధికారులు అందర్నీ సస్పెండ్ చేయాలని మధు డిమాండ్ చేశారు. గురుజన పల్లి 1250 ఎకరా సాల్ట్ భూములను రైతులకు రెన్యువల్ చేయకుండా కూటమి నాయకులు కబ్జాకు గురి చేస్తున్నారని ఆ ఆ భూములను చెరువులుగా తవ్వి ఆక్వా సాగు చేస్తున్నారని, కబ్జా చేసిన ఆ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని గతంలో ఏదైతే పేద ప్రజలు ఇళ్ల స్థలాలకు దరఖాస్తు చేసుకున్నారు వారికి అందజేయాలని మధు డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు పెద్ద రెడ్ల సత్యనారాయణ, కేశవరపు అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వాలు ఆక్వా రైతులను ఆదుకోవడం లేదు

- ఆక్వా పరిశ్రమను పరిపుష్టం చేసాం.. - దేశానికి 67వేల కోట్ల విదేశీ మారక ద్రవ్యం తీసుకువస్తున్నాం
- కష్టనష్టాలు అనుభవిస్తున్నాం.. - ఆక్వా రైతులు అప్పులలో కూరుకు పోతున్నారు
- రొయ్యల ఎక్స్ పోర్టర్స్, ఫీడ్ మేకర్స్ రైతులను దోచుకుంటున్నారు.. - సిండికేట్ వ్యవస్థను బద్దలగొడదాం
- ప్రభుత్వాలు ప్రేక్షక పాత్ర వహిస్తున్నాయి - పోరాటానికి సిద్ధమవుతున్న రొయ్యల రైతులు
- వీరవాసరం నుండి రొయ్యల రైతుల శంఖారావం...




**భీమవరం, (మనసులో మాట) మార్చి 22 :** గత మూడు దశాబ్దాల పైగా కష్టపడి ఆక్వా రంగమును పరిపుష్టం చేసాం దేశానికి నేడు ఎంతో విలువైన 67 వేల కోట్ల విదేశీ మార్గద్రవ్యం తీసుకువస్తున్నాం. కానీ రొయ్యల రైతులు రాను, రాను కష్టనష్టాలు పాలవుతున్నారు అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారు. ఒకవైపు రొయ్యల ఎక్స్పోటర్లు రొయ్యల మేతల తయారీ కంపెనీలు రైతులను దోచుకుంటున్నాయి.. మరోవైపు ప్రభుత్వం నుండి రావలసిన విద్యుత్ కనెక్షన్లు, సబ్సిడీలు, రుణాలు, వాటర్, డ్రైన్స్ ఏర్పాటు వంటి ప్రోత్సాహాలు కరువు అవుతున్నాయి. గత రెండు సంవత్సరాల కాలంలో ప్రాన్స్ ఎక్స్పోర్టర్స్, రొయ్యల మేతల తయారీ కంపెనీల తీరులో మార్పు రాలేదు.. ప్రభుత్వం రైతులకు ఎన్నో సంక్షేమ సేవ కార్యక్రమాలందిస్తున్నామని గొప్పలు చెప్పినప్పటికీ వాస్తవంగా అవి ఎక్కడ రైతాంగానికి చేరడం లేదు. ఇటువంటి పరిస్థితుల్లో రొయ్యల రైతులు ఐక్యంగా పోరాటానికి ముందుకు వెళ్లాలని ఆదివారం వీరవాసరంలో తులసీ కల్యాణ మండపంలో నిర్వహించిన రొయ్య రైతుల సదస్సు నిర్ణయించింది... రొయ్యలకు అవసరమైన మద్దతు ధర ,గిట్టుబాటు ధర రొయ్యల ఎక్స్పోర్టర్స్ అందించాలని అలాగే రొయ్యల మేతల తయారీ కంపెనీలు ధరలు తగ్గించాలని డిమాండ్ చేసింది. ఏప్రిల్ నెలవరకు వారికి గడువునిచ్చింది. ఈ లోపు రొయ్యల ఎక్స్పోర్టర్స్ మేతల తయారీ కంపెనీల యజమానులు ప్రభుత్వం తమ డిమాండ్స్ కు అంగీకరించకపోతే కార్యాచరణకు దిగి కంపెనీలను బహిష్కరించాలని పిలుపునిచ్చింది.. జిల్లాకు చెందిన మంత్రి నిమ్మల రామానాయుడు భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు ఉండి శాసనసభ్యులు కనుమూరి రఘురామ కృష్ణంరాజు లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర మంత్రి లోకేశ్ లతో కలిసి సమావేశం ఏర్పాటు చేసి తమ సమస్యలను పరిష్కారం చేయాలని కోరింది.. తులసి రాంబాబు వీరవల్లి చంద్రశేఖర్ తదితరుల అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రొయ్య రైతుల సంఘం నాయకుడు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు మాట్లాడుతూ ఉత్పత్తులను సాధించడానికి రొయ్యల రైతులు ప్రకృతి వైపరీత్యాలతో వైరస్లతో పోరాడుతుంటే కోవిడ్ పేరుతో ట్రంప్ సుంకాలు పేరుతో యుద్ధం పేరుతో కంపెనీలు రైతులపై భారాలు వేస్తూ తీవ్ర నష్టాలను కలిగిస్తున్న యన్నారు. ఇటీవల రొయ్యల మేతల కంపెనీలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆక్వా కల్చర్ అభివృద్ధి అథారిటీకి చెప్పకుండానే మేతల ధరలు తిరిగి పెంచి వేశారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో తెలియజేస్తుందన్నారు. నాణ్యమైన సీడు రావడం లేదన్నారు దీంతో 80 శాతం రొయ్యల పంటను రైతులు కోల్పోతున్నారన్నారు. గాదిరాజు సుబ్బరాజు మాట్లాడుతూ వచ్చిన రొయ్యల పంటలో 90% పంటను రైతులు మద్దతు ధర గిట్టుబాటు ధర లేక అయినకాడికి అమ్ముకుంటున్నారన్నారు. రాజకీయంగా అధికార బలంతో ఆర్థిక బలంతో రొయ్యలు ఎగుమతి దారులు మేతల తయారీ కంపెనీలు రైతులను దోచుకుంటున్నాయన్నారు. రైతులకు న్యాయంగా దక్కవలసిన మద్దతు ధరను ఇవ్వాలని ఎక్స్పోటర్లను అడుగుతాఉంటే తమ కంపెనీలకు తాము తాళాలు వేసుకుని అమెరికాకి వెళ్ళిపోతామని రైతులను భయపెడుతున్నారన్నారు. ఒక రొయ్యల మేతల కంపెనీ యజమాని ఎంతకాలం అడుక్కుంటారంటూ రైతులను చులకన చేసి మాట్లాడారన్నారు బోనం వెంకట నరసయ్య (చిన్నబాబు )మాట్లాడుతూ మూడు నెలల పాటు క్రాప్ హాలిడే ని ప్రకటిస్తే అప్పుడు ప్రభుత్వానికి ఎక్స్పోర్టర్లకు రైతుల విలువ ప్రాధాన్యత తెలుస్తుందన్నారు. అమలాపురం కు చెందిన నాగభూషణం మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉండగా రాజకీయ పార్టీలు రైతులకు మద్దతు తెలుపుతాయని తీరా అధికారంలోకి వచ్చాక అన్యాయం చేస్తున్నాయని ఆరోపించారు రైతులందరూ ఐక్యతగా ముందుకు వెళితే తమ న్యాయమైన కోరికలు సాధించుకోవచ్చు అన్నారు. సిండికేట్లను బద్దలు కొడదాం అన్నారు కొత్త ప్రభుత్వం రొయ్య రైతులకు చేసింది ఏమీ లేదన్నారు. ఆక్వా రంగం సంక్షోభంలోకి వెళ్తుంది అన్నారు. పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వానికి ప్రయోజనాలు కలుగుతున్నాయని కర్షకులు మాత్రం నష్టపోతున్నారన్నారు లాభాలు ట్రేడర్స్కు నష్టాలు రైతులకా అని ఆయన ప్రశ్నించారు.. విద్యుత్ సబ్సిడీలను ఇవ్వలేదని ప్రభుత్వం చెప్పినట్టుగా ఇప్పటివరకు మధ్యాహ్న భోజనం లో గాని ,సాంఘిక సంక్షేమ స్కూల్స్ విద్యార్థులకు గాని జైల్లో ఖైదీలకు గాని రొయ్యలను ఆహారంగా చేర్చిన దాఖలాలు లేవన్నారు. రొయ్యలను స్థానికంగా వినియోగించడానికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. అప్పడ మెంబర్ వేగేశ్న సత్యనారాయణ రాజు మాట్లాడుతూ రొయ్యల పరిశ్రమలను మనమే జీవం పోశామని,అభివృద్ధి చేశామని సాంకేతిక పరిజ్ఞానాన్ని సృష్టించుకున్న ప్పటికీ లాభాలు పొందలేక ఎక్స్పోర్టర్స్ ఫీడ్ కంపెనీల దోపిడీకి గురవుతున్నామన్నారు. తాను 36% ప్రోటీన్ ఉన్న ఫీడ్ ను మానివేసి 30% ప్రోటీన్ ఉన్న ఫీడును వాడినప్పటికీ ఎఫ్ సి ఆర్ బాగా వచ్చిందన్నారు ఉత్పత్తి ఎక్కడ తగ్గలేదన్నారు దీన్ని దృష్టిలో పెట్టుకొని రైతులు తక్కువ ప్రోటీన్ ఉన్న మేతలు వాడి ఉత్పత్తి ధరను తగ్గించుకోవాలని కోరారు అప్పుడు మేతల కంపెనీలు కూడా మన కంట్రోల్ లోకి వస్తాయన్నారు. రైతుల పరిస్థితి దారుణంగా ఉందని పీషరీస్ కమిషనర్ ను కలవడానికి కూడా అనుమతి ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎప్పటికీ రైతే రాజని, కంపెనీల వాళ్లకు రుణాలు సబ్సిడీలు ఉంటాయని వారు మితిమీరి ప్రవర్తిస్తే దోపిడీ చేస్తే వారికి నష్టం కలుగుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో కేటాయించిన నిధులను రైతులకు ఖర్చు పెట్టడం లేదన్నారు. సుబ్బరాజు మాట్లాడుతూ కేవలం నేడు 50 మంది వ్యక్తులు లక్ష మంది రైతాంగాన్ని దోచి వేస్తున్నారన్నారు. ప్రజా ప్రతినిధులు మనకు చాలా మంది ఉన్నారని వారి దృష్టికి సమస్యలు తీసుకువెళ్లి వారి మద్దతు తీసుకుని రైతాంగం పోరాటం చేయాలన్నారు.కేవలం కంటి తుడుపులతో ఉపయోగం లేదన్నారు. ఏలూరు కు చెందిన ఐ భీమవరం బోస్ మాట్లాడుతూ కంపెనీలు ప్రభుత్వాలు సమస్యలను పట్టించుకోనప్పుడు మనమే అమూల్ వంటి సహకార సంస్థను ఏర్పాటు చేసుకొని కోల్డ్ స్టోరేజీలు నిర్మించుకుని రొయ్యలను ఎగుమతులు చేసుకోవాలన్నారు మేతల కంపెనీలను పెట్టుకోవాలని సూచించారు.. రైతులు అసంఘటిత కార్మికులు కాదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సరిపిడకల రామారావు గాదిరాజు శ్రీనివాసరాజు ,ఎరక రాజు హరిహర రాజు ,మోహన్ దాస్ మన్నే శ్రీనివాస్ ,కలిగొట్ల యువరాజు. మలికిపురం మల్లికార్జునరావు ,సజ్జా బుజ్జి, రమేష్ రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.



## వాడపల్లి వెంకన్న ఆలయ ఆదాయం రూ. 87లక్షలు

**కొత్తపేట మనసులో మాట మార్చి 22..** కోనసీమ తిరుమల గా పేరుపొందిన వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయానికి శనివారం ఒక్క రోజు రూ, 87,04,873 ఆదాయం వచ్చినట్లు చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు తెలిపారు. అలాగే బుధవారం ఆలయ హుండి లెక్కింపు నిర్వహించనున్నట్లు తెలిపారు. కొత్తపేట మండలం వానపల్లి గ్రామానికి చెందిన కర్రీ శ్రీరామ్ రెడ్డి,సత్యవతి, రూ, 25,116 విరాళాన్ని అన్నదాన పథకానికి ఇచ్చారని, దాతలకు స్వామివారి తీర్థ ప్రసాదాలు చిత్రపటాన్ని అందజేసినట్లు తెలిపారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

- ఎస్ ఐ టి.రఘునాథరావు



**జగ్గంపేట (మనసులో మాట) మార్చి 22..** కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాద నివారణకు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు జగ్గంపేట ఎస్సై టి.రఘునాథరావు తెలిపారు.ఈ తనిఖీలలో భాగంగా జగ్గంపేట- గోకవరం రోడ్డులో ఆదివారం సాయంత్రం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న పలువురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై రఘునాథరావు తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.పోలీసులకు పట్టుబడితే కోర్టు జైలు శిక్ష లేదా పదివేల రూపాయలు అపరాధ రుసుము విధించడం జరుగుతుందన్నారు.ముఖ్యంగా రహదారి భద్రతా నియమాలు ప్రతి ఒక్క వాహనదారుడు పాటించాలన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

- ఎస్పీ రాహుల్ మీనా



**అమలాపురం (మనసులోమాట) మార్చి 22:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రౌడీయిజం, గూండాయిజం అణచివేతకు పోలీస్ శాఖ కఠిన చర్యలు చేపట్టిందని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఎంతటి వారైనా చర్యలు తప్పవని ఎస్పీ రాహుల్ మీనా హెచ్చరించారు. ఆదివారం జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని రౌడీ షీటర్లకు ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా పోలీసులు రౌడీ షీటర్ల ప్రస్తుత ప్రవర్తనను సమీక్షించి, వారికి పలు కీలక సూచనలు చేశారు. పాత నేర చరిత్రను విస్మరించి, సమాజంలో గౌరవప్రదమైన పౌరులుగా జీవించాలని పోలీసులు హితవు పలికారు. గత నేర చరిత్ర ఉన్న రౌడీ షీటర్ల కదలికలపై నిరంతరం నిఘా ఉంటుందని, చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే ఉపేక్షించేది లేదని కఠినచర్యలు తప్పవని ఎస్పీ స్పష్టం చేశారు.

జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేసినా, పాత నేరాలను పునరావృతం చేసినా కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
నేర ప్రవృత్తిని వదిలి, మంచి జీవనోపాధిని ఎంచుకుని కుటుంబాలతో ప్రశాంతంగా గడపాలని వారికి మార్గనిర్దేశం చేశారు. జిల్లాలో అసాంఘిక శక్తులకు, రౌడీయిజానికి తావులేదని, ప్రజల భద్రత మా ప్రథమ ప్రాధాన్యతని ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే ఎంతటి వారైనా సరే వెనకాడకుండా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కౌన్సిలింగ్ ద్వారా రౌడీ షీటర్ల ప్రవర్తనలో మార్పు వస్తుందని ఆశిస్తున్నామన్నారు.

## అడ్డతీగల హిందూ స్మశాన వాటికకు ఫ్రీజర్ బాక్స్ ను అందజేసిన దాతలకు కృతజ్ఞతలు



**రంపచోడవరం మనసులో మాట మార్చి 22..** పోలవరం జిల్లా అడ్డతీగల మండలం అడ్డతీగల హిందూ స్మశాన వాటికకు ప్రెజర్ బాక్స్ను అడ్డతీగల గ్రామానికి చెందిన కే శివరామరాజు సిహెచ్ రఘు తలారి శ్రీను అలాగే ఎమ్ రాజా తలా ఒకరు 10,000 చొప్పున సహాయం అందించగా మరి కొంతమంది దాతలు అయినా కే సునీల్ భారత్ డయాగ్నస్టిక్ ల్యాబ్ నిమ్మల అఖిల్ పెంకె రాజా 5000 రూపాయలు చొప్పున విరాళం అందించగా కొల్లేటి దినేష్ 3000 రూపాయలు విరాళము అలాగే పిల్ల శేఖర్ 2000 కె ఆదిత్య 2000 చొప్పున దాతల విరాళాలతో హిందూ స్మశాన వాటిక కు ఫ్రీజర్ బాక్స్ ను అందజేయడంతో గ్రామస్తులు హిందూ సోదరులు దాతలు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మానవీయ కోణంతో ఆలోచించి అడ్డతీగల స్మశాన వాటిక కు అందజేసిన ఫ్రీజర్ బాక్స్ దాతలు అందరికి గ్రామస్తులు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక
KANCHARLA

# దళిత, బహుజనసులపై దాడులకు
# పవన్ కళ్యాణ్ బాధ్యత వహించాలి

- పి గన్నవరం సంఘటన కలిచివేసింది...
- ఎస్పీ, కలెక్టర్ బాధ్యత తీసుకోకపోతే కోర్టు ముందు నిడబలాల్సి వస్తాది...
- కాకినాడ కలెక్టర్ ఐఏఎస్ చదివి రాలేదు...
- జనసేన పార్టీకి చెందిన వ్యక్తి కాకినాడ కలెక్టర్...
- ఉప్పాడ కొత్తపల్లి ఘటన ఎంక్వయిరీ చేయాల్సింది డిఎస్పి సిఐ కాదు...
- పవన్ కళ్యాణ్ చెప్పినట్లు నడిస్తే అధికారులకు తప్పదు శిక్ష.
- విజయవాడ రాలేని వారు న్యాయవాది మల్లికార్జున ను కలవాలి
- సీఎం చంద్రబాబు కేసులన్నీ రీఓపెనింగ్ చేయిస్తాం...
- జై భీమ్ భారత పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జడ శ్రవణ్ కుమార్

**కాకినాడ (మనసులో మాట) మార్చి 22..** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత దళిత, బహుజనులపై అనేక దాడులు పెరిగిపోయాయని, మరి ముఖ్యంగా జనసేన పార్టీ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం దళితులపై దాడులు అమానుషంగా చేస్తున్నారని జై భీమ్ రావు భారత్ పార్టీ వ్యవస్థాపక, అధ్యక్షులు జడ శ్రావణ్ కుమార్ విమర్శించారు. జై భీమ్ రావు భారత పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారపు మల్లికార్జున కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ కాకినాడలో ఓ హోటల్ నందు బస చేస్తే 6వేల రూపాయల బిల్లుకి 1800 రూపాయలు, ఉదయం టిఫిన్లు చేస్తే 700రూపాయలు ప్రభుత్వానికి టాక్స్ రూపంలో కట్టడం జరిగిందని, ఇలా అందరి వద్ద నుండి టాక్స్ రూపంలో వసూలు చేసిన డబ్బులతో పట్టణాలు, గ్రామాలు, నియోజకవర్గాలు అభివృద్ధి చేస్తున్నారుని ఎవరి సొంత డబ్బులతో కాదన్నారు.

పి గన్నవరం సంఘటన కలిచివేసింది... పి గన్నవరం నియోజకవర్గంలో జరిగిన దళిత మృతదేహాన్ని తన ఇంటి ముందు నుండి తీసుకెళ్లకూడదని ఓ వ్యక్తి దుహంకారానికి రాష్ట్ర ప్రభుత్వం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారాన్ని అందిస్తున్నారని, ఘటన జరిగి ఎన్ని రోజులైనప్పటికీ కూడా ఎఫ్ఐఆర్ నమోదు చేసి బాధితులను రిమాండ్ కు పంప కుండా పోలీసు వ్యవస్థ వ్యవహరిస్తున్నారన్నారు. డిప్యూటీ సీఎం చెప్పారని, ముఖ్యమంత్రి చెప్పారని ఎస్పీలు వ్యవహరిస్తే రేపన్న రోజున తప్పకుండా కోర్టు ముందు శిక్షలకు సిద్ధంగా ఉండాలన్నారు.

రాజకీయాలలో మార్పు తీసుకొస్తానని చెప్పి ప్రజల చేత ఓట్లు వేయించుకుని అదే ప్రజలకు న్యాయం చేయలేని పరిస్థితిలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉన్నారని, పవన్ కళ్యాణ్ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులపై ఇప్పటివరకు ఎటువంటి కేసులు నమోదు కావడం లేదని రోజు రోజుకు దళిత, బహుజనులపై దాడులు పెరిగిపోతున్నాయన్నారు. మల్లం సంఘటనకు సంబంధించి వ్యక్తులను శిక్షించి ఉంటే ఈ రోజున ఉప్పాడ కొత్తపల్లిలో మరొక సంఘటన జరిగి



ఉండేది కాదని ఇలా శిక్షలు వెయ్యకే దళితులపై దాడులు నిరంతరం కొనసాగుతున్నాయని, ఈ దాడులు అన్నింటి వెనక ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హస్తం ఉందన్నారు. రిజర్వ్ నియోజకవర్గం అయినప్పటికీ కూడా దళితులపై దాడులు జరుగుతున్నాయి. అంటే ఏమనుకోవాలని సంఘటన జరిగిన 24 గంటలలో కలెక్టర్, ఎస్పీ పర్యటించి బాధితులకు భరోసాని ఇవ్వాలని కానీ ఇప్పటికి కూడా కలెక్టరు, ఎస్పీ వెళ్లి సంఘటనను సందర్శించ లేదంటే ఉపముఖ్యమంత్రి కార్యాలయం నుండి ఫోన్లు వెళ్తున్నాయని ఆరోపించారు.

ఉప్పాడ కొత్తపల్లి ఘటన ఎంక్వయిరీ చేయాల్సింది డిఎస్పి సిఐ కాదు ఉప ముఖ్యమంత్రి ప్రాతినిధ్యవహిస్తున్న పిఠాపురం నియోజకవర్గం ఉప్పాడ కొత్తపల్లిలో హెడ్ మాస్టర్, ఇన్చార్జి హెడ్మాస్టర్ ఎస్సీ పిల్లలను అనేక ఇబ్బందులకు గురిచేసిన వారి తల్లిదండ్రులు అన్ని రోజుల నుండి పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరిగిన కేసు నమోదు చేయకుండా సిఐ క్లీన్ చీట్ రిపోర్టు ఇవ్వటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన అన్నారు. ఎస్సీ,ఎస్టీకి సంబంధించి కేసును డిఎస్పి స్థాయి అధికారి ఎంక్వయిరీ చేయాలని సిఐ కాదన్నారు. తన నియోజకవర్గంలో ఉండే ప్రజలకు న్యాయం చేయకపోతే రాష్ట్రంలో ఉండే ప్రజలకు పవన్ కళ్యాణ్ న్యాయం ఎక్కడ చేస్తారని శ్రవణ్ కుమార్ ప్రశ్నించారు. తల్లిదండ్రులు రాజీ పడితే తాను ఏమి చేయలేనని, నిలబడితే కేసును ఎంతవరకు అయిన తీసుకు వెళ్తానన్నారు. పాము సుధారాణి అనే తల్లి ఈ కేసుకు సంబంధించి నిలబడడం తో ఈ కేసును ఎంత దూరంనైనా తీసుకెళ్తానన్నారు.

జనసేన పార్టీకి చెందిన వ్యక్తి కాకినాడ కలెక్టర్ కాకినాడ జిల్లా కలెక్టర్ ఒక కలెక్టర్ లాగా ప్రవర్తించడం లేదని, పిఠాపురం నియోజకవర్గానికి కలెక్టర్ లా ప్రవర్తన ఉందన్నారు. జిల్లాలో ఎక్కడ దళితులపై దాడులు జరుగు తున్నప్పటికీ కేసులు నమోదు కాకుండా చూడటమే ఈ కలెక్టర్ పని అని ఆయన తీవ్రంగా విమర్శించారు. త్వరలో కలెక్టర్, ఎస్పి కూడా హైకోర్టుకు రావాల్సి ఉంటుందన్నారు. దళితులపై దాడులు జరుగుతుంటే వారికి కండిషన్ బెల్ ఇప్పించే పాత్ర కలెక్టర్, ఎస్పీలు తీసుకుంటున్నారన్నారు.

పవన్ కళ్యాణ్ చెప్పినట్లు నడిస్తే అధికారులకు తప్పదు శిక్ష. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పినట్లు వినిపిస్తే అధికారులకు తిప్పలు తప్పవని, ఇదే జిల్లాలో 20 మందికి పైగా అగ్ని ప్రమాదంలో చనిపోతే వారికి చెక్కులు ఇచ్చి చేతులు దులుపుకున్న ప్రభుత్వం ఇదన్ని, ఒక కుటుంబం పెద్ద వ్యక్తిని కోల్పోతే ఆ కుటుంబ పరిస్థితి ఎలా ఉంటుందో ఉప ముఖ్యమంత్రి తెలియదన్నారు. రాష్ట్రంలో 67శాతం పొల్యూషన్ కు సంబంధించి అనుమతులు లేవని, అనుమతులు తీసుకొని ఫ్యాక్టరీలు నడపాలంటే ఉపాధి కల్పించాలేమని అసెంబ్లీలో పవన్ కళ్యాణ్ మాట్లాడడం సిగ్గుచేటన్నారు. 10లక్షలు పొల్యూషన్ శాఖకు, 10లక్షలు ఫైర్ శాఖకు లంచాలు ఇస్తున్నారని, పవన్ కళ్యాణ్ శాఖ వలన ఎంత ఎక్కువగా ఇచ్చుకోవాల్సి వస్తుందని బాధితులు ఆరోపిస్తున్నారన్నారు. రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత పై ఆరోపణలు చేసి 10 కోట్లకు పైగా తన సంపదను పెంచుకున్నారని, కలెక్టర్లకు, ఎస్పీలకు ఫోన్ చేసి కేసులు కట్టొద్దు అనే స్థాయికి పవన్ కళ్యాణ్ దిగజారి పోయారన్నారు

విజయవాడ రాలేని వారు కాకినాడలో న్యాయవాది మల్లికార్జున ను కలవచ్చు. ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న జై భీమ్ రావు భారత పార్టీ అధినేత అయిన తనను విజయవాడ వరకు వచ్చి కలవలేని వారు ఎవరైనా సరే కాకినాడలోని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ న్యాయవాది జగ్గారపు మల్లికార్జున ను కలవవచ్చునని తెలియజేశారు. పేదల పక్షాన నిలబడి పోరాటం చేయడమే జై భీమ్ రావు భారత పార్టీ లక్ష్యమని, అతి త్వరలో రాష్ట్రంలో ముఖ్య నగరాలలో తమ అనుచరులను నియమిస్తామన్నారు.

రెండున్నర సంవత్సరాల కాలంలో సంవత్సరం కాలం పాటు షూటింగ్లకు కేటాయించిన పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రజలకు ఏ న్యాయం చేస్తారని, భారతదేశంలో ఉప ముఖ్యమంత్రిగా ఉంటూ షూటింగ్ లలో పాల్గొనే ఏకైక వ్యక్తి పవన్ కళ్యాణ్ అని విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేసులు అన్ని రీఓపెన్ చేయించే పని జై భీమ్ రావు భారత పార్టీ తీసుకుంటుందని, దానికి సంబంధించి ఆ పనులను కూడా ప్రారంభించామన్నారు. గంటకు కోటి రూపాయలు చెల్లించి వాదించే సుప్రీంకోర్టు లాయర్లను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీసుకొస్తున్నారని తనకు ఎవరైనా పర్వాలేదని చంద్రబాబు నాయుడు చేసే పాపాల నుండి తప్పించుకునే ప్రసక్తి లేదన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ న్యాయవాది జగ్గారపు మల్లికార్జున, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరస సురేష్, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు గుగ్గిలపు హరీష్, కాకినాడ జిల్లా ఉపాధ్యక్షులు దడాల బాబ్జి, పిఎసి చైర్మన్ ఏనుగుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దొమ్మేటి వెంకట రెడ్డి విగ్రహా ఆవిష్కరణ..
## - పాల్గొన్న మంత్రి సుభాష్..



**కపిలేశ్వరపురం (మనసులో మాట ) మార్చి 22..** మండలం,నేలటూరు గ్రామంలో నిర్మించిన శెట్టి బలిజ జాతి పిత కీర్తి శేషులు దొమ్మేటి వెంకట రెడ్డి విగ్రహావిష్కరణ మంత్రి వాసంశెట్టి సుభాష్ ,ఎమ్ ఎల్ ఏ వేగుళ్ళ జోగేశ్వర రావు, రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి సంస్థ ఛైర్మెన్ వేగుళ్ళ లీలా కృష్ణ చేతులు మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి వాసంశెట్టి, ఎమ్ ఎల్ ఏ వేగుళ్ళ , వేగుళ్ళ లీలా కృష్ణ లు ప్రసంగిస్తూ... శెట్టిబలిజ సామాజిక వర్గీయుల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించిన దివంగత దొమ్మేటి వెంకట రెడ్డి శెట్టిబలిజ జాతిపిత గా గుర్తింపు పొందారని వక్తలు కొనియాడారు. శెట్టిబలిజ సామాజిక వర్గీయులు ఐక్యంగా ఉండాలి అనే ఉద్దేశ్యం తో కుల సంఘాలు ఏర్పాటు చేశారని ప్రశంసించారు. దొమ్మేటి వెంకట రెడ్డి ఆశయ సాధనకు కృషి చేసి, శెట్టిబలిజ జాతికి పునః రంకితం అవ్వాల్సిన ఆవశ్యకత శెట్టిబలిజ యువత పై ఉందని సూచించారు. ఈ నెల మార్చి 23వ తేదీన రాజమహేంద్రవరం లో నిర్వహించే దొమ్మేటి వెంకట రెడ్డి జయంతి వేడుకలు విజయంతం చెయ్యాలని రాష్ట్ర శెట్టి బలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తి బాబు శెట్టి బలిజ వర్గీయులు కు విజ్ఞప్తి చేశారు.విగ్రహ దాత మండపేట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లి గణేష్ ను ఈ వేదికపై సత్కరించారు.శెట్టిబలిజ యువత ఉత్సాహంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఏ ఎమ్ సి ఛైర్మెన్ చింతపల్లి రామ కృష్ణ, శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తి బాబు, డైరెక్టర్ గుడాల జయ బాబు , స్థానిక సర్పంచ్ కుక్కల వీరన్న,కొప్పిశెట్టి కిశోర్,పెంకె గంగాధర్, మారేడుబాక సర్పంచ్ మట్టపర్తి గోవిందు రాజు, మేడిశెట్టి దుర్గారావు, మేడిశెట్టి శ్రీనివాస్, కొప్పిశెట్టి వాసు, అధిక సంఖ్యలో శెట్టి బలిజ వర్గీయులు పాల్గొన్నారు.





# అర్తమూరు లో...
# ఉచిత హోమియో వైద్య శిబిరం...

**మండపేట (మనసులో మాట ) మార్చి 22..** మండపేట మండలం ఆర్తమూరు లో ఎస్.బి. ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. 193వ ఉచిత హోమియో శిబిరాన్ని ట్రస్ట్ చైర్మన్ సత్తి బుల్లి స్వామి రెడ్డి ప్రారంభించారు . ఈ శిబిరంలో హోమియో వైద్యులు డాక్టర్ పద్మావతి ఆధ్వర్యంలో బిపి, షుగరు పరీక్షలు నిర్వహించారు. దీర్ఘకాలిక వ్యాధులకు అన్ని రకాల వ్యాధులకు ఈ ట్రస్ట్ ద్వారా ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం డాక్టర్ అల్లు రామలింగయ్య హోమియో వైద్యశాల వైద్యులు డాక్టర్ కేజియా వైద్య బృందం అనపర్తి డాక్టర్ సుమ మాధురి వైద్య సేవలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కన్వీనర్ కొనాల కోదండరామరెడ్డి, సత్తి సత్యనారాయణ రెడ్డి, ట్రస్ట్ సభ్యులు ఉద్దగిరి ఆంజనేయులు, వెలగల శివారెడ్డి , ఓగిరెడ్డి రామారెడ్డి,చింత వెంకటకృష్ణా రెడ్డి, తాడి శ్రీనివాసరెడ్డి, జి వి బి ఎస్ ఎన్ మూర్తి, కేవీఎస్ఎన్ రాజు ,హేమలత ,నాగరత్నం పాల్గొన్నారు.

# బొత్స ను పరామర్శించిన తోట త్రిమూర్తులు



**మండపేట (మనసులో మాట ) మార్చి 22..** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రీజనల్ కోఆర్డినేటర్, మాజీ మంత్రి, ఏపీ శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ ను రాష్ట్ర సబ్ ఆర్డినేటర్ కమిటీ చైర్మన్ మండపేట నియోజకవర్గ వైసీపీ ఇన్ ఛార్జ్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పరామర్శించారు. బొత్స ఇటీవల అస్వస్థతకు గురై చికిత్స అనంతరం విజయనగరం ఆయన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ చైర్మన్, మండపేట నియోజకవర్గ ఇన్చార్జ్, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఆయన్ని ఆయన విజయనగరం లోని స్వగృహం మర్యాదపూర్వకంగా కలిశారు.ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైసిపి కి చెందిన సుమారు 30 మంది ఎమ్మెల్సీలు హాజరయ్యారు. బొత్స ప్రస్తుతం ఆరోగ్యం తో ఉన్నారని తెలిపారు.

# అన్నదాన కార్యక్రమానికి మంచినీళ్లు ప్యాకెట్లు అంత తీసిన హోం ఫౌండేషన్ ఇండియా




**రౌతులపూడి, (మనసులో మాట )మర్చి 22 :** రౌతులపూడి లో వేంచేసి ఉన్న నూకంబిక అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన భారీ అన్నదాన కార్యక్రమానికి ఓం ఫౌండేషన్ ఇండియా ఆధ్వర్యంలో మంచినీళ్ల ప్యాకెట్లు అందజేశారు. ఈ అన్నదాన కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా హోం ఫౌండేషన్ సభ్యులు సుర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ అన్నదాన కార్యక్రమం కి తమ వంతు సహాయంగా ఈ మంచినీటి ప్యాకెట్లు అందజేశామని సుర్ల శ్రీనివాస్ తెలిపారు. ఓం ఫౌండేషన్ ఇండియా సభ్యులు నూకంబిక అమ్మవారి గుడి కమిటీ సభ్యులు మరియు గ్రామ భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

# వేసవి చలివేంద్రం ఏర్పాటు...




**మండపేట (మనసులో మాట ) మార్చి 22..** వేసవి లో పాదచారులు,ప్రజలకు ఉపయోగంగా ఉంటుందనే ఉద్దేశ్యంతో మండపేట కు చెందిన కాళ్ళ సూర్య ప్రకాష్(బాబు) చలివేంద్రం ఏర్పాటు చేశారు. సూర్యుని తన ప్రతాపంతో మార్చిలోనే చూపిస్తున్నాడు. దీంతో ఈ చలివేంద్రాన్ని తన తల్లిదండ్రులు దివంగత మాజీ కౌన్సిలర్ కాళ్ల అప్పారావు,శ్యామల పేరిట ఏర్పాటు చేశారు. ఆంధ్రాబ్యాంకు వీదిలో ఆయన ఇంటి వద్ద ఏర్పాటు చేసిన వేసవి చలివేంద్రాన్ని లయన్స్ క్లబ్ సభ్యులు మరకడ వెంకట రమణ ప్రారంభించారు.వాహనదారులు ,బాటచారులకు మజ్జిగ,మంచినీరు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కోన సత్యనారాయణ, టిడిపి మాజీ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, లయన్స్ క్లబ్ సభ్యులు చెన్న రాంబాబు, కురసాల సత్యనారాయణ, గుండు తాతరాజు, వాదా ప్రసాదరావు లయన్స్ క్లబ్ అద్యక్షులు బొల్లంరెడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు.

## మేధావులు గొంతు విప్పకపోతే

# ప్రపంచం స్మశానమవుతుంది

### - యుద్ధంతో ప్రపంచమంతటా గడ్డు పరిస్థితులు - అప్పారి వెంకటస్వామి వర్ధంతి సభలో పలువురు వక్తలు

**ఏలేశ్వరం (మనసులో మాట) మార్చి 22..** సామ్రాజ్యకాంక్ష, వ్యాపారం, ముడిసరుకు, రాజ్య విస్తరణ జాత్యహంకారం తో జరుగుతున్న యుద్ధం ప్రపంచ దేశాలు అన్నిటికీ నష్టమేనని యుద్ధాన్ని తక్షణం నిలుపుదల చేయకపోతే ప్రపంచ సర్వనాశనం అయిపోతుందని ప్రముఖ రాజకీయ విశ్లేషకులు వి. రాంభూపాల్ పేర్కొన్నారు. యు.టి.ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు కామ్రేడ్ అప్పారి వెంకటస్వామి 26వ వర్ధంతి సందర్భంగా రాష్ట్రస్థాయి స్మారకోపన్యాయాస సదస్సు ఆదివారం కాకినాడ జిల్లా ఏలేశ్వరం లో జరిగింది. అంతకుముందు ఏలేశ్వరంలో యు.టి.ఎఫ్ ఆధ్వర్యంలో నిర్మాణం చేసిన కార్యాలయ కొత్త భవనాన్ని యు.టి.ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్. వెంకటేశ్వర్లు, కే. ఎస్.ఎస్. ప్రసాద్ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా యు.టి.ఎఫ్ కుటుంబ సంక్షేమ సభ్యులకు ఉచిత ఆరోగ్య పరీక్షల శిబిర వివిధ విభాగాలను ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తి, మాజీ ఎమ్మెల్సీలు కె. ఎస్. లక్ష్మణరావు ఇళ్ళ. వెంకటేశ్వరరావు ప్రారంభించారు. యు.టి.ఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించి ఉద్యమ గీతాలను ఆలపించారు. యుద్ధం నిలిపేయాలి ప్రపంచ శాంతిని కాపాడాలి అంటూ స్థానిక జంక్షన్ వరకు రెండు కిలోమీటర్ల మేర వందలాదిగా యు.టి.ఎఫ్ ఉపాధ్యాయ బృందం శాంతి ర్యాలీ నిర్వహించారు. సామ్రాజ్యవాదం నశించాలి, వ్యాపారకాంక్షా నశించాలి, ప్రపంచ శాంతి వర్ధిల్లాలి అంటూ వారు నినాదాలు పలికారు. అనంతరం యు.టి.ఎఫ్ వ్యవస్థాపకులు కామ్రేడ్ అప్పారి, వత్సవాయి సూర్యనారాయణ రాజు చిత్రపటాలకి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

యు.టి.ఎఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి యు.టి.ఎఫ్ సంరక్ష పథకాన్ని పోస్టల్ ఆవిష్కరించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. యు.టి.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. వెంకటేశ్వర్లు అధ్యక్షతన అమెరికా యుద్ధోన్మాదం-అంతర్జాతీయ పరిణామాలు అన్న విషయం మీద రాజకీయ విశ్లేషకులు రాంభూపాల్ మాట్లాడారు. 23 రోజుల కిందట మొదలైన యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో ఎవరు ముగిస్తారో




తెలియకుండా పోయిందన్నారు. ప్రస్తుత యుద్ధం చాలా విచిత్రంగా జరుగుతోందని యుద్ధాన్ని అమెరికా ఇజ్రాయిల్ కలిపి ఇరాన్ ఏక దాటిన దాడులు చేస్తూ ఇష్టం వచ్చినట్టుగా సామాన్య జనాన్ని సైతం చంపే స్తోందన్నారు. దాడులు చేస్తున్న అమెరికా యుద్ధం ఎంతో కాలం జరగదని ఒకవైపు చెప్తూ ఉంటే బాధిత దేశమైన ఇరాన్ మాత్రం తాముపెట్టిన షరతులు ఒప్పుకుంటేనే యుద్ధం ముగుస్తుంది అని చెప్పటం విచిత్రమైన పరిస్థితి అన్నారు. ఇరాన్ ఉన్మాద స్థితికి వెళితే అది ప్రపంచానికే చాలా ప్రమాదం అన్నారు. ఇప్పటికే ప్రపంచంలో ఆయిల్, గ్యాస్ కొరత ఏర్పడి నిత్యవసర వస్తువులు రేట్లు బాగా పెరిగిపోతున్నాయి అన్నారు. ఇది కనుక మూడో ప్రపంచ యుద్ధానికి దారి తీస్తే దేశాలన్నీ సర్వనాశనం అవుతాయని అయిన స్టీన్ పరోక్షంగా ఏనాడో చెప్పారన్నారు. ఇప్పటికైనా ప్రపంచ మేధావులు ఆయా దేశాల అధ్యక్షులు పెదవి విప్పి యుద్ధానికి వ్యతిరేకంగా స్పందించాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యు.టి.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే. ఎస్. ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య రోజురోజుకు తగ్గిపోతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఏడాదికి రెండు లక్షల చొప్పున విద్యార్థుల సంఖ్య తగ్గిపోతే ఈ ప్రభుత్వం వచ్చాక ఏడాదికి ఏకంగా మూడు లక్షల మంది విద్యార్థులు తగ్గిపోయారని ఆయన పేర్కొన్నారు. కరోనా ముందు ప్రభుత్వ పాఠశాలల్లో 46 లక్షల మంది విద్యార్థులు చదువుతూ ఉంటే అది కాస్త ప్రస్తుతం 31 లక్షల 50 వేల మందికి తగ్గిపోయిందన్నారు. అందుకోసం ప్రభుత్వ ఉపాధ్యాయులంతా పిల్లల్ని ప్రభుత్వ బడిలో చేర్పించేందుకు విస్తృతంగా ఎన్రోల్మెంట్ డ్రైవ్ చేయాలన్నారు. గత నెల ఒకటో తేదీ నుంచి యు.టి.ఎఫ్ రాష్ట్ర వ్యాప్తంగా గోడపత్రికలు, కరపత్రాల ద్వారా రాష్ట్రమంతటా ఎన్రోల్మెంట్ డ్రైవ్ చేస్తూ సదస్సులు నిర్వహిస్తోందన్నారు. ఈ మేరకు యు.టి.ఎఫ్ తీసుకున్న నిర్ణయాన్ని ఉపాధ్యాయులంతా ఆయా ఆవాస ప్రాంతాల్లో విద్యార్థులను చేర్చుకుంటూ విజయవంతం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక బకాయి విషయంలో ఉదాసీన వైఖరి అవలంబిస్తోందని ఏ.ఎస్.ఎస్ ఆవేదన వ్యక్తం చేశారు . ఇందుకోసం విజయవాడ, గుంటూరు జిల్లాలలో భారీ ఎత్తున రాష్ట్రస్థాయి ఉద్యమాలు చేసినా ప్రభుత్వం స్పందించట్లేదని ఆయన పేర్కొన్నారు . ఈనెల 24 నుంచి దశల వారీగా ఐదు దఫాలగా యు.టి.ఎఫ్ నియోజవర్గ స్థాయి నుంచి ఆందోళన కార్యక్రమాలను చేస్తోందన్నారు. ఈనెల 28 వ తేదిన పెద్ద ఎత్తున రాష్ట్రంలో ఉండే ఉపాధ్యాయులంతా తమ నిరసన కార్యక్రమంలో భాగంగా సచివాలయ గేట్లు తాకుతారని ఆయన ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉభయగోదావరి జిల్లాల పి.డి.ఎఫ్ ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తి మాట్లాడుతూ విలువైన విషయాలు చర్చించాల్సిన శాసనమండలిలో అధికార ప్రతిపక్ష సభ్యులు ఇద్దరూ తిరుపతి లడ్డూ పేరుతో సమయాన్ని వృధా చేశారన్నారు. ఒకానొక సందర్భంలో అధికార ప్రతిపక్ష శాసనమండలి సభ్యులు వాదులు ఆడుకుంటూ భౌతిక దాడులకు సిద్ధమయ్యారన్నారు. అలాంటిది అధికారపక్షం ఇచ్చిన లక్ష రూపాయల గిఫ్ట్ వోచర్ ప్రతిపక్షం మండలి సభ్యులు ఎంచక్కా తీసుకున్నారన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శాసన మండల సభ్యులకు విలువైన ఇళ్ల స్థలాలు ఇస్తే పిడిఎఫ్ ఎమ్మెల్సీలు నిరాకరించారని ఇప్పుడు తాను కూడా లక్ష రూపాయల చెక్కుని ప్రెస్ పాయింట్ దగ్గర తిరిగి ఇచ్చేసానన్నారు. మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ
అమెరికా టాక్స్ ల రూపంలో వివిధ దేశాల్ని ఇబ్బంది పెట్టడానికి కారణాలను వివరించారు. డాలర్ విలువ రోజురోజుకు తగ్గిపోతోందని, అమెరికాలో ఉత్పత్తులను తగ్గిపోయి దిగుమతులు పెరుగుతున్నాయని అమెరికా కూడా ఆర్థిక ఇబ్బందుల్లో పడిపోతోందని లక్ష్మణరావు వివరించారు. భారత్ అమెరికా ఎగుమతులకు టాక్సు కడుతోందని కానీ అమెరికా భారత దేశానికి చేసే ఎగుమతులకు ఎటువంటి టాక్సు కట్టడం లేదని ఇది చాలా అన్యాయం అని ఆయన పేర్కొన్నారు. ఇటీవల అమెరికాతో భారతదేశం జరుపుకున్న వాణిజ్య ఒప్పందాలు భవిష్యత్తులో ఇక్కడ రైతులకు తీవ్ర నష్టాలు చేకూరుస్తాయి అన్నారు. మరో మాజీ ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అప్పారి వెంకటస్వామి యు.టి.ఎఫ్ సంఘాన్ని ఏర్పాటు చేసి రాష్ట్రంలో విద్యారంగానికి, అలాగే ఉపాధ్యాయుల సంక్షేమానికి ఎనలేని కృషి చేశారన్నారు. అమెరికా విధానాలకు తలొగ్గి మోడీ పరిపాలన సాగిస్తున్నారన్నారు. కాకినాడ జిల్లా యు.టి.ఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిహెచ్ సూరిబాబు, కే .వి .వి నగేష్, రాష్ట్ర కార్యదర్శి తోటకూర చక్రవర్తి నేతృత్వంలో యు.టి.ఎఫ్ ఏలేశ్వరం శాఖ ప్రతినిధులు జట్ల సోమరాజు, కే రవి ఏ ఆది విష్ణు, ఎం రాంబాబు, ఎస్ రాజశేఖర్, వి .విశ్వనాథ్, ఎస్ .గణపతిరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు తోటకూర చక్రవర్తి పి. జయకర్, మోహన్ రావు, కిషోర్, మనోహర్, వివిధ జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, మండల బాధ్యులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అడ్డతీగలలో ఈదురు గాలి వడగళ్లు తో కూడిన భారీ వర్షం

**రంపచోడవరం మనసులో మాట మార్చి 21..** పోలవరం జిల్లా అడ్డతీగల మండలం అడ్డతీగల తో పాటు చుట్టుపక్కల గ్రామాలలో కూడా వడగలతో కూడిన భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం 12 గంటల నుండి వాతావరణం ఒక్కసారిగా చల్లబడి మబ్బులతో ఆకాశమంత మేఘావృతమై మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం వరకు ఎడతెరిపి లేకుండా భారీ ఈదురు గాలులతో వడగలతో వర్షం కుంభవృష్టిల కురిసింది. ఈ అకాల వర్షం వల్ల జీడి మామిడి మామిడి తోటలు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉంది రైతులు ఇప్పటివరకు జీడి మామిడి తోటలను చూసి మురిసిపోతున్న రైతు ఈ అకాల వర్షాలు రైతులకు కన్నీళ్లు పెట్టించే అవకాశం ఉంది. ఈ అకాల వర్షం వల్ల మామిడి పండ్లు పిందెలు , భారీగా రాలిపోయే అవకాశం ఉంది .



ఈ అకాల వర్షం వల్ల సాధారణ ప్రజలకు కొంత చల్లదనం ఇచ్చినప్పటికీ అప్పులు చేసి పెట్టుబడులు పెడుతున్న రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తుందని మాత్రము చెప్పవచ్చు. ఈ వర్షం వల్ల నాయుడు పాకలో ఏకలవ్య పాఠశాల వద్ద మరి చోట్ల చెట్లు కొమ్ములు విరిగిపడడంతో విద్యుత్ కూడా అంతలా ఏర్పడింది అని చెప్పొచ్చు విద్యుత్ సిబ్బంది మాత్రమే వర్షంలో తడుస్తూనే కరెంటు స్తంభాలపై పడిన కొమ్మలను తొలగిస్తూ వినియోగదారులకు ఇబ్బంది కలగకుండా కరెంటు సిబ్బంది అంతా సమిష్టిగా పనిచేసి విద్యుత్ వినియోగదారులకు ఇబ్బంది కలగకుండా చేశారు. ఏకలవ్య పాఠశాల నుండి అడ్డతీగల కళ్యాణ మండపం వరకు రోడ్డు తడిచి ముద్ద అవ్వడంతో జిగురు మట్టితో కూడిన రోడ్డు అవడంవల్ల ద్విచక్ర వాహనదారులు జారి కింద పడిపోతున్నారు . 516 ఈ రోడ్డు సంబందించిన కాంట్రాక్టర్లు రోడ్డు కోసం పట్టించుకోకపోతే చాలా ప్రమాదం జరిగే అవకాశం ఉందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# పిప్పళ్ల రాష్ట్రస్థాయి అవార్డు అందుకోవడం హర్షించదగ్గ విషయం

### - పిప్పళ్లను సత్కరించిన ఎమ్మెల్యే అంజిబాబు, మండలి ఛైర్మన్ మోషేన్ రాజు, చినబాబు

**భీమవరం, (మనసులో మాట) మార్చి 22 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక శాఖ ద్వారా ఉత్తమ సంగీత విధ్వంసు నిగా ఉగాది పురస్కార అవార్డును అందుకున్న డా పిప్పళ్ల ప్రసాద్ కు శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో భీమవరం శ్రీభీమేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం అభినందన సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజి బాబు) మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కార అవార్డును ప్రసాద్ అందుకోవడం హర్షించదగ్గ విషయమన్నారు. భజన సంకీర్తన అనగానే ప్రసాద్ గుర్తుకు వస్తారని, చిన్నతనం నుంచి సంగీతం పట్ల మక్కువతో ప్రసాద్ నేర్చుకున్నారని, తద్వారా దేశ విదేశాల్లో కూడా సంకీర్తనలు అందించారన్నారు. వారి సంకీర్తనలను గుర్తించి ఉగాది పురస్కారాన్ని అందించడం మన పట్టణానికి గర్వకారణమన్నా రు. ఆంధ్రప్రదేశ్ శాసన మండలి చైర్మన్ కోయ్యే మోషేన్ రాజు మాట్లాడుతూ ఎంత ఎదిగిన ఒదిగి ఉండాలనే సౌమ్యులు ప్రసాద్ అని, ఒక నిర్దిష్ట జీవితాన్ని




ప్రసాద్ గడుపుతున్నారన్నారు. ప్రసాద్ గత 4 దశాబ్దాలుగా సంగీత విద్వాంసులుగా అందరినీ మన్ననలను పొందుతూ అవార్డు సాధించడం అభినందనీయమన్నారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు కోటికలపూడి గోవిందరావు, కృష్ణ బలిజ కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు మాట్లాడుతూ ఆధ్యాత్మిక రంగంలో రానున్న రోజుల్లో మరెన్నో పదవులను అధిరోహించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పురస్కారాన్ని అందించడం గొప్ప విశేషమన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఈనెల 19వ తేదీన సంగీత విద్వాంసులు పిప్పళ్ల ప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కారాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అందుకున్నారని, అవార్డు అందుకోవడం మన భీమవరం పట్టణానికే గర్వకారణమని అన్నారు. అనంతరం ప్రసాద్ కు జ్ఞాపికతో సత్కరించారు. కార్యక్రమంలో భట్టిప్రోలు శ్రీనివాసరావు, నందమూరి రాజేష్, పాలకోడేటి కార్తీక్, గంగాధర్, కొండ్రు శ్రీనివాస్, పాపోలు ఏడుకొండలు, పిరమిడ్ రాష్ట్ర అధ్యక్షులు రుద్రరాజు పెద్ది వర్మ, షబీన బేగం, ఎండి సరోజినీ తదితరులు పాల్గొన్నారు..




## దుచ్చర్తి రోడ్డు సాధన కోసం ఈనెల 24న చలో ఎంపీడీవో ఆఫీస్ ముట్టడి

**రంపచోడవరం (మనసులో మాట )మార్చి 22..** పోలవరం జిల్లా అడ్డతీగల మండలం డి రామవరం సెంటర్ నుండి దుశ్చార్తి గ్రామం వరకు గల తారు రోడ్డు పనులను గత వైసిపి ప్రభుత్వం టైం లో మొదలుపెట్టి కంకరతో తొక్కించినప్పటికీ తారు వేయడానికి అప్పట్లో బిల్లులు అవ్వకపోవడంతో తెలంగాణ రాష్ట్రానికి చెందిన కాంట్రాక్టర్లు రోడ్డు పనులను నిలిపి వేయడంతో గత మూడు సంవత్సరాల నుండి రోడ్డంతాను కంకర లేచిపోవడంతో ద్విచక్రవాహనదారులు ఆటోలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోత రామారావు ఆధ్వర్యంలో నిలిపివేసిన తారు రోడ్డు పనులను వెంటనే చేపట్టాలని ఈనెల 24న మహా ధర్నా కార్యక్రమము ఎంపీడీవో ఆఫీస్ ముట్టడి కార్యక్రమము నిర్వహించడం జరుగుతుందని గిరిజన సంఘం అధ్యక్షులు లోతా రామారావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు

### జనసేన పార్టీ సభ్యత్వంతో

# కుటుంబానికి ధీమా

### - ముమ్మిడివరం నియోజకవర్గంలో 13 వేలు దాటిన సభ్యత్వాలు



**తాళ్లరేవు (మనసులో మాట) మార్చి 22:** జనసేన పార్టీ సభ్యత్వం తీసుకోవడం ద్వారా కుటుంబానికి సంపూర్ణ దేమో ఉంటుందని పార్టీ త్రిమెన్ కమిటీ సభ్యులు కల్వకొలను తాతాజీ, ఆకుల ప్రవీణ్ కుమార్, వాసంశెట్టి కుమార్ తెలిపారు. ఆదివారం పి. మల్లవరం గ్రామంలో పార్టీ సీనియర్ నాయకుడు వీ ఆర్ ఎన్ బి ప్రసాద్ స్వగృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందన్నారు. ఇప్పటివరకు ముమ్మిడివరం నియోజకవర్గం లో 13 వేలకు పైగా సభ్యత్వాలు నమోదు చేసినట్లు తెలిపారు. జనసేన పార్టీలో సభ్యత్వం తో పాటు భీమా సౌకర్యం కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు. కష్టం కలిగిన వారికి రూ. 50 వేల నుంచి రూ.5 లక్షల వరకు పరిహారం అందజేయడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు సుమారు 57 కోట్ల రూపాయల మేర ఇన్సూరెన్స్ రూపం లో అందజేయడం జరిగిందన్నారు. ఈనెల 27వ తేదీ వరకు సభ్యత్వ నమోదుకు అవకాశం ఉండడంతో నాయకులు కార్యకర్తలు ప్రత్యేక దృష్టి సారించి సభ్యత్వాలను పెంచాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామస్థాయిలో 500 సభ్యత్వాలకు పైగా చేసిన డాక్టర్ ప్రసాద్, పుణ్యమంతుల సత్తిబాబులను నాయకులు అభినందించి సత్కరించారు. జనసేన పార్టీ మండల అధ్యక్షుడు అత్తిలి బాబురావు, నాయకులు విల్ల వీర, ముత్యాల జయలక్ష్మి, పుణ్యమంతుల సూరిబాబు, సత్తిబాబు, పోతుల రాజు, రాయుడు గోవిందు, కర్నీడి నాని, గండి అనిల్, బోనం శ్రీనివాస్, నీల లోవరాజు, చక్రం రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

## బత్తిన రామస్వామిని పరామర్శించిన జ్యోతుల రామస్వామి



**గోకవరం (మనసులో మాట), మార్చి 22 :** గోకవరంమండలం రంపయర్రంపాలెం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యుడు దివంగత బత్తిన వీరాస్వామి కుమారుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బత్తిన రామస్వామి ఇటీవల అనారోగ్యానికి గురవడంతో జగ్గంపేట మాజీ శాసనసభ్యుడు, వైయస్సార్ సీపీ స్టీరింగ్ కమిటీ సభ్యుడు జ్యోతుల చంటిబాబు తండ్రి జ్యోతుల రామస్వామి రంపయర్రంపాలెం లోని బత్తిన రామస్వామి ఇంటికి వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ధైర్యం ఉండాలని, తాము అండగా ఉంటామని చెప్పారు. ఆయన వెంట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ సర్పంచ్ తొట్ట సత్యనారాయణ, ఉపసర్పంచ్ దాకారపు ధర్మ రాజు, హై స్కూల్ కమిటీ మాజీ చైర్మన్, మండలవ్యవసాయ సలహా కమిటీ మాజీ డైరెక్టర్ కసిరెడ్డి సతీష్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్తిబాబు, ప్రశాంత్ కుమార్, ఇమ్మానుయేల్, సురేష్, వెంకటేశ్వరరావు, రాజబాబు, సత్యనారాయణ, చిట్టిబాబు, కుమార్, రాంబాబు, వీరబాబు, సుబ్బారావు తదితరులు బత్తిన రామస్వామి ని పరామర్శించిన వారిలో ఉన్నారు.

## సూర్య పీఠం ట్రస్టుకు సిద్ధా రూ 10 వేలు విరాళం

**గోకవరం (మనసులో మాట), మార్చి 22 :** సూర్య పీఠం ట్రస్ట్ నిర్వహిస్తున్న అనేక ధార్మిక ఆధ్యాత్మిక సామాజిక కార్యక్రమాలకు తన వంతు సాయంగా దేవీపట్నం గ్రామానికి చెందిన సిద్ధా రామకృష్ణ రూ 10,000/- విరాళాన్ని సూర్య పీఠం ట్రస్టు ఫౌండర్ ట్రష్టి తోట సాయిబాబుకు అందజేశారు.



ఈ కార్యక్రమంలో నంగినీడి రాంబాబు, పిల్లంగోరు పాపారావు, కొరిపిల్లి అప్పలస్వామి, సుంకర ధర్మరాజు, దేవిశెట్టి చక్రరావు, దేవిశెట్టి వీరయ్యదొర తదితరులు పాల్గొన్నారు.



# కుల వివక్షతకు గురైన బాధితులను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పరామర్శించాలి

## జై భీమ్ రావ్ భారత్ పార్టీ అధ్యక్షులు జడ శ్రావణ్ కుమార్ డిమాండ్...

**కాకినాడ (మనసులో మాట) మార్చి 22..** ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలో అనేక కుల వివక్ష సంఘటనలు జరుగుతున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బాధితులును కలిసి మాట్లాడి వారికి ధైర్యం చెప్పాలని జై భీమ్ రావ్ భారత్ పార్టీ అధ్యక్షులు జడ శ్రావణ్ కుమార్ డిమాండ్ చేసారు. ఆదివారం కాకినాడ శ్రీనగర్ లోని పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారపూ మల్లిఖార్జున కార్యాలయం లో విలేకరులు సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ జన సేన పార్టీ కి చెందిన ఎమ్మెల్యే నియోజక వర్గంలో కుల వివక్ష జరిగిన అధికారులు, పాలక పక్షంలో ఉన్న ఉప ముఖ్యమంత్రి బాధితులను పరామర్శ చేయక పోవడం సిగ్గు చేటని ఆగ్రహం వెలిబుచారు. సంఘటన తెలిసిన 24 గంటలు లోగా బాధితులను జిల్లా అధికారులు కలవాలని, అదేవిదం గా డి ఎస్పీ స్థాయి అధికారితో విచారణ చేయాలని చట్టం చెబుతుందని గుర్తు చేసారు. కానీ అటువంటి పరిస్థితి అక్కడ లేదని, ఈ విషయం లో అవసరం అయితే న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సి వస్తుందని అన్నారు. పవన్ కళ్యాణ్ తన రెండున్నర ఏళ్ల పాలనలో సంవత్సరం పాటు సినిమాలకే అధిక సమయం కేటాయించారని ఆరోపించారు. గన్నవరం విమానాశ్రయానికి తాను ఎప్పుడూ వెళ్లిన అక్కడ ప్రత్యేక విమానం ఉండేదని, ఇది ఎవరి కోసం అని అక్కడ ఉన్న సిబ్బందిని తాను ప్రశ్నించగా డిప్యూటీ సిఎం కోసమని వారు చెప్పారని తెలిపారు. రాష్ట్రానికి మంత్రి అయినంత మాత్రాన ప్రత్యేక విమానం లో వెళ్లాలా అని ప్రశ్నించారు ఎక్కడయినా నాలుగు పిల్లర్లు ఉంటాయని,

కానీ రాష్ట్రం లో మూడు పిల్లర్లు మాత్రమే ఉన్నాయని సీ ఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ లును ఉద్దేశించి వ్యంగం గా అన్నారు. లోకేష్ సీ ఎం అయితే తెలుగు దేశానికి అదే ఆఖరి ప్రభుత్వం అవుతుందని చెప్పారు. సీ ఎం చంద్రబాబు కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి నిపుణులైన న్యాయ కోవిదులు సహాయం తో కేసులు కొట్టివేంచుకుంటున్నారని, ఆయన ఎటువంటి తప్పు చేయక పోతే కేసులు ట్రైల్ కు వచ్చేంత వరకు ఎందుకు ఎదురు చూడటం లేదని ప్రశ్నించారు. ఎస్ సీ, ఎస్టీ లు కూడా ప్రభుత్వానికి పన్నులు కడుతున్నారని,అటువంటప్పుడు , రోడ్ల పై వారు ఎందుకు వెళ్ళ కూడదని అన్నారు. జన సేన కు చెందిన ఓ ఎమ్మెల్యే మహిళ ను వేధిస్తే సరయిన చర్యలు తీసుకో లేదని, ఆ మహిళ ను వేరే కేసు లో ఇరికించారని చెప్పారు. డిప్యూటీ సీ ఎం పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజక వర్గంలో రెండు కుల వివక్ష సంఘటనలు జరగడం సిగ్గు చేటని , ఆ సమయంలో పోలీస్ లు చర్యలు తీసుకుని ఉంటే , తిరిగి అటువంటి సంఘటనలు పునరావృతం అయ్యేవి కాదని అభిప్రాయపడ్డారు. కొత్తపల్లి మండలానికి సంబంధించి ఇప్పటికే హైకోర్టు లో కేసు నడుస్తుందని అన్నారు. బాధితులు తరుపున ఒక్కరు ఉన్నా, తను కేసులు వాదిస్తానని స్పష్టం చేశారు. ఈ సమావేశం లో మల్లిఖార్జున , ఏనుగు పల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మాధాపురంలో పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్

## - 38 వాహనాల తనిఖీ, రెండు సీజ్..





**పిఠాపురం, (మనసులో మాట) మార్చి 22:** జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఆదివారం తెల్లవారుజామున పిఠాపురం టౌన్ పోలీసులు మాధాపురం గ్రామంలో 'కార్డన్ అండ్ సెర్చ్' ఆపరేషన్ నిర్వహించారు. పిఠాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో ఎస్ఐలు, క్యూ టీం, సిబ్బంది ఈ ఆకస్మిక తనిఖీల్లో పాల్గొన్నారు.
ఈ ఆపరేషన్‌లో భాగంగా గ్రామంలోని అనుమానాస్పద ప్రాంతాలను తనిఖీ చేయడంతో పాటు, కొత్తగా వచ్చిన వ్యక్తులను విచారించారు. మొత్తం 38 వాహనాలను తనిఖీ చేయగా, నిబంధనలు ఉల్లంఘించిన రెండు వాహనాలను సీజ్ చేశారు.
అనంతరం గ్రామస్తులతో నిర్వహించిన అవగాహన సదస్సులో సిఐ శ్రీనివాసు మాట్లాడుతూ.. ఇల్లు అద్దెకు ఇచ్చేటప్పుడు అద్దెదారుల ఆధార్ కార్డులు, పూర్తి వివరాలు సేకరించాలని సూచించారు. గ్రామంలో అసాంఘిక కార్యకలాపాలు లేదా కొత్త వ్యక్తుల కదలికలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్సైలు మణికుమార్, జాన్ బాషా,రామకృష్ణ , వెంకటేష్ సిబ్బంది పాల్గొన్నారు

# నీటిని వృథా చేస్తే భావి తరాలకు కన్నీళ్లే...

## - ప్రపంచ జల దినోత్సవంలో హోప్ సొసైటీ హెచ్చరిక



**పిఠాపురం,( మనసులో మాట) మార్చి 22:** "నీరు లేనిదే జీవం లేదు.. జీవరాశికి మనుగడ లేదు. నేడు మనం నీటిని వృథా చేస్తే, రేపటి తరాలు నీటిని కేవలం కన్నీళ్లలోనే చూడాల్సి వస్తుంది" అని హోప్ రూరల్ రెస్పాన్సిబుల్ సొసైటీ అధ్యక్షులు నల్లమిల్లి జోజిబాబు ఆవేదన వ్యక్తం చేశారు. మార్చి 22 ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా పిఠాపురంలోని సూర్యరాయ గ్రంథాలయ ప్రాంగణంలో సంస్థ ఆధ్వర్యంలో నీటి పొదుపుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జోజిబాబు మాట్లాడుతూ, భూమిపై 71 శాతం నీరు ఉన్నప్పటికీ, నేటికీ ప్రపంచవ్యాప్తంగా 50 కోట్ల మందికి పైగా ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందడం లేదని గుర్తుచేశారు. 2021లో స్థాపించిన తమ సంస్థ గత ఆరేళ్లుగా పర్యావరణ పరిరక్షణపై నిరంతరం పోరాడుతోందని తెలిపారు. "ఆవిరవుతోంది జలం - ఉద్యమించాలి మనం" అనే నినాదంతో ప్లకార్డులు ప్రదర్శించి, ఆటో మైక్ ద్వారా పట్టణంలో విస్తృత ప్రచారం చేపట్టారు.
ఈ కార్యక్రమంలో 'మన ఊరు మన బాధ్యత' స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు కొండేపూడి శంకర్రావు, అల్లవరపు నగేష్‌తో పాటు నల్లమిల్లి పవన్ కుమార్, రౌతు ప్రసన్న కుమార్, పడాల కరుణామూర్తి తదితరులు పాల్గొని నీటి పొదుపు ప్రతి ఒక్కరి బాధ్యతని చాటిచెప్పారు.

# రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ వంద సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా శతాబ్ది ఉత్సవాలు



**రంపచోడవరం మనసులో మాట మార్చి 21..** పోలవరం జిల్లా అడ్డతీగల మండలం అడ్డతీగల లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ వంద సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా శతాబ్ది ఉత్సవాలను సంఘం నిర్వహించింది దీనిలో ఉగాది ఉత్సవాన్ని నిర్వహించడం జరిగింది. . ఉగాది రోజున డాక్టర్ కేశవ బలిరాం హెడ్గేవర్ జన్మించిన సందర్భంగా వేడుకలు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా అడ్డతీగల ఖండ అయినా నాలుగు మండలాల అడ్డతీగల ,గంగవరం, వై.రామవరం రాజవొమ్మంగి నుంచి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య వక్త చవ్వాకులవంశీ మాట్లాడుతూ దేశం కోసం ఐక్యంగా ఉండాలని ప్రతి కార్యకర్త ఒక సైనికుడిగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా పర్యావరణం కాపాడాలని ఆయన ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు భారతమాత గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఎస్ .భవన్ నారాయణ వేణుశీ వెంకటరత్నం. బి. కృష్ణారెడ్డి, కృష్ణ.. సి హెచ్ విశ్వనాథం మండల కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా గోల్డెన్ గ్రూప్ మూడవ వార్షికోత్సవం



**తాళ్లరేవు (మనసులో మాట) మార్చి 22:** మండల కేంద్రమైన తాళ్లరేవులో ఉన్న శ్రీమతి నామన వెంకాయ్యమ్మ జిల్లా పరిషత్ హైస్కూల్లో ఆదివారం గోల్డెన్ గ్రూపు మూడవ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. 1985-86 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు గోల్డెన్ గ్రూపుగా ఏర్పడి అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పూర్వ విద్యార్థులందరూ కలిసి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం ఆటపాటలతో ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా గ్రూపు ప్రతినిధులు రోళ్ల చక్రవర్తి, దంగేటి రాంబాబు, దుప్పి సత్యనారాయణ, జాన్ విక్టర్, ఎలిపే దేవేశ్వర స్వామి, టేకుమూడి త్రిమూర్తులు తదితరులు మాట్లాడుతూ తాము చదువుకున్న పాఠశాలలో రూ.4 లక్షలు వెచ్చించి ముఖద్వారము, విద్యార్థుల కోసం సైకిల్ స్టాండ్, ఒక భవనానికి ఐరన్ గ్రిల్స్ ఏర్పాటు చేశామన్నారు. స్కూల్ కి ఏ అవసరమైన ఆదుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ స్కూల్ స్థాపించినప్పటినుంచి ఉన్న విద్యార్థులందరితో మెగా సమ్మేళనం చేయాలని తీర్మానించినట్లు తెలిపారు. ప్రతీ బ్యాచ్ తరపున నలుగురిని ఎంపిక చేసి వారి ద్వారా అందరినీ సమీకరించి మెగా సమ్మేళనం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాబోయే కార్తీక మాసంలో హైస్కూల్ ప్రాంగణంలో కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. స్థలదాతలను కూడా ఆహ్వానించి ఘనంగా సత్కరించనున్నట్లు తెలిపారు.

# బలుసులమ్మ జాతర మహోత్సవంలో ఎమ్మెల్యే రాధాకృష్ణ



**తణుకు (మనసులో మాట) మార్చి 22..** తాడేపల్లిగూడెం పట్టణంలో వేంచేసిన బలుసులమ్మ అమ్మవారి జాతర మహోత్సవంలో తణుకు ఎమ్మెల్యే ఆరుమిల్లి రాధాకృష్ణ ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పది రోజులుగా అంగరంగ వైభవంగా జరుగుతున్న ఈ జాతర మహోత్సవంలో తాను కూడా పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. జాతర మహోత్సవాన్ని విజయవంతం చేసిన స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, టిడిపి ఇన్చార్జి వలవల బాబ్జి, కూటమి నాయకులు, ధర్మకర్తల మండలి సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో అమలు జరుగుతోందని చెప్పారు. రాష్ట్ర ప్రజలకు బలుసులమ్మ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యంతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాధాకృష్ణ వెంట తణుకు,అత్తిలి ఏఎంసీ చైర్మన్లు కొండేటి శివ, దాసం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# అమ్మవారి జాతర లో... నారీమణులకు కంబాల చీరలు పంపిణీ

**గోకవరం (మనసులో మాట), మార్చి 22 :** మండల కేంద్రం గోకవరంలో గ్రామ దేవత మాతృశ్రీ గుబ్బాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు సందర్భంగా విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షుడు, బీజేపీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు శనివారం రాత్రి మహిళా మూర్తులకు 600 పట్టు చీరలు పంపిణీ చేశారు. తొలిత ఆయన దేవిచౌక్ శ్రీ కనక దుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం మాతృశ్రీ గుబ్బాలమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. గుబ్బాలమ్మ ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికి, సత్కరించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, కూటమి నాయకులు, కమిటీ సభ్యులు, మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.

# రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిలో అసాంఘిక కార్యకలాపాలు తాండవం చేస్తున్నాయి ..

## - పెండ్యాల కామరాజు



**రాజమహేంద్రవరం (మనసులో మాట) మార్చి 22..** ప్రభుత్వ ఆసుపత్రి పై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టి వారాంతపు సమావేశంలో అర్పిసి సీనియర్ సెక్యులర్ పెండ్యాల కామరాజు కోరారు .
ఈ మధ్య రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం మానేసి క్యాబరా డ్యాన్స్ లకు వేదికగా మార్చేసారని , వ్యాంప్ వ్యాష దారణిలో నృత్య ప్రదర్శనలు చేసిన వారిపైనే చర్యలు చేపట్టారు సరే , ప్రేక్షకులు మాదిరి వీక్షిస్తున్న తోటి సిబ్బందిని ఈ తరహా నృత్య ప్రదర్శనలను ఆసుపత్రిలో ప్రోత్సహిస్తున్న వారిపైన చర్యలు ఏవి . వీరి అశ్లిల నృత్యాలు వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా రెండు తెలుగు రాష్ట్రాల్లో రచ్చ రచ్చ జరిగి రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రి మొత్తం ప్రతిష్ట సర్వ నాశనం అయ్యిందన్నారు . రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిలో భహిర్గతం కానటువంటి ఎన్నెన్నో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్టు ఎన్నెన్నో పుకార్లు షికార్లు చేస్తున్నాయన్నారు . ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ మధ్య క్యాబరా డ్యాన్స్ లుతో అశ్లిల నృత్యాలు చేసిన వారిని , ఆ క్యాబరా డ్యాన్స్ ల్లో పాల్గొన్న వారిని పూర్తిగా విధుల నుండి భహిష్కరించి ఆ స్థానంలో భాద్యతతో విధులు నిర్వహించే కొత్త వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు ..
రాజమండ్రి సుందరి కరణ పేరుతో జరిపిన అభివృద్ధి మొత్తం చీకటి వేళ భయభ్రాంతులకు గురించేస్తుందన్నారు . స్థానిక ఇన్కమ్ ట్యాక్స్ భవన్ వద్ద స్వాతంత్ర్య సమర యోధులుగా చూపిస్తున్న విగ్రహాలలో స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తి కనపడక పోగా ఆ కూడలి నుండి రాత్రి వేళ వెళుతున్న వాహన దారులు , పిల్లలు కారు నలుపులో వున్న ఆ విగ్రహాలను కొరివిదెయ్యాలు అంటు చమత్కారం చేస్తున్నారు .
ఆ విగ్రహాలు ఒక ప్రణాళికగా కాకుండా ఇష్టానుసారం స్థాపించి ఆ ప్రాంతాన్ని ఇరుకుగా చేసేసారన్నారు . నిత్యం ఆ ప్రాంతం ట్రాఫిక్ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు . కంబాల చెరువు పార్క్ ఎదురుగా నెలకొల్పిన స్వాతంత్ర్య పోరాట ఉద్యమ వీరులుగా పేర్కొంటు సీతారామరాజు వంటి ఎందరో యోధుల రూపంలో నెలకొల్పిన విగ్రహల్లో ఉద్యమ పోరాట స్ఫూర్తి కనపడక పోగా బందిపోట్ల సైన్యాన్ని పోలిన విధంగా చిత్తశుద్ధి లేని కార్యాచరణతో చేతులు దులుపుకున్నారు . దండి మార్చ్ విగ్రహాలు అని శంకుస్థాపనలు జరిపించిన యంత్రాంగానికి ఆ యోధుల చరిత్రను సమాజానికి తెలియచేయాలనే ఆశక్తి కనపరచక పోవటం బాదాకరం . వారి చరిత్రను , ఆ యోధుల సాహసాలను , వారి దేశ భక్తిని , వారి త్యాగాలను తెలియ పరిచే సమాచారం అక్కడ స్థానికంగా కనీసం అదుబాటులో లేకుండా తొందరపాటు చర్యలతో కోట్ల ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసారన్నారు.
అధికారులు - పాలకులకు సొంత తాపత్రయాలపైన , సొంత రాజకీయ ప్రయోజనాల పైన వున్న ద్యాశ రాజమండ్రి అభివృద్ధి పై లేదన్నారు . 2027 - రాజమండ్రి పుష్కరాలకు కోట్ల మంది భక్తులు రాజమండ్రి వస్తున్నట్టుగా అంచనాలు వున్నాయి .
ఆ సందర్భంగా దండిమార్చ్ పేరుతో నెల కొల్పిన విగ్రహాల లోపాలను సరిచేసి రాజమండ్రి ప్రతిష్టను కాపాడాలని , వారి పోరాట స్ఫూర్తి తెలియచేసే సమాచారంతో పాటుగా విగ్రహల్లో వేరొచితం కనపడే విధంగా మార్పులు చేయాలన్నారు . రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిలో క్యాబరే డ్యాన్సులు వేసిన వారిని, వీక్షించిన వారిని విధుల నుండి తొలగించి సేవా దృక్పధం గల కొత్తవారిని ఆ స్థానంలో నియమించాలని , రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలను మెరుగుపరిచే విధంగా గౌరవ కలెక్టర్ వర్యులు సంస్కరణలకు శ్రీకారం చుట్టాలని అర్పిసి సీనియర్ సెక్యులర్ పెండ్యాల కామరాజు ప్రభుత్వాన్ని కోరారు .
ఈ సభకు మరో సీనియర్ సెక్యులర్ మెడిచర్ల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు .
ఈ సమావేశంలో అర్పిసి సీనియర్ సెక్యులర్స్ సర్వశ్రీ డి వి రమణమూర్తి , సిమ్మా దుర్గారావు , దుడ్డే సురేష్ , వర్ధనపు శరత్ కుమార్ , ఎండి. హుస్సేన్, దుడ్డే త్రినాద్ , గుడ్ల సాయి దుర్గా ప్రసాద్, వాడపల్లి జ్యోతిష్ , బసా సోనియా , కందివలస రమణ , బత్తెన శివన్నారాయణ, సుంకర వెంకట భాస్కర రంగారావు , మేకల కిరణ్ కళ్యాణ్, చల్లా సాంబశివరావు, కాకర ప్రసాద్ , చల్లా అఖిల్ , నాగూరి దుర్గ, నాగురి బాబీ, మాసా ప్రవీణ్ , మాసా ప్రమీల , లంక వీర వెంకట సత్యనారాయణ , పందిరి మహేష్, మాసా అప్పాయమ్మ.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప
ఆదివారం 23 మార్చి 2026 పేజీ : 23

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం
- గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన
- ఏప్రిల్ 2తో ముగియనున్న సర్పంచ్‌ల పదవీకాలం

## పల్లెల్లో




# ప్రత్యేక పాలన

**బాలాయపల్లి, మనసులో మాట, మార్చి 22:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల్లో త్వరలో ప్రత్యేక అధికారుల పాలన అమల్లోకి రానుంది. గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రత్యేక అధికారుల నియామక బాధ్యతను జిల్లా కలెక్టర్లకు అప్పగి స్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రంలోని మెజారి టీ గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, వార్డు సభ్యుల పదవీ కాలం ఏప్రిల్ 2తో ముగియనున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

**ఏప్రిల్ 2 నుండి ప్రత్యేక పాలన :-**

సర్పంచ్‌లు, వార్డు సభ్యుల పదవీకాలం ఏప్రిల్ 2కి పూర్తి అవుతుంది అయిన మరుసటి రోజు నుంచి గ్రామ పంచా యతీల్లో ప్రత్యేక అధికారుల పాలన అమల్లోకి రానుంది. గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారి, పర్సన్-ఇన్-ఛార్జ్ లేదా పర్సన్-ఇన్-ఛార్జ్ కమిటీని నియమించేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. అవసరాన్ని బట్టి ఒక గ్రామ పంచాయతీకి ఒక ప్రత్యేక అధికారిని లేదా పలు గ్రామ పంచాయతీలకు కలిపి ఒక అధికారిని నియమించే అధి కారం జిల్లా కలెక్టర్లకు ఇవ్వబడింది.

**సర్పంచ్‌లు, వార్డు సభ్యులు బాధ్యతలు స్వీకరించే వరకు :-**

ప్రత్యేక అధికారులు పదవులకు తహశీల్దార్, ఎంపీడీవో, ఎంఈవో, డిప్యూటీ ఎంపీడీవో లేదా అంతకంటే ఉన్నత హోదా కలిగిన అధికారులను నియమించాలని ప్రభుత్వం సూచించింది. గ్రామ పంచాయతీకి సంబంధించిన అధికా రాలను వినియోగిస్తూ విధులు నిర్వహించేందుకు వీలుగా ఈ ప్రత్యేక అధికారులను నియమించనున్నారు. గ్రామ పంచాయతీలకు కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లు, వార్డు సభ్యు లు బాధ్యతలు స్వీకరించే వరకు ఈ ప్రత్యేక అధికారుల పాలన కొనసాగనుంది. ఈ నిర్ణయానికి సంబంధించిన నోటిఫికేషన్‌ను పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్ అధికారికంగా జారీ చేశారు.

**ప్రత్యేకాధికారులు విధులు :-**

పంచాయతీల్లో తాగునీటి సరఫరా, పారిశుధ్యం, వీధిదీ పాలు వంటి రోజువారీ సేవలు, పన్నులు, నిధుల వినియోగంపై ఈ అధికారులు దృష్టి పెడతారు.ఇప్పటికే మార్చి 18 నుండి రాష్ట్రంలోని 86 పట్టణ స్థానిక సంస్థల్లో (11 కార్పొరేషన్లు, 75 మున్సిపాలిటీలు) ప్రత్యేక అధికా రుల పాలన ప్రారంభమైంది.గ్రామాల్లో ఏమైన సమస్యలు ఉంటే ఏప్రిల్ 2 నుండి ఆయా పంచాయతీ లకు సంబందించిన ప్రత్యేక అధికారులు చూసుకోవాల్సి ఉంది.

---



తిరుమల భక్తులకు త్వరితగతిన శ్రీవారి దర్శన భాగ్యం కలిగేందుకు, రద్దీ నియంత్రణ కోసం

## ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రం

సందర్శించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

భక్తులకు వేగంగా శ్రీవారి దర్శనం జరిగేలా ఈ కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని సమర్థంగా నిర్వహించాలని సూచించిన సీఎం

**తిరుమల, మర్చి 22(మనసులో మాట):** ప్రపంచంలోనే ఎక్కువ మంది భక్తులు దర్శించే పుణ్య క్షేత్రం కావడంతో జనసాంద్రత, దర్శనసమయాలను సమర్థంగా నిర్వహించేలా కమాండ్ కంట్రోల్ కేంద్రం ఏర్పాటు.

ఎఐ ఆధారిత ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (×జజజ) ద్వారా జనసాంద్రత, దర్శనం కొసం వేచి ఉండే సమయం, వాహన చలనం, వసతి, సీసీటీవీ వాతావరణం, వైద్య అత్యవసరాలు అన్నీ ఒకే ప్లాట్‌ఫారం ద్వారా రియల్ టైమ్‌లో పర్యవేక్షణ.

ఎఐ ఆధారిత విశ్లేషణ ద్వారా రద్దీ పెరిగే పరిస్థితులను ముందే అంచనా వేసి క్యూ మేనేజ్మెంట్ సమర్థంగా నిర్వహించేందుకు ఆస్కారం.

ఐటీ శాఖ మంత్రి లోకేష్ చొరవతో టీటీడీలో కమాండ్ కంట్రోల్ కేంద్రం ఏర్పాటు.

ఆంధ్రప్రదేశ్‌తో పాటు దేశంలోని ఇతర ప్రముఖ ఆలయాలకు కూడా స్ఫూర్తిగా నిలుస్తున్న ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రం.

---

# భాషా సంస్కృతుల రక్షణకు కృషి చేద్దాం

- జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు గురవారెడ్డి



**పలమనేరు మార్చి 22( మనసులో మాట):** తెలుగు భాష, సంస్కృతుల పరిరక్షణకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు గురవారెడ్డి అన్నారు. ఆదివారం తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో కళామందిరంలో జరిగిన ఉగాది పురస్కారాల ప్రదాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ... నేటి పిల్లలకు మన సంస్కృతి గొప్పతనాన్ని గురించి తెలియజేప్పాలన్నారు. మరో ముఖ్య అతిథి ఆచార్య గార్లపాటి దామోదర్ నాయుడు మాట్లాడుతూ.... అపారమైన తెలుగు సాహితీ సంపదను కాపాడుకోవాలన్నారు. సాహిత్యాన్ని చదవగలిగినప్పుడే సాహిత్యం మన గలుగుతుందన్నారు. మాతృభాషలో చదువు కున్నవారే సామాజిక దృక్పథం కలిగి ఉంటారన్నారు. తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి. తులసినాథం నాయుడు పుష్ప లక్ష్మీకాంత్ వెంకటేశయ్య (బెంగళూరు) ఎం వెంకటేశు, కే. యం.రామచంద్రయ్య,ఏ.వి. సీతారామయ్య (హోసూరు) కూరపాటి రమేష్ (ఢిల్లీ) ఈశ్వరనాథ్,రాఘవేంద్రరావు,బి మోహన్, కేజీఎఫ్ )డాక్టర్ మన్నవ గంగాధర ప్రసాద్, రెడ్డి పల్లి షాజహాన్ (తిరుపతి ) డాక్టర్ అనీప్ బాషా, త్యాగరాజులు నాయుడు (చిత్తూరు)పేట యుగంధర్ (వెదురుకుప్పం) కె. మహేశ్వరి, కె.ఎం. పొన్నుడి, షణ్ముఖతేజ (పలమనేరు) లకు ఉగాది పురస్కారాలు అందించి ఘనంగా సత్కరించారు. పరాభవ నామ ఉగాదిని పురస్కరించుకుని జిల్లా స్థాయిలో నిర్వహించిన పలు పోటీలలో ప్రతిభ కనబరిచిన 60 మంది విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో పలమనేరు బాలాజీ, పైనేని మురళి, చంద్రశేఖరయ్య, నరేంద్రబాబు, ప్రసాద్, రేణుక,రమ్య, బ్రహ్మానందం, సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

---

జగనన్నను సీఎం చేయడమే

# లక్ష్యంగా పనిచేస్తాం

- మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి



**పెనుమూరు, మర్చి 22(మనసులో మాట):** 2029 ఎన్నికలలో జగనన్నను ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా మైనారిటీ నేతలు అందరూ ఒక్కటై పనిచేస్తామని జిల్లా పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఆమీన్ అన్నారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గంలోని పెనుమూరు మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నేతలు ఆదివారం రాష్ట్ర మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామిని పుత్తూరులోని వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనారిటీ నేతలకు డిప్యూటీ సీఎం పదవి ఇచ్చినది రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ఒక్కడేనని, మైనారిటీలకు రాష్ట్రంలో అగ్ర పీఠం వేసి అన్ని రకాలగా ఆదుకోవడంలో జగనన్నది కీలక పాత్ర అని అన్నారు. రాష్ట్రంలోని మైనారిటీ సంఘాల నేతలు అందరూ ఏకతాటిపై నిలిచి 2029 ఎన్నికలలో జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. అనంతరం రాష్ట్ర మాజీ డిప్యూటీ సీఎం నారాయణ రంజాన్ శుభాకాంక్షలు తెలిపి , గజమాలతో సాలవతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అమీన్ ,ఉమర్ అలీ ,షబ్బీర్ ,అమృత్, ఇమ్రాన్ , ముహక్తీయర్, షయూబ్ , జునైద్ , నవాబ్, జాఫర్ , కౌసర్ మైనారిటీ నేతలు పాల్గొన్నారు.

---



# అర్హులైన పేదలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలి

- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సి.హెచ్. ప్రభాకర్

**నెల్లూరు ప్రతినిధి, మనసులో మాట, మార్చి 22:** అర్హులైన పేదలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ పేర్కొన్నారు. ఆదివారం గూడూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఈనెల 24 న జరిగే ధర్నా ను జయప్రదం చేయాలని గోడ పత్రికలు ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదలకు ఇళ్ళ స్థలాలు ఇస్తామన్న హామీని నిలబెట్టుకోవాలన్నారు. పేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలాన్ని కేటాయించాలన్నారు. ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు రూపాయలు ఇవ్వాలన్నారు. టిడ్కో ఇల్లు లబ్ధిదారులకు స్వాధీనం చేయాలన్నారు. అదే విధంగా బాడుగ ఇళ్లలో ఉండే పేదవారికి ఇంటి అద్దె ప్రభుత్వమే చెల్లించాలన్నారు. భూమి లేని పేదలకు సాగు భూమిని పంపిణీ చేయాలన్నారు. జి.వో.నెంబర్ 23నీ సడలించాలన్నారు. రాష్ట్రంలో నానాటికి భూ మాఫియా పెరిగిపోతుందన్నారూ. అర్హులైన వారికి రేషన్ కార్డులు , పెన్షన్ లను ఇవ్వాలన్నారు. పట్టణాల్లో , గ్రామాల్లో నీ దళిత వాడల్లో శ్మశాన వాటికలు ఏర్పాటు చేయాలన్నారు. ఈనెల 24 న గూడూరు పట్టణం లోనీ సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని నియోజకవర్గంలోని ప్రజలు పాల్గొన్నాలని పిలుపునిచ్చారు. పేదల పక్షాన సీపీఐ నిరంతరం పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ సహాయక కార్యదర్శి జమాలుల్లా, సీపీఐ పట్టణ కన్వీనర్ సునీల్ , బి. కె. ఎం. యు నియోజకవర్గ కార్యదర్శి శ్రీనివాసమూర్తి, వెంకటేష్ , భార్గవ్ , తదితరులు పాల్గొన్నారు.

---

పలమనేరులో గ్రంథాలయ చైర్మన్

# ఆకస్మిక తనిఖీ



**పలమనేరు మార్చి 22( మనసులో మాట):** చిత్తూరు ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డివారి గురువారెడ్డి ఆదివారం పలమనేరు గ్రంథాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ....రాబోయేటువంటి పోటీ పరీక్షలకు సంబంధించి పోటీ పరీక్షల పుస్తకాలు గ్రంథాలయంలో ఉన్నాయని వాటిని నిరుద్యోగులు ఉపయోగించుకొని వివిధ ప్రభుత్వ రంగాలలో స్థిరపడాలని తెలపడం జరిగిందన్నారు. ప్రతి విద్యార్థి పాఠ్యపుస్తకాలను కాకుండా విజ్ఞానాన్ని ఇచ్చే పుస్తకాలను కూడా చదవాలని ,అవి గ్రంథాలయాల్లో మాత్రమే లభిస్తాయని విద్యార్థులకు పిలుపునిచ్చారు. విద్యార్థులు నిరుద్యోగులు గ్రంథాలయాలలో పుస్తకాలను చదివి నేర్చుకుని ఉద్యోగాలు సంపాదించవచ్చునన్నారు. అనంతరం గ్రంథాలయంలో ఉన్న రికార్డ్ బుక్కులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి హేమంత్ కుమార్ పాల్గొన్నారు.

---

# ఎమ్మెల్యే అమరనాథ రెడ్డికి త్రైత సిద్ధాంత తెలుగు యుగాది క్యాలెండర్ సమర్పణ



**పలమనేరు మార్చ్ 22 (మనసులో మాట):** పలమనేరు ఎమ్మెల్యే ఎన్. అమరనాథ రెడ్డి గారికి త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ పరాభవ నామ సంవత్సర త్రైతశకం-48 తెలుగు యుగాది క్యాలెండర్లను ఆదివారం అందజేశారు. శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల ఆశీస్సులతో రూపొందించిన ఈ క్యాలెండర్‌ను ఆయన స్వగృహంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా క్యాలెండర్లను సిబ్బందికి, పలువురికి పంపిణీ చేశారు. భగవద్గీత సారాంశం, తెలుగు పండుగలు, నెలల విశిష్టతలను సరళంగా వివరించే విధంగా ఈ కాలసూచిక రూపొందించబడినట్లు సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో సి. రెడ్డి భాస్కర్, డి. బాలాజీ, జ్యోతి, వాణీశ్రీ తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# అధికార పీఠంపై 25 ఏళ్లు..

## ప్రధాని మోదీకి సెల్యూట్ చేస్తున్నా

### - మంత్రి నారా లోకేశ్

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారత రాజకీయ చరిత్రలో ఒక కొత్త రికార్డు సృష్టించారు. దేశంలో సుదీర్ఘకాలం పాటు ప్రభుత్వాధినేతగా పనిచేసిన వ్యక్తిగా ఆయన నిలిచారు. 25 ఏళ్లుగా ఆయన అధికార పీఠంపై ఉన్నారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా సుదీర్ఘకాలం పనిచేసిన ఆయన, ఆ తర్వాత 2014 నుంచి భారతదేశ ప్రధానిగా అధికారంలో కొనసాగుతున్నారు. దీనిపై ఏపీ విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తనదైన శైలిలో స్పందించారు. ఈ చారిత్రక ఘనత సాధించిన ప్రధాని మోదీకి సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలిపారు.

“గౌరవనీయ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారికి,

భారతదేశ చరిత్రలోనే సుదీర్ఘకాలం పాటు ప్రభుత్వాధినేతగా పనిచేసిన వ్యక్తిగా మీరు సరికొత్త జాతీయ రికార్డును నెలకొల్పిన ఈ చారిత్రక సందర్భంలో మీకు నా హృదయపూర్వక అభినందనలు. ఏకంగా 8,931 రోజులు అధికారంలో కొనసాగడం అనేది ఒక అద్భుతమైన, అసాధారణమైన మైలురాయి. దశాబ్దాలుగా ప్రజాసేవ, దేశ నిర్మాణం పట్ల మీకున్న అచంచలమైన నిబద్ధతకు, అంకితభావానికి ఈ ఘనత అద్దం పడుతోంది. మీ అవిశ్రాంత నాయకత్వం, స్పష్టమైన దార్శనికత, భారతదేశ ప్రగతిపై మీకున్న ఏకాగ్రత దేశవ్యాప్తంగా లక్షలాది మందిలో స్ఫూర్తిని నింపుతూనే ఉన్నాయి. అయ్యా, ఈ చారిత్రాత్మక విజయం సాధించినందుకు మీకు మరోసారి మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను“ అంటూ లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు.

# చంద్రబాబును ఇరుకునపెట్టేసిన సాయిరెడ్డి..!





ఏపీలో ఒకప్పుడు వైసీపీలో కీలకంగా వ్యవహరించి, అనంతరం ఆ పార్టీ ఎన్నికల్లో ఓడిపోయాక దూరమైన మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఇప్పుడు రోజుకో విషయాన్ని కెలుకుతూ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటున్నారు. ఇందులో హిందూత్వ అంశాలతో పాటు కేంద్ర, రాష్ట్రాలకు సంబంధించిన పలు అంశాలు ఉంటున్నాయి. అలాగే ఇరాన్ వార్ పైనా సాయిరెడ్డి తనదైన శైలిలో ట్వీట్లు పెడుతున్నారు. ఇదే క్రమంలో ఈసారి ఏపీ ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ సాయిరెడ్డి ఓ షాకింగ్ ట్వీట్ చేశారు.

ఏపీలో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే పెట్రోలు ధరలు ఎక్కువగా ఉండటాన్ని ప్రశ్నిస్తూ విజయ సాయిరెడ్డి ఇవాళ ట్వీట్ చేశారు. ఇందులో దేశంలోని ఇతర రాష్ట్రాల పెట్రోల్ ధరల్ని ఆయన ప్రస్తావించారు. వాటిలో లేని పెట్రోల్ ధరలు మనకు ఎందుకని ఆయన ప్రశ్నించారు. దీని వెనుక ఉన్న లాజిక్ ఏంటని ఆయన కూటమి ప్రభుత్వాన్ని నిలదీశారు. ఆంధ్రప్రదేశ్‌లో లీటరుకు ₹108.35 చొప్పున అత్యధిక పెట్రోల్ ధరలు ఉండటంలో ఎలాంటి లాజిక్ లేదని సాయిరెడ్డి ఆక్షేపించారు. మరిన్ని కనుగొనండి విద్య ఉద్యోగ మార్గదర్శకత్వం లైవ్ టీవీ స్ట్రీమింగ్ సబ్‌స్క్రిప్షన్ ఆంధ్రప్రదేశ్ వార్తలు

ధనిక రాష్ట్రమైన గుజరాత్ లో లీటర్ పెట్రోల్ ధర రూ.94.49, పేద రాష్ట్రమైన యూపీలో రూ.94.69 కంటే, దాదాపు సమాన ఆర్థిక స్థితి గల రాష్ట్రమైన మధ్యప్రదేశ్‌లో రూ.106.5 కంటే కూడా మన రాష్ట్రంలో ధర ఎక్కువగా ఉందని సాయిరెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో కాకుండా పొరుగు రాష్ట్రాల్లో ఇంధనం నింపుకుంటున్న ప్రజలు, వాణిజ్య వాహనాలకు ఇది ఒక భారమని ఆయన తెలిపారు. అయితే ఇందులో ఆయన సీఎం చంద్రబాబు పేరు కానీ, కూటమి ప్రభుత్వం పేరు కానీ ఎక్కడా ప్రస్తావించలేదు. కానీ ప్రస్తుతం రాష్ట్రంలో పెట్రోల్ పై వ్యాట్ విధిస్తూ డబ్బులు వసూలు చేసుకుంటోంది కూటమి ప్రభుత్వమే కాబట్టి వారినే సాయిరెడ్డి టార్గెట్ చేసినట్లు అర్థమవుతోంది. వాస్తవానికి వైసీపీ హయాం నుంచీ పెట్రోల్ ధర ఎక్కువగానే ఉండటం విశేషం.

# గరికపాటి వివాదం

## పద్మశ్రీతో గౌరవిస్తే, దానికి సార్థకత తెచ్చేలా సలహాలు ఇవ్వాలి కానీ అవమానిస్తారా?



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయడం పైన ప్రముఖ ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు చేస్తున్న వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర దుమారంగా మారాయి. ఆయన వ్యాఖ్యల వెనుక ఉద్దేశాన్ని చూడాలని కొందరు చెబుతుంటే, మరికొందరు ఆయన అత్యంత అభ్యంతరకరమైన భాషను ఉపయోగించారని మండిపడుతున్నారు. గరికపాటి స్థాయికి అవి తగిన మాటలు కావని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గరికపాటి విజ్ఞత అది: ఏపీ స్టేట్ ఫుడ్ కమిషన్ చైర్మన్ తాజాగా ఈ అంశం పైన ఏపీ స్టేట్ ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ్ ప్రతాప్ రెడ్డి స్పందించారు. విద్యార్థులకు పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అందించడం అనేది రాజకీయ నిర్ణయం కాదని, న్యాయస్థానాల ఆదేశాల మేరకు పేద విద్యార్థులకు ఇది ఒక హక్కుగా మారిందని ఆయన స్పష్టం చేశారు. గరికపాటికి ఈ పథకం వివరాలు పూర్తిగా తెలిసి ఉండకపోవచ్చు అని, ఆయన చేసిన వ్యాఖ్యలను ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని పేర్కొన్నారు. మరిన్ని కనుగొనండి వార్తాపత్రికలు చందాలు రాజకీయ విశ్లేషణ ఆంధ్రప్రదేశ్ వార్తలు జ్యోతిష్యం సేవలు ట్రావెల్ ప్యాకేజీలు టూర్స్ మధ్యాహ్న భోజన పథకం పిల్లల జన్మహక్కు మధ్యాహ్న భోజనం పిల్లల జన్మహక్కు అని విలాసం కాదని విజయ్ ప్రతాప్ రెడ్డి తేల్చి చెప్పారు. గతంలో సుప్రీంకోర్టు కూడా ఈ విషయాన్ని స్పష్టం చేసిందన్నారు. ప్రతి పౌరుడికి రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం జీవించే హక్కు ఉందని, జీవించే హక్కు అంటే కేవలం బతకడమే కాదని గౌరవప్రదంగా ఆరోగ్యకరమైన పోషకాహారం తీసుకుని బ్రతకడం అని ఆయన గుర్తు చేశారు. కడుపు ఖాళీగా ఉంటే పిల్లలు చదువులపై శ్రద్ధ పెట్టలేరు ఇది అందరి హక్కు అని ఆయన పేర్కొన్నారు. కడుపు ఖాళీగా ఉంటే పిల్లలు చదువు పైన శ్రద్ధ పెట్టలేరని, మధ్యాహ్న భోజనం లేకుండా విద్యాహక్కు చట్టం లక్ష్యం నెరవేరదని ఆయన వెల్లడించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్నాయని తెలిపిన ఆయన ఈ పథకం అమలయ్యే వ్యయంలో 60 శాతం కేంద్రానిది, 40 శాతం రాష్ట్రానిది అని పేర్కొన్నారు. ాశీషవతీవస దీఎ ాఖశూ పేదరికంలో ఉన్న వారి కోసం ఈ పథకం నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ అమలు కోసం ఒక కమిషన్ ను నియమించినట్టుగా చెప్పిన ఆయన మధ్యాహ్న భోజనం సక్రమంగా అమలు చేయడం కోసం అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.ఎదిగే పిల్లల కోసం, పేదరికంలో ఉన్న వారి కోసం ఈ పథకం ద్వారా వారంలో ఐదు రోజులు ఐదు గుడ్లు ఇస్తున్నారని, దీనిని కూడా విమర్శించడం తమను చాలా బాధిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఆ వ్యాఖ్యలు బాధాకరం ఎవరైనా విద్యార్థికి ఒక పూట బాయిల్డ్ ఎగ్ ఇవ్వలేదని, ఒకపూట భోజనం పెట్టలేదని పిటిషన్ దాఖలు చేస్తే 125% ఫైన్ వేస్తున్నామన్నారు. సుమోటోగా కేసులను సైతం నమోదు చేస్తున్నామని విజయ్ ప్రతాప్ రెడ్డి తెలిపారు. నిత్య పెళ్ళికొడుకు, శోభనం పెళ్ళికొడుకు, గాడిదగుడ్డు వంటి వ్యాఖ్యలు చాలా బాధించాయని పేర్కొన్నారు. ప్రభుత్వం మీకు పద్మశ్రీతో గౌరవిస్తే, దానికి సార్థకత తెచ్చేలా సలహాలు ఇవ్వాలి తప్ప అవమానకరంగా మాట్లాడొద్దని ఆయన ఘాటుగా స్పందించారు. పేదరికాన్ని కించపరిచేలా గరికపాటి వ్యాఖ్యలు పేద పిల్లలు మనకు లెక్క లేరా? వాళ్లు మన దేశానికి వెన్నెముక కాదా.. వాళ్లే మన భవిష్యత్తు కాదా అంటూ ప్రశ్నించారు. ప్రభుత్వ బడిలో చదివి ఎంతో మంది గొప్ప స్థానాలకు చేరుకున్నారని గుర్తు చేశారు.గరికపాటి చేసిన వ్యాఖ్యలు మధ్యాహ్న భోజన పథకాన్ని మాత్రమే కాదు, ప్రభుత్వ పాఠశాలలను, పేదరికాన్ని కూడా కించపరిచేలా ఉందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.



ఏపీలోని ఈ జిల్లాల్లో

# వర్షాలు పడే ఛాన్స్

నడివేసవిలో ఏపీని వర్షాలు పలకరిస్తోన్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తన ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు దంచికొడుతున్నాయి. నిన్నటివరకు ఉత్తరాంధ్ర మొదలుకుని రాయలసీమ వరకూ పలు చోట్ల చెప్పుకోదగ్గ స్థాయిలో వర్షపాతం నమోదైంది. ఎండ వేడి నుంచి కొంత ఉపశమనాన్ని కలిగించినప్పటికీ- రైతులకు అపార నష్టాన్ని మిగిల్చాయి. మామిడి పంట చేతికి అందుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో వర్షాలు కొంతమేర దెబ్బకొట్టాయి. ఉత్తరాంధ్ర తీరప్రాంతం, పశ్చిమ-మధ్య బంగాళాఖాతంపై ఈ ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. ఇది మరింత విస్తరించింది. దీని ప్రభావంతో నేడు ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకూ అక్కడక్కడ తేలికపాటి జల్లులు పడొచ్చని ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, పోలవరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షం పడొచ్చు.

ఇదే పరిస్థితి తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో కూడా కనిపించే అవకాశం ఉంది. ఆయా జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి జల్లుల నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ సంస్థ పేర్కొంది. అనంతపురం, శ్రీసత్యసాయి పుట్టపర్తి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో చెప్పుకోదగ్గ స్థాయిలో వర్షాలు పడొచ్చని విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఆయా జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని నేడు కూడా కొనసాగుతుందని విపత్తు నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. పిడుగులు పడే సమయంలో రైతులు, వ్యవసాయ కూలీలు అప్రమత్తంగా ఉండాలని, ఉరుములతో కూడిన వర్షం కురిసే సమయంలో పొలంలో ఉండరాదని సూచించారు. ప్రజలు చెట్ల క్రింద నిల్చోకూడదని అన్నారు.

# తిరుమల తరహాలో గుంటూరు, విశాఖలలో... మంత్రి గుడ్ న్యూస్!



తిరుమల శ్రీవారి లడ్డు కల్తీ ఘటన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆహారభద్రతను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కీలక చర్యలను చేపడుతుందని ఏపీ ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ వెల్లడించారు.తిరుమల తరహాలో గుంటూరు, విశాఖలో ల్యాబ్ లు ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. గుంటూరు మరియు విశాఖపట్నంలలో ఆహార నాణ్యత పరీక్షల కోసం అత్యాధునిక ప్రయోగశాలలను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. గుంటూరు, విశాఖపట్నంలలో ఆహార పరీక్షల ల్యాబ్ లు ప్రస్తుతం రాష్ట్రంలో ఆహార నాణ్యత పరీక్షల కోసం సదుపాయాల కొరత ఉండడంతో, ఆహార నమూనాలను ఇతర రాష్ట్రాలకు పంపాల్సి వస్తుందని, అయితే ఇకపై తిరుమలలో ఏర్పాటు చేసిన నమూనా ఆధారంగా గుంటూరు, విశాఖపట్నంలలో ఈ ప్రయోగశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ కొత్త ల్యాబ్ లు అందుబాటులోకి వస్తే ఈ సమస్యకు పరిష్కారం లభించనుందని మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. మరిన్ని కనుగొనండి ప్రకటనల సేవలు వెబ్‌సైట్ అంతర్జాతీయ వార్తలు సైన్స్ టెక్నాలజీ గాడ్జెట్లు ట్రావెల్ గైడ్స్ నగరం పర్యటన గైడ్‌లు త్వరలోనే విశాఖ, గుంటూరు ల్యాబ్స్ ఏర్పాటు ఈ ల్యాబ్ లు ఎన్ ఎ బి ఎల్ ప్రమాణాలతో పనిచేసేలా ఏర్పాటు చేయబడతాయి అని ఆయన అన్నారు.విశాఖపట్నం, గుంటూరులో ల్యాబ్ లు త్వరలోనే ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని, ఈ కేంద్రాలలో ఆహార నమూనాలను శాస్త్రీయంగా పరీక్షించి కల్తీ ఆహారాన్ని గుర్తించేందుకు సాంకేతిక పరికరాలను ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. దీని ద్వారా ఆహార భద్రతతో పాటు, ప్రజల ఆరోగ్య రక్షణ కూడా సాధ్యమవుతుందన్నారు. తిరుమల తరహాలోనే విశాఖ, గుంటూరు ల్యాబ్ లు తిరుమలలో ఏర్పాటుచేసిన ల్యాబ్ భక్తుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని 24గంటలు పనిచేసే విధంగా రూపొందించారని దీంతో ముడిసరుకుల నాణ్యత తెలుసుకునే అవకాశం కలిగిందన్నారు. ల్యాబ్ లో అత్యాధునిక పరికరాలు ఉన్నాయని, ఇదే తరహాలో గుంటూరు, విశాఖపట్నం ల్యాబ్ లను సైతం అత్యాధునిక పరికరాలతో సిద్ధం చేస్తామన్నారు. ఈ ల్యాబ్ ల స్థాపనతో రాష్ట్రంలో కల్తీఆహారంపై నియంత్రణ పెరగడమే కాకుండా, నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం సులభం అవుతుందని స్పష్టం చేశారు.

# జగన్ లాంటి అన్న ఉంటే వేరే శత్రువు అవసరం లేదు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి, సోదరి షర్మిలకు మధ్య చోటు చేసుకున్న ఆస్తి వివాదాల నేపథ్యంలో ఇటీవల విజయమ్మ షర్మిలకు అన్యాయం చేయొద్దు అంటూ జగన్ కు లేఖ రాసిన క్రమంలో ఏపీ మంత్రులు జగన్ తీరుపైన విరుచుకుపడుతున్నారు. తల్లికి ,చెల్లికి న్యాయం చేయనివారు ప్రజలకు న్యాయం చేస్తారా అంటూ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జగన్ ను టార్గెట్ చేశారు. జగన్ గొప్పతనం చెప్పటానికి ఇది చాలు: మంత్రి మండిపల్లి మహిళల ఆస్తి హక్కులు కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. జగన్ లాంటి అన్న ఉంటే వేరే శత్రువు అవసరం లేదన్న మాట చాలు, జగన్ గొప్పతనాన్ని తెలపడానికి అంటూ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఎద్దేవా చేశారు. మహిళల ఆస్తి హక్కుల అంశాన్ని వ్యక్తిగత కుటుంబ సమస్యగా చూపించడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. తల్లి, చెల్లెలికి చట్టప్రకారం వాటా ఇవ్వడం ప్రతి వ్యక్తి బాధ్యత మహిళల ఆస్తి హక్కుల అంశం సమాజ న్యాయం మరియు చట్టబద్ధ హక్కులకు సంబంధించిన ముఖ్యమైన విషయమని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. తండ్రి ఆస్తులలో తల్లి, చెల్లెలికి చట్టప్రకారం వాటా ఇవ్వడం ప్రతి వ్యక్తి బాధ్యత అని మంత్రి పేర్కొన్నారు. ఇంట్లోనే కుటుంబ సభ్యులకు న్యాయం చేయలేని వారు ప్రజలకు న్యాయం చేస్తామని చెప్పడం విశ్వసనీయతను కోల్పోయే అంశమని విమర్శించారు. ఆస్తి హక్కుల రక్షణ కోసం అన్యాయం పైన పోరాడాలి ఆస్తి హక్కుల రక్షణ కోసం మహిళలు ఎవరైనా సరే అన్యాయం పైన ప్రశ్నించాలని, ఐక్యంగా నిలబడి పోరాడాలని మంత్రి పిలుపునిచ్చారు. మహిళల గౌరవం, ఆస్తి హక్కులు, భద్రతా వంటివి రక్షించబడితేనే సమాజం స్థిరంగా అభివృద్ధి చెందుతుందన్నారు. సునీత న్యాయం కోసం చేస్తున్న పోరాటానికి మహిళా లోకం, ప్రజాస్వామ్య వాదులు అండగా నిలవాలని మంత్రి కోరారు.నేరానికి పాల్పడిన వారు ఎవరైనా సరే చట్టం ముందు నిలబడాల్సిందేనని మంత్రి స్పష్టం చేశారు. హత్య రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాడాలి ప్రజలు ఇచ్చిన అధికారాన్ని వ్యక్తిగత ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. అక్రమ ఆస్తులు, అవినీతి, హింసాత్మక రాజకీయాలు సమాజానికి హానికరమని మంత్రి స్పష్టం చేశారు. ప్రజల విశ్వాసానికి ద్రోహం చేసే రాజకీయాలకు ముగింపు పలకాల్సిన అవసరం ఉందన్నారు. హత్య రాజకీయాలకు వ్యతిరేకంగా శాంతియుత సమాజ నిర్మాణం కోసం అందరూ ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు.

KANCHARLA
మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక
తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం
సోమవారం 23 మార్చ్ 2026




# రైతుకు భరోసా

- నేటి నుంచే రైతుల ఖాతాల్లోకి నగదు!
- నర్మెట సభలో బటన్ నొక్కిన ముఖ్యమంత్రి..
- తొలి విడతగా రూ.3,590 కోట్లు విడుదల
- మూడు విడతల్లో రూ.9 వేల కోట్ల పంపిణీ..
- 45 రోజుల్లోనే ప్రక్రియ పూర్తి
- ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం వేదికగా రైతులకు తీపి కబురు




**సిద్దిపేట, మార్చి 22**: తెలంగాణలోని లక్షలాది మంది అన్నదాతలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న 'రైతు భరోసా' నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. ఆదివారం సిద్దిపేట జిల్లా నంగునూర్ మండలం నర్మెట గ్రామంలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం అనంతరం నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఆయన ఈ కీలక ప్రకటన చేశారు. సభ వేదికగా బటన్ నొక్కి పెట్టుబడి సాయాన్ని విడుదల చేయగా, నేడు బ్యాంకులకు సెలవు కావడంతో నేడు సోమవారం ఉదయం నుంచి రైతుల అకౌంట్లలో ఈ నగదు జమ కానుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1.50 కోట్ల ఎకరాలకు సంబంధించి మొత్తం రూ.9 వేల కోట్ల నిధులను మూడు విడతల్లో పంపిణీ చేయనున్నట్లు ముఖ్యమంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

**– విడతల వారీగా నిధుల పంపిణీ**

తొలి విడతలో భాగంగా ఎకరం భూమి లోపు ఉన్న సుమారు 24.32 లక్షల మంది రైతుల కోసం రూ.3,590 కోట్లను ప్రభుత్వం నేడు విడుదల చేసింది. దీనిని అనుసరించి మరో 20 రోజుల తర్వాత రెండో విడతలో రూ.2,650 కోట్లను, ఆ తర్వాత 25 రోజులకు మూడో విడతలో మిగిలిన రూ.2,760 కోట్ల నిధులను అందజేయనున్నారు. మొత్తంగా రాబోయే 45 రోజుల్లోనే రాష్ట్రంలోని రైతులందరికీ పూర్తిస్థాయిలో పెట్టుబడి సాయం అందుతుందని సీఎం రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఎన్నికల సమయంలో రైతు భరోసా సాయాన్ని ఎకరాకు ఏడాదికి రూ.15 వేలకు పెంచుతామని హామీ ఇచ్చినప్పటికీ, ప్రస్తుతం పాత పద్ధతిలోనే అంటే ఎకరాకు ఏడాదికి రెండు విడతల్లో కలిపి రూ.12 వేల చొప్పున ప్రభుత్వం నిధులను విడుదల చేస్తోంది.

**– రైతు సంక్షేమమే మా లక్ష్యం**

వ్యవసాయ శాఖ లెక్కల ప్రకారం రాష్ట్రంలో మొత్తం 73 లక్షల మంది రైతులు ఉండగా, వారిలో ఎకరం కంటే ఎక్కువ భూమి ఉన్నవారు 48.68 లక్షల మంది ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులను ప్రోత్సహించడంతో పాటు, ప్రతి పంటకూ పెట్టుబడి సాయం సకాలంలో అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని సీఎం వివరించారు. నిధుల విడుదలపై వస్తున్న విమర్శలకు నర్మెట సభ వేదికగా ఆయన సమాధానమిచ్చారు. పారదర్శకంగా, అర్హులైన ప్రతి రైతుకూ ఈ సాయం అందుతుందని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు భారీ సంఖ్యలో రైతులు పాల్గొని ముఖ్యమంత్రి నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు.

**అన్ని నియోజకవర్గాలు ఒక్కటే..**

పశ్చిమాసియాలో యుద్ధం వల్ల రాబోయే రోజుల్లో మనకు యూరియా కొరత వచ్చేలా ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రామగుండం ఫ్యాక్టరీ యూరియా అంతా మనకే దక్కేలా బీజేపీ ఎంపీలు సహకరించాలని కోరారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు చేద్దాం.. ఎన్నికలు లేనప్పుడు ప్రాంతాల అభివృద్ధికి పరస్పరం సహకరించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతిపక్ష పార్టీలు సమస్యలు తీసుకువచ్చిన ప్రభుత్వం పరిష్కరిస్తుందని తెలిపారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావుతో రాజకీయాంగా భిన్నాభిప్రాయాలు ఉండొచ్చు కానీ ఆ నియోజకవర్గాల ప్రజల అభివృద్ధి కోసం కూడా పని చేస్తామన్నారు. తాను ఏ నియోజకవర్గంపైన వివక్ష చూపించనని.. వివక్ష మా ఇంటా వంటానే లేదని చెప్పారు. సిద్దిపేట జిల్లాలోని నర్మెట్ట ఆయిల్ ఫ్యాక్టరీని కొడంగల్‌కు తరలించగలిగేవాణ్ని కానీ తాను అలా చేయలేదన్నారు.






## బాసర ట్రిపుల్ ఐటీ కాలేజీ విద్యార్థులకు
# సెలవులు ప్రకటించిన యాజమాన్యం

నిర్మల్, మార్చి 22: ఇటీవలి చోటు చేసుకున్న వరుస పరిణామాల నేపథ్యంలో బాసర ట్రిపుల్ ఐటీ కాలేజీ యాజమాన్యం ఆదివారం కీలక నిర్ణయం తీసుకుంది. రేపటి నుంచి.. సోమవారం నుంచి పీయూసీ 1,2.. ఇంజనీరింగ్ 1,2 సంవత్సరాల విద్యార్థులకు సెలవులు ఇస్తున్నట్లు ప్రకటించింది. మళ్లీ క్లాసులు ఎప్పుడు నుంచి ప్రారంభించేది తర్వాత ప్రకటిస్తామని వెల్లడించింది. ఇటీవల బాసర ట్రిపుల్ ఐటీలో విద్యార్థిని మృతి చెందింది. దీంతో విద్యార్థులు ఆందోళన బాట పట్టారు. దాంతో కాలేజీలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పరిపాలన పరంగా కొంత ఇబ్బందులు సైతం తలెత్తాయి. ఈ నేపథ్యంలో యాజమాన్యం సెలవులు ప్రకటించింది. ఈ ఆందోళనల్లో విద్యార్థుల తల్లిదండ్రులు సైతం పాల్గొన్నట్లు తెలుస్తోంది. మరో వైపు ఉద్యోగస్థులు తమ డిమాండ్ల కోసం ఆందోళనకు దిగారు. ఇన్‌చార్జి వీసీ రంగంలోకి దిగి ట్రిపుల్ ఐటీ కాలేజీ ఉద్యోగులతో చర్చలు జరిపారు. మీ డిమాండ్లను త్వరలో పరిష్కరిస్తామని వారికి వీసీ హామీ ఇచ్చారు. ఇక కాలేజీలో సైతం ఉద్రిక్త వాతావరణాన్ని తగ్గించేందుకు విద్యార్థులకు ఉన్నతాధికారులు సెలవులు ప్రకటించినట్లు సమాచారం.





## ఆరుట్ల కుటుంబం ఎర్రజెండాకు చేసిన సేవలు
# మరువలేనిది

### సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి

**ఎల్బీనగర్, మార్చి 22 (మనసులో మాట**

తెలంగాణ సాయుధ పోరాట యోధులు, సీపీఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ ఆరుట్ల లక్ష్మీనరసింహ రెడ్డి మనవడు ఆరుట్ల వెంకట లక్ష్మీనరసింహ రెడ్డి శనివారం నాడు అనారోగ్యంతో కన్నుమూశారు. మన్సూరాబాద్ లోని వారి స్వగృహంలో ఉన్న ఆయన పార్థివ దేహానికి సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం లు హాజరై, వారి మృతదేహానికి పూలమాలలు వేసి, అశ్రునయనాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరుట్ల కుటుంబం ఎర్రజెండాకు, బడుగు బలహీన వర్గాలకు చేసిన సేవలను గుర్తుచేసుకుని, వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈటీ నర్సింహా, సీనియర్ నాయకులు ఉజ్జయిని రత్నాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్ర చారి, సమితి సభ్యుడు ముత్యాల యాదిరెడ్డి, రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్, సిపిఐ అబ్దుల్లాపూర్మెట్ కార్యదర్శి అజ్మీరా హార్సింగ్ నాయక్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సామిడి వంశి వర్ధన్ రెడ్డి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బొంగు అరుణ్ కుమార్ గౌడ్, సిపిఐ హయత్ నగర్ సహాయ కార్యదర్శి మర్రి శోభన్, డిహెచ్పిఎస్ నియోజకవర్గ కార్యదర్శి పాల్వాయి సురేందర్, ఏఐటియుసి హయత్ నగర్ కార్యదర్శి గోల్కొండ నాగరాజు, తదితరులు, పాల్గొని ఘన నివాళులు అర్పించారు.




# స్కూల్ పనుల్లో వేగం పెంచాలి

- అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశం
- విద్యకు ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత
- లక్ష్మీపురంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనుల పరిశీలన
- నాణ్యతలో రాజీ పడొద్దు.. ఇవి రేపటి తరాల దార్శనిక దేవాలయాలు

**ఖమ్మం, మార్చి 22(మనసులో మాట)**: విద్య కోసం ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి రూపాయి భవిష్యత్ తరాల కోసం పెట్టే పెట్టుబడి అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆదివారం ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా మధిర నియోజకవర్గంలోని బోనకల్లు మండలం లక్ష్మీపురం గ్రామంలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. నిర్మాణ దశలో ఉన్న భవన సముదాయాలను కలియతిరుగుతూ పనుల తీరును భట్టి విక్రమార్క పరిశీలించారు. జూనియర్, సీనియర్ హాస్టళ్లు, అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌లతో పాటు మెకానికల్, సైన్స్, మ్యాథమెటిక్స్, కంప్యూటర్ ల్యాబ్ భవనాల నిర్మాణాల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులను మరింత వేగవంతం చేయాలని, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులు, గుత్తేదారులను ఆదేశించారు. "ఇవి కేవలం భవనాలు మాత్రమే కాదు.. రేపటి తరాలను ఉజ్వలంగా తీర్చిదిద్దే దార్శనిక దేవాలయాలు" అని డిప్యూటీ సీఎం అభివర్ణించారు. పాఠశాలల నిర్మాణంలో నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని అధికారులకు గట్టిగా సూచించారు. విద్యారంగానికి ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని, పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి వసతులతో కూడిన విద్యను అందించడమే తమ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక



# ధరణిని బంగాళాఖాతంలో పడేశాం..

## సాదాబైనాలకు పరిష్కారం చూపాం

## మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, మార్చి 22:**

రైతుల కళ్లలో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎన్నికుట్రలు చేసినా రైతు సంక్షేమం ఆపమన్నారు. రైతులకు అనేక సమస్యలు సృష్టించిన ధరణిని బంగాళాఖాతంలో కలిపామన్నారు. సాదాబైనామాలన్నింటికీ పరిష్కారం చూపామన్నారు. ఆదివారం (మార్చి22) సిద్దిపేట జిల్లా నర్మెట్టలో నిర్మించిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవంలో పాల్గొని మాట్లాడారు మంత్రి పొంగులేటి. అంతకుముందు మూడు వందల కోట్ల రూపాయలతో సిద్దిపేట జిల్లా నర్మెట్టలో నిర్మించిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీనిసీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఫ్యాక్టరీని ప్రారంభించి రైతన్నలకు అంకితం చేశారు. అక్కడే రూ.80 కోట్లతో నిర్మించే రిఫైనరీ యూనిట్‌కు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయిల్ ఫ్యాక్టరీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి వెంట మంత్రులు వివేక్ వెంకట స్వామి, తుమ్మల నాగేశ్వర్ రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంటకస్వామి మాట్లాడుతూ.. రాష్ట్రంలో అద్భుతమైన అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేశామని.. కొత్త ఉద్యోగాల కల్పనకు ఏటీసీలు ఉపయోగపడతాయని తెలిపారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు స్కిల్ నేర్పించి ఉద్యోగాలు ఇప్పిస్తున్నామన్నారు. ఏటీసీలో ట్రైనింగ్ తీసుకుని విద్యార్థులకు రూ.2 వేలు ఇస్తున్నామని తెలిపారు. సిద్ధిపేటలో ఏ సమస్య ఉన్నా పరిష్కరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం..

## మారనున్న పాలిటెక్నిక్, ఐటీఐల భవిష్యత్



**హైదరాబాద్, మార్చి 22:**

తెలంగాణలో నైపుణ్యాభివృద్ధి విద్యలో ప్రభుత్వం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. యువతకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో, రాష్ట్రంలోని అన్ని పాలిటెక్నిక్ కాలేజీలు, అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను (గతంలో ఐటీఐలు) తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకువస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఏకీకరణతో నైపుణ్య శిక్షణకు సంబంధించిన అన్ని సంస్థలు ఒకే గొడుగు కిందకు రానున్నాయి. ప్రభుత్వ తాజా నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 113 ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కాలేజీలు స్కిల్స్ వర్సిటీ కిందకు రానున్నాయి. దీని ఫలితంగా, ఇప్పటివరకు ఈ కాలేజీల సిలబస్, పరీక్షల నిర్వహణను పర్యవేక్షిస్తున్న రాష్ట్ర సాంకేతిక విద్యా శిక్షణ మండలి (ఎస్‌బీటీఈటీ) రద్దు కానుంది. అదేవిధంగా, కార్మిక శాఖ పరిధిలోని 63 ప్రభుత్వ ఏటీసీలు, 219 ప్రైవేట్ ఐటీఐలు కూడా ఈ వర్సిటీ పరిధిలోకి చేరనున్నాయి. ఈ సమగ్ర మార్పుల్లో భాగంగా, ఇప్పటివరకు పరిశ్రమల శాఖ కింద ఉన్న స్కిల్స్ యూనివర్సిటీని ఇకపై ఉన్నత విద్యాశాఖ పరిధిలోకి మారుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తెలంగాణ విద్యా కమిషన్ అందించిన 'విద్యా విధానం–2026' సిఫార్సులకు అనుగుణంగా ఈ ఏకీకృత వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నారు. దీంతోపాటు, ఇంటర్మీడియట్ స్థాయిలోని ఒకేషనల్ కోర్సులు, విదేశాల్లో ఉపాధి కల్పించే తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ (టీఓఎమ్‌సీఓఎమ్) కూడా ఈ నూతన వ్యవస్థలో భాగం కానున్నాయి. ఈ సంస్కరణల ద్వారా సిలబస్ రూపకల్పనలో పరిశ్రమల అవసరాలకు ప్రాధాన్యత లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. గత ఏడాది ఆగస్టులో పబ్లిక్–ప్రైవేట్ భాగస్వామ్య (పీపీపీ) విధానంలో ఈ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి దీనికి ఛాన్సలర్‌గా వ్యవహరిస్తుండగా, ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా బోర్డ్ ఆఫ్ గవర్నర్స్‌కు ఛైర్మన్‌గా ఉన్నారు. ప్రస్తుతం గచ్చిబౌలిలోని ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో తాత్కాలికంగా కార్యకలాపాలు సాగిస్తున్న ఈ వర్సిటీ కోసం, ఫ్యూచర్ సిటీలో 58 ఎకరాల్లో శాశ్వత ప్రాంగణాన్ని నిర్మిస్తున్నారు. ఈ అధికార బదిలీ, విలీన ప్రక్రియ పూర్తి కావడానికి సుమారు ఏడాది సమయం పట్టవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ మార్పులతో తెలంగాణ యువత అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలను సాధించేందుకు మార్గం సుగమం అవుతుంది.

# కాంగ్రెస్‌కు జీవన్ రెడ్డి బిగ్ షాక్!

- రాజీనామాకు ముహూర్తం ఫిక్స్
- 'పార్టీలో నాకు గౌరవం లేదు.. ఈ క్షోభ భరించలేను'
- సీఎం రేవంత్ రెడ్డి తీరుపై సీనియర్ నేత తీవ్ర అసంతృప్తి
- ఈ నెల 25న జగిత్యాలలో కీలక సమావేశం.. భవిష్యత్ కార్యాచరణ ప్రకటన

**జగిత్యాల, మార్చి 22:**

తెలంగాణ రాజకీయాల్లో, ముఖ్యంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్‌లో పెను తుఫాను చెలరేగింది. నాలుగు దశాబ్దాలుగా పార్టీకి వెన్నుముకగా ఉంటూ, అత్యంత గౌరవప్రదమైన నాయకుడిగా పేరున్న మాజీ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి కాంగ్రెస్‌కు గుడ్ బై చెప్పే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. పార్టీలో తనకు దక్కాల్సిన గౌరవం దక్కడం లేదని, తీవ్రమైన మానసిక క్షోభను అనుభవిస్తున్నానని ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా హాట్ టాపిక్ అయ్యాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై జీవన్ రెడ్డి బహిరంగంగానే తన అసంతృప్తిని వెళ్లగక్కారు. "నాకు అన్యాయం చేసిన వారిలో సీఎం రేవంత్ రెడ్డి కూడా ఒకరు. ఆయన వల్ల నా గౌరవానికి భంగం కలిగింది. నాకు ఆయనపై గౌరవం ఉన్నా, నా సమస్యకు ఆయన దగ్గర కూడా పరిష్కారం లేదు" అని జీవన్ రెడ్డి పేర్కొనడం గమనార్హం. ముఖ్యంగా జగిత్యాల నియోజకవర్గంలో బీఆర్ఎస్ నుంచి చేరిన ఎమ్మెల్యే సంజయ్, ఇతర నేతలకు ప్రాధాన్యత పెరగడం, సీనియర్లను విస్మరించడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ అంశాలతో పాటు ప్రభుత్వ పనితీరుపై కూడా జీవన్ రెడ్డి ప్రశ్నలు సంధించారు. మేడిగడ్డ రిపేర్ల విషయంలో జాప్యం ఏంటని, రైతాంగానికి సాగునీరు అందక ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోరా అని నిలదీశారు. పదిమంది ఎమ్మెల్యేలను పార్టీ వ్యవహారాలకు దూరం పెట్టగలరా అని ప్రశ్నిస్తూ అధిష్టానాన్ని ఇరకాటంలో పెట్టారు.

**25న 'బండారు గార్డెన్'లో తేల్చుకోనున్న జీవన్‌రెడ్డి**

తన రాజకీయ భవిష్యత్తుపై నిర్ణయం తీసుకోవడానికి ఈ నెల 25వ తేదీని ఆయన గడువుగా నిర్ణయించారు. జగిత్యాలలోని బండారు గార్డెన్‌లో తన అనుచరులు, ముఖ్య నేతలు, కార్యకర్తలతో భారీ సమావేశం నిర్వహించనున్నారు. "నాలుగు దశాబ్దాలుగా నాతో




నడిచిన కార్యకర్తల సూచనల మేరకే నా తదుపరి అడుగు ఉంటుంది" అని ఆయన స్పష్టం చేశారు.

**– కాంగ్రెస్‌కు కోలుకోలేని దెబ్బేనా?**

క్లీన్ ఇమేజ్ ఉన్న జీవన్ రెడ్డి వంటి సీనియర్ నేత పార్టీని వీడితే ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ ఉనికికే ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ లోపే పార్టీ అధిష్ఠానం రంగంలోకి దిగి ఆయనను బుజ్జగిస్తుందా? లేక జీవన్ రెడ్డి తన సొంత దారిని చూసుకుంటారా? అనేది ఇప్పుడు ఉత్కంఠ రేపుతోంది. ఒకవేళ ఆయన పార్టీ మారితే జగిత్యాల రాజకీయ సమీకరణలు పూర్తిగా తలకిందులు కావడం ఖాయం.

# ధురంధర్-2 స్క్రీనింగ్ రసాభాస...

## సగం సినిమా తెలుగులో, సగం సినిమా హిందీలో!

**హైదరాబాద్, మార్చి 22:**

హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ మల్టీప్లెక్స్‌లో బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్ నటించిన 'ధురంధర్ 2' సినిమా ప్రదర్శన సందర్భంగా తీవ్ర గందరగోళం నెలకొంది. పంజాగుట్టలోని నెక్స్ట్ గల్లేరియా మాల్‌లో ఉన్న పీవీఆర్ థియేటర్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఒకే స్క్రీన్‌కు హిందీ, తెలుగు వెర్షన్ల టికెట్లను విక్రయించడమే ఈ రచ్చకు కారణంగా నిలిచింది. సినిమా ప్రదర్శన మధ్యలో యాడ్స్ వస్తున్న సమయంలో స్క్రీనింగ్‌ను నిలిపివేశారు. దీంతో హిందీ, తెలుగు టికెట్లు కొనుగోలు చేసిన ప్రేక్షకులు ఒకరితో ఒకరు తీవ్ర వాగ్వాదానికి దిగారు. 'మేము తెలుగు వెర్షన్ టికెట్లు ముందుగా బుక్ చేసుకున్నాం' అని ఓ మహిళ గట్టిగా నిలదీయగా, మరికొందరు మేం హిందీ వెర్షన్ కు టికెట్లు కొన్నాం... మెట్లపై కూర్చునే సినిమా చూస్తామంటూ ఆందోళనకు దిగారు. దీంతో థియేటర్‌లో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు థియేటర్ సిబ్బంది, పోలీసులు రంగప్రవేశం చేయాల్సి వచ్చింది. సుదీర్ఘ చర్చల తర్వాత యాజమాన్యం హిందీ వెర్షన్‌ను ప్రదర్శించాలని నిర్ణయించింది. దీంతో తెలుగు టికెట్లు కొన్న ప్రేక్షకులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ గొడవకు సంబంధించిన దృశ్యాలను ఓ నెటిజన్ వీడియో తీసి ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేయగా, అది కాస్తా వైరల్‌గా మారింది. ఆదిత్య ధర్ దర్శకత్వం వహించిన 'ధురంధర్ 2: ది రివెంజ్' చిత్రం మార్చి 19న విడుదలైంది. ఈ సినిమాలో రణ్‌వీర్ సింగ్‌తో పాటు ఆర్. మాధవన్, సంజయ్ దత్, అర్జున్ రాంపాల్ కీలక పాత్రలు పోషించారు. విడుదలైన కొద్ది రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 501 కోట్లకు పైగా వసూళ్లు సాధించి బాక్సాఫీస్ వద్ద భారీ విజయం దిశగా దూసుకెళ్తోంది. అయితే, టికెటింగ్ ప్లాట్‌ఫామ్‌ల తప్పిదాల వల్ల ఇలాంటి ఘటనలు జరగడం ప్రేక్షకుల అనుభూతిని దెబ్బతీస్తోందని పలువురు అభిప్రాయపడుతున్నారు.



# ఉత్తమ తెలుగు జర్నలిస్టులకు
# 'ఉగాది పురస్కారాలు - 2026'







**హైదరాబాద్, మార్చి 22 (మనసులో మాట)**

ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తూ.. అక్షరాయుధాలతో సమాజాన్ని చైతన్యపరుస్తున్న జర్నలిస్టులను గౌరవించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు పేర్కొన్నారు. తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉత్తమ జర్నలిస్టులకు ఉగాది పురస్కారాలు కార్యక్రమం లో భాగంగా రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రతిభావంతులైన తెలుగు జర్నలిస్టులకు పురస్కారాలు అందజేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "కేవలం నిరసనలు, పోరాటాలకే పరిమితం కాకుండా, వృత్తిపరంగా జర్నలిస్టులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో 2023లో ఈ పురస్కారాల ప్రక్రియను ప్రారంభించామన్నారు. గత మూడేళ్లుగా ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు, విజయవాడ నగరాల్లో అత్యద్భుతంగా కార్యక్రమాలను నిర్వహించామని, ఈ ఏడాది (2026) కూడా ఈ వేడుకను అత్యంత ఘనంగా నిర్వహించబోతున్నామని వివరించారు. గతంలో మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు, సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, సుప్రీంకోర్టు పూర్వపు చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ వంటి మహనీయుల చేతుల మీదుగా ఉత్తమ తెలుగు జర్నలిస్టులకు పురస్కారాలు అందజేశామని, ఈ ఏడాది కూడా అంతే స్థాయిలో గొప్పగా నిర్వహించేందుకు ప్రయతిస్తున్నట్లు వెల్లడించారు. మొత్తం 40 విభాగాలకు గాను 50 మంది జర్నలిస్టులకు ఉత్తమ జర్నలిస్టు పురస్కారం అందజేయనున్నట్లు తెలిపారు. అందులో మహిళా జర్నలిస్టులకు ప్రత్యేకంగా 5 పురస్కారాలు ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు రాజకీయంగా, పాలనాపరంగా విడిపోయినా జర్నలిస్టులు మాత్రం విడిపోలేదు అని, అందుకే మేమంతా తెలుగు జర్నలిస్టులం అని గర్వంగా చెబుతున్నామన్నారు. తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం జర్నలిస్టుల ఐక్యతకు సంక్షేమానికి కృషి చేస్తుందని, ఇటువంటి కార్యక్రమాలు ప్రతియేటా నిర్వహిస్తామని తెలిపారు. ప్రతిభ కలిగిన జర్నలిస్టులను గుర్తించి, సమాజానికి మెరుగైన జర్నలిజాన్ని అందించడమే తమ సంఘం లక్ష్యమన్నారు. వృత్తి పట్ల నిబద్ధత, అంకితభావం కలిగిన జర్నలిస్టులకు ఈ పురస్కారాలు మరింత ఉత్తేజాన్నిస్తాయని రంగనాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాలెంపాటి శ్రీనివాస్, బోడపాటి సుబ్బారావు, హనుమంతా చారి, తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు గజ్జల శ్రీనివాస్, మేనం శ్యామ్, గడ్డం సత్యనారాయణ, తదితరులు ఈ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమానికి కన్వీనర్ లుగా వ్యవహరిస్తున్నారు.



**మీడియా కోఆర్డినేటర్,**

తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం
వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు
రంగనాయకులు
7036602022, 9866001612



## దేవాలయ నిర్మాణానికి రూ 50,000/-

### విరాళం అందజేసిన జక్కిడి రఘువీర్ రెడ్డి

**ఎల్బీనగర్, మార్చి 22 (మనసులో మాట)**

లెక్చరర్స్ కాలనీ డివిజన్ పరిధిలోని హయత్ నగర్ ప్రాంతం శ్రీరామ్ నగర్ కాలనీలో నిర్మితమవుతున్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయ నిర్మాణానికి ఇచ్చిన మాట ప్రకారం జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జక్కిడి రఘువీర్ రెడ్డి వారి నివాసంలో 50,000/- రూపాయలు విరాళాన్ని దేవాలయ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మిక సేవను పరమోన్నత ధర్మంగా భావిస్తూ, మా జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ తరపున ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. భగవంతుడి దయ కటాక్షాలు అందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, నాగార్జున రెడ్డి, మహేష్ రెడ్డి, రాజు, కేశవ్, ఉమా మహేశ్వర్ రావు, కాలనీ సంక్షేమ సంఘం, ఆలయ కమిటీ, తదితరులు పాల్గొన్నారు.



### పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ శిక్షణ శిబిరం లో

## పాల్గొన్న కళ్లెం నవజీవన్ రెడ్డి

### విరాళం అందజేసిన జక్కిడి రఘువీర్ రెడ్డి

**ఎల్బీనగర్, మార్చి 22 (మనసులో మాట)**

పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రచిక్షణ అభ్యాస కార్యక్రమంలో భాగంగా ఎల్‌బీ నగర్ నియోజకవర్గానికి సంబంధించి మంగల్ పల్లి కేశవ్ మెమోరియల్ ఇంజనీరింగ్ విద్యాసంస్థలలో నిర్వహించిన రెండు రోజుల శిక్షణా తరగతుల్లో డివిజన్ బీజేపీ శ్రేణులతో కలిసి హయత్ నగర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, కార్యకర్తల పాత్ర, భవిష్యత్ కార్యాచరణపై వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చలు జరిపి, కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు.

# ఫామ్‌హౌస్ డ్రగ్స్ కేసులో 'సిట్' వేగం

- ఆర్థిక లావాదేవీలపై అధికారుల ఆరా!
- ప్రియాంక రెడ్డిని రెండు రోజుల పాటు విచారించిన అధికారులు
- బ్యాగులోని నగదు, గత చరిత్రపై ఆరా..
- నేడు రోహిత్, రితేష్, నమిత్ శర్మల కస్టడీపై కోర్టు తీర్పు

**హైదరాబాద్, మార్చి 22(మనసులో మాట):**



తెలుగు రాష్ట్రాల్లో పెను సంచలనం సృష్టించిన పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్‌హౌస్ డ్రగ్స్ కేసులో ప్రత్యేక విచారణ బృందం దర్యాప్తును మరింత ముమ్మరం చేసింది. ఈ కేసులో ముడిపడి ఉన్న ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్న అధికారులు, తాజాగా విచారణలో వేగం పెంచారు. ఈ కేసులో కీలక వ్యక్తిగా భావిస్తున్న ప్రియాంక రెడ్డిని సిట్ అధికారులు వరుసగా రెండు రోజుల పాటు విచారించారు. ప్రధానంగా ఆమె వద్ద లభించిన బ్యాగులోని భారీ నగదుకు సంబంధించిన ఆధారాలను, ఆ నగదు ఎక్కడి నుంచి వచ్చింది? ఎవరికి చేరవేయాలి? అనే కోణంలో అధికారులు సుదీర్ఘంగా ప్రశ్నించారు. అలాగే, గతంలోనూ ఆమెకు ఇలాంటి అక్రమ కార్యకలాపాలతో సంబంధాలు ఉన్నాయా అనే కోణంలో కూడా వివరాలు సేకరించినట్లు సమాచారం. నోటీసులు అందుకున్న ఏడుగురిలో నలుగురిని ప్రస్తుతం సిట్ అధికారులు విచారిస్తున్నారు. ఇప్పటికే ఐదు రోజులుగా కౌశిక్ రవి, అర్జున్, శ్రావణ్‌లను అధికారులు ప్రశ్నిస్తూనే ఉన్నారు. వీరి ఆర్థిక లావాదేవీలు, డ్రగ్స్ నెట్‌వర్క్‌తో ఉన్న సంబంధాలపై అధికారులు దృష్టి సారించారు. నిందితుల ఫోన్ డేటా, బ్యాంక్ స్టేట్‌మెంట్లను కూడా అధికారులు విశ్లేషిస్తున్నారు.

**నేడు కీలక తీర్పు**

మరోవైపు, ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న రోహిత్, రితేష్, నమిత్ శర్మలను తమ కస్టడీకి ఇవ్వాలని సిట్ అధికారులు కోర్టును కోరారు. దీనిపై వాదనలు పూర్తికాగా, కోర్టు నేడు (సోమవారం) తన తీర్పును వెలువరించనుంది. కోర్టు కస్టడీకి అనుమతినిస్తే, ఈ డ్రగ్స్ రాకెట్ వెనుక ఉన్న మరిన్ని కీలక సూత్రధారుల పేర్లు బయటపడే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.



KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక

# అబద్ధాలు, మోసాల పునాదులపై రేవంత్ రాజకీయాలు..

**దాసోజు శ్రవణ్ మండిపాటు**

హైదరాబాద్, మార్చి 22 : సీఎం రేవంత్ రెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ మండిపడ్డారు. అబద్దాలు, మోసాల పునాదుల మీద రేవంత్ రెడ్డి రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీ వేదికగా రేవంత్ రెడ్డి పచ్చి అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో దాసోజు శ్రవణ్ మీడియాతో మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీలపై కాంగ్రెస్ సర్కార్ మళ్లీ మోసం చేసిందని విమర్శించారు. కేసీఆర్ రూ. 8లక్షల కోట్ల అప్పు చేశారని దుష్ప్రచారం చేశారని మండిపడ్డారు. సీఎం కాకముందు నుంచే దుష్ప్రచారం చేస్తూ తన నైజాన్ని రేవంత్ రెడ్డి బయట పెట్టారని అన్నారు. రూ.3.47 లక్షల కోట్ల అప్పు తెచ్చానని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని ప్రస్తావించారు. రూ.3.30 లక్షల కోట్లు అప్పు కట్టానని రేవంత్ రెడ్డి అబద్ధాలు చెప్పారని అన్నారు. ప్రభుత్వం కట్టిన అప్పు లక్షా 67 వేల కోట్ల అప్పు మాత్రమే నని స్పష్టం చేశారు. కేసీఆర్‌ను బద్నాం చేసేందుకు అసెంబ్లీ వేదికగా రేవంత్ రెడ్డి అబద్దాలు ఆడుతున్నారని దాసోజు శ్రవణ్ విమర్శించారు. గవర్నర్ ప్రసంగం అబద్ధం అని నేను మండలిలో మాట్లాడితే అభ్యంతరం తెలిపారని అన్నారు. అసెంబ్లీలో సీఎం అబద్దాలు మాట్లాడితే ఏం చేయాలో ప్రజలే నిర్ణయించాలని అన్నారు. బడ్జెట్‌తో చీట్ చేసే సీఎం ఎక్కడైనా ఉంటారా అని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీలపై కేటీఆర్ ప్రైవేటు మెంబర్ బిల్లును ప్రవేశ పెట్టనున్నారని తెలిపారు. ఈ బిల్లుకు సభ్యులు మద్దతు ఇవ్వాలని కోరారు. బడ్జెట్‌లో 2026–27లో విద్యా శాఖకు నిధుల కేటాయింపులు తగ్గాయని దాసోజు శ్రవణ్ తెలిపారు. కేవలం 8 శాతం మాత్రమే నిధులు కేటాయించారని తెలిపారు. దీనిపై విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళితో పాటు సభ్యులు స్పందించాలని కోరారు. విద్యా శాఖను సీఎం భ్రష్టు పట్టిస్తున్నారని మండిపడ్డారు.



## ప్రజలను నట్టేట ముంచడంలో

# కాంగ్రెస్ దేశానికి రోల్ మోడల్..

**శ్రీనివాస్ గౌడ్ ఎద్దేవా**



హైదరాబాద్, మార్చి 22 : కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసమని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. బీసీ వర్గాలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకోవడం తప్ప చేసింది ఏం లేదని అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శ్రీనివాస్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బరితెగించిందని మండిపడ్డారు. బీసీ, ఎస్సీ,ఎస్టీలు, మైనార్టీల ఓట్లతోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని తెలిపారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వృత్తి కులాలను ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని అన్నారు. బీసీల్లో ఎక్కువ మంది వృత్తి కులాలపై ఆధారపడి బతుకుతున్నారని గుర్తుచేశారు. రూ.3లక్షల కోట్లకు పైబడి ఉన్న బడ్జెట్‌లో బీసీల గురించి కేవలం ఒక్క అంశం మాత్రమే ఉందని అన్నారు. సంవత్సరానికి బీసీలకు రూ.20వేల కోట్ల బడ్జెట్ అని ఎన్నికల ముందు ఊదరగొట్టారని.. కానీ ఇప్పటివరకు రూ.5వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారని విమర్శించారు. ముదిరాజ్‌లను బీసీ ఏ కేటగిరీలో చేరుస్తామని చెప్పారు కదా.. ఏమైందని శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. బీసీలకు ఆత్మ గౌరవ భవనాల నిర్మాణం కోసం రూ.10 వేల కోట్ల విలువైన స్థలాలను కేసీఆర్ కేటాయించారని గుర్తుచేశారు. కానీ కాంగ్రెస్ విద్య, ఉద్యోగాల్లో బీసీల ప్రస్తావనే లేదని మండిపడ్డారు. ఎంబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ, నిధులు ఇస్తామని ఎన్నికల్లో కాంగ్రెస్ చెప్పిందని గుర్తుచేశారు. కనీసం నామినేటెడ్ పదవులు కూడా బీసీలకు ఇవ్వడం లేదని అన్నారు. సబ్ ప్లాన్ ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. ప్రజలను నట్టేట ముంచడంలో కాంగ్రెస్ పార్టీ దేశానికి రోల్ మోడల్‌గా నిలిచిందని ఎద్దేవా చేవారు. మీ ఫ్యూచర్ సిటీ, మూసీ ప్రక్షాళనలకు ఎవరికి కావాలని ప్రశ్నించారు. మీ ఫ్యూచర్ సిటీతో బీసీల ఫ్యూచర్ మారుతుందా అని ప్రశ్నించారు. బీసీలకు ఇంకా ఎన్ని రోజులు మోసం చేస్తారని మండిపడ్డారు. కామారెడ్డి డిక్లరేషన్ ఎటుపోయిందని ప్రశ్నించారు. మంత్రుల ఇళ్లకు రక్షణనిస్తూ, పేదల ఇండ్లను హైడ్రా పేరుతో కూలుస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఉన్న రాజ్యసభ సీట్లను కాంగ్రెస్ పార్టీ ఎవరికి కేటాయించిందని అడిగారు. మన పదవులు మనకే రావాలని తెలంగాణ తెచ్చుకుంటే.. ఇప్పుడు ఇతర రాష్ట్రాల వారికి మన పదవులను ఇస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీనీ బీసీ సమాజం క్షమించదని అన్నారు. ఈ విషయంపై కాంగ్రెస్‌లో ఉన్న బీసీ నాయకులు ఆలోచించుకోవాలని హితవు పలికారు. బీసీలకు మరిన్ని మంత్రి పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.



# బిల్డర్లకు తెలంగాణ సర్కార్ బిగ్ షాక్

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాన్ని మరింత క్రమబద్ధీకరించే దిశగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ముఖ్యంగా టీడీఆర్ వినియోగం, హైరైజ్ భవనాల వర్గీకరణలో తీసుకొచ్చిన ఈ మార్పులు భవిష్యత్తు నిర్మాణాలపై ప్రభావం చూపనున్నాయి.రాష్ట్రంలో పెరుగుతున్న పట్టణీకరణను దృష్టిలో ఉంచుకుని, భవన నిర్మాణ అనుమతుల్లో పారదర్శకత కోసం ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. దీనివల్ల రియల్టర్లకు కొన్ని వెసులుబాట్లు లభించినప్పటికీ, నిబంధనల విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరించనుంది.

**కొత్త నిబంధనలు ఇవే!**

ఈ మేరకు 21 మీటర్ల కంటే ఎక్కువ ఎత్తు ఉన్న భవనాలను ఇకపై హైరైజ్‌గా పరిగణించనున్నట్లు స్పష్టం చేసింది. నిర్మాణ రంగంలో పారదర్శకత, క్రమబద్ధీకరణ లక్ష్యంగా ఈ మార్పులు చేసినట్లు తెలుస్తోంది. కొత్త నిబంధనల ప్రకారం 2000 చదరపు మీటర్ల కంటే ఎక్కువ విస్తీర్ణం ఉన్న ప్లాట్లలో అదనపు అంతస్తుల నిర్మాణానికి ప్రభుత్వం అవకాశం కల్పించింది. 40 అడుగుల రోడ్డు వద్ద 3 అంతస్తులు, 60 అడుగుల రోడ్డు వద్ద 4, 80 అడుగుల రోడ్డు వద్ద 5 అదనపు అంతస్తుల నిర్మాణానికి అనుమతి ఇచ్చింది. అయితే, 10 అంతస్తులు దాటిన భవనాలకు టీడీఆర్ వినియోగాన్ని తప్పనిసరి చేసింది. 20 అంతస్తులు దాటిన భవనాలకు 5 శాతం టీడీఆర్ లోడింగ్ కల్పించారు. 750 నుంచి 2000 చదరపు మీటర్ల ప్లాట్లలో నిర్మించే 18 నుంచి 21 మీటర్ల ఎత్తున్న భవనాలకు టీడీఆర్ వాడకాన్ని తప్పనిసరి చేశారు. నాన్ హైరైజ్ భవనాలకు టీడీఆర్ ద్వారా సెట్‌బ్యాక్‌లో సడలింపులు ఇవ్వగా, హైరైజ్ భవనాల్లో 10 శాతం వరకు సెట్‌బ్యాక్ రిలాక్సేషన్‌కు అనుమతించారు.భవన నిర్మాణ అనుమతి కోసం దరఖాస్తు చేసే సమయంలోనే 50 శాతం టీడీఆర్ సమర్పించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. మిగిలిన 50 శాతాన్ని ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ జారీకి ముందు చెల్లించాల్సి ఉంటుందని తాజా ఉత్తర్వుల్లో పేర్కొంది.





## వరి రైతులకు షాక్ ఇచ్చిన సీఎం రేవంత్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్దిపేట పర్యటనలో వరి సాగుపై చేసిన వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా రైతాంగంలో చర్చనీయాంశంగా మారాయి. రాష్ట్రంలో మిగులు ధాన్యం నిల్వలు, కేంద్ర ప్రభుత్వ కొనుగోలు పరిమితుల నేపథ్యంలో ఆయన రైతులకు పంట మార్పిడిపై కీలక సూచనలు చేశారు. తెలంగాణలో గత కొన్ని ఏళ్లుగా వరి సాగు విస్తీర్ణం భారీగా పెరిగింది. దీనివల్ల ఉత్పత్తి అవుతున్న ధాన్యం అవసరానికి మించి ఉంటోందని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రపంచ దేశాలన్నింటికీ బియ్యం సరఫరా చేసినా ఇంకా నిల్వలు మిగిలిపోయే పరిస్థితి ఉందని ఆయన గుర్తు చేశారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం ఈ సీజన్‌లో కేవలం 50 లక్షల టన్నుల వరిని మాత్రమే కొనుగోలు చేస్తామని స్పష్టం చేయగా, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 70 లక్షల టన్నులు సేకరించింది. ఈ అదనపు నిల్వలను ఏం చేయాలనేది ఇప్పుడు ప్రభుత్వం ముందున్న అతిపెద్ద సవాలుగా మారింది. నిల్వ ఉంచే సామర్థ్యం లేకపోవడం, ఎగుమతులపై ఆంక్షల వల్ల వరి సాగు రైతులకు భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవని ఆయన హెచ్చరించారు.

**— కష్టం తక్కువని వరి వైపే మొగ్గు**

రైతులు వరి సాగు వైపు ఎక్కువగా మొగ్గు చూపడానికి ప్రధాన కారణం అందులో శ్రమ తక్కువగా ఉండటమేనని ముఖ్యమంత్రి విశ్లేషించారు. ఇతర వాణిజ్య పంటలతో పోలిస్తే వరి సాగుకు యాంత్రీకరణ పెరగడం, నీటి సౌకర్యం ఉండటంతో రైతులు సులభమైన పద్ధతిని ఎంచుకుంటున్నారని తెలిపారు. అయితే, కేవలం కష్టం తక్కువని వరి పండించడం వల్ల మార్కెట్‌లో డిమాండ్ తగ్గి, రైతులకు గిట్టుబాటు ధర లభించని పరిస్థితి ఏర్పడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలపైనే ఆధారపడకుండా, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా రైతులు తమ ఆలోచనా విధానాన్ని మార్చుకోవాలని ఆయన కోరారు.

**— ప్రత్యామ్నాయ పంటలే పరిష్కారం**

వరికి ప్రత్యామ్నాయంగా లాభసాటి పంటల వైపు మళ్లాలని సీఎం రైతులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా చిరుధాన్యాలు (మిల్లెట్లు), కూరగాయలు, పండ్లు, ఆకుకూరల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. వీటిని పండించడం వల్ల మార్కెట్‌లో నిరంతరం డిమాండ్ ఉండటమే కాకుండా, తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పొందే అవకాశం ఉంటుందని వివరించారు. భూసారాన్ని కాపాడుకోవడానికి మరియు ఆర్థిక స్థిరత్వం కోసం పంట మార్పిడి అత్యవసరమని ఆయన పేర్కొన్నారు. సిద్దిపేట వేదికగా ఆయన చేసిన ఈ సూచనలు రాబోయే రోజుల్లో తెలంగాణ వ్యవసాయ విధానంలో రాబోయే మార్పులకు సంకేతంగా కనిపిస్తున్నాయి.



# బీజేపీ నేతలు పదవుల కోసం కులాల మధ్య చిచ్చు పెడుతున్నరు

**టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్**

**హైదరాబాద్, మార్చి 22 :**

బీజేపీ నేతలపై తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర విమర్శలు చేశారు. దేశ నిర్మాణంలో మోదీ గానీ, మోదీ కుటుంబం గానీ పనిచేయలేదు..దేశభక్తుడు చెప్పుకుంటున్న సావర్కర్ బ్రిటీష్ వాళ్ల కాళ్ల దగ్గర మోకరిల్లుండు.. అప్పుడు ఇప్పుడు ఎప్పుడూ బీజేపీ నేతలు దేశం కోసం పనిచేయలేదు.. కేవలం పదవులకోసమే మతాలు, కులాల మధ్య చిచ్చుపెడుతున్నారని ఆరోపించారు. గత బీఆర్ ఎస్ పాలనలో విజన్ లేకపోవడం వల్లే రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని అన్నారు. ఆర్థిక సంక్షోభంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలనున అమలు చేస్తోందన్నారు. కేవలం దోచుకోవడమే లక్ష్యంగా పనికిరాని కాళేశ్వరం కట్టారని అన్నారు. బీఆర్ ఎస్ పాలనలో దొడ్డుబియ్యం స్మగ్లింగ్ చేసి కేసీఆర కుంటుంబం జేబులు నింపుకుందన్నారు మహేష్ గౌడ్. సీఎం రేవంత్ రెడ్డి సన్న బియ్యం పథకం ద్వారాపేదల కడుపు నింపుతున్నారని అన్నారు. ఏప్రిల్ చివరి వారం లోగా అన్ని కార్పొరేషన్ పదవులు భర్తీ చేస్తామన్నారు. బీఆర్ఎస్ పని అయిపోయింది.. మళ్లీ మొలకెత్తదు.. రాష్ట్రంలో బీజేపీయే కాంగ్రెస్ పోటీ అన్నారు. సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళితే మళ్లా కాంగ్రెస్ పార్టీ దే అధికారం అని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.

# బంజారాహిల్స్‌లో బీజేపీ ఎంపీ హల్ చల్ సీఎం రమేష్ వీడియో వైరల్

**హైదరాబాద్, మార్చి 22:**

బంజారాహిల్స్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన బీజేపీ ఎంపీ సీఎం రమేష్ హల్ చల్ చేశారు. అనకాపల్లి నుంచి బీజేపీ ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్న సీఎం రమేష్ బంజారాహిల్స్ రోడ్ నంబర్ 2లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ వెనకాల ఆనంద్ ప్రభాత్ సొసైటీ వివాదాస్పద స్థలంలోకి వచ్చి హంగామా సృష్టించారు. సీఎం రమేష్ ఉదయం పూట వివాదాస్పద స్థలం వద్దకు చేరుకుని ఇక్కడున్న వాళ్లను వీడియో తీయ్ అంటూ తన అనుచరులకు చెబుతుండటం వీడియాలో చూడొచ్చు. ఈ వివాదం బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకున్నట్టు తెలుస్తోండగా.. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# శృంగేరి శారదా పీఠాదీశ్వరుల జయంతి ఉత్సవాల్లో కేంద్ర మంత్రి బండి సంజయ్

- - పీఠాధిపతి భారతీ తీర్థ మహాస్వామి వారికి 76వ జయంతి శుభాకాంక్షలు
- - ఉత్తరాధికారి విధుశేఖర భారతి స్వామీజీని దర్శించుకున్న మంత్రి
- - నారికేళ హవనం మహా యజ్ఞం పూర్ణాహుతిలో పాల్గొన్న సంజయ్ కుమార్

శృంగేరి: కర్ణాటకలోని సుప్రసిద్ధ దక్షిణామ్నాయ శ్రీ శృంగేరి శారదా పీఠాధిపతి, అనంత శ్రీ భారతీ తీర్థ మహాస్వామి వారి 76వ జయంతి ఉత్సవాల్లో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పాల్గొన్నారు. ఆదివారం శృంగేరి శారదా పీఠం సందర్శించిన ఆయన, ఈ సందర్భంగా పీఠం ఉత్తరాధికారి శ్రీ విధుశేఖర భారతి స్వామీజీని దర్శించుకుని ఆశీస్సులు అందుకున్నారు. స్వామీజీ పర్యవేక్షణలో జరిగిన పలు ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. పీఠాధిపతి జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో శ్రీ విధుశేఖర భారతి స్వామీజీ నేతృత్వంలో నిర్వహించిన 'సహస్ర నారికేళ హవనం' మహా యజ్ఞం పూర్ణాహుతి కార్యక్రమంలో బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యజ్ఞ విశిష్టతను, ప్రాశస్త్యాన్ని పీఠం పూజారులు మంత్రికి వివరించారు. యజ్ఞం ముగిసిన అనంతరం విధుశేఖర భారతి స్వామీజీ స్వహస్తాలతో కేంద్ర మంత్రికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. యజ్ఞం అనంతరం బండి సంజయ్ శృంగేరి శారదాంబ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేశ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ పర్యటనలో శృంగేరి పీఠం తెలంగాణ బాధ్యులు వ్యాసోజల రాధాకృష్ణ శర్మ కూడా మంత్రి వెంట ఉన్నారు. శృంగేరి క్షేత్రంలో ఆధ్యాత్మిక వాతావరణం మధ్య సాగిన ఈ జయంతి ఉత్సవాల్లో కేంద్ర మంత్రి పాల్గొనడం భక్తుల దృష్టిని ఆకర్షించింది.

## ఆర్టీసీ సూపర్‌వైజర్ హాల్ టికెట్లు విడుదల

**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నిరుద్యోగులకు కీలక అప్‌డేట్ ఇచ్చింది. ట్రాఫిక్, మెకానికల్ సూపర్‌వైజర్ ట్రెయినీ పోస్టుల భర్తీకి సంబంధించి రాత పరీక్ష హాల్ టికెట్లను విడుదల చేసింది. ఈ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు పాటించాల్సిన నిబంధనలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

**పోస్టుల వివరాలు**

మొత్తం పోస్టులు: 198
ట్రాఫిక్ సూపర్‌వైజర్ ట్రెయినీ (TST): 84 పోస్టులు
మెకానికల్ సూపర్‌వైజర్ ట్రెయినీ (MST): 114 పోస్టులు

### పరీక్షా కేంద్రంలో పాటించాల్సిన కఠిన నిబంధనలు

రాత పరీక్ష కోసం హాల్ టికెట్లను తెలంగాణ పోలీస్ నియామక మండలి విడుదల చేసింది. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో తమ వివరాలు నమోదు చేసి హాట్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేయడంలో ఇబ్బందులు ఎదురైతే support@tslprb.inకు ఈ-మెయిల్ చేయవచ్చు. లేదంటే 9391005006






అన్ని ప్రేమకథా చిత్రాల్లో ఊహించినట్లే , అనేక సంబంధాలు, అనేక మలుపులు ఉన్నప్పటికీ ఈ కథలో కూడా ముగింపు విజయవంతంగా ఉంది. కథానాయకుడు, కథానాయిక ఒకరినొకరు ముద్దు పెట్టుకుని, ఒక్కటై, పెళ్లి చేసుకుని, ఒక బిడ్డను కంటారు. ఐతే ఈ పుస్తకంలో కొన్ని అసంగతమైన విషయాలు కనిపిస్తాయి. సాకేత్ తో తన మొదటి గర్ల్ ఫ్రెండ్ తానియా ఒత్తిడి మేరకు పాలినాని తన రెండవ ప్రియురాలిగా చేసుకోవడానికి సాకేత్ కూడా ఆసక్తి చూపడం ద్వారా ఈ పుస్తకంలో అతని పాత్రను కూడా కొంత అనైతికంగా చూపారు. పాలీనాది కూడా ఎంత నీచమైన ప్రవర్తన!

# 12 ఏండ్ల గందరగోళ ప్రేమ కథ

( చేతన్ భగత్ రచించిన '12 ఇయర్స్ మై మెస్డ్ అప్ లవ్ స్టోరీ' పై సమీక్ష)

విభిన్నమైన విషయాలు కూడా ఈ పుస్తకం లో అగుపిస్తాయి. పాలినా సాకేత్ కంటే పొడవుగా ఉంటుంది. అలాగే పాయల్ వైన్ తాగడం అనేది ఒక సాధారణ మహిళ చేయని పని. ఈ పుస్తకంలోని ఒక మంచి విషయం ఏమిటంటే, చేతన్ భగత్ జైన్ , ఖత్రిలు రెండు వర్గాల మధ్య కథను అద్భుతంగా అల్లారు. సాకేత్ ఖురానా ఒక ఖత్రి, పాయల్ జైన్ ఒక జైన. ఇద్దరూ ఉన్నత విద్యావంతులు, ఒకరికొకరు సరిపోయారు.

ఒకరు ఇంగ్లాండ్‌లో, మరొకరు ఐఐటిలో చదువుకున్నారు, ఇద్దరూ ఒకరికొకరు తగినవారే. ఆమె స్టాన్‌ఫోర్డ్‌లో చదువుకుంది. సాకేత్ సంప్రదాయాలు అతనికి మాంసం తినడానికి, మద్యం తాగడానికి అనుమతించాయి. దీనికి విరుద్ధంగా, పాయల్‌కు మాంసం తినడానికి, మద్యం తాగడానికి, ఉల్లిపాయ, వెల్లుల్లి తినడానికి, అబ్బాయిలను చూడటానికి అనుమతి లేదు. జైనులకు అనుకూలమైన ఏదైనా ఆమె షరతులపై అనుమతించబడింది. ఈ మొత్తం కథ సాకేత్, పాయల్ అనే జంటను విజయవంతం చేయడానికి, దానిని నిలబెట్టుకోవడానికి, కబీర్ అనే బిడ్డను కనడానికి చేసే పోరాటం. ప్రారంభ దశలో, అతనికి 3 సంవత్సరాల వయస్సు ఉన్నప్పుడు, అతను అచ్చం తన తండ్రిలాగే కనిపిస్తాడు – సరదాగా జోకులు వేస్తూ, అందరినీ నవ్విస్తూ ఉంటాడు. మన జీవితంలో ఉండవలసిన మంచి విషయమే ఇది, కానీ మన జీవితాన్ని నవ్వడం అనే చర్యగా మార్చుకోకూడదు, దీనిని తెలుగులో 'నవ్వులపాలు' అని అనువదిస్తారు. ఈ పుస్తకంలో చేతన్, పాయల్ డిప్‌గా ఉపయోగించే జైన్ ల హమ్మస్ వంటి కొన్ని పదాలను ప్రస్తావించారు. అంటే ఆ ఆహార పదార్థంలో ముంచి తినడం, వినడానికి చెవులకు చాలా ఆహ్లాదకరంగా అనిపించింది. అంతేకాకుండా, పుస్తకం ముగింపులో సాకేత్ చెప్పిన (Will you be mine forever?) 'నువ్వు ఎప్పటికీ నా దానివై ఉంటావా?' అనే మాటలు చాలా రొమాంటిక్‌గా ఉండి, చదివే ప్రజలలో అలాంటి భావాలను రేకెత్తించాయి. చేతన్ భగత్ రచనలు పాఠకులపై ప్రభావం చూపుతాయి – అది ప్రేమ కావచ్చు లేదా జీవిత పాఠాలు కావచ్చు.

**ఒక సినిమా ఉదాహరణగా - ఖలేజా సినిమాలో రావు రమేష్, మహేష్ బాబుతో 'నువ్వు దేవుడు' అని చెప్పే సన్నివేశం ఉంటుంది. అలాగే, చేతన్ భగత్ కూడా తన రచనల ద్వారా లక్షలాది మంది పాఠకులకు మార్గదర్శకుడిలా ఉంటాడు. ఎందుకంటే నేను చెప్పడం లేదు..**

ఎందుకంటే అతను నవలలు రాస్తూ మనల్ని అలరిస్తున్నాడు కానీ '11 రూల్స్ ఆఫ్ లైఫ్' వంటి పుస్తకాలు రాసి జీవితానికి మార్గదర్శక జ్ఞానాన్ని అందించడం లేదు. అలాగే ఈ పుస్తకంలో నాకు నచ్చని విషయం ఏమిటంటే, చేతన్ తన రచనలలో అసభ్యకరమైన భాషను ఉపయోగించడం. సాకేత్ తను విడాకులు తీసుకున్న మాజీ భార్య రాశి పట్ల వాడిన పదాలు. అతని మాజీ భార్య అయినప్పటికీ, ఆమె ఒక మహిళ, ఆమెకు ప్రాథమిక హక్కులు ఉన్నాయి, అంటే రాశి. అతని మాజీ భార్యగా గౌరవించబడే హక్కు ఆమెకు ఉంది, అదే నేను చెప్పాలనుకుంటున్న విషయం. రాశిని ఒక దురాశపరురాలు అని కించపరిచే పదాలు వాడటం, అతను స్త్రీలను గౌరవించే పద్ధతి ఇదేనా? అతను స్త్రీలను గౌరవించే పద్ధతి ఇదేనా? అదే తన తల్లి అయితే అతను అలాగే ప్రవర్తిస్తాడా? జననాంగాలను కించపరిచే వ్యాఖ్యలను కూడా చూడటం భరించలేనంతగా ఉంది. రచయిత చేతన్ భగత్ ఉన్నత విద్యావంతుడు, ఐఐటి/ఐఐఎం నుండి పట్టభద్రుడైనప్పటికీ, తన భార్య అనూషతో ప్రేమ వివాహం చేసుకున్నాడు. అతను మహిళల పట్ల గౌరవం లేనివాడని. అనిపిస్తుంది . అతను మహిళలను ఉద్దేశించి ఇలాంటి పదాలు వాడటం మొదలుపెట్టాడు. చేతన్, కాస్త మర్యాదగా ఉండు!

ప్రస్తుతం ఈ పుస్తకాలలో ఉపయోగించిన భాషను బట్టి, నాలో ఒక బలమైన నిబద్ధత ఏర్పడింది. నేను ఒక బలమైన స్త్రీవాదిగా నన్ను నేను అంకితం చేసుకోవాలనుకుంటున్నాను. నేను మహిళల కోసం చట్టాన్ని కాపాడాలనుకుంటున్నాను. అలాగే మహిళలపై జరిగే అఘాయిత్యాలు ఆగిపోతాయి. ఇలాంటి పుస్తకాలలో ఇటువంటి భాషను ప్రోత్సహించనప్పుడు ఇది సాధ్యమవుతుంది. కాబట్టి, ఇందులో మంచి శృంగార సారం ఉన్నప్పటికీ, ఇటువంటి పదాలపై/ వాక్యాలపై నిషేధం విధించాలని, దీనిని చదవడాన్ని ప్రోత్సహించవద్దని నేను ఇతరులను కోరాలని నిర్ణయించుకున్నాను. మనం చర్య తీసుకోకపోతే, మహిళలపై అనేక అకృత్యాలు జరుగుతాయని, 'దిశ' ఘటన వంటి అత్యాచార కేసులు మరిన్ని వెలుగుచూస్తాయని, ఈ పుస్తకంలోని భాష ఇటువంటి నేరాలను మరింత ప్రేరేపిస్తుందని నేను భయపడుతున్నాను. ఈ పుస్తకంలో నాకు బాగా నచ్చిన విషయం ఏమిటంటే సాకేత్ పడిన కఠోర శ్రమ. స్టాండప్ కామెడీలో కొన్నిసార్లు ప్రేక్షకులను పేర్లు పెట్టి పిలవడం ద్వారా విఫలమైనప్పటికీ, ఆ రంగం నుండి ప్రైవేట్ ఈక్విటీ వ్యాపార యజమాని స్థాయికి ఎదిగాడు. ఆ వ్యాపారం అతన్ని ఎంతగా ధనవంతుడిని చేసిందంటే, విమాన ప్రయాణాల్లో ఎకానమీ లేదా అంతకంటే తక్కువ స్థాయి నుండి బిజినెస్ క్లాస్‌కు మారగలిగే స్థాయికి చేరుకున్నాడు. ఈ పుస్తకంలో నాకు కాస్త వింతగా అనిపించిన ఒక విషయం ఉంది. చేతన్ భగత్ పుస్తకాలు చదవడానికి నిఘంటువు (dictionary) అవసరం లేదని ప్రజలు అంటుంటారు–బహుశా రచయిత కూడా ఇదే చెప్పారేమో–కానీ నాకు మాత్రం అది అవసరమైంది; లేదా వారు 'ఎక్కువగా అవసరం ఉండదు' అని చెప్పి ఉంటారేమో. ఇంటర్మీడియట్ స్థాయి నుండే నేను చేతన్ భగత్ పుస్తకాలను ఆస్వాదిస్తూ వస్తున్నాను. 2 Statవం పుస్తకం చదివినప్పుడు నా ఒళ్లు గగుర్పొడిచింది. Five Point Someone పుస్తకం, అలాగే 2017 IIT JEE అడ్వాన్స్‌డ్ టాపర్ సర్వేష్ మెహతాని– వీరిద్దరూ నన్ను IITలో సీటు సాధించడానికి ప్రయత్నించేలా ప్రేరేపించారు; కానీ దురదృష్టవశాత్తు నేను JEE Mains పరీక్షను కూడా ఉత్తీర్ణం కాలేకపోయాను. మొత్తంగా ఈ పుస్తకంలో ప్రేమ, హాస్యం, జీవిత పాఠాలు ఉన్నప్పటికీ, కొన్ని అంశాలు అసహ్యంగా అనిపించాయి. అయినప్పటికీ ఇది ఆలోచింపజేసే పుస్తకం. చేతన్ తన రచనలో ఎంతో గొప్ప పదసంపదను ఉపయోగించాడు. eerie silenceμ, equivalent to death μ లాంటి పదాలు ఒక స్టాండ్‌అప్ కామెడియన్ గురించి రాయడంలో అతని రచనా నైపుణ్యాన్ని చూపిస్తున్నాయి. but bro behind the stage there is pandemonium... అనే జోక్ నాకు చాలా నచ్చింది. స్టేజ్ వెనుక గందరగోళం జరుగుతోంది. టీచర్ చాలా టెన్షన్‌లో ఉంది. ఆమెకు స్వేచ్ఛే లేకుండా, పిల్లల్ని సమన్వయం చేస్తూ స్టేజ్ మీదకి పంపడానికి కష్టపడుతోంది. ఆమె అరుస్తోంది – 'ఓయ్ గాంధీజీ ఎక్కడ? బాత్రూంలోనా? ఇది బాత్రూం వెళ్లే టైమా?' అని. ఆ జోక్ చెప్పిన విధానం కూడా అద్భుతంగా ఉంది – phew! అని చెప్పడం ఒక కళాకారుడే చేయగలడు.

**'గాంధీజీ'గా క్లాస్ 3–దీ స్టూడెంట్ మనీష్ వర్మ స్టేజ్ మీదకి వస్తాడు. అతను ధరించిన ధోతీతో అసౌకర్యంగా ఉంటాడు. మిసెస్ దత్తా అతని చెవిని లాగి, చెంప దెబ్బ కొట్టి – 'ఎక్కడికి పోయావు? వెంటనే స్టేజ్ మీదకి వెళ్లు, లేదంటే ఇంకో చెంపదెబ్బ !' అని అంటుంది.**

**ఇవి అన్నీ మనకు హృదయపూర్వకంగా నవ్వు తెప్పిస్తాయి. చేతన్ భగత్ ప్రత్యేకత ఏమిటంటే - ఆయన ఇలా మనల్ని నవ్వించగలడు. స్టేజ్ వెనుక ఎవరూ అహింస గురించి ఆలోచించడం లేదు. మిసెస్ దత్తా భయంతో 'గాంధీజీ' స్టేజ్ మీదకి పరుగెత్తి వెళ్తాడు.**

'సుభాష్ చంద్ర బోస్ ఎక్కడ?' అని మిసెస్ దత్తా మళ్లీ అరుస్తుంది – 'బటన్లు వేసుకుని, టోపీ పెట్టుకుని వెంటనే వెళ్లిపో!' అని. అప్పుడు ప్రేక్షకులు పెద్దగా నవ్వే ఒక గొప్ప క్షణం వస్తుంది. అయితే, ఆయన ఒక ఫెయిల్యూర్ కథను ఎంచుకోవడం మంచి విషయం. ఎందుకంటే విజయానికి ముందు వైఫల్యాలు ఉంటాయి. failures are stepping stones to successμ అనే భావనను ఈ పుస్తకం చెబుతుంది. Hi, Im Saketh Khurana... నా జీవితం ఎక్కడికీ వెళ్లడం లేదు. నేను ఒక ఫెయిల్డ్ హజ్బండ్, కెరీర్ వదిలేసిన వాడిని, అంత గొప్ప స్టాండ్‌అప్ కామెడియన్ కూడా కాదు...' అనే లైన్ చాలా ప్రభావవంతంగా ఉంది. ' నేను నా రోజులను నా జోకులపై పనిచేయడానికో లేదా నా విడాకుల పరిష్కారంపై పనిచేయడానికో గడుపుతాను, అది కూడా ఒక రకమైన జోకే.' ఇలా ఉంటుంది అతని స్టాండ్ అప్ కామెడీ.

పుస్తకంలో కథానాయకుడికి తన భార్యతో సత్సంబంధాలు లేనప్పుడు, ఒక వాక్యం ఉదహరించబడింది: 'ఈలోగా, నేను మరింత తీవ్రమైన నిరాశలోకి కూరుకుపోయాను, మద్యం నా ప్రాణస్నేహితుడయ్యింది. 'భార్యతో సత్సంబంధాలు ఏర్పరచుకోలేకపోవడం వల్ల కలిగే బాధ నుండి ఉపశమనం పొందడానికి మద్యం సేవించడం పరిష్కారం కాకూడదు. అతని భార్య అతన్ని విడిచిపెట్టినప్పుడు, పుస్తకంలో ఒక వాక్యం ఉదహరించబడింది: 'వాళ్ళు మీకు మద్యం ఇచ్చి నవ్విస్తారు. సమస్యల నుండి పారిపోవడానికి ఇంతకంటే మంచి మార్గం ఏముంది, కొన్ని గంటలకైనా సరే? ఇది పూర్తిగా తప్పుదారి పట్టించేది. ఇది మన ఆరోగ్యాన్ని పాడు చేస్తుంది, కాలేయాన్ని దెబ్బతీస్తుంది.' పుస్తకం నుండి ఉదహరించబడిన ఈ జోక్ కూడా నాకు నచ్చింది, అది ఈ క్రింది విధంగా ఉంది: 'ఆమె నాకంటే చాలా చిన్నది కదా' 'సరే, అంత చిన్న వయసు కాదు, ఆమె ఓటు వేయగలదని నేను అనుకుంటున్నాను', అక్కడక్కడా కొన్ని నవ్వులు . అయితే, మద్యం ద్వారా బాధను మర్చిపోవడం సరైంది కాదు. అది ఆరోగ్యాన్ని పాడు చేస్తుంది, ముఖ్యంగా లివర్‌కు నష్టం చేస్తుంది. they give you alcohol and make you laugh... అనే లైన్ తప్పుదారి పట్టించేలా ఉంది.

ఇంకా కొన్ని జోకులు కూడా బాగున్నాయి: 'ఆమె నాకంటే చిన్నదే.. ఓటు వేయగలిగేంత చిన్నది కాదు అనుకుంటా' – ఈ లైన్ కూడా నవ్వు తెప్పిస్తుంది. ఈ కథలో ప్రధాన మలుపు – పరిమల్ జైన్ 'కమాల్ కా రిష్తా' వల్ల పాయల్ జైన్, సాకేత్ ఖురానా ప్రేమలో సమస్యలు రావడం.

**చేతన్ భగత్ కొన్ని అద్భుతమైన లైన్లు రాశాడు: 'పురుషులు తమ ప్రేమ కోసం యుద్ధాలు కూడా చేశారు... నువ్వు కాస్త కేబుల్స్ కూడా సెట్ చేయలేవా?' కానీ చివర్లో but I do comedy అనే ముగింపు కొంచెం అర్థంలేని విధంగా అనిపిస్తుంది.**

ఇంకో లైన్: 'ఈ ఇంట్లో మనం స్వేచ్ఛగా మాట్లాడుకునే వాతావరణం ఉందా?' – ఇది తల్లిదండ్రులు పిల్లలకు స్వేచ్ఛ ఇవ్వడం లేదనే భావనను చూపిస్తుంది. పాయల్ తన జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు లేకపోవడం బాధాకరం. కానీ ఇది ఫిక్షన్ కావడంతో నాటకీయంగా చివరికి ఆమె సాకేత్‌ను పెళ్లి చేసుకుంటుంది.

ప్రేమ గురించి కొన్ని అద్భుతమైన లైన్లు: 'ప్రేమ మనుషులను విచిత్రమైన పనులు చేయిస్తుంది... గోడలు ఎక్కిస్తుంది, కొండలు ఎక్కిస్తుంది... యుద్ధాలు కూడా చేయిస్తుంది... నేను మాత్రం ఎలివేటర్ ఎక్కాను!' ప్రేమలో కేవలం భావాలు కాదు – కృషి, అనుకూలత, కెమిస్ట్రీ అన్నీ అవసరం. పౌలో కొయెలో The Alchemist లో చెప్పినట్టు – మనం నిజంగా ఏదైనా కోరుకుంటే ప్రపంచం మొత్తం మనకు సహాయం చేస్తుంది. అదే విధంగా ఈ పుస్తకం లో పాయల్ సాకేత్ కథలో మనకి సహాయం కనిపిస్తుంది. కానీ ఈ పుస్తకంలో నాకిష్టం లేని విషయం – అమ్మాయిలు అయిన తానియా, పాయల్ మద్యం తాగడం చూపించడం. అయితే ఈ నవల మంచి పదసంపదను ఇస్తుంది. woolly-headedμ, peppy beat లాంటి పదాలు చాలా ఆసక్తికరంగా ఉన్నాయి. పాయల్ దయ నాకు చాలా నచ్చింది. జగ్గర్ ఏమీ అడగకపోయినా, ఆమె తన పర్స్ నుండి డబ్బు ఇవ్వడం ఆమె మంచి మనసును చూపిస్తుంది. ఒక సినిమా డైలాగ్ ఉంది: 'మంచితనానికి ఇవి రోజులు కావు సార్' – కానీ ఈ పుస్తకం చూస్తే ఇంకా మంచి మనుషులు ఉన్నారని అనిపిస్తుంది.



మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# రోజూ సైకిల్ తొక్కడం అలవాటు చేసుకోండి..

## ఎన్నో లాభాలను పొందవచ్చు..!



ఆరోగ్యంగా ఉండాలంటే వ్యాయామం చేయాలన్న విషయం అందరికీ తెలిసిందే. రోజూ శారీరక శ్రమ అసలు చేయని వారు కచ్చితంగా 30 నిమిషాల పాటు వ్యాయామం చేయాలని వైద్యులు సూచిస్తుంటారు. వ్యాయామం విషయానికి వస్తే మనకు అనేక రకాల ఎక్సర్‌సైజ్ లు అందుబాటులో ఉన్నాయి. కొందరు వాకింగ్ చేస్తే, కొందరు రన్నింగ్ చేస్తారు. ఇంకొందరు స్విమ్మింగ్‌కు ప్రాధాన్యత ఇస్తారు. కొందరు ఎరోబిక్ వ్యాయామాలు చేస్తే, కొందరు యోగా, జిమ్ వంటివి చేస్తారు. అయితే ఈ వ్యాయామాల్లో సైక్లింగ్ కూడా ఒకటి. ఇప్పుడంటే చాలా మంది చిన్న పనికి కూడా ద్విచక్ర వాహనాలను ఉపయోగిస్తున్నారు కానీ ఒకప్పుడు మన పెద్దలు, పూర్వీకులు సైకిళ్లను అధికంగా వాడేవారు. కనుకనే వారికి చక్కని వ్యాయామం జరిగి ఎంతో ఆరోగ్యంగా ఉండేవారు. కనుక మనం కూడా రోజూ కాసేపు సైకిల్ తొక్కడం వల్ల అనేక లాభాలను పొందవచ్చని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

**గుండె ఆరోగ్యానికి..**

సైక్లింగ్ చేయడం వల్ల గుండెకు చక్కని వ్యాయామం అవుతుంది. చక్కని కార్డియో ఫిట్ నెస్ సొంతమవుతుంది. గుండె కండరాలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. దీంతో బీపీ తగ్గుతుంది. గుండె కొట్టుకునే వేగం తగ్గిపోతుంది. ఫలితంగా గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. ముఖ్యంగా హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. సైకిల్‌ను తొక్కడం వల్ల క్యాలరీలను చాలా సులభంగా ఖర్చు చేయవచ్చు. రన్నింగ్ లేదా వాకింగ్ చేయలేని వారు చాలా సులభంగా సైకిల్‌ను తొక్కవచ్చు. దీంతో క్యాలరీలు ఖర్చయి కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలని చూస్తున్నవారు లేదా బరువు నియంత్రణలో ఉండాలని కోరుకునే వారు రోజూ సైకిల్ తొక్కడం వల్ల ఎంతగానో ఫలితం ఉంటుంది. దీంతో శరీర మెటబాలిజం పెరుగుతుంది. కొవ్వు కరుగుతుంది. బరువు తగ్గుతారు. బరువు నియంత్రణలో ఉంటుంది.

**కీళ్ల నొప్పులకు..**

రన్నింగ్ లాంటి వ్యాయామాలను హై ఇంపాక్ట్ వ్యాయామం అంటారు. దీని వల్ల శరీరంపై భారం అధికంగా పడుతుంది. కానీ సైకిల్ తొక్కడం అన్నది శరీరంపై చాలా తక్కువ భారం పడేలా చేస్తుంది. మోకాళ్లు, మడమలపై కాస్త ఒత్తిడి మాత్రమే పడుతుంది. కనుక దీన్ని ఎవరైనా సరే సులభంగా చేయవచ్చు. జిమ్ సైకిల్స్ మనకు అందుబాటులో ఉన్నాయి కనుక సాధారణ సైకిల్ తొక్కలేని వారు జిమ్ సైకిల్‌ను ఇంట్లోనే ఏర్పాటు చేసుకుంటే దాన్ని రోజూ తొక్కుతూ చక్కని వ్యాయామాన్ని పొందవచ్చు. దీంతో ఆరోగ్యంగా ఉంటారు. ముఖ్యంగా కీళ్ల నొప్పులు తగ్గిపోతాయి. వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఆర్థరైటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. గాయాల నుంచి కోలుకుంటున్న వారికి ప్రశాంతత కలుగుతుంది.

**ఎంత సమయం పాటు చేయాలి..?**

సైక్లింగ్ వల్ల కండరాలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. ముఖ్యంగా తొడ కండరాల ఆరోగ్యం మెరుగు పడుతుంది. అలాగే పిక్కలు సైతం బలంగా మారుతాయి. శరీర భంగిమ సరిగ్గా ఉంటుంది. నొప్పులు తగ్గిపోతాయి. సైక్లింగ్ వల్ల మానసిక ఆరోగ్యం సైతం మెరుగు పడుతుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. సైక్లింగ్ చేయడం వల్ల శరీరంలో ఎండార్ఫిన్లు రిలీజ్ అవుతాయి. ఇవి మన మూడ్‌ను మారుస్తాయి. మైండ్ రిలాక్స్ అయ్యేలా చేస్తాయి. దీంతో మానసిక ప్రశాంతత లభించి మానసికంగా ఆరోగ్యంగా ఉంటారు. సైక్లింగ్ చేయడం వల్ల శరీర రోగ నిరోధక వ్యవస్థ సైతం పటిష్టంగా మారుతుంది. తరచూ రోగాల బారిన పడేవారు సైక్లింగ్ చేస్తే రోగాల నుంచి సురక్షితంగా ఉంటారు. ఇన్‌ఫెక్షన్లు సైతం తగ్గిపోతాయి. సైక్లింగ్‌ను రోజూ కనీసం 30 నిమిషాల పాటు చేయవచ్చు. కానీ ఆరంభంలో కష్టంగా ఉంటుంది కనుక 5 నిమిషాలతో మొదలు పెట్టాలి. క్రమంగా సమయాన్ని పెంచుతూ పోవాలి. దీంతో రోజుకు 30 నిమిషాల పాటు సైకిల్ తొక్కే సామర్థ్యం లభిస్తుంది. దీని వల్ల ఆరోగ్యంగా ఉంటారు. ఎన్నో లాభాలను పొందవచ్చు.

# రక్తపోటు తనిఖీ చేసేటప్పుడు ఈ విషయాలను గుర్తుంచుకోండి



ఆరోగ్యకరమైన వ్యక్తికి, 120/80 mm Hg కంటే తక్కువ రక్తపోటు సాధారణంగా ఉంటుంది. అయితే, ఇది వ్యక్తి వయస్సు, ఆరోగ్యం, ఇతర కారకాలను బట్టి మారవచ్చు. రక్తపోటు కొలత అనేది సిస్టోలిక్, డయాస్టొలిక్ సంఖ్యలతో ఉంటుంది. ఇవి గుండె సంకోచించినప్పుడు, విశ్రాంతి తీసుకున్నప్పుడు కలిగే ఒత్తిడిని సూచిస్తాయి. రక్తపోటు 140/90 mmHg లేదా అంతకంటే ఎక్కువగా ఉంటే దానిని అధిక రక్తపోటు అంటారు. 90/60 mmHg కంటే తక్కువగా ఉంటే దానిని తక్కువ రక్తపోటుగా అంటారు.

అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, ఎక్కువగా ఉప్పు తీసుకోవడం, అధిక బరువు, శారీరక శ్రమ లేకపోవడం, ఒత్తిడి, ధూమపానం, మద్యపానం, నిద్ర లేకపోవడం వంటి అనేక కారణాల వల్ల బిపి ప్రభావితమవుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అంతేకాకుండా, జన్యుపరమైన కారణాలు, పెరుగుతున్న వయస్సు కూడా రక్తపోటును ప్రభావితం చేస్తాయని అంటున్నారు.

**ఈ విషయాలు గుర్తుంచుకోండి**

బిపి చెక్ చూసుకోవడానికి కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు పాటించాలి. పరీక్షకు కనీసం అరగంట ముందు టీ, కాఫీ, సిగరెట్లు లేదా ఆల్కహాల్ తీసుకోకండి. ఎందుకంటే ఇవి మీ బిపి రీడింగ్‌లను ప్రభావితం చేస్తాయి. మీ బిపిని తనిఖీ చేయడానికి ముందు ఎలాంటి శారీరక శ్రమ, పరిగెత్తడం లేదా ఒత్తిడిని నివారించండి. కాసేపు విశ్రాంతి తీసుకోండి. పరీక్ష సమయంలో నిటారుగా కూర్చోండి. మీ కాళ్ళను, చేతులను రిలాక్స్ స్థితిలో ఉంచండి. యంత్రం సరైన ఒత్తిడిని నమోదు చేయగలిగేలా చేయిని గుండె ఎత్తులో ఉంచాలి. సరైన ఫలితం పొందడానికి ఉదయం, సాయంత్రం వేర్వేరు సమయాల్లో బిపి రీడింగ్‌లను తీసుకోవాలి. ఎప్పటికప్పుడు తనిఖీ చేయడం వల్ల మందులు లేదా జీవనశైలి మార్పులు పనిచేస్తున్నాయో లేదో తెలుస్తుంది.



# ఉబ్బరం సమస్య ఉందా?

## ఈ చిట్కాలు మీ కోసమే.!

నేటి బిజీ జీవితం, మారుతున్న ఆహారం కారణంగా చాలా మంది కడుపు సమస్యలతో బాధపడుతున్నారు. సమయానికి తినకపోవడం, బయట వేయించిన ఆహారాన్ని తినడం లేదా ఒత్తిడి వంటి కారణాలు జీర్ణవ్యవస్థను బలహీనపరుస్తాయి. దీని ఫలితంగా గ్యాస్, ఉబ్బరం, అసౌకర్యం వంటి సమస్యలు వస్తాయి. ఈ సమస్య సాధారణం అనిపించవచ్చు, కానీ ఇది పదే పదే సంభవిస్తే, అది ఆరోగ్యానికి ఏ మాత్రం మంచిది కాదు. దీనిని నియంత్రించడానికి ఎప్పుడూ మందులపై ఆధారపడవలసిన అవసరం లేదు. వంటగదిలోనే చాలా సులభమైన నివారణలు దాగి ఉన్నాయని, ఇవి కడుపులో వాయువు, ఉబ్బరం రెండింటి నుండి ఉపశమనం కలిగిస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

ప్రతి వ్యక్తి శరీరం భిన్నంగా పనిచేస్తుంది. కొంతమంది పాలను జీర్ణం చేసుకోలేరు, మరికొందరికి పప్పులు లేదా గోధుమలతో సమస్యలు ఉంటాయి. కాబట్టి, మీరు మీ శరీరంపై శ్రద్ధ వహించడం చాలా ముఖ్యం. ఒక ఆహార పదార్థం తిన్న తర్వాత మీ కడుపు ఉబ్బినట్లయితే లేదా గ్యాస్ ఏర్పడితే, కొంతకాలం ఆ ఆహారాన్ని తినకుండా ఉండటం మంచిది. తరువాత, నెమ్మదిగా మళ్ళీ ఆ ఆహార పదార్థం తినడానికి ప్రయత్నించండి. అదే సమస్య మళ్ళీ వస్తే, ఆ ఆహారం మీకు సరైనది కాదని అర్థం చేసుకోండి. ఉబ్బరం, గ్యాస్‌కు కారణం ఏమిటో తెలుసుకోవడానికి ఇది సులభమైన మార్గం.

ఇంట్లో తయారుచేసిన సుగంధ ద్రవ్యాలు గ్యాస్, ఉబ్బరం తొలగించడంలో చాలా ప్రభావవంతంగా ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా సెలెరీ, జీలకర్ర, సోంపు జీర్ణక్రియకు దివ్యౌషధంగా పరిగణిస్తారు. వీటితో తయారుచేసిన హెర్బల్ డ్రింక్ కడుపు సమస్యలను సులభంగా తగ్గిస్తుంది. దీన్ని తయారుచేసే విధానం చాలా సులభం. రెండు లీటర్ల నీటిలో ఐదు గ్రాముల సెలెరీ, ఐదు గ్రాముల జీలకర్ర, ఐదు గ్రాముల సోంపును ఉడకబెట్టండి. సగం నీరు మిగిలిపోయిన తర్వాత, దానిని ఫిల్టర్ చేసి ఒక సీసాలో నింపండి. ఈ నీటిని రోజంతా తక్కువ పరిమాణంలో తాగాలి. ఈ మిశ్రమం గ్యాస్ సమస్యలను నివారిస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. క్రమంగా ఉబ్బరాన్ని తగ్గిస్తుంది.

**ఆహారంపై శ్రద్ధ వహించండి**

కొన్నిసార్లు మీకు సరిపోని ఆహారపు అలవాట్ల వల్ల సమస్య మరింత పెరుగుతుంది. ఆహారాన్ని నెమ్మదిగా తినండి. సరిగ్గా నమలండి. చాలా త్వరగా తినడం వల్ల కడుపు గాలితో నిండిపోతుంది. దీని వల్ల గ్యాస్ ఏర్పడుతుంది. కాబట్టి, భోజనం చేసిన తర్వాత 10 నిమిషాలు నడవండి. ఇలా చేస్తే జీర్ణక్రియ సరిగ్గా ఉంటుంది. అలాగే, రోజంతా తగినంత నీరు తాగడం ముఖ్యం.

**ఒత్తిడికి వీడ్కోలు చెప్పండి**

గ్యాస్, ఉబ్బరానికి ఒత్తిడి కూడా ఒక పెద్ద కారణం. మనం ఒత్తిడికి గురైనప్పుడు, జీర్ణ ప్రక్రియ నెమ్మదిస్తుంది. ఆహారం సరిగ్గా జీర్ణం కాదు. కాబట్టి, యోగా, ధ్యానం, ప్రాణాయామం వంటి పద్ధతులను పాటించండి. ఇది ఒత్తిడిని తగ్గించడమే కాకుండా కడుపును ఆరోగ్యంగా ఉంచుతుంది.

**మందులపై ఆధారపడకండి**

చిన్న చిన్న జీర్ణ సమస్యలకు పదే పదే మందులు తీసుకోవడం మంచిది కాదు. ఇవి తక్షణ ఉపశమనం కలిగించవచ్చు, కానీ దీర్ఘకాలంలో హాని కలిగిస్తాయి. మీరు ఇంటి నివారణలను ఉపయోగించడం మంచిది.

# మటన్ బోన్ సూప్‌ను తరచూ తీసుకుంటే ఇన్ని లాభాలా..

ఆదివారం వచ్చిందంటే చాలు.. మాంసాహార ప్రియులు ఏ వంటకాన్ని ఆస్వాదిద్దాం.. అని ఎదురు చూస్తుంటారు. కొందరు చికెన్‌ను ఇష్టంగా తింటే, కొందరు మటన్‌ను ప్రీతికరంగా లాగించేస్తారు. ఇలా ఒక్కొక్కరికి భిన్నమైన రుచి ఉంటుంది. అయితే మాంసాహారాల్లో మటన్ బోన్ సూప్ అత్యంత ఆరోగ్యకరమైనది అని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా అనేక సంప్రదాయ వైద్య విధానాల్లో మటన్ బోన్ సూప్‌ను ఔషధంగా కూడా ఉపయోగిస్తున్నారు. చాలా మంది మటన్ బోన్ సూప్‌ను ఇష్టంగా తాగుతుంటారు. దీన్ని రోటీలు లేదా బ్రెడ్‌తో తింటారు. ఎంతో రుచిగా ఉంటుంది. మటన్ బోన్ సూప్‌లో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. మటన్ బోన్ సూప్‌ను తరచూ తీసుకోవడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. ఈ సూప్ పలు వ్యాధులను నయం చేయడంలోనూ ఎంతగానో సహాయం చేస్తుంది.

**ఎముకల దృఢత్వానికి..**

మటన్ బోన్ సూప్‌ను తాగడం వల్ల కొల్లాజెన్, గెలాటిన్ అధికంగా లభిస్తాయి. ఇవి ఎముక మజ్జ తయారయ్యేందుకు సహాయం చేస్తాయి. కనుకనే ఎముకలు విరిగిన వారికి మటన్ బోన్ సూప్‌ను ఇస్తుంటారు. దీంతో ఎముకలు త్వరగా నిర్మాణమవుతాయి. ఎముకలు త్వరగా అతుక్కుంటాయి. ఎముకలు బలంగా కూడా మారుతాయి. ఆరోగ్యంగా ఉంటాయి. ఎముకలు విరగకపోయినా మటన్ బోన్ సూప్‌ను తరచూ సేవిస్తుంటే ఎముకలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. కీళ్ల నొప్పులు, వాపులు తగ్గుతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. మటన్ బోన్ సూప్‌ను తాగితే జీర్ణాశయం ఆరోగ్యంగా ఉంటుంది. ఇన్‌ఫ్లామేటరీ బౌల్ డిసీజ్‌ను తగ్గించుకోవచ్చు. తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. మలబద్దకం తగ్గుతుంది.

**రోగ నిరోధక వ్యవస్థకు..**

మటన్ బోన్ సూప్‌ను తాగడం వల్ల అనేక మినరల్స్ లభిస్తాయి. క్యాల్షియం, మెగ్నిషియం, ఫాస్ఫరస్ ను అధికంగా పొందవచ్చు. ఇవి ఎముకల నిర్మాణానికి, ఎముకల దృఢత్వానికి సహాయం చేస్తాయి. దంతాలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి. మటన్ బోన్ సూప్‌ను తాగితే గ్లైసీన్ అనే అమైనో యాసిడ్ అధికంగా లభిస్తుంది. అలాగే ప్రోలీన్ అనే అమైనో ఆమ్లాన్ని కూడా పొందవచ్చు. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటాయి. శరీరంలో అంతర్గతంగా, బాహ్యంగా ఉండే వాపులను తగ్గిస్తాయి. అలాగే రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. దీంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. సీజనల్‌గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. గొంతు నొప్పి, ముక్కు దిబ్బడ తగ్గిపోతాయి. ఆస్తమా ఉన్నవారికి మేలు జరుగుతుంది.

**చర్మం, శిరోజాల సంరక్షణకు..**

మటన్ బోన్ సూప్‌లో ఉండే కొల్లాజెన్ చర్మం, శిరోజాలు, గోర్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ సూప్‌ను తరచూ సేవిస్తుంటే చర్మం తన సాగే గుణాన్ని పొందుతుంది. చర్మం తేమగా కూడా ఉంటుంది. దీని వల్ల చర్మం, ముఖంపై ముడతలు, మచ్చలు తగ్గిపోతాయి. ముఖం కాంతివంతంగా మారుతుంది. యవ్వనంగా కనిపిస్తారు. అలాగే శిరోజాలు ఒత్తుగా పెరిగి దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. గోర్లు చిట్లిపోకుండా ఉంటాయి. మటన్ బోన్ సూప్‌లో ఉండే గ్లైసీన్ ఒత్తిడి, ఆందోళనను తగ్గిస్తుంది. దీంతో మానసిక ప్రశాంతత లభిస్తుంది. మైండ్ రిలాక్స్ అవుతుంది. రాత్రి పూట చక్కగా నిద్ర పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి తగ్గుతుంది. ఇలా మటన్ బోన్ సూప్‌ను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.





# దుమ్మురేపే స్ట్రైక్ రేట్లు..

**ఐపీఎల్‌లో 'ధురంధర్'లు వీరే!**

**అగ్రస్థానంలో వైభవ్ సూర్యవంశీ**

ముంబై: ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో ఓపెనర్లు పాత్ర ఎంతో కీలకంగా ఉంటుంది. దూకుడైన బ్యాటింగ్‌తో నిమిషాల వ్యవధిలో మ్యాచ్ ఫలితాన్ని మార్చేస్తుంటారు. అందుకే ఆటగాళ్ల స్ట్రైక్ రేట్‌కు ఎంతో ప్రాధాన్యం ఉంటుంది. ఐపీఎల్ 2026 ఆరంభం నేపథ్యంలో లీగ్‌లో అత్యుత్తమ స్ట్రైక్ రేట్ కలిగిన ఓపెనర్ల జాబితా ఆసక్తికరంగా మారింది. ఈ లిస్ట్ ఏంటో ఓసారి చూద్దాం. ఈ జాబితాలో యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీ అగ్రస్థానంలో నిలిచాడు. అతను 206 స్ట్రైక్ రేట్‌తో అద్భుత ప్రదర్శన కనబరిస్తూ టాప్‌లో నిలిచాడు. అత్యధిక స్ట్రైక్ రేట్ ఉన్న జాబితాలో ప్రియాన్ష్ ఆర్య (179), ఫిల్ సాల్ట్ (179) రెండో స్థానంలో ఉన్నారు. అలాగే ట్రావిస్ హెడ్ 170 స్ట్రైక్ రేట్‌తో నాలుగో స్థానంలో నిలిచాడు. అభిషేక్ శర్మ (162), యశస్వి జైస్వాల్ (152), ప్రభసిమ్రన్ సింగ్ (151) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. మరోవైపు సీనియర్ ఆటగాళ్లు మిచెల్ మార్ష్ (142), సంజు శాంసన్ (139) కూడా తమ దూకుడైన ఆటతో జట్టుకు మంచి ఆరంభం అందిస్తున్నారు. ఈ జాబితా చూస్తే ఐపీఎల్‌లో ఓపెనర్ల పాత్ర ఎంత కీలకమో స్పష్టమవుతోంది. వేగంగా పరుగులు చేయగల సామర్థ్యం ఉన్న బ్యాటర్లు జట్టుకు పవర్‌ప్లేలోనే గేమ్‌ను తమవైపు తిప్పేస్తున్నారు. ఈ సీజన్‌లో ఈ ప్లేయర్ల ప్రదర్శన ఎలా ఉంటుందో చూడాలి.

అత్యధిక స్ట్రైక్ రేట్ లిస్ట్:
వైభవ్ సూర్యవంశీ – 206
ప్రియాంష్ ఆర్య – 179
ఫిల్ సాల్ట్ – 179
ట్రావిస్ హెడ్ – 170
అభిషేక్ శర్మ – 162
యశస్వి జైస్వాల్ – 152
ప్రభ్‌సిమ్రాన్ సింగ్ – 151
మిచెల్ మార్ష్ – 142
సంజు శాంసన్ – 139

# "బ్యాటింగ్‌లో టాప్.. బౌలింగ్ ఫ్లాప్"..

**ఎస్ఆర్ హెచ్‌టీమ్‌పై భారత మాజీ క్రికెటర్ షాకింగ్ స్టేట్‌మెంట్**

ఢిల్లీ: ఐపీఎల్ సీజన్ 2026కు కొన్ని రోజులే మిలిగి ఉన్నాయి. ఈ నెల 28న ఐపీఎల్ ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్స్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య పోటీ ఉండనుంది. ఈ పోటీకి ముందు భారత మాజీ ప్లేయర్స్ ఎస్ఆర్‌హెచ్‌పై చేసిన వ్యాఖ్యలు ఒక్కసారిగా అందరినీ ఆలోచింపజేశాయి. 2025లో ఆశించినంతగా రాణించలేకపోయిన సన్‌రైజర్స్ హైదరాబాద్, కనీసం ప్లేఆఫ్స్‌కు అయినా చేరుకోవాలనే ఒత్తిడితో ఈ సీజన్‌లోకి అడుగుపెడుతోంది. అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, ట్రావిస్ హెడ్, హెన్రిచ్ క్లాసెన్ వంటి స్టార్ ఆటగాళ్లతో కూడిన బ్యాటింగ్ లైనప్ ఎస్ఆర్ హెచ్ కు ఉంది. అయితే.. బౌలింగ్ విభాగంపై సందేహాలు కొనసాగుతున్నాయి. కెప్టెన్, పేసర్ పాట్ కమిన్స్ తొలి కొన్ని మ్యాచ్‌లకు దూరమయ్యే అవకాశం ఉండగా, ఐపీఎల్ 2026 వేలానికి ముందు సీనియర్ పేసర్ మహమ్మద్ షమీ లక్నో సూపర్ జెయింట్స్ కు ట్రేడ్ అయ్యాడు. దీనివల్ల పేస్ బౌలింగ్ భారం ఎక్కువగా అనుభవం లేని ఆటగాళ్లపై పడే అవకాశం ఉంది. ఈ అంశంపై భారత మాజీ క్రికెటర్ అభినవ్ ముకుంద్ సంచలన వివరణ ఇచ్చారు. ఎస్ఆర్‌హెచ్ బ్యాటింగ్, బౌలింగ్ మధ్య ఉన్న బలాబలాల వ్యత్యాసాన్ని ఎత్తిచూపుతూ తీవ్రమైన వ్యాఖ్య చేశారు. “ఎస్ఆర్‌హెచ్ బ్యాటింగ్ 10కి 10 పాయింట్స్ ఉంటే.. బౌలింగ్ 10కి గానూ ఒకటిగా ఉంది. ఇది చాలా పెద్ద పతనానికి దోహదం పాడుతుంది.” అని ముకుంద్ లో తెలిపారు.

“ఎస్ఆర్‌హెచ్ బ్యాటింగ్ ప్రత్యర్థి జట్లను దెబ్బతీస్తుంది. పైగా ఈ సీజన్‌లో అత్యంత బలమైన బ్యాటింగ్ లైనప్ ఎస్ఆర్‌హెచ్‌దే. కేవలం ఆ ఒక్క కారణమే వారిని హైదరాబాద్‌లోని ఫ్లాట్ పిచ్‌పై ప్రమాదకరంగా మారుస్తుంది. కానీ బౌలింగ్‌లో పనితీరు చాలా పేలవంగా ఉంది. 24 ఏళ్ల ప్రఫుల్ హింగే , 23 ఏళ్ల ఓంకార్ తర్మలే, 21 ఏళ్ల షకీబ్ హుస్సేన్ వంటి ప్రతిభావంతులైన భారత పేసర్లను ఎస్ఆర్‌హెచ్ కొనుగోలు చేసింది. కానీ.. వీరిలో ఎవరూ ఇప్పటివరకు ఒక్క ఐపీఎల్ మ్యాచ్ సైతం ఆడలేదు. ఫలితంగా, ఐపీఎల్ సీనియర్ ఆటగాళ్లైన జయదేవ్ ఉనద్కత్, హర్షల్ పటేల్ పేస్ బౌలింగ్ విభాగానికి నాయకత్వం వహించాల్సి రావచ్చు. బౌలింగ్ లైనప్‌లో అనుభవం లేని ఆటగాళ్లు ఉండటం టీమ్‌ను కష్టాల్లోకి నెడుతుంది. ఆ టీమ్‌లో చాలామంది తమ సొంత ఫస్ట్–క్లాస్ జట్లలో కూడా చోటు సంపాదించుకోలేదు. చాలా మందిని కేవలం ట్రయల్స్‌లో ఆటగాళ్లను పరిశీలించి ఎంపిక చేశారు. ఎస్ఆర్‌హెచ్ జట్టును చూసి నేను ఆశ్చర్యపోయాను. ఎస్ఆర్‌హెచ్ బాగా రాణించిన సీజన్లలో భువనేశ్వర్ కుమార్ లేదా టి. నటరాజన్ బాగా ఆడారు. కానీ ఇప్పుడు హర్షల్ పటేల్, జయదేవ్ ఉనద్కత్ ఈ బౌలింగ్ దళానికి ముందుండి నాయకత్వం వహించాల్సి ఉంటుంది.” అని అభినవ్ ముకుంద్ అభిప్రాయపడ్డారు. ఎస్ఆర్‌హెచ్ టీమ్‌లో ఐపీఎల్‌లో ఆడని ప్లేయర్స్ చాలా మంది ఉన్నారని అభినవ్ ముకుంద్ తెలిపారు. వేలంలో చాలా డబ్బు ఖర్చు చేశారు. ఇప్పటికే మీ వద్ద క్లాసెన్, హెడ్, అభిషేక్ శర్మ ఉన్నప్పటికీ, చివరికి ఆ డబ్బును లియామ్ లివింగ్‌స్టోన్‌పై ఖర్చు పెట్టారన్నారు.



# పాకిస్తాన్‌ను వణికిస్తున్న తాలిబాన్లు..

- ప్రేక్షకులే లేకుండానే పీఎస్ఎల్‌మ్యాచ్‌లు..
- పాకిస్తాన్ భయానికి కారణం ఇదే..




**ఢిల్లీ**: అనవసరంగా ఆఫ్ఘానిస్తాన్‌లోని తాలిబాన్లను పాకిస్తాన్ పెట్టుకుంది. ఇప్పుడు అనుభవిస్తోంది. తాలిబాన్లు పాకిస్తాన్‌కు దళాలకు చుక్కలు చూపెడుతున్నారు. పాకిస్తాన్ తాలిబాన్లకు ఆఫ్ఘాన్‌లోని తాలిబాన్ సర్కార్ సహాయం చేస్తుందని చెబుతూ, పాక్ ఆ దేశ రాజధాని కాబూల్‌తో సహా ఇతర ప్రాంతాలపై వైమానిక దాడులు చేసి, సాధారణ ప్రజల్ని హతమారుస్తోంది. ఈ నేపథ్యంలో తాలిబాన్ బలగాలు కూడా అంతే ధీటుగా పాక్‌పై విరుచుకుపడుతున్నాయి. ఇదిలా ఉంటే, ఈ రెండు దేశాల మధ్య యుద్ధం ఈ ఏడాది పాకిస్తాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్) మ్యాచ్‌లపై పడింది. తాలిబాన్ దాడుల నేపథ్యంలో ఆదివారం నాడు పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రేక్షకులు లేకుండానే మ్యాచ్‌లు జరుగుతాయని తెలుస్తోంది. పశ్చిమ ఆసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు,ఆఫ్ఘనిస్తాన్ నుండి పాకిస్తాన్‌పై జరుగుతున్న నిరంతర దాడుల కారణంగా తలెత్తిన భద్రతాపరమైన ఆందోళనల దృష్ట్యా పాకిస్తాన్ ఈ నిర్ణయం తీసుకుంది. పీఎస్ఎల్ 2026 మార్చి 26న ప్రారంభం కావాల్సి ఉంది. ఈ సారి కేవలం రెండు నగరాల్లో మాత్రమే ఈ టోర్నీ మ్యాచ్‌లు జరుగుతాయి. కేవలం కరాచీ, లాహోర్‌లోనే మ్యాచులు నిర్వహించనున్నారు. పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చేంత వరకు స్టేడియాలకు ప్రేక్షకుల్ని అనుమతించబోమని పీసీసీ ఛైర్మన్ మోహ్సిన్ నఖ్వీ విలేకరుల సమావేశంలో చెప్పారు. దీంతో పాటు పీఎస్ఎల్ ఓపెనింగ్ సెరమని కూడా జరగదని ఆయన స్పష్టం చేశారు. “పీఎస్ఎల్ మా అంతర్జాతీయ బ్రాండ్, ఇందులో అనేక మంది విదేశీ ఆటగాళ్లు పాల్గొంటారు. మేము ఈ టోర్నమెంట్‌ను రద్దు చేయలేము. అయితే, ప్రస్తుత పరిసితుల దృష్ట్యా, 25,000 నుండి 30,000 మంది ప్రజలను స్టేడియాల్లోకి అనుమతించడం సాధ్యం కాదు.ఈ నిర్ణయం తీసుకునే ముందు, పాకిస్థాన్ ప్రభుత్వం, ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్, భద్రతా సంస్థలతో అనేక దఫాలుగా సమావేశాలు నిర్వహించాము” అని ఆయన వివరించారు. దేశ ప్రాధాన్యతలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని చెప్పారు. ఈ ఏడాది పీఎస్ఎల్ టోర్నీలో మొత్తం 44 మ్యాచ్‌లు జరుగుతున్నాయి. మార్చి 26 నుంచి మే 3 వరకు ఈ టోర్నీ జరుగుతుంది. మొత్తం 8 జట్లు–హైదరాబాద్ కింగ్స్‌మెన్, ఇస్లామాబాద్ యునైటెడ్, కరాచీ కింగ్స్, లాహోర్ ఖలందర్స్, ముల్తాన్ సుల్తాన్స్, పెషావర్ జల్మీ, క్వెట్టా గ్లాడియేటర్స్, రావల్పిండి పిండిస్ జట్లు పాల్గొంటున్నాయి.

# రెండు నుంచి 2 వేల పరుగులు..

**ప్లాన్ చెప్పిన వైభవ్.. పగలబడి నవ్విన తోటి ఆటగాళ్లు**

**వైభవ్ ఐపీఎల్‌లో ఒక సీజన్ ఆడాడు**
**గత సీజన్‌లో వైభవ్ 252 పరుగులు చేశాడు**
**వైభవ్ 35 బంతుల్లో సెంచరీ సాధించాడు**




**ఢిల్లీ**: ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026లో మరోసారి విధ్వంసం సృష్టించడానికి వైభవ్ సూర్యవంశీ ఉవ్విళ్లూరుతున్నాడు. ఈ ఎడమచేతి వాటం బ్యాట్స్‌మెన్ గత సీజన్‌లో బ్యాట్‌తో విరుచుకుపడ్డాడు. 35 బంతుల్లో సెంచరీ సాధించడం ద్వారా, వైభవ్ ఐపీఎల్ చరిత్రలో ఫాస్టెస్ట్ భారత బ్యాట్స్‌మెన్‌గా, సెంచరీ చేసిన అతి పిన్న వయస్కుడిగా నిలిచాడు. అండర్–19 ప్రపంచ కప్ 2026లో భారత్ విజయంలో వైభవ్ కీలక పాత్ర పోషించాడు. ఇంగ్లండ్‌తో జరిగిన ఫైనల్‌లో 80 బంతుల్లో 175 పరుగులు చేశాడు. 14 ఏళ్ల వైభవ్ తన రెండవ ఐపీఎల్ సీజన్‌కు సిద్ధమవుతున్నాడు. ఈ సీజన్‌లో అతని నుంచి మరో విధ్వంసకరమైన ఇన్నింగ్స్‌ను అభిమానులు ఆశిస్తున్నారు. ఐపీఎల్ 19వ సీజన్‌లో తన లక్ష్యం ఏమిటని ఒక జర్నలిస్ట్ అడిగారు. ఈ ప్రశ్నకు అతను చాలా ఆసక్తికరమైన సమాధానం ఇచ్చాడు. మీడియాతో సంభాషణ సందర్భంగా, ఒక జర్నలిస్ట్, “ఐపీఎల్ 2026 కోసం మీ ప్రణాళికలు ఏమిటి? అంటే, మీరు ఎన్ని పరుగులు చేయాలనుకుంటున్నారు, ఐపీఎల్ ఆరెంజ్ క్యాప్ కోసం మీ లక్ష్యం ఏమిటి?” అని అడిగారు. దానికి వైభవ్, “మీరు నన్ను అలాంటి ప్రశ్నలు అడిగితే, రెండు నుంచి మూడు వేల పరుగులు అని చెబుతాను” అని బదులిచ్చారు. ఇది విన్న ఇతర రాజస్థాన్ ఆటగాళ్లు పగలబడి నవ్వారు. వైభవ్ మాట్లాడుతూ, “నేను పరుగుల కోసం ఎలాంటి నిర్దిష్ట లక్ష్యాన్ని నిర్దేశించుకోలేదు. నేను ఆట తీరును గమనిస్తున్నాను, జట్టు కోసం ట్రోఫీని గెలవాలనుకుంటున్నాను. మేము వ్యక్తిగత లక్ష్యాలపై దృష్టి పెట్టడం లేదు. ఈ సీజన్‌లో బాగా రాణించడమే మా లక్ష్యం అని తెలిపాడు. 2025 సీజన్‌కు ముందు జరిగిన వేలంలో వైభవ్‌ను దక్కించుకోవడానికి రాజస్థాన్ రాయల్స్ రూ.1.1 కోట్ల భారీ మొత్తాన్ని వెచ్చించింది. ఏడు మ్యాచ్‌లలో 36.00 సగటుతో, 206.56 స్ట్రైక్ రేట్‌తో 252 పరుగులు చేసి యాజమాన్యం పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నాడు. గత సీజన్‌లో, వైభవ్ ఒక సెంచరీ, ఒక అర్ధ సెంచరీ సాధించాడు.



# కెప్టెన్ ఇషాన్‌కు అవమానం?

**సొంత జట్టు స్పిన్నర్ అగ్రెసివ్ రియాక్షన్**

ఐపీఎల్ 2026 సీజన్ మరి కొన్ని రోజుల్లో ప్రారంభం కానుంది. మార్చి 28న సన్‌రైజర్స్ హైదరబాద్ జట్టు డిఫెండింగ్ ఛాంపియన్ ఆర్సీబీతో తలపడనుంది. అయితే.. ఈ మ్యాచ్‌కి ఎస్ఆర్‌హెచ్ సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో శనివారం జరిగిన ఒక ప్రాక్టీస్ మ్యాచ్ సందర్భంగా సన్‌రైజర్స్ హైదరాబాద్ తాత్కాలిక కెప్టెన్ ఇషాన్ కిషన్‌కు అవమానకర సంఘటన ఎదురైంది. మ్యాచ్ రెండో ఇన్నింగ్స్‌లోని ఎనిమిదో ఓవర్‌ను 26 ఏళ్ల లెగ్ స్పిన్నర్ జీషన్ అన్సారీ ఇషాన్‌ను ఔట్ చేశాడు. వాస్తవానికి.. జీషన్ అన్సారీ బౌలింగ్‌లో మొదటి నాలుగు బాల్స్ ఆడిన ఇషాన్ కిషన్ రెండు సిక్సర్లు, రెండు ఫోర్లు బాదాడు. మంచి ఫామ్‌లో కనిపించాడు. కట్‌చేస్తే ఆ తర్వాతి ఫుల్ డెలివరీకి జీషన్ ఇషాన్‌ను బోల్తా కొట్టించాడు. ఈ ఐదో బాల్‌ను కిషన్ బాదాడు. దీంతో డీప్ స్క్వేర్ లెగ్‌లో ఉన్న ఫీల్డర్‌కు ఈజీ క్యాచ్ వెళ్లింది. ఇక ఇక్కడే అసలైన కథ మొదలైంది. ఔటైన తర్వాత బౌలర్ కిషన్‌కు చీవాట్లు పెడుతూ, పెవిలియన్ వైపు వేలు చూపించాడు. వెళ్ళిపోమని సైగ చేయగా, కిషన్ నవ్వుతూ వెనుదిరిగాడు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇదిలా ఉండగా.. సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ పాట్ కమిన్స్‌కు గాయం అయిన విషయం తెలిసిందే. గాయం నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుటున్నాడు. దీంతో ఐపీఎల్ తొలి మ్యాచులకు అందుబాటులో ఉండటం లేదు. ఇక సన్‌రైజర్స్ హైదరాబాద్ భారత వికెట్ కీపర్–బ్యాటర్ ఇషాన్ కిషన్‌ను తాత్కాలిక కెప్టెన్‌గా, అభిషేక్ శర్మను డిప్యూటీగా నియమించింది. నడుము కింది భాగంలో గాయం కారణంగా కమిన్స్ జట్టుకు దూరమయ్యాడు. ఇదే గాయం కారణంగా ఆస్ట్రేలియాలో జరిగిన గత యాషెస్ సిరీస్‌తో పాటు టీ20 ప్రపంచ కప్‌లోనూ ఆడలేకపోయాడు.

# ఐర్లాండ్‌తో టీ20 సిరీస్..

- బీసీసీఐ కీలక నిర్ణయం
- కొత్త యుగానికి నాంది!
- కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్

**ముంబై:**

టీమిండియా క్రికెట్‌లో కీలక మార్పులకు నాంది పలుకుతున్నట్లు తెలుస్తోంది. భారత్–ఐర్లాండ్ మధ్య జూన్‌లో జరగనున్న రెండు టీ20 మ్యాచ్‌ల సిరీస్‌కు యువ స్టార్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నట్లు సమాచారం. ఈ సిరీస్ ద్వారా గిల్‌కు మరింత బాధ్యతలు అప్పగించే దిశగా భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. గిల్ ఇప్పటికే రెండు వన్డే, టెస్ట్ ఫార్మాట్లలో నాయకత్వ బాధ్యతలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. బీసీసీఐ వర్గాల సమాచారం ప్రకారం.. భారత సెలెక్టర్లు, కోచింగ్ స్టాఫ్ కలిసి శుభ్‌మన్ గిల్‌ను భవిష్యత్ కెప్టెన్‌గా తీర్చిదిద్దే ప్రణాళికలు రచిస్తున్నారట. ఇప్పటికే రెండు ఫార్మాట్లలో నాయకత్వ బాధ్యతలు నిర్వహిస్తున్న గిల్.. తన కెప్టెన్సీలో జట్టును అద్భుతంగా ముందుకు నడిపిస్తున్నాడు. అతడి నాయకత్వంలో టీమిండియా మంచి ఫలితాలు సాధిస్తున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకునే దిశగా ఆలోచిస్తున్నారట. ప్రస్తుత టీ20 సారథిగా సూర్యకుమార్ యాదవ్ ఉన్న విషయం తెలిసిందే. రాబోయే టీ20 ప్రపంచ కప్‌లో పాటు 2028 ఒలింపిక్స్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం కీలకంగా మారింది. దీర్ఘకాలిక ప్రణాళికలో భాగంగా యువ సారథిని తీర్చిదిద్దాలని బీసీసీఐ భావిస్తోందట. శుభ్‌మన్ గిల్‌కు పూర్తి స్థాయి కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించడం ద్వారా జట్టును భవిష్యత్తుకు సిద్ధం చేయాలని ప్రయత్నిస్తోంది. మొత్తానికి ఐర్లాండ్ సిరీస్ గిల్ కెరీర్‌లో కీలక మలుపు కావచ్చు. ఈ నిర్ణయం భారత క్రికెట్ భవిష్యత్తుపై ఎలాంటి ప్రభావం చూపుతుందో కూడా ఆసక్తికరంగా మారింది. ఐపీఎల్ 2026 అనంతరం అఫానిస్తాన్‌తో భారత్ సిరీస్ ఆడనుంది. ఆపై ఐర్లాండ్‌తో టీ20 సిరీస్ జరగనుంది.



మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# ఏం ప్లాన్ చేశారు సామీ..

**పెద్ది కోసం రంగంలోకి కల్ట్ హీరోయిన్..**

**ఇక స్పెషల్ సాంగ్ రచ్చ రచ్చే..**

ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో మోస్ట్ అవైటెడ్ సినిమా అంటే ఠక్కున గుర్తొచ్చే పేరు పెద్ది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ హైప్ నెలకొంది. ఈ క్రమంలోనే ఈ మూవీకి సంబంధించి రోజుకో న్యూస్ ఫిల్మ్ వర్గాల్లో చక్కర్లు కొడుతుంది. తాజాగా ఈ చిత్రంలోని స్పెషల్ సాంగ్ పై మరో ఆసక్తికర న్యూస్ వినిపిస్తుంది. మెగా ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా పెద్ది. ఇప్పుడు టాలీవుడ్ ఇండస్ట్రీలో భారీ హైప్ ఉన్న సినిమా ఇది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ప్రధాన పాత్రలో సెన్సేషనల్ డైరెక్టర్ బుచ్చిబాబు సన తెరకెక్కిస్తున్న ఈసినిమా పై ఇప్పటికే ఎన్నో అంచనాలు ఉన్నాయి. స్పోర్ట్స్ డ్రామాగా రాబోతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్, కన్నడ స్టార్ శివ రాజ్ కుమార్ కీలకపాత్రలలో నటిస్తున్న సంగతి తెలిసిందే. అలాగే విలక్షణ నటుడు జగపతి బాబు ముఖ్య పాత్ర పోషిస్తున్నారు. ఇదివరకే విడుదలైన గ్లింప్స్, ఫస్ట్ లుక్ పోస్టర్స్ ఆకట్టుకున్నాయి. మరోవైపు పెద్ది చిత్రంలోని సాంగ్స్ యూట్యూబ్ లో దూసుకుపోతున్నాయి. ఈ సినిమాలో ఊర మాస్ లుక్ లో కనిపించనున్నారు రామ్ చరణ్. ప్రస్తుతం ఈ సినిమాను నుంచి విడుదలైన చికిరీ చికిరీ, రైరై రారా పాటలు మరింత హైప్ పెంచేశాయి. ఇదిలా ఉంటే.. ఇప్పుడు ఈ సినిమా గురించి ఓ ఆసక్తికర విషయం సోషల్ మీడియాలో వైరలవుతుంది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో ఓ స్పెషల్ సాంగ్ ఉంటుందట. అయితే ఈ పాట కోసం టాలీవుడ్ కల్ట్ హీరోయిన్ ను ఎంపిక చేశారట మేకర్స్. ఏఆర్ రెహమాన్ క్రియేట్ చేసిన ఈ సాంగ్ కోసం బాలీవుడ్ బ్యూటీ మృణాల్ ఠాకూర్ ను సెలక్ట్ చేశారట. ఈ సినిమాకు అటు మృణాల్ సైతం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని టాక్. అలాగే ఈ పాటలో మృణాల్, రామ్ చరణ్ ఇద్దరితోపాటు జాన్వీ కపూర్ సైతం ఎంట్రీ ఉంటుందని సమాచారం. ఈ పాటకు థియేటర్లలో బాక్సులు షేక్ అవ్వడం ఖయమని అంటున్నారు. అయితే దీనిపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ సినిమాను ఏప్రిల్ 30న థియేటర్లలో గ్రాండ్ గా రిలీజ్ చేయనున్నారు. ఉప్పెన సినిమా తర్వాత డైరెక్టర్ బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న సెకండ్ మూవీ ఇదే. దీంతో ఈ ప్రాజెక్ట్ పై మెగా అభిమానులలో మంచి హైప్ నెలకొంది.





# వర్జిన్ అమ్మాయిలు లేరు..

**అలాంటి భార్య కోసం వెతక్కండి..**

**రూమర్స్ పై క్లారిటీ ఇచ్చిన హీరోయిన్..**

గ్లోబల్ హీరోయిన్ ప్రియాంక చోప్రా మరోసారి వార్తల్లో నిలిచారు. అయితే ఈసారి ఆమె సినిమాల గురించి కాకుండా, సోషల్ మీడియాలో తన పేరుతో వైరల్ అవుతున్న కొన్ని వివాదాస్పద వ్యాఖ్యలపై క్లారిటీ ఇచ్చారు. గతంలో ఓ ఇంటర్వ్యూ ప్రియాంక చోప్రా చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. అందులో ప్రియాంక మాట్లాడుతూ.. ప్రస్తుతం అబ్బాయిలు వర్జిన్ అమ్మాయి కోసం చూడకండి. మంచి నడవడిక ఉన్న స్త్రీని భార్యగా పొందండి. ఎందుకంటే కన్యత్వం ఒక్క రాత్రిలోనే అంతమవుతుంది. కానీ నడవడిక శాశ్వతంగా నిలుస్తుంది అంటూ ప్రియాంక కామెంట్స్ చేసినట్లు తెలుస్తోంది. అయితే ఈ కామెంట్స్ ప్రియాంక వేరే సందర్భంలో వాడినట్లు తెలుస్తోంది. ఈ రూమర్స్ పై ఆమె స్పందిస్తూ.. ఆన్‌లైన్‌లో చూసే ప్రతిదాన్నీ నమ్మవద్దని ప్రజలను కోరారు. ఈ రూమర్స్ గురించి స్పందిస్తూ.. ఆ కామెంట్స్ లో అవాస్తవమని.. తాను ఎప్పుడూ అలా చెప్పలేదని అన్నారు. ఆన్‌లైన్‌లో కనిపిస్తున్న ప్రతిదీ నిజం కాదని.. కేవలం నకిలీ కంటెంట్ సృష్టించడం ఇప్పుడు సోషల్ మీడియాలో సులభమైన పని అని అన్నారు.

# పెళ్లి కంటే సహజీవనమే బెటర్..

**పచ్చిగా చెప్పేసిన క్రేజీ హీరోయిన్**

వివాహ వ్యవస్థపై ప్రముఖ నటి ఐశ్వర్య లక్ష్మి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు నెట్టింట చర్చకు దారితీశాయి. పెళ్లి కంటే సహజీవనమే ఉత్తమమని ఆమె అభిప్రాయపడ్డారు. ఎంబీబీఎస్ పూర్తి చేసి డాక్టరుగా కెరీర్ ప్రారంభించాల్సిన ఐశ్వర్య లక్ష్మి, మోడలింగ్ నుంచి సినిమాల్లోకి వచ్చి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. తన వ్యక్తిగత అభిప్రాయాలను పంచుకుంటూ.. "గడిచిన 30 ఏళ్లలో నేను ఎన్నో జంటలను చూశాను. కానీ వారిలో సంతోషంగా ఉన్నవారు చాలా తక్కువ. ఒకప్పుడు నాకు కూడా పెళ్లిపై ఎన్నో అందమైన కలలు ఉండేవి, కానీ ఇప్పుడు నా ఆలోచనలు పూర్తిగా మారిపోయాయి" అని ఆమె పేర్కొన్నారు. ఇద్దరు వ్యక్తుల మధ్య మనశ్శాంతి, తృప్తి ఉండటం ముఖ్యమని, అది కేవలం పెళ్లితోనే సాధ్యం కాదని ఐశ్వర్య స్పష్టం చేశారు. "పెళ్లి చేసుకుని ఆ తర్వాత మనస్పర్థలతో విడిపోవడం కంటే, పెళ్లికి ముందే సహజీవనం చేయడం మంచిది. దీనివల్ల ఒకరినొకరు అర్థం చేసుకునే అవకాశం ఉంటుంది" అని ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. ప్రస్తుతం సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తున్న ఈ ముద్దుగుమ్మ, తన బోల్డ్ కామెంట్స్‌తో మరోసారి వార్తల్లో నిలిచారు. వివాహ వ్యవస్థపై ఐశ్వర్య లక్ష్మి చేసిన ఈ వ్యాఖ్యలపై నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు



# రెట్రో లుక్‌లో తమన్నా మెరుపులు!

## 70's 'పోల్కా డాట్స్' చీరలో అదిరిపోయిన మిల్కీ బ్యూటీ



ఫ్యాషన్ ప్రపంచంలో పాత ట్రెండ్స్ మళ్లీ కొత్తగా రావడం సహజం. తమన్నా ధరించిన ఈ చీర 1970ల నాటి సినిమాటిక్ గ్లామర్‌ను ప్రతిబింబిస్తోంది. రంగుల ఎంపిక నుండి కట్టుకునే విధానం వరకు ప్రతిదీ చాలా ప్రత్యేకం. రెట్రో గ్లామర్ ఎప్పటికీ పాతబడదు, అది సరైన సమయం కోసం వేచి చూసి మళ్లీ ట్రెండ్‌లోకి వస్తుంది. ప్రస్తుతం మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా సరిగ్గా ఇదే చేస్తోంది. ప్రముఖ బ్రాండ్ 'తోరాణీ' రూపొందించిన పోల్కా డాట్స్ చీరలో తమన్నా 70వ దశకపు బాలీవుడ్ శైలిని గుర్తు చేస్తూనే, దానికి ఒక మోడ్రన్ టచ్ ఇచ్చింది. వింటేజ్ లుక్‌లో ఆమె మెరిసిపోయిన తీరు ఫ్యాషన్ ప్రియులను విశేషంగా ఆకర్షిస్తోంది. ఎలాంటి దుస్తులనైనా తనదైన శైలిలో క్యారీ చేయగల సామర్థ్యం తమన్నా సొంతం. సంప్రదాయ చీరకట్టులో రెట్రో గ్లామర్ పండించినా, ఆధునిక స్పోర్టీ లుక్‌లో మెరిసినా ఆమె స్టైల్ ఎప్పుడూ ట్రెండ్ సెట్టర్‌గానే ఉంటుంది.

– వింటేజ్ మ్యాజిక్..

తమన్నా ధరించిన తోరాణి చీరలో మస్టర్డ్ ఎల్లో, ముదురు గులాబీ రంగుల కలయిక కనిపిస్తుంది. దీనిపై ఉన్న పెద్ద నల్లటి చుక్కలు పాతకాలపు బాలీవుడ్ ప్రింట్లను గుర్తుకు తెస్తున్నాయి. ఈ కలెక్షన్‌లోని చీరలు లగ్జరీ జార్జెట్ ఫ్యాబ్రిక్‌తో తయారవుతాయి. వీటిపై డిజిటల్ ఫ్లోరల్ ప్రింట్లు కూడా ఉంటాయి. దాదాపు రూ. 19,500 ధర కలిగిన ఈ చీరలు వేసవి కాలానికి ఎంతో సౌకర్యవంతంగా, తేలికగా ఉంటాయి. చీర ఒక ఎత్తయితే, ఆమె ధరించిన స్లీవ్‌లెస్, బ్యాక్‌లెస్ బ్లౌజ్ మరో ఎత్తు. వెనుక వైపు సున్నితమైన 'బో' ఆకారంలో ఉండే బ్లౌజ్, వింటేజ్ లుక్‌కు కాస్త బోల్డ్‌నెస్‌ను జోడించింది.



CHIEF EDITOR BY **KANCHARLA ATCHUTA RAO** PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY **CHAITANYAVARADHI** PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861

స్పందనలు వ్యక్తమవుతున్నాయి.